# రాజశేఖరచరిత్ర-వివిధదృక్కోణాలు

## (విద్యార్థి సదస్సు సంచిక)




సంపాదకుడు:

**డా॥దార్ల వెంకటేశ్వరరావు**

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

సహ సంపాదకురాలు:

**నేద్యూరి లలిత**

రీసెర్చ్‌స్కాలర్, తెలుగుశాఖ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

# రాజశేఖరచరిత్రనవల వివిధదృక్కోణాలు

*(విద్యార్థి సదస్సు : 2015-2016 బ్యాచ్ సంచిక)*

**సంపాదకుడు:**

**డా॥దార్ల వెంకటేశ్వరరావు**

**సహసంపాదకురాలు:**

**సద్మెక లలిత**


**ప్రచురణ:**

తెలుగుశాఖ

**యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్**

**హైదరాబాదు,**

**మే, 2017**

RAJASEKHARA CHARITRA NAVALA- VIVIDHA DRIKKONALU
( Volume of Student's Seminar papers , Batch2015 - 2016)

Edited by : Dr. Darla Venkateswara Rao
Associate Professor, Department of Telugu
School of Humanities, University of Hyderabad
Hyderabad, India
email: darlahcu@gmail.com

Associate Editor: Sadmeka Lalitha,
Research Scholar, Department of Telugu
School of Humanities, University of Hyderabad
Hyderabad, India

First Edition : May, 2017
Copy Right : Editor/ Authors
Copies : Digital edition
Price : Free Download
© Editor : Reproduction of this proceedings in any manner or measure without obtaining written permission from the editor for commercial purposes will be deemed to be an offence under law.
Critics, reviewers and researchers are free to quote herefrom by acknowledging the editor and writers

Books available at : www.archive.org
www.vrdarla.blogspot.com
IGMLibrary, University of Hyderabad
(For Reading Copy)

ISBN : 978-81-908963-7-5
Published by :
Department of Telugu
School of Humanities, University of Hyderabad,
Hyderabad, India

Cover Design : Suman Rao, Sri Laxmi Graphics, Hyderabad.

# కృతజ్ఞతలు

e-Book ఇలా రూపొందడానికి మా తెలుగుశాఖ విద్యార్థులే కారణం. వాళ్ళని ప్రోత్సాహించాలనే లక్ష్యంతో ఎసైన్మెంటులను రాసి, టైపు చేయించమని చెబితే వెంటనే ఆ పనికి పూనుకున్నారు. మా యూనివర్సిటిలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న కంప్యూటర్ల సహాయంతో వెంటనే ఎవరికి వారు తమ ఎసైన్మెంటులను టైపు చేసి పంపించారు. సదస్సులో పాల్గొన్నప్పుడు మాత్రం చేత్తో రాసుకున్నా, తర్వాత వాటిని ఈ రూపంలోకి టైపు చేసి పంపారు. వారందరికీ అభినందనలు. అయినా ఒకరిద్దరు పంపించలేదు. చేతిరాతలతోనే వాటినిచ్చారు. అటువంటి వాటిని టైపు చేశాను. దీనికి నా పరిశోధక విద్యార్థిని ఎస్.లలిత సహకరించింది. అందుకే ఆమెను సహసంపాదకురాలుగా పెట్టాను. ఆమెకు నా శుభాశీస్సులు.

ఏ పనిచేయాలన్నా స్వేచ్ఛతో పాటు, తగిన సాంకేతిక సహకారం చాలా అవసరం. మా యూనివర్సిటి ఆఫ్ హైదరాబాదు వారు మాకు వ్యక్తిగతంగా కంప్యూటర్, ప్రింటర్ వంటి సౌకర్యాలను అందించడం వల్ల ఈ పని చాలా సులువైంది. అందుకు మా విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు.

ఇలా సంచిక తీసుకొస్తున్నానని, ఒక సందేశాన్ని రాసివ్వమనగానే మా తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణగారు స్పందించి, ఎంతో విలువైన మాటల్ని రాసిచ్చారు. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

యూనికోడ్ ఫాంటుతో బుక్ వేయడానికి కొన్ని సమస్యలున్నాయి. పేజిమేకర్‌లో ఎంతో అనుకూలత ఉంది. అందువల్ల యూనికోడ్ ఫాంట్సుని డైనమిక్ ఫాంటుగా మార్చాల్సివచ్చింది. విద్యార్థులు రాసిన, యూనికోడ్‌లో టైపు చేసిన వాటిని పుస్తకానికి అనుగుణమైన ఫాంటులోకి మార్చి, మరలా దాని ప్రూఫ్ చూడ్డం చాలా శ్రమతో కూడిని పని. సగం వరకు ప్రూఫ్ రీడింగ్‌లో సహకరించిన నా సతీమణి డా।। ఎం.మంజుశ్రీ (హెడ్, డిపార్టుమెంటు ఆఫ్ తెలుగు, తార ప్రభుత్వ డిగ్రీ అండ్ పి.జి.కళాశాల, సంగారెడ్డి)కి నా ప్రత్యేక అభినందనలు.

పుస్తకాన్ని ఈబుక్ గా తీసుకొస్తున్నప్పటికీ, భవిష్యత్తులో విద్యార్థులెవరైనా ప్రింట్ తీసుకోవడానికి వీలుగా మంచి కవర్ కూడా వేస్తే బాగుంటుందని భావించాను. ఆ మాటను మా మిత్రుడు డా।।మల్లెగోడ గంగాప్రసాద్ దగ్గర ప్రస్తావించిన వెంటనే, కలర్ కవర్ డిజైన్ చేయించి పంపించినందుకు ధన్యవాదాలు. కవర్ డిజైన్ చేసిన సుమన్ రావు గార్కి, కొన్ని కాపీలను అందంగా ప్రింటు చేసిచ్చిన రెయిన్‌బో అధినేత దినేష్‌గార్కి నా కృతజ్ఞతలు.

e-Book గా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందించడానికి సహకరించిన www.archive.org వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

**–డా।।దార్ల వెంకటేశ్వరరావు**

హైదరాబాద్,
20–05–2017.

# విషయసూచిక

కృతజ్ఞతలు iii
లోతైన అధ్యయనం అవసరం -ఆచార్య తుమ్మల రామకృష్ణ vi
సృజనశీలత -డా॥దార్ల వెంకటేశ్వరరావు vii
మా జాతీయ సదస్సులకు తొలిమెట్టు - సద్మెక లలిత xv

1.మాణిక్యాంబ పాత్ర 1
2. రుక్మిణి అమాయకత్వం 4
3. రుక్మిణి ధైర్య సాహసాలు 6
4. రుక్మిణి పాత్ర పై స్త్రీ అభ్యుదయం 9
5. సుబ్రహ్మణ్యం ప్రదర్శించే నైపుణ్యం 11
6. సుబ్రహ్మణ్యం సమస్య పరిష్కారం 12
7. శంకరయ్య పాత్ర 15
8. నీలాద్రిరాజు పాత్ర 17
9. దామోదరయ్య పాత్ర 19
10. సుబ్బారాయుడు- సిద్ధాంతి పాత్రలు 22
11. హరిశాస్త్రి మాయాజాలం 23
12. సిద్దాంతి పాత్ర 25
13. కృష్ణగజపతి మహరాజు పాత్ర 27
14. ఎరుకత సోదె 31
15. దొంగ సన్యాసులు 32
16. నారాయణమూర్తి పాత్ర 35
17. ధవళగిరి వర్ణనలు 37
18. పెద్దాపుర వర్ణన 39
19. రాజశేఖరుని గృహవర్ణన 41
20. ఆలయ ప్రస్తావన 43
21. రాజశేఖరచరిత్ర ప్రారంభం ముగింపులు 45
22. రాజశేఖరుని ప్రశంస 48
23. ఆచార వ్యవహారాలు - సంప్రదాయాలు 50
24. ఉత్తర ప్రత్యుత్తర విధానం 52
25. గూఢచారి వ్యవస్థ 54
26. రాజశేఖరచరిత్ర-ఆభరణాల వర్ణన 56
27. ఉగాది పండుగ విశిష్టత 60
30. నైతిక విలువలు 62
31. రాజశేఖరుని పై ఆర్థిక ప్రభావం 65
32. రాజశేఖరున్ని చెరసాల జీవితం 68
33. వాస్తు నిజస్వరూపం 70

| | |
|---|---|
| 34 వాస్తు శాస్త్రం-మూఢవిశ్వాసాలు | 71 |
| 35. రాజశేఖరుని జీవనయానం | 74 |
| 36. బాల్యవివాహాలు | 75 |
| 37. రాజశేఖరచరిత్రలో స్త్రీ విద్య | 76 |
| 38. సంస్కరణాభిలాషిగా రాజశేఖరుడు | 79 |
| 39. రాజశేఖర చరిత్రము- భాషావైశిష్ట్యం | 82 |
| 40. రాజశేఖర చరిత్రలో సామాజిక వాస్తవికత | 84 |
| 41. 'రాజశేఖర చరిత్ర' నామౌచిత్యం | 86 |
| 42. రాజశేఖరుని పాత్ర వైవిధ్యం | 87 |
| 43. రాజశేఖర చరిత్ర- "ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" తులనాత్మక పరిశీలన | 89 |
| 44. సమకాలీన సమాజ చిత్రణ | 93 |
| 45. రాజశేఖరునిపై ప్రశంసల ప్రభావం | 94 |
| 46. వివాహ సంబంధాలు | 96 |
| 47. ఆధార గ్రంథాలు | 98 |

# లోతైన అధ్యయనం అవసరం

"వీరేశలింగం మొదటి నవల *రాజశేఖర చరిత్ర.* ఇది 1875లో 'వివేకవర్ధిని' మాసపత్రికలో సీరియల్‌గా వెలువడి 1878లో పుస్తకరూపంలో వచ్చింది. ఈ నవలకు ముందు కొక్కొండ వెంకటరత్నం 'మహాశ్వేత', నరహరి గోపాలకృష్ణమశెట్టి 'శ్రీరంగరాజ చరిత్ర' ఉన్నప్పటికి సమగ్రనవలా లక్షణాలను సంతరించుకున్న మొట్టమొదటి తెలుగు నవల ఇదేనని విమర్శకుల అభిప్రాయం.

*రాజశేఖర చరిత్ర* తమిళ, కన్నడ, ఆంగ్ల భాషల్లోకి అనువదించబడింది. తరువాత నవలాకారులందరూ పంతులుగారినే అనుసరించారు.

*రాజశేఖర చరిత్ర* అప్పటి సాంఘిక జీవనానికి, సంఘ దురాచారాలకు అద్దం పట్టింది. సాంఘిక దురాచారాలను, మూఢవిశ్వాసాలను ఎత్తిచూపి, అవహేళనచేసి, వికృతపరిచి, విమర్శించి, సంస్కరించే ఉద్దేశంతో పంతులుగారు ఈ నవల రాశారు. ఆనాటి సంఘంలోని కపట బైరాగులవల్ల, సిద్ధులవల్ల, భూతవైద్యులవల్ల, అమాయకులు ఏవిధంగా బాధింపబడతారో, రాజశేఖరచరిత్ర చదివితే తెలుస్తుంది. ఇంకా ఈ నవలలో బాల్యవివాహాలు, వితంతువివాహాలు, స్వర్ణయోగాలు, భోగం మేళాలు, గర్భస్రావాలు, శిశుహత్యలు మొదలైనవెన్నో చోటు చేసుకున్నాయి.

తెలుగు నవలా సాహిత్యంలో ఈ నవల ఆణిముత్యం వంటిది. పంతులుగారు సంఘ సంస్కరణాభిలాషాపరులు కావడం వల్ల ఈ నవలను ఒక ప్రబోధాత్మక నవలగా తీర్చిదిద్దారు." అని నేను 1984 నాటికే 'ఆంధ్రజ్యోతి' సాహిత్య వేదికలో ఒక వ్యాసం రాశాను.

*రాజశేఖరచరిత్ర* అప్పటికి మనకు కొత్తరచన. ఆ కొత్త రచనను చూడాల్సిన విధానం కూడా కొత్తగానే ఉండాలి. కావ్య, ప్రబంధ సంప్రదాయం నుండి మనం పూర్తిగా 19 వ శతాబ్ది ఉత్తరార్థం వరకు బయటపడలేదు. మనకు వచన సంప్రదాయం చాలా ఆలస్యంగా మొదలైంది. మానవ మేధస్సు బాగా వికసించిన తర్వాతే వచన రచనలు పుట్టుకొచ్చాయి. వచన రచనలకు పాదులు వేసిన వీరేశలింగం పంతుల్ని మరింత లోతుగా అధ్యయనం చేస్తే గాని వాటి గురించి మాట్లాడలేం. కథ చెప్పడం మనకు అతిప్రాచీన కాలం నుండీ ఉన్నా, కథని విశ్లేషణాత్మకంగా, హేతుబద్ధంగా నిరూపించడం, పాత్రల బహిరంతర్లోకాలను నిశితంగా పరిశీలించి చెప్పడం ఆధునిక విధానానికి చెందింది. అందువల్ల రాజశేఖరచరిత్రను అనేకకోణాల నుంచి అధ్యయనం చేయాలి. ఇదొక చిన్న ప్రయత్నం. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేస్తున్న పని.

**-ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ,**
అధ్యక్షుడు, తెలుగుశాఖ
స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్,
యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్.
03-05-2017

# సృజనశీలత

తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం ఎం.ఏ. తృతీయ సెమిస్టర్ విదార్థినీ విద్యార్థుల కోసం 'ఆధునిక సాహిత్యం (కల్పనాసాహిత్యం)' అనే పాఠ్యాంశంలో భాగంగా నిర్వహించిన విద్యార్థి సదస్సు సంచిక ఇది. మొదట్లో *'ఒక నవల: కందుకూరి వీరేశలింగంగారి 'రాజశేఖరచరిత్ర'-అరవైదృక్కోణాలు"* పేరుతో 25 సెప్టెంబర్ 2015న ఈ విద్యార్థి సదస్సుని నిర్వహించాను. అరవై దృక్పథాలకు సంబంధించిన వ్యాసాలు లేకపోవడం వల్ల దీనిపేరు "రాజశేఖరచరిత్ర నవల: వివిధ దృక్కోణాలు"గా ప్రచురిస్తున్నాను. విద్యార్థుల్లో ఉన్న సృజనశీలతను బయటకు తీసుకొనిరావడానికున్న బోధనాపద్ధతుల్లో ఇదొకటి. మా విశ్వవిద్యాలయంలో పాఠాలు చెప్పడంలోను, పరీక్షలు నిర్వహించడంలోను క్లాస్ టీచర్‌కి ఎంతో స్వేచ్ఛ ఉంటుంది. నిర్దేశించిన పాఠ్యాంశాలను బోధించడంతో పాటు, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని శక్తివంతులుగా తయారైయ్యేలా చేయడానికి ఆ స్వేచ్ఛను తీసుకోవచ్చు. అందుకు అనుగుణమైన బోధనాపద్ధతుల్ని అనుసరించవచ్చు.

సెమిస్టర్ విధానంలో ఇంటర్నల్ పరీక్షలు, సెమిస్టర్ పూర్తయిన తర్వాత పెట్టే ఎండ్ సెమిస్టర్ ఎగ్జామినేషన్... ఇలా రెండు విభాగాలుగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తుంటాం. ఇంటర్నల్ పరీక్షల్లో భాగంగా ప్రశ్నలిచ్చి పరీక్షలు రాయించడం, వాటిని మూల్యాంకన చేసి, వాళ్ళకిచ్చి వాటిలోని లోటుపాట్లను వారితో చర్చించి, వాళ్ళను మెరుగుపరచడం ఒక పద్ధతి. పాఠ్యాంశానికి సంబంధించిన ఒక అంశాన్నిచ్చి దానిపై ఒక ఐదునిమిషాల పాటు అందరిముందు నిలబడి 'సదస్సు'లో పత్రసమర్పణ చేసినట్లు చెయ్యమనడం, సమర్పణ చేసిన తర్వాత ఆ పత్రంపై చర్చ జరిగేటట్లు చూడ్డం వంటివి చేస్తుంటాం. ఇదంతా అధ్యాపకుని పర్యవేక్షణలోనే జరుగుతుంది. ఇది మరొక పద్ధతి.

విద్యార్థుల్లో ఉన్న సృజనశక్తిని బహిర్గతం చెయ్యడానికి వీలుగా తమజీవితానుభవాల్ని ఒక సృజనాత్మక ప్రక్రియ రూపంలో రాసుకొని రమ్మని కూడా ఒక ఎసైన్మెంటునిస్తుంటాం. దానివల్ల వారి జీవితాన్ని ఒకసారి వాళ్ళే రాసుకొనేటప్పుడు వారిలో ఉన్న 'సృజనకారుడు' బయటకొస్తుంటాడు. అది వాళ్ళని వాళ్ళు సరిచేసుకోవడానికి, తమ బాధ్యతల్ని, తమ ఆశయాల్ని, తమ లక్ష్యాల్ని నిరంతరం గుర్తుచేసుకొని ఉత్తమ పౌరులుగా రూపొందడానికి ఈ పద్ధతి సహకరిస్తుంది. ఈ పద్ధతిని కూడా అనుసరిస్తుంటాం.

ఒక్కొక్కసారి ఒక్కొక్కరికి ఒక్కొక్క పుస్తకాన్నిచ్చి, చదువుకొని రమ్మంటాం. ఆ పుస్తకాలన్నీ టీచర్ కూడా చదవాల్సిందే. ఆ పుస్తకాలపై ఎసైన్మెంటు రాసుకొని రమ్మనడమో, ఆ పుస్తకంపై మాట్లాడమనడమో చేస్తుంటాం. దానివల్ల పుస్తకాల్ని చదవడం, ఎలాంటి పుస్తకాల్ని చదవాలో సూచించడం, చదివిన పుస్తకాల్ని ఎలా అవగాహన చేసుకోవాలో నేర్పడం, ఎలా రాయాలో, ఎలా మాట్లాడాలో చెప్పడం వంటివన్నీ ఈ పద్ధతి ద్వారా నేర్పుతుంటాం. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, గ్రూపు డిష్కషన్ వంటి బోధనాపద్ధతుల్ని సర్వసాధారణంగా అనుసరిస్తుంటాం.

ఇలాంటి అనేక పద్ధతుల్లో కొనసాగుతున్న తరగతిబోధనలో భాగంగానే విద్యార్థి సదస్సు కూడా నిర్వహించాను. చాలా సంవత్సరాలుగా ఒక పుస్తకాన్ని అందరిచేతా చదివించి, దానిపై పుస్తకాన్ని చదివిన అందరి ముందూ నిలబడి ఆ పుస్తకంలో ఒక అంశం గురించి మాట్లాడే పద్ధతిని అనుసరిస్తుంటాను. సాధారణంగా విద్యార్థులకు సులభంగా అవగాహన కావడం కోసం నవలల్ని, కథల్ని చదివిస్తుంటాను. మరికొంతమంది విద్యార్థులు కావ్యాల్ని, వచన కవిత్వాన్ని, నాటకాల్ని కూడా ఎంపికచేసుకుంటారు. ఇప్పటికే నేను గోపీచంద్ 'అసమర్థుని జీవయాత్ర', నవీన్ 'అంపశయ్య', బుచ్చిబాబు 'చివరికి మిగిలేది', చలం 'మైదానం', చిలుకూరి దేవపుత్ర 'పంచమం', కళ్యాణరావు గారి 'అంటరానివసంతం', కేశవరెడ్డి 'మునెమ్మ' మొదలైన నవలల్ని పాఠ్యాంశంలో భాగంగా చదివించాను. కొన్నింటిపై విద్యార్థి సదస్సులను కూడా నిర్వహించాను.

‘తెలుగు సాహిత్యవిమర్శ–మౌలికలక్షణాలు’ నా ప్రత్యేక బోధనాంశం. సాధారణంగా దానిలో భాగంగా విద్యార్థుల చేత అనేకరచనల్ని చదివిస్తూ, రాయిస్తూ, మాట్లాడిస్తూ ఉంటాను. 2015లో ఆచార్య **తుమ్మల రామకృష్ణ**గారు మిగతా కోర్సులను బోధించడం, శాఖాధ్యక్షులుగా కొన్ని అధికారిక, అత్యవసర సమావేశాల్లో పాల్గొనవలసి ఉండటం వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా **TL 523** *‘ఆధునిక సాహిత్యం (కల్పనాసాహిత్యం)* పాఠం నన్ను చెప్పమన్నారు. వీలున్నప్పుడు ఆయన కూడా కొన్ని క్లాసులు తీసుకుంటానన్నారు. అలాగే చేశారు కూడా! అది ఆప్షనల్ కోర్సు. ఆ సెమిస్టర్ లో సుమారు 51 మంది ఆ కోర్సు తీసుకున్నారు. దాన్ని మరిచిపోకుండా చేయాలనుకున్నాను. అందువల్ల ఆ యేడాది ‘కల్పనాసాహిత్యం’ పాఠం చెప్పడంలో భాగంగా ఈ విద్యార్థి సదస్సుని రూపకల్పన చేశాను. విద్యార్థులంతా చదవాల్సిన నవల కందుకూరి వీరేశలింగంగారి  నవల ‘రాజశేఖరచరిత్ర’. అందువల్ల దాన్ని అందరి చేతా చదించాను. క్లాసులో ముందుగా అందర్నీ చదివారో లేదో పాఠంలో భాగంగా అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు, పాత్రలు అడుగుతూ టెస్ట్ చేసేవాణ్ణి. చాలా మంది పుస్తకం చదవడం తప్పించుకోవాలనుకున్నా, కుదరదని భావించి చదివారు. ఆ నిర్ధారణకు వచ్చిన తర్వాత ఒకరోజు వాళ్ళతో విద్యార్థి సదస్సు నిర్వహించుకుందామని, దాన్ని ఒక సెలవురోజున పెట్టుకుందామని  ప్రకటించాను.

25 సెప్టెంబర్ 2015, శుక్రవారం యూనివర్సిటికి సెలవు. ఆ రోజంతా విద్యార్థుల కోసమే ఉపయోగించుకోవచ్చునుకున్నాను. సాధారణంగా ప్రత్యేక తరగతులు తీసుకుంటుంటాం. అలాంటప్పుడు ఒకటి, రెండు గంటలు తీసుకోవడం జరుగుతుంది. ఒక సదస్సు అనుకుంటే ముందుగానే రోజంతా ఖాళీ చేసుకోవాలి. అందువల్ల ఆరోజు ప్రత్యేకతరగతులు ఎవరూ తీసుకోవడం లేదని నిర్ధారణ చేసుకున్నతర్వాత విద్యార్థి సదస్సు నిర్వహించుకుందామని ప్రకటించాను.

ఆ రోజు ఉదయం 8.00 గంటలకే విద్యార్థులంతా వచ్చారు. వారితో పాటు నా దగ్గర పరిశోధన చేస్తున్న ఆదినారాయణ, ఉమేశ్, చంద్రమౌళి, సుమలత మొదలైన వాళ్ళు కూడా  వచ్చారు. ఎం.ఏ. విద్యార్థులే తమకు కావలసిన టీ, కాఫీలను ఏర్పాటు చేసుకున్నారు. మధ్యాహ్నం హాస్టలుకి వెళ్ళి భోజనం చేసి వచ్చేశారు. ఆరోజు ఒక పండుగలా ఆ సదస్సుని నిర్వహించారు. వాళ్ళతో పాటు నేను కూడా పొద్దున్నుండీ, సాయంత్రం వరకూ ఉన్నాను. దగ్గరుండి  విద్యార్థులంతా ఆ సదస్సుని జరుపుకునేలా సమన్వయం చేశాను. మధ్యమధ్యలో వాళ్ళడిగే ప్రశ్నలకు సమాధానాలెలా ఇవ్వాలో, ఎలా ఇవ్వకూడదో, ఎలాంటి ప్రశ్నలు అడగాలో, ఎలాంటివి అడగకూడదో చెప్పేవాణ్ణి. మొత్తం విద్యార్థుల చేతనే ఆ సదస్సుని నిర్వహించుకునేలా చేశాను. సదస్సు పూర్తయ్యేసరికి వాళ్ళ కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపించింది. తమ పత్రాలను టైపుచేసి  పంపిస్తామని, దాన్ని పుస్తకంగా తీసుకురమ్మని కోరారు. నాకు వాళ్ళ ఆశను తీర్చాలనిపించింది. అయితే, కొంతమంది పత్రాలను సమర్పించినా, కొంతమంది నాకు వాటిని అందించలేదు. మరికొన్ని ప్రచురణార్హతపొందేలా లేవు. అందువల్ల ‘ఫర్వాలేదు’ అనిపించిన వాటిని తీసుకున్నాను. ఈ వ్యాసాల్లో చాలా వరకు భాషాపరమైన దోషాలు చాలా ఉన్నాయి. చాలావరకు సరిదిద్దేప్రయత్నం చేశాను. మొత్తం వ్యాసం అంతా సరిదిద్దితే, వాళ్ళు రాసినవ్యాసం రూపురేఖలన్నీ మారిపోతున్నాయి. అందువల్ల కొంతవరకే ఎడిట్ చేశాను. సగం వరకు ప్రూఫ్ రీడింగ్ చూసిన డా॥ఎం.మంజుశ్రీ, ఈ వ్యాసాల్లో ఉన్న వాక్యదోషాలను గుర్తించారు. అటువంటివి కొన్నింటిని ఎడిట్ చేశాను.శ్రమ అయినప్పటికీ ఈ వ్యాసాల్ని e-Bookగా తీసుకురావాలనుకున్నాను. దీనిలో భాగమే ఈ పుస్తకం.

పాఠకులు ఈ పుస్తకంలోని వ్యాసాల్ని విద్యార్థుల తొలి సారిగా రాసిన రచనలుగా వాటిగా గుర్తించాలి. ఎం.ఏ. సెకండియర్ విద్యార్థుల స్థాయిని దృష్టిలో పెట్టుకోవాలి. వాళ్ళని ప్రోత్సాహించడం కోసం ఈ ప్రయత్నం చేశాను. వాళ్ళలో నూతనోత్సాహం కలుగుతుందని ఆశిస్తున్నాను. కనుమరుగైపోతున్న పుస్తకపఠనాన్ని పెంచడానికి, ఒక పుస్తకంపై అనేక కోణాల్లో ఆలోచించడానికి ఈ ప్రయత్నం దోహదపడుతుందని విశ్వసిస్తున్నాను. విద్యార్థుల్లో

ఉండే సృజనశీలతను రకరకాలుగా బయటకు తీయడానికి ఉన్న మార్గాల్లో ఇదొకటి అనుకుంటున్నాను. సదస్సు కోసం ఎంపిక చేసుకున్న 'రాజశేఖరచరిత్ర' గురించి రెండుమాటలు మాట్లాడుకోవాలి.

తెలుగు నవలా సాహిత్యంలో కందుకూరి వీరేశలింగం రాసిన 'రాజశేఖరచరిత్ర'కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. తెలుగులో తొలి తెలుగు నవల ఏది? అనే ప్రశ్నతలెత్తినప్పుడల్లా ఈ నవల గురించి ప్రస్తావించక తప్పదు. Oliver Goldsmith *The Vicar of Wakefield* నవలను 1761 నుండి 1762 వరకు రాసి, ఆ తర్వాత 1766 ప్రచురించారు. దీనిలో ఉన్న ఇతివృత్తంతో చాలా పోలికలు రాజశేఖరచరిత్రలో కనిపిస్తాయి. కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు ఈ నవల గురించి 'వివేకచంద్రికా విమర్శనం'లో లోతైన చర్చ చేసి, వీరేశలింగం గారు 'వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్'ని అనుసరించారని వెల్లడించారు. నిజంగా ఈ నవల అనుసృజనా? అనుకరణా? అనుసరణా? అనువాదమా? స్వతంత్రమా? తొలి తెలుగు నవల అవుతుందా? మొదలైన ప్రశ్నలకు సమాధానాలు తెలియాల్సి ఉంది. ఇవన్నీ విద్యాపరమైన చర్చల్లో భాగంగా చేయడం వల్ల విద్యార్థులకు శాస్త్రీయమైన, హేతుబద్ధమైన ఆలోచనా ధోరణులు అలవడతాయి. అందువల్ల ఇంటర్నల్ పరీక్షలో భాగంగా ఓ 'విద్యార్థి సదస్సు'ని పెట్టుకుందామని ఉత్సాహపరిచాను. వాళ్ళ ఆలోచనలు నవ్యంగా, పదును పెట్టుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉన్నాయనిపిస్తుంది.

ఇప్పటికే రాజశేఖరచరిత్ర నవల గురించీ, వీరేశలింగంగారి రచనల గురించీ ఎన్నో పరిశోధనలు జరిగాయి. వాటిలో చాలావరకు ప్రచురితమైయ్యాయి కూడా! కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి, మొదలి నాగభూషణశర్మ, పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, అక్కిరాజు రమాపతిరావు, కొత్తపల్లి వీరభద్రరావు, ఆరుద్ర మొదలైనవాళ్ళెంతోమంది వీరేశలింగంగారి రాజశేఖరచరిత్ర నవలను విశ్లేషిస్తూ రచనలు చేశారు. వాటి అన్నింటినీ ఎం.ఏ.స్థాయి విద్యార్థులు చూసారనుకోలేం.కానీ, నవలను చదివి తమ స్వచ్ఛమైన అభిప్రాయాల్ని వ్యక్తీకరించేప్రయత్నం చేశారనిమాత్రం చెప్పగలం. అయితే, వీరిలో కూడా కొంతమంది నవలపైనా, వీరేశలింగం రచనపైనా వచ్చిన కొన్ని రచనలను చదివినట్లూ వాళ్ళ అభిప్రాయాలు చూస్తే తెలుస్తుంది. వీటితో పాటు తాము పాఠాలు, వివిధ ప్రసంగాలు విన్నప్పుడు, కొన్ని పుస్తకాలను చదివినప్పుడు తెలుసుకున్న భావాల్ని కూడా తమ భావాలుగా చెప్పే ప్రయత్నం చేశారు. చాలా కొద్దిమంది మాత్రమే ఆ అభిప్రాయాలెవరివో చెప్పేప్రయత్నం చేశారు. ఎం.ఏ.స్థాయి కనుక, పరిశోధన పద్ధతుల్ని తెలుసుకుంటే భావచౌర్యం తప్పని గుర్తిస్తారు. అవన్నీ మరింత ఉన్నతస్థాయికి వచ్చేటప్పటికి వాళ్ళే తెలుసుకుంటారు. ప్రస్తుతానికి వారు వెలిబుచ్చిన అభిప్రాయాల్ని చూస్తే, వీళ్ళలో చాలామంది ఇదే పట్టుదలతో కృషిచేస్తే, భవిష్యత్తులో గొప్ప సాహితీవేత్తలవుతారనే ఆశను కల్గిస్తున్నారు. అటువంటి కొన్ని అభిప్రాయాలను ఇక్కడ పేర్కొంటున్నాను.

*"రాజశేఖరచరిత్ర రచించే నాటికి రచయిత వయస్సు ముప్పై. ఇంచుమించుగా ఈయన 20 ఏండ్ల వయస్సులోనే గ్రంథ రచనని ప్రారంభించారు. ఈ నవలను చదివినట్లయితే ఈయనకి పూర్వసంప్రదాయం మీద అభిమానం ఈయన్ని పూర్తిగా వదలలేదని స్పష్టమవుతుంది. అందువల్లనే శ్రీకారంతో ప్రారంభించారు."* (పుట: 40) అనే అభిప్రాయం సాహిత్య మూల్యాంకనానికి సంబంధించింది.

*"19 వశతాబ్దానికి ముందు స్త్రీలు సమాజంతో ఎటువంటి సంబంధం లేకుండా వంటిల్లుకి మాత్రమే పరిమితం అయ్యారు. 19 వశతాబ్దం ఉత్తరార్థంలో సమాజం సాహిత్యాలలో స్త్రీ సమస్యలను పట్టించుకున్న ప్రథమ రచయిత కందుకూరి. సంఘసంస్కరణలు సాహిత్యకారుల రచనల ద్వారా స్త్రీలను చైతన్యవంతం చేయటానికి ఎంతోగాను కృషి చేశారు."* (పుట:9) అని సాహితీవేత్తలు, చరిత్రకారుల ద్వారా గుర్తించిన అంశాలను తమ పత్రాల్లో తమ అభిప్రాయాలను బలాన్నిచ్చేటట్లు ఉపయోగించుకోగలిగారు. *"స్త్రీ తన్ను తాను కాపాడుకోవటానికన్నా చదవాలి. స్త్రీకి విద్య తప్పని సరిగా అవసరం. స్త్రీ విద్య పట్ల ఆయనకున్న గొప్ప అభిమానాన్ని రాజశేఖరచరిత్ర నవల ద్వారా తెలియపరిచాడు."* (పుట:10) అని కందుకూరి వీరేశలింగం స్త్రీవిద్యకు అందించిన తోడ్పాటుని గుర్తించారు.

*"తెలుగుదేశాన్ని సంస్థానాలు పరిపాలిస్తున్న కాలంలో విద్య అనేది అందరికీ అందని కాలంలో సమాజంలో ఉన్నటువంటి అనేకరకమైన దురాచారాలలో మూఢవిశ్వాసాలు, బాల్య వివాహాలు సమాజానికి చీడపురుగ్గా ఉన్నకాలంలో*

సాహసోపేతమైన పనిగా భావించి తనరచనల ద్వారా సమాజ పురోభివృద్ధికై బీజాలు వేసిన వ్యక్తిగా మనం కందుకూరి వీరేశలింగం గారిని చెప్పుకోవచ్చు. తదనంతర కాలంలో వీరశలింగం గారు తెలుగు కవులకు మార్గదర్శకుడయ్యాడు. ఆ కాలంలో కొందరు దొంగ సన్యాసుల వల్ల ప్రజలు ఏవిధంగా మోసపోయారో, సన్యాసులు అమాయకపు ప్రజలను ఏవిధంగా మాటలతో మభ్య పెట్టి మోసంచేసేవారనే విషయాలను కందుకూరి వీరేశలింగం గారు రాసిన రాజశేఖర చరిత్ర అనే నవలలోని కొన్ని పాత్రల సంఘటనల ద్వారా తెలియజేస్తు" న్నారని (పుట:35) గుర్తించేలా చేసిందీ నవల. "ఈ నవల ద్వారా ఆనాటి మూఢ విశ్వాసాలను, భైరాగుల మోసాన్ని, భూతవైద్యాన్ని, జ్యోతిష్య, వాస్తు శాస్త్రాలపై ప్రజలకు గల మూఢ విశ్వాసాల్ని, ఆచార వ్యవహారాలను మొదలైన అంశాలను వివరించారు." (పుట:19) అని తెలుసుకున్నారు.

"రాజశేఖర చరిత్ర నవలలో నేను తీసుకున్న సుబ్రహ్మణ్యం పాత్ర నేటి కుటుంబాలలో అనేక మంది కొడుకులలో కనిపిస్తుంది. ఆ విధంగా రచయిత సమకాలీన సమాజాన్నే కాకుండా, కుటుంబ సంబంధాల్ని చిత్రించడంలో గొప్పనైపుణ్యాన్ని ప్రదర్శించారని అభివర్ణించవచ్చు." (పుట: 11) అని కుటుంబం గొప్పతనాన్ని విద్యార్థులకు గుర్తుచేసేలా చేసిందీనవల. సుబ్రహ్మణ్యాన్ని దొంగగా ముద్రవేసినప్పుడు, ఆ సమస్యనెలా ఎదుర్కొన్నాడో దాని గురించి విద్యార్థులు పత్రాన్ని రాస్తూ 'ఏంతటి తెలివిగలవారైనా కూడా ఎక్కడో ఒకచోట ఇలాంటి సమస్యను ఎదుర్కొంటారని ఈ నవలలో సుబ్రహ్మణ్యం పాత్ర ద్వారా వీరేశలింగంగారు పాఠకులకు తెలియజేసారు." (పుట: 12)అని వ్యాఖ్యానించగలిగారు.

"ఈ నవలలో శంకరయ్య పాత్ర అతి ముఖ్యమైనది కాకపోయినా ఒక విశిష్టమైన మనస్తత్వం కలిగినది. రాజశేఖరుడి మిత్రుడు, బావమరిది దామోదరయ్య వృత్తాంతాన్ని చెప్పడానికి అతని కొడుకుగా ఈ పాత్రను సృష్టించిన విధానం బాగుంది అని చెప్పవచ్చు. సమాజంలో జాతకాలపిచ్చిని, దాని ద్వారా జరిగే మోసాలను ఈపాత్ర ద్వారా గుర్తించేలా చేశాడు రచయిత." (పుట: 24)అనడంలో విద్య శాస్త్రీయమైన ఆలోచనల్ని కలిగిస్తుందని, అది ఈ సదస్సులో విద్యార్థులు అవగాహన చేసుకున్నారని భావించవచ్చు.

"అతన్ని (నీలాద్రిరాజుని) విద్యాబుద్ధులు నేర్పించడానికి ఒక గురువు దగ్గరకు పంపుతారు. ఆ చదువురాని పంతులు (గురువు) పిల్లలకు విద్య నేర్పక వాళ్లను బాగా కొడుతుంటాడు. ఆ దెబ్బలకు భయపడి నీలాద్రిరాజు ఆ పంతులు గారికి డబ్బు ఆశ చూపించేవాడు. పంతులు ఆ డబ్బుకు ఆశపడి అతని ప్రవర్తనను దాచిపెట్టి, అతను చాలా బుద్ధిమంతుడని తల్లిదండ్రులకు అబద్ధాలు చెప్పడం వలన గురువు గారు కూడా పరోక్షంగా అతని జీవితం నాశనం కావడానికి కారణమయ్యాడు. చిన్ననాటి తన పెంకితనానికి, అల్లరిచిల్లరిగా తిరిగాలనుకునే విచ్చలవిడి మనస్తత్వానికి గురువుగారి ప్రవర్తన కూడా తోడవ్వడం వలన నీలాద్రి రాజుకు చదువు అంటేనే ఒక భయం, అసహ్యం ఏర్పడింది. అతనికి చదువు సంధ్యలు అబ్బలేదు. ఒకవేళ అతను విద్యను అభ్యసించి ఉంటే అతనికి మంచి, చెడులను గుర్తించగలిగే జ్ఞానం అలవడేది. విచక్షణతో ప్రవర్తించగలిగేవాడు. సమాజాన్ని మోసం చేయాలనే ఆలోచనవచ్చేది కాదు. విద్య నిజమైన నైతికవిలువలకు దారిచూపేలా ఉండాలి. అలా ఉంటే అతని జీవితం సన్మార్గంలో ఉండేది కావచ్చని నాకు అనిపించింది." (పుట: 17) అనుకోగలగడం నేటి విద్యార్థులు సక్రమంగా ఆలోచిస్తున్నారనడానికి నిదర్శనం.

"రుక్మిణి చాలా అమాయకంగా కనిపించినప్పటికీ, తనకు ఒక సమస్య వచ్చేసరికి ఆమెలో దాగివున్న ధైర్యగుణం, సాహసం బయటపడతాయి. అడవిలో క్రూరమృగాల మధ్యగాని, పురుషుని బట్టలు వేసుకోవడం వల్ల ఆమె సాహసాన్ని తెలియజేస్తాయి. పురుషుని వేషంలో ఉన్నది ఒక అమ్మాయి అనే విషయం ఎవరు కనిపెట్టలేనంతగా తన మాట తీరులోగాని ప్రవర్తనలోగాని ఏ మాత్రం ఇతరులకు సందేహం రాకుండా ప్రవర్తిస్తుంది. ఇందులో ఆమె చాకచక్యం కనపడుతుంది...(పుట:6) రుక్మిణిని ఎంత అమాయకురాలనుకుంటామో అంత కంటే తెలివైనదని మనకు తెలుస్తుంది. పైకి అమాయకంగా కనిపించే వాళ్ళంత అమాయకులు కాదు అదే విధంగా తెలివిగా మాట్లాడేవాళ్ళు తెలివైన వాళు ్ళకాదు అని రుక్మిణి ద్వారా తెలుస్తుంది... ఇందులో వీరేశలింగం మనకు కొన్నివిషయాలను తెలియజేశాడు. మొదటిది మనకు ఆపద వచ్చిందని ఎవరూ తోడులేరని, ఒంటరిగా బతకలేమని దు:ఖంతో క్రుశించి, నశించి పోకుండా

ధైర్యంగా తన సమస్యను తాను పరిష్కరించుకోవాలి. రెండవది ఆత్మహత్య మహాపాపమని గ్రహించడం. ఎన్నో జన్మల తర్వాత మనిషి జన్మ అంటారు పెద్దలు. అలాంటి మానవ జన్మను మనకు ఏదో ఆపద వచ్చిందని మన చేతులతో మనమే మనల్ని చంపుకుంటాం. ఇలా చనిపోకుండా ఈ రుక్మిణి పాత్రద్వారా మనకు ధైర్యాన్ని నూరిపోశారు" (పుట:7) అని విద్యార్థులు భావించగలగడం కంటే ఈ విద్యార్థి సదస్సు పొందాల్సిన గొప్ప ప్రయోజనం ఏముంది?

"ధర్మం, నీతి, సత్య ప్రవర్తన వంటి అంశాలను ఒక చిన్న పాత్ర ద్వారా తెలియచేశారు. మేలును కాంక్షిస్తే అందరికి మేలు జరుగుతుందన్న జీవిత సత్యాన్ని, మానవత్వాన్ని సుబ్బారాయుడు సిద్ధాంతి పాత్ర ద్వారా రచయిత ఒక జీవిత సత్యాన్ని పలికించాడు."(పుట:22) అని విద్యార్థులు గ్రహించగలిగారు. "రాజశేఖర చరిత్రలోని సిద్ధాంతి పాత్ర వీరేశలింగం గారి సంఘసంస్కరణాభిలాష, మూఢ విశ్వాసం పట్ల ఆయనకు ఉన్న విముఖతను తెలియపరచటానికి ఒక సాధనం అయ్యింది." (పుట: 28) అని సాహిత్యాన్ని సామాజిక సంస్కరణకు ఒక ఆయుధంగా ఉపయోగించుకోవచ్చని తెలుసుకున్నారు. "సీత వివాహ సంబంధాన్ని పాడుచేశాడని రాజశేఖరుడు కృష్ణగజపతిరాజును అవమానించినా, మేలు చేసినా తనను వ్యతిరేకించిన రాజశేఖరుని పై కోపగించుకోకుండా పలు విషయాలలో సహాయం చేస్తాడు. అంటే "ప్రజలు అవివేకంతో తప్పులు చేసినా వాటిని రాజు అర్థం చేసుకుని అందులోని లోపాలను ప్రజలకు తెలియజేయాలి అది రాజు గారి కర్తవ్యం" అనేది ఈ పాత్ర ద్వారా తెలుస్తుంది." (పుట:32) అనే వ్యాఖ్య ద్వారా పాలకులెలా ఉండాలో కూడా విద్యార్థులు తెలియజేస్తున్నారు.

"దొంగల రూపంలో ఉన్న సన్యాసులు సామాన్య ప్రజలకు తెలియకుండా మంచిసైన్స్ ట్రిక్స్‌ని ఉపయోగించుకుంటారు. ఇది మనదేశంలోనే కాక అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఉంది. కానీ, వాళ్ళు చిన్న చిన్న ఆనందాలకోసం ఇలాంటివి ఉపయోగించుకుంటే, మన దేశంలో వాటిని కొందరు దొంగసన్యాసులు కొందరిని దోచుకోవడానికి ఈ ట్రిక్స్ ఉపయోగించుకుంటున్నారు. అది అంతవరకే ఆగకుండా వ్యక్తులను హింసించే విధంగా ఇది తయారయ్యింది. ఇలాంటి విషయాలను పసిగట్టిన కందుకూరి వీరేశలింగం గారు ఈ రాజశేఖర చరిత్ర నవలలో వాటిని ప్రస్తావిస్తూనే, వీటి ప్రాబల్యం ఎక్కువగా ఉన్నకాలంలోనే వీటిని ఖండించి, మోసాల్ని బహిర్గతం చేయాలని చెప్పటానికి ఆధారమే ఈ రాజశేఖర చరిత్ర అని చెప్పవచ్చు." (పుట: 37 ) అని విద్యార్థులు అనగలిగారంటే, సమకాలీన సమాజం పట్ల వారికున్న అవగాహన తెలుస్తుంది.

"కందుకూరి వీరేశలింగం గారు నారాయణమూర్తి పాత్ర ద్వారా మిత్రద్రోహం ఏ విధంగా చేస్తారో మనకు ఈ నవలలో కళ్ళకు కట్టినట్లు చిత్రించారు."(పుట:38) "రాజశేఖరుని గృహవర్ణన ద్వారా నాడు వాస్తుప్రకారం ఇళ్ళను కట్టుకోవడానికే అత్యధిక ప్రాధాన్యాన్నిచ్చేవారనీ, ఇంటిలో పురాణాలు, కావ్యాలు చదువుకోవడానికి దాచుకునేవారనీ, దేవుళ్ళపటాలు చూడ్డం ద్వారా మంచి జరుగుతుందని భావించేవారని ఇలా రకరకాల భావాలతో నాడు సంప్రదాయ బ్రాహ్మణకుటుంబాల ఇళ్ళు ఉండేవనీ చెప్పడానికి గృహవర్ణన ఉపయోగపడుతుంది. అంతేకాకుండా రాబోయే కథలో ఇలాంటి సౌకర్యాలు లేని ఇంటిలో రాజశేఖరుడు నివసిస్తాడు. ఈ వాస్తుప్రకారం కట్టిన ఇంటిలో శుభాలే కలుగుతాయనీ, వాస్తులేకపోతే అశుభాలు కలుగుతాయనేది అంతా భ్రమ అని చెప్పడానికి కూడా ఈ గృహవర్ణన చేసిఉండొచ్చనుకుంటున్నాను." (పుట:45) అనేది చక్కని విశ్లేషణ.

"రాజశేఖరుడు తాను కలుసుకున్న వ్యక్తుల వల్ల, తాను ఎదురుకున్న సంఘటనల వల్ల లోకం పోకడలు బాగా అర్థం చేసుకోగలుగుతాడు. మఠాధిపతుల డాంభిక ప్రవర్తనలు, ప్రశ్నలు చేప్పేవారి మోసాలు, గ్రామ దేవతల జాతరులలోని మౌఢ్యాలు, శకునాలు నమ్మేవారి మూర్ఖ ప్రవర్తనలు, పాచకులు, యాచకులు, బడిపంతుళ్ళు, నాటు వైద్యులు మొదలైన వారిని ఈ నవలలో చాలా చక్కగా వివరించారు విరేశలింగంగారు.'... ఈ నవలలోని రాజశేఖరుడు కూడా విద్యాజ్ఞానాన్ని కలిగి ఉండి కూడా బైరాగి చెప్పే మాటలు విని, వెండి వస్తువులను బంగారం చేస్తాననగానే బైరాగి మాటలు నమ్మి, తన కుటుంబ పరిస్థితులు అస్తవ్యస్తం చేసుకుంటాడు. నేటి సమాజంలో కూడా అనేక మంది

విద్యావంతులు, శాస్త్రవేతలు, రాజకీయనాయకులు అందరు కూడా దొంగ సన్యాసులను నమ్మడం, వారు చేసే అకృత్యాలకు భాగస్వాములవ్వడం జరుగుతుంది.' (పుట:52)"గతకాలం వర్తమానానికి సంప్రదాయం అనే విధిని అందిస్తుంది. అయితే, గతంలో ఘనమైందిగా అనిపించిన సంప్రదాయం లేదా ఆచారం వర్తమానంతో మూఢ విశ్వాసంగా మారవచ్చు. ఉదాహరణకి రాజశేఖరచరిత్ర నవలలో రాజశేఖరుడు రుక్మిణి వివాహం బాల్యంలో జరిపించాడు. అది అప్పటి సమకాలీన సమజానికి ఒక సంప్రదాయమే కావచ్చు. కాని నేడు ఇదొక దురాచారం.కాబట్టి గతాన్ని గతం దృష్టితో కాకుండా వర్తమాన దృష్టితో చూడాలి... ఉదాహరణకి శిశిరంలో రాలిన ఆకుల్ని చూసి బాధపడివాటిని జిగురుతో (గమ్) అతికించడం ఎంతటి మూర్ఖత్వం అనిపించుకుంటుందో ఆవిధంగానే కాలక్రమంలో కనుమరుగవుతున్నకొన్ని సంప్రదాయాల్ని వర్తమాన సమాజంపై రుద్దడం కూడా అంతేమూర్ఖపు పనిలాంటిది. ఒకవేళ ఆ చెట్టులో చేవ ఉన్నట్టయితే అది మళ్ళీ చిగురిస్తుంది. ఆవిధంగానే పాత ఆచారాలు సంప్రదాయాలు పోయినప్పటికి వాటిస్థానంలో కొత్తవి వచ్చి చేరతాయని మనం గమనించాలి. (పుట:53)

'సమాజంలో నాటికి నేటికి సాటి మనిషి వేరొక మనిషిని దోచుకోవడం, ధన వ్యామోహంలో పడి హత్యలకు పాల్పడడం, స్త్రీలపై అకృత్యాలకు పాల్పడి సంఘ విద్రోహిగా మారడం నాటి సమాజంలో కూడా జరిగాయన్న వాస్తవం ద్వారా నైతిక విలువలు ఏవిధంగా పతనమయ్యాయనే విషయాన్ని రాజశేఖర చరిత్రలో చూడవచ్చు." (పుట:67)"ఈ నవలలో రాజశేఖరుడు తన దాన గుణం చేత కొంత,ముఖస్తుతులకు లొంగి పోయి మరికొంత అపాత్రాదానం చేసి తన ధనాన్నంతటిని కోల్పోయి చివరకు బీదవాడవుతాడు. రాజశేఖరుని వల్ల లాభం పొందిన వారందరూ అతడు ధనాన్ని కోల్పోయిన తర్వాత ఏవిధంగా ప్రవర్తిస్తాడో తెలియజేస్తుంది" (పుట:68)

"ఆనాడు దేవదాసీలకు సమాజంలో వేదపండితులకు ఉన్నంత గౌరవం ఉండేది. కానీ, క్రమేసీ పరిస్థితుల తీరు పూర్తిభిన్నంగా మారిపోయాయి. నీడపట్టున పెరిగిన ఆ యువతుల అందాలు పాలకుల్ని స్థిమితంగా ఉండనివ్వలేదు. అందాల భరిణెల్లాంటి అమ్మాయిలతో విందుకోసం పన్నాగం పన్నారు. దైవం కోసం నేర్చుకున్న న ృత్యం రాజులను సంతోషపెట్టేందుకు పరిమితమయింది. చివరికి దేవదాసీలు పాలకుల కామవాంఛ తీర్చే నర్తకి అవతారమెత్తారు...కొన్నియేండ్ల తరువాత రాజ్యాలు పోయి జమిందారి వ్యవస్థ వచ్చింది. రాజ్యాలు చిన్నచిన్న ప్రాంతాలుగా మారి జమిందారుల ఆధీనంలోనికి వచ్చాయి. కళావంతులు కూడా ధనంకోసం జమిందారులకు అనుకూలంగా ఉండేవారు...నాటి రాణులతో పోలిస్తే దేవదాసీలు సకల కళల్లో నేర్పుకలవారు. వీరు తమ జానతనం, గానం, నృత్యంతో కట్టిపడేసేవారు. దూరప్రాంతాల నుండి వచ్చి, పెద్దాపురంలో నివసించే రాజులుండేవారు. అయితే, సామాన్య జనులకి కళావంతులని చూడడం అందనిద్రాక్షే. జమిందారీ కుటుంబంలో జరిగే కార్యక్రమాల్లో వీరితో ప్రదర్శనలు చేయించి తమగొప్ప చాటుకునేవారు. మేజువాణి

''రాజశేఖర చరిత్రలో ప్రధాన పాత్ర అయిన రాజశేఖరుని పాత్ర ఎంతో వైవిధ్యమైనది. రాజశేఖరుడు పాత్ర చిత్రణలో వీరేశలింగం పంతులుగారి తాతగారైన 'వీరేశలింగం' గారి వ్యక్తిత్వాన్ని ద ృష్టిలో పెట్టుకున్నట్లు కనబడుతుంది. ఆనాటి సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలను, దురాచారాలను ఎత్తిచూపడానికి దానికి అనుగుణంగా ఈ రాజశేఖర చరిత్ర నవలను కందుకూరి తీర్చిదిద్దినట్లు కనిపిస్తుంది." (పుట:90)

"అప్పటి కాలంలో స్త్రీ కి ఇంటిని చక్కబెట్టుకోవటం, వంటచేయటం, ఇంట్లో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే మూఢవిశ్వాసాలను నమ్మి, గుళ్ళ చుట్టూతిరగడం, భర్త,పిల్లలు ఇదేలోకం. ఇప్పటికాలంలో కూడా, కొంతమంది స్త్రీలకు ఇవే లోకం. అటువంటి స్త్రీయే ఈ నవలలోని మాణిక్యాంబ. " (పుట:1) "రాజశేఖర చరిత్ర ఒక రకంగా ఆనాటి సాంఘిక సమస్యలను ప్రతిబింబించే ఒక దర్పణం లాంటిది." (పుట:91) "ప్రాచ్య, పాశ్చాత్య సాంఘిక జీవితాలను గుర్తు ఉంచుకొని వీరేశలింగంగారు కొన్ని మార్పులు చేసారు. ఈ మార్పులకు ప్రధానంగా రెండు కారణాలున్నాయి. ఒకటవది భిన్నసంస్క ృతులకు సంబంధించిన కథలవడం. రెండవది మూఢవిశ్వాసాలను పోగొట్టడం రచనోద్దేశ్యం కావడం.... రెండు నవలల్లోనూ నాయకుడు ధర్మవర్తనుడు. దరిద్రుడైన తరువాత కుటుంబంతో సహా ఊరిలో ఉండలేక గ్రామాంతరం వెళతాడు. అధికారంలో ఉన్నవారితో పొసగలేక చిక్కుల్లో పడతాడు. రాజశేఖరచరిత్ర లోని సుబ్రహ్మణ్యం జార్జ్ ను పోలి ఉంటాడు. ఆంగ్ల నవలలోని

*బర్చెల్ పాత్రను దృష్టిలో ఉంచుకొని రామరాజు పాత్ర రూపొందించబడిందనడానికి ఆధారాలున్నాయి. బర్చెల్ మారువేషంలో ఉన్న సర్ విలియం అనే ప్రభువు. మారువేషంలో ఉన్న పెద్దాపురం మహారాజే రామరాజు. ఇంగ్లీషు నవలలోని బర్చెల్ ఏవిధంగా ప్రిమ్రోజ్ కుటుంబాన్ని రక్షిస్తాడో,అదే విధంగా రామరాజు కూడా బర్చెల్ కుటుంబాన్ని రక్షిస్తాడు. ఆంగ్లనవలలోని బర్చెల్ కు చేతికర్ర ఎలాగో, తెలుగు నవలలోని రామరాజుకు చేతికత్తి అలాగ. బర్చెల్ థారన్ హిల్ బారి నుండి ప్రిమ్రోజ్ కూతుళ్ళను కాపాడినట్టు, రామరాజు కూడా రాజశేఖరుని కుమార్తెలను నీలాద్రిరాజు బారినుండి కాపాడాడు. ఇలాంటి సామ్యాలు కోకొల్లలు... ఆంగ్లనవలలోని థారన్ హిల్ తెలుగులో శోభనాద్రిరాజయ్యాడు. తెలుగునవలలోని శోభనాద్రిరాజు,కృష్ణగజపతిరాజుకి బంధువు. నీలాద్రిరాజుకు జెంకిన్సన్ కి పోలికలు చాలా ఉన్నాయి. ఇద్దరివి నీచ చరిత్రలే. ఇద్దరిలోనూ అంతిమంగా మార్పులొస్తాయి. ఒలీవియా పాత్రను దృష్టిలో ఉంచుకొని రుక్మిణిపాత్ర, సోఫియా పాత్రను దృష్టిలో ఉంచుకొని సీతపాత్ర సృష్టించబడ్డాయి. ఆంగ్లసమాజంలో వర్ణభేదాలు లేవు. గనుక ప్రిమ్రోజ్ పెద్దకుమార్తెను థారన్ హిల్ లేవదీసుకొని పోయి వివాహమాడినట్లు వర్ణితమైంది. (పుటలు: 94,95)* ఇన్ని ఆలోచనల్ని మన విద్యార్థులు వ్యక్తచేశారు. ఈ విద్యార్థులను మనం మరింతగా ప్రోత్సహిస్తే మెరికల్లాంటి సాహితీవేత్తలు తయారవుతారని ఆశించాను.ఆ లక్ష్యాలను ఎంతవరకూ సాధిస్తారో భవిష్యత్తే నిర్ణయిస్తుంది.

పుస్తకాన్ని తీసుకొస్తున్నాని చెప్పగానే మా తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణగారు విద్యార్థుల వ్యాసాలను పుస్తకంగా తీసుకొనిరావడంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తూనే, తమ సందేశాన్ని రాసిచ్చారు. ఆ సందర్భంలో ఆయన నాతో మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగంగారికి ఆనాటికే అంత ప్రగతిశీల దృష్టి ఎలా అలవడిందో లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కావ్య, ప్రబంధరచనలు విరివిగా వచ్చిన వందలాది సంవత్సరాల తెలుగు సాహిత్యంలో వచనంలో రచన రాయడమే సాహసమన్నారు. దానికి 'వచన ప్రబంధం' అనిపేరుపెట్టారు. అప్పటికి తెలుగు సాహిత్యంలో 'నవల' అనేపేరు కొత్తది. ఆ ప్రక్రియను ప్రారంభించినప్పటికీ, దాని రచనా ప్రణాళిక చాలాబాగుంది. దాని గురించెవరైనా రాసారేమోనని పుస్తకాన్ని ఒకసారి చూశారు. దాని గురించి రాయాలంటే విద్యార్థుల స్థాయి సరిపోదేమోనని ఆ అంశాన్ని ఇవ్వలేదని చెప్పాను.అవన్నీ రావాల్సిన అవసరం ఉందన్నారు. నిజమే అనిపించింది. ఆ అంశంపై తర్వాత నేనే ఒక పరిశోధన వ్యాసం రాయడానికి ప్రయత్నిస్తానని అన్నాను.

ఈ సంచిక గురించి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ ( మాజీ వైస్ ఛాన్సలర్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం) గారి దగ్గర ప్రస్తావించినప్పుడు, విద్యార్థులను ప్రోత్సహించేటట్లు పుస్తకాన్ని ప్రచురిస్తున్నానని తెలియగానే అభినందించారు. కందుకూరి వీరేశలింగంగారు 'రాజశేఖరచరిత్ర'లో స్ట్రక్చర్ గురించి ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందనీ, దాన్ని సంపాదకీయంలో ప్రస్తావించమని సూచించారు. దానికోసం ఆర్.ఎస్.సుదర్శనం గారు రాసిన కొన్ని అభిప్రాయాలు కొత్త ఆలోచనలకు పాదులు వేస్తాయన్నారు. ఈ నవలలో సంస్కృతికి సంబంధించిన స్ట్రక్చర్ ఉదాత్తంగా ఉందనీ, దానిపై జరగాల్సినంత అధ్యయనం జరగలేదన్నారు. ఇవన్నీ రాజశేఖరచరిత్రకు సంబంధించిన అనేక పార్శ్వాలను తెలియజేస్తున్నాయి. వీటన్నింటినీ మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందనిపిస్తుంది. మంచి సూచనలు,సలహాలుఅందించిన వీరందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బాధ్యతాయుతంగా పత్రసమర్పణచేసిన వీరందరినీ అభినందిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో గొప్పసాహితీవేత్తలుగా ఎదగాలని ఆశీర్వదిస్తున్నాను.

**-డా॥దార్ల వెంకటేశ్వరరావు,**

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, **సంపాదకుడు,**

*రాజశేఖరచరిత్రనవల-వివిధదృక్కోణాలు,*

(విద్యార్థిసదస్సు : 2015-2016 బ్యాచ్ సంచిక),

**20-5-2017**

# మా జాతీయ సదస్సులకు తొలిమెట్టు ఈ విద్యార్థి సదస్సు

మా హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో నిరంతరం క్లాస్‌లు, ఇంటర్నల్, ఎండ్ సెమిస్టర్ పరీక్షలు, వీటికి తోడు నెట్, జె. ఆర్.ఎఫ్ వంటి పోటీపరీక్షలతో బిజీ బిజీగానే ఉంటాం. ఎం.ఏ. లో చేరిన దగ్గరనుండే మాకు రకరకాల పద్ధతుల్లో పాఠాల్ని బోధిస్తుంటారు. మా విశ్వవిద్యాలయంలో బోధనా పద్ధతులు చాలా వైవిధ్యంగా ఉంటాయి. విద్యార్థులలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను రేకెత్తించేలా మా అధ్యాపకులు పాఠ్యాంశాలను బోధిస్తుంటారు.

ఒక పుస్తకాన్ని చదువుకుని రమ్మని దానిపై చర్చ కొనసాగించటం, లేదా ఒక అంశాన్ని లోతుగా చర్చించటం వంటి పద్ధతుల్లో చాలా మంది అధ్యాపకులు బోధన చేస్తుంటారు.

మాకు ఎం.ఏ స్థాయిలోనే మౌఖిక పరీక్షలు నిర్వహిస్తుంటారు.

దాని ద్వారా పై స్థాయిలో జరిగే మౌఖిక పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి?

ఎలా వ్యవహరించాలి? ఎలా సమాధానాలు ఇవ్వాలి? అనే అంశాలతో పాటు, మౌఖిక పరీక్షలకు సంబంధించిన మెలకువలన్నీ ఎం.ఏ స్థాయిలోనే మేము నేర్చుకునేలా మా విశ్వవిద్యాలయం బోధనా పద్దతులు ఉంటాయి. సెమినార్స్, వర్క్ షాప్స్ నిర్వహించుకుంటాం. మేమంతా వాటిలో చాలా ఉత్సాహంగా పాల్గొంటాం. మాకు వచ్చిన సందేహాలను చర్చావేదిక ద్వారా నివృత్తి చేసుకుంటాం. అప్పుడప్పుడూ బయట నుండి సాహితీవేత్తలతో ప్రసంగాలను పెట్టిస్తుంటారు. వివిధ సదస్సులను నిర్వహిస్తుంటారు. వీటికి తోడు విద్యార్థులే ముందుకొచ్చి సాహిత్య చర్చా కార్యక్రమాల్ని నిర్వహించుకుంటాం. అందులో భాగంగా రచయితలను, రచయిత్రులను ఆహ్వానిస్తాం. ఈ కార్యక్రమం ద్వారా ప్రముఖులను గురించి తెలుసుకుంటూ, వారిచ్చే సూచనలు, విలువైన సందేశాలను పాటిస్తాం. దీని ద్వారా ఎంతో మంది రచయితలు, రచయిత్రులతో పరిచయాలను పెంచుకోవటం, వాళ్ల దృక్పథాన్ని అవగాహన చేసుకోవటం జరుగుతుంది. సమకాలీన సాహిత్యాన్ని అవగాహన చేసుకోవటం జరుగుతుంది.

మా విశ్వవిద్యాలయ ఆచార్య వర్గం ఎప్పటికప్పుడూ బోధన పద్ధతుల్లో వినూత్నతను కనబరుస్తూ, విద్యార్థుల మేధాసంపత్తిని పదును పెడ్తుంటారు. అందులో ముందంజ వేసేది మా గురువు గారైనా డా॥ దార్ల వెంకటేశ్వర రావు సార్ గారు. మాకు సార్ I.M.A నుండి M.A వరకు పాఠాల్ని బోధించారు. ప్రతి పాఠ్యాంశాన్ని వినూత్నమైన పద్ధతిలో, మాకు అర్థమయ్యే పద్ధతిలో దార్ల సార్ బోధిస్తారు. సార్ మాలో ఒకడిగా ఉంటూ మాలో నైపుణ్యాల్ని వెలికితీస్తూ, ఎప్పుడూ మమ్మల్ని వెన్నుతట్టి ప్రోత్సహిస్తుంటారు. సార్ పాఠ్యాంశాన్ని బోధిస్తుంటే మనకు ఆ అంశం పై తప్ప వేరే అంశం పై దృష్టి పోదు. అంతబాగా, అంత ఆసక్తికరంగా తమ బోధనా పద్ధతుల ద్వారా మమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేసేవారు. సార్ మాకు ఎం.ఏ స్థాయిలోనే ఏదైనా ఒక రచనను ఎలా విమర్శించాలి? ఎలా సమీక్ష రాయాలో తెలియ చేసేవారు. అందువల్ల మేము చాలా మెరుగయ్యామనుకుంటున్నాను. సాహిత్యంలో మరింత ముందుకెళ్ళి పరిశోధన చేయాలనే ఆసక్తి పెరిగింది.

మాకు ఎం.ఏ నాల్గవ సెమిస్టర్ లో డా॥దార్ల వెంకటేశ్వర రావు సార్ గారు తెలుగు సాహిత్య విమర్శ, తెలుగు కల్పనా సాహిత్యం, తెలుగు పోయిటిక్స్ మొదలైన పాఠ్యాంశాల్ని బోధించేవారు. ఆ సమయంలోనే, ఎం.ఏ స్థాయిలోనే మాతో జాతీయ సదస్సంతటి గొప్ప విద్యార్థి సదస్సుకు సార్ శ్రీకారం చుట్టారు.

25 సెప్టెంబర్ 2015,

శుక్రవారం, ఉదయం: 8.00 గంటలకు

"ఒక నవల – రాజశేఖర చరిత్రము అరవై దృక్కోణాలు" అనే పేరుతో విద్యార్థి సదస్సు డా॥దార్ల వెంకటేశ్వరరావు సార్ గారి ఆధ్వర్యంలో ప్రారంభమయింది. విద్యార్థులమంతా హడావిడిగా చక్కగా ముస్తాబయి గ్రూపులవారిగా కూర్చున్నాం. ఒక

వైపు ఆందోళన, మరో వైపు ఉత్సాహం మా అందరి ముఖాలలో తాండవిస్తుంది. ఆ సదస్సు జరగటానికి కొద్ది రోజుల ముందునుంచే దార్ల సార్ గారు మాకు మా పత్ర సమర్పణలకు సంబంధించిన సూచనలు, సలహాలు ఇస్తూ, మాలో భయాన్ని పోగొడుతూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, మమ్మల్ని ధైర్యపరుస్తూ, సదస్సుకు సిద్ధం చేశారు. అయినప్పటికీ మాలో ఆందోళన. ఎందుకంటే ఆ సదస్సు మాకు జాతీయసదస్సులకు తొలిమెట్టు వంటిది. అంతవరకు ఎప్పుడూ మాకు జాతీయ సదస్సుల్లో పాల్గొన్న అనుభవం లేదు. మొట్టమొదటిసారిగా వేదికపై మా ప్రతిభను ప్రదర్శించబోతున్నాం. అందువల్ల ఒక వైపు భయం, మరో వైపు వేదిక పై మమ్మల్ని మేము చూసుకోవచ్చుననే ఆనందం. ఇన్ని రకాల భావాల మధ్య మా సదస్సు ప్రారంభమయింది. ఒక్కో సెషన్‌లో ఆరుగురు సభ్యులు పాల్గొంటారు. మాలో ఒక్కరు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. మిగతావాళ్ళంతా పత్రసమర్పకులు. మా గ్రూప్స్ కు కూడా మేమంతా రచయితలు, రచయిత్రుల పేర్లు పెట్టుకున్నాం. కాళోజి, జాషువ, విశ్వనాథ, శ్రీశ్రీ, చలం మొదలైన రచయితల పేర్లు పెట్టుకున్నాం. ఆ పద్ధతి మాకు చాలా కొత్తగా అన్పించింది. ఈ సదస్సు వల్ల మేము టీమ్ వర్క్‌తో పనిచేయడమెలాగో నేర్చుకున్నాం. మా తోటి విద్యార్థుల ద్వారా తెలియని విషయాలను తెలుసుకుంటూ, మాలోని లోపాలను ఒకరికి ఒకరం సరిచేసుకుంటూ, సహాయ సహకారాలు అందించుకుంటూ, ఐకమత్యంగా ఈ సదస్సుకు సిద్ధం అయ్యాం. ఈ సదస్సు ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 7.30 వరకు జరిగింది. ఈ సదస్సులో రాజశేఖర చరిత్ర అనే నవలలో ఏదైనా ఒక అంశం పై పత్ర సమర్పణ చేస్తారు. ఆ అంశాలు కూడా మాకు తెలుసు కానీ ఆ అంశాల్ని వినూత్నంగా ఎవరి దృక్పథంతో వారు చెప్తూ, 'అందరిని మెప్పించగలగాలి' అనే ఉత్సుకత మాత్రం అందరిలో తొణికిసలాడుతుంది. సదస్సులో మాలోనే ఒకరు సమావేశకర్తగా, మరొకరు అధ్యక్షత వహిస్తారు.

పత్ర సమర్పణ చేసేవారు పోడియం దగ్గర ఎలా నిలబడాలి?ఎలా మాట్లాడాలి? ఎలా సమాధానాలు చెప్పాలి?సమాధానం తెలియకపోతే ఏం చెయ్యాలి?మొదలైన అంశాలపై మా సార్ సూచనలిస్తుండేవారు. పోడియం దగ్గర నిలబడితే భయంతో కాళ్ళు వణికే వారు పోడియం మీద చేతులు పెట్టుకుంటే ఆ లోపం కనిపించదని మా సార్ చెప్పారు. పొట్టిగా ఉండేవారు అందరికి కనబడాలంటే పోడియానికి ఒక పక్కగా నిల్చోవాలని చెప్పారు. ఈ విధంగా సదస్సు జరుగుతుంటే పత్ర సమర్పకురాలికి, పత్ర సమర్పకునికి 5 నిమిషాలు మాట్లాడే అవకాశం ఇచ్చారు. దాని వల్ల మనం ఏం చెప్పదల్చుకున్నా సమయపాలన పాటించాలి అనే విషయం మాకు తెలిసింది. పత్రసమర్పణ తర్వాత చర్చ జరిగింది. పత్రసమర్పణ చేసిన వారిని వారి అంశానికి సంబంధించి ఏవైనా రెండు ప్రశ్నలు అడగవచ్చని సార్ చెప్పారు. దానితో ప్రశ్నలు ఏ విధంగా అడగాలో ఏ విధంగా సమాధానం ఇవ్వాలో తెలిసింది.

అంశానికి సంబంధంలేని ప్రశ్నలు అడిగితే, అలాంటి సందర్భాలు ఎదురవుతుంటాయని, వాటిని నవ్వుతూ సున్నితంగా ఎలా పరిష్కరించుకోవాలో కూడా మా సార్ చెప్పారు. మంచి ప్రశ్నలు అడిగిన వారిని సార్ ప్రశంసించేవారు కాబట్టి ప్రశ్నలు అడగాలని ప్రశంసలు పొందాలని, మా మెదళ్లకు మరీ మేము ఆ సమయంలో పోటీపడి పదును పెట్టేవాళ్ళం. ప్రశ్నలకు సమాధానాలు తెలియకపోతే ఎలా వ్యవహరించాలో కూడా సార్ చెప్పారు.మాకు ఈ సదస్సు వల్ల ఎలా మాట్లాడాలి? ఏ విధంగా మాట్లాడకూడదు?ఎలా నిలబడాలి? మన స్వరం ఎలా ఉండాలి? ఎవరైనా ఏదైనా మాట్లాడినప్పుడు జాగ్రత్తగా వింటూ, ముఖ్యాంశాల్ని ఏవిధంగా రాసుకోవాలి? మొదలైన విషయాలు తెలిశాయి. ముఖ్యంగా ప్రశ్నలు వేసిన వాళ్ళని శత్రువులాగా చూడకూడదు ఎందుకంటే వాళ్ళు ప్రశ్నలు వేయడం ద్వారానే మన ఆలోచనా శక్తి రెట్టింపు అవుతుంది. మనకు తట్టని ప్రశ్నలు ఎదుటి వాళ్లు వేసినప్పుడు ఆ అంశం పై ఇంకా లోతుగా తెలుసుకోవాలనే తృష్ణ పెరిగింది.

సార్ ప్రణాళికాబద్ధంగా ఈ సదస్సు నిర్వహించారు. ఆ రోజు సెలవు దినం అయినప్పటికీ సార్ మాతో ఉదయం 8:00 నుండి సాయంత్రం 7:30 వరకు ఎంతో ఓపికగా ఉండి ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సు వల్ల మాలో ధైర్యం వచ్చింది. ఏ సదస్సులోనైనా పాల్గొనగలమనే ఆత్మవిశ్వాసం మాలో పెంపొందింది. ఇంతటి ధైర్యం, ఆత్మవిశ్వాసం మాలో పెంపొందించిన మా డా॥దార్ల వెంకటేశ్వర రావు సార్ గారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అంతేకాదు ఎం.ఏ. పూర్తయిన వెంటనే నాకు పిహెచ్.డి సీటు రావడం, అది డా॥దార్ల వెంకటేశ్వర రావు సార్ గారి దగ్గరే పరిశోధన చేసే

అవకాశం లభించటం నా అదృష్టంగా భావిస్తున్నాను. అందుకు నాకెంతో సంతోషంగా కూడా ఉంది. ఈ సదస్సులోని వ్యాసాలన్ని సార్ ఒక సంచికగా చేసి e-book గా ప్రచురిద్దామని చెప్పటంతో మేమంతా టైప్ చేసి ఇచ్చాం. ఆ పుస్తకం కోసం నేను మా తరగతిలో వాళ్లమంతా ఎదురు చూస్తూన్నామని మాటల సందర్భంలో సార్ తో ఈ విషయాన్ని ప్రస్తావించాను. కొన్ని వ్యాసాల్ని ఎడిట్ చేశారనీ, ఇంకా ఎడిట్ చేయాల్సిన అవసరం ఉందనీ, టైపోగ్రాఫికల్ మిస్టేక్స్ కూడా చాలా ఉన్నాయనీ చెప్పారు. *'ఎలాగూ పరిశోధనలో చేరావు కదా... నువ్వే ఆ వ్యాసాల్ని ఒకసారి 'ఒక పరిశోధకురాలిగా'* చదవమన్నారు. ఎం.ఏ లో సమర్పించిన ఆ వ్యాసాలు ఇప్పుడు చదువుతుంటే చాలా లోపాలు కనిపిస్తున్నాయి. వాటిని సరిచేయడం కష్టం. కానీ అక్షరదోషాలు లేకుండా వాటన్నింటినీ ఒక చోట పెట్టివ్వడానికి ప్రయత్నిస్తానని అన్నాను. కొన్ని వ్యాసాల్ని చదివిన తర్వాత చాలా మంది గ్రాంథికంలోనే రాశారు. కొంత మంది పేరాల్ని పేరాల్ని రాసేశారు. వాటన్నింటిని ఎడిట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. *'నువ్వు కూడా నేర్చుకున్నట్లవుతుంది. ప్రయత్నించు. నువ్వే 'సహసంపాదకురాలు'గా ఉందువు గాని'* అన్నారు. దానితో నాకెంతో ఉత్సాహం కలిగింది. ఈ సదస్సు సంచికను త్వరగా తీసుకురావాలనిపించింది. సంచిక పేరుని 'రాజశేఖరచరిత్ర-వివిధ దృక్కోణాలు'గా ప్రచురిస్తున్నారు. అరవై పత్రాలు లేకపోవడం, మరికొన్ని పత్రాలు లభించకపోవడం వల్ల శీర్షికను మార్చారు.

ఈ పుస్తకం 'సహసంపాదకురాలు'గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు నేను చాలా వరకు సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకున్నానుకుంటున్నాను. పుస్తకాన్ని ప్రచురించడానికి కావల్సిన ప్రతి టెక్నాలజీని సార్ నాకు ఎంతో వివరంగా నేర్పించేవారు. దీని ద్వారా ఒక పుస్తకం ప్రచురణ కావాలంటే, అది పాఠకుల ఆదరణ పొందాలంటే, ఎంత టెక్నాలజీ తెలియాలి?ఎంత ప్రణాళికబద్ధంగా దానికోసం పనిచేయాలి? పుస్తకం ప్రచురణలో సహ సంపాదకురాలిగా ఇంత మంచి అవకాశం కల్పించిన డా॥ దార్ల వెంకటేశ్వర రావు సార్ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

**– సద్మెక లలిత**

రీసెర్చ్‌స్కాలర్, తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

సహసంపాదకురాలు, *రాజశేఖరచరిత్రనవల*-వివిధదృక్కోణాలు

*(విద్యార్థి సదస్సు : 2015-2016 బ్యాచ్ సంచిక)*

*11-5-2017*

# మాణిక్యాంబ పాత్ర

-దారిశెట్టి పుష్పిణి

14 H T M A 28

రాజశేఖరచరిత్ర నవలలోని మాణిక్యాంబ పాత్ర ద్వారా ఆ కాలం నాటి గృహిణి ఎలాఉండేది? తన కుటుంబంతో ఎలామెలిగేది? భర్తమాటలకు ఎదురు చెప్పకుండా తన అడుగుజాడల్లో ఎలా నడుచుకునేది అనే విషయాల్ని కందుకూరి వీరేశలింగం ఏవిధంగా చిత్రించాడో "మాణిక్యాంబ పాత్ర" అనే అంశం ద్వారా మీ ముందు ఉంచడానికి ప్రయత్నిస్తాను.

మాణిక్యాంబ పాత్ర మొదట సీతను పిలవటంతో ప్రారంభమవుతుంది. సీత- *'అమ్మా! ఎందుకు పిలిచావు'* అని అడిగితే నాన్నగారితో వంటయిందని, *'స్నానమునకు లేవవచ్చు అని చెప్పు!'* అనే మాణిక్యాంబ మాటల ద్వారా ఈమె మనకు ఒక సాధారణస్త్రీగా, ఇల్లాలుగా కనపడుతుంది. మాణిక్యాంబ రాజశేఖరుడిగారి భార్య. ఆమె తనకూతురు రుక్మిణితో సమానమైన తెలివికలది. అయితే, చదువుకోకపోయినప్పటికి ఇంటిని చక్కబెట్టటంలోనూ, వంటవండటంలోను, అత్యంత ప్రజ్ఞా పాటవాలు కలిగినది. ఈమె రూపంలో చాలా వరకు రుక్మిణిని పోలి ఉంటుంది. కానీ ముఖము కొంచెము ముదురుదికాను, దేహచ్ఛాయ కొంచెము నలుపుగాను కనిపిస్తుంది. ఈమెకు 34 సంవత్సరాల వయస్సు ఉన్నా, చూడ్డానికి మాత్రం చిన్నదానిలాగే ఉంటుంది. ఈమాటల ద్వారా ఆమెరూపాన్ని, గుణగణాల్ని మనకళ్ళకు కట్టినట్లు తెలియచేశాడు రచయిత.

మొదటగా మాణిక్యాంబ పాత్రద్వారా మనకు ఆ కాలంనాటి కొన్ని మూఢవిశ్వాసాలను చెప్పాడు రచయిత. ఇందుకు నిదర్శనంగా రుక్మిణి భర్తచనిపోవటంతో ఆమెకు ఆరోగ్యం సరిగా లేనందు వల్ల గుడికి వెళ్ళి మొక్కుకోవటం, ఆదివారం నాడు నాలుగుగంటలకే లేచి సుబ్బమ్మను వెంటపెట్టుకుని కోరలమ్మగుడికి సోదె అడగటం కోసం వెళ్ళటం, హరిశాస్త్రిని శకునం అడగటం వంటి విషయాలను చెప్పవచ్చు. అప్పటి కాలంలో స్త్రీ కి ఇంటిని చక్కబెట్టుకోవటం, వంటచేయటం, ఇంట్లో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే మూఢవిశ్వాసాలను నమ్మి, గుళ్ళ చుట్టూతిరగడం, భర్త,పిల్లలు ఇవేలోకం. ఇప్పటికాలంలో కూడా, కొంతమంది స్త్రీలకు ఇవే లోకం. అటువంటి స్త్రీయే ఈ నవలలోని మాణిక్యాంబ.

రాజశేఖరుడు కుటుంబంతో సహా కాశీయాత్రకు బయలుదేరేటప్పుడు మాణిక్యాంబ వద్దు అని ఒకమాట కూడా ఎదురుచెప్పదు. మాణిక్యాంబ తనకు, తనకుటుంబానికి ఆప్తులు అయిన ఇరుగు పొరుగు అయిన వాళ్ళని పలకరించి వెళ్ళి వస్తానని చెప్పి రావటానికి 4 గడియలు ఆలస్యం చేస్తుంది. రాజశేఖరుడు కోప్పడితేగాని బండిఎక్కడానికి రాదు. ఇక్కడ మాణిక్యాంబ ఇరుగు పొరుగు వారితో, ఆ ఊరితో ( ధవళేశ్వరం) ఏర్పరుచుకున్న అనుబంధం తెలుస్తుంది. సహజంగా పల్లెల్లోని ప్రజలు ఇరుగు పొరుగు వారితో ఎంతో ఆప్యాయతతో అనురాగంతో ఉంటారు. ఈ విషయం మనకు తెలియచెయడానికి రచయిత ఈసన్నివేశాన్ని కల్పించాడేమో అనిపిస్తుంది.

కాశీయాత్రలో భాగంగా రామ్మూర్తి ఇంటినుండి బయలుదేరిన తరువాత అడవిలో నడుస్తున్న మాణిక్యాంబ ఆయాసం చేత అలసిపోతుంది. అప్పుడే ఆమెకు కుడివైపున దూరంగా ఎవరో మనుష్యులు మాట్లాడుతున్న చప్పుడు వినపడుతుంది. అది పసిగట్టి *'అక్కడ ఊరేమో ఉంది. మనము ఈ పూట అక్కడే ఉందాం'* అంటుంది. ఈ సమయంలో కుటుంబసభ్యులకి ఎవ్వరికి వినపడని మాటలు ఆమెకు వినిపిస్తాయి. ఇక్కడ ఈమె సూక్ష్మదృష్టి, భర్తని అడిగి కలిసి నిర్ణయం తీసుకునే విధానం తెలుస్తుంది. భర్త అనుమతికోరటం ద్వారా ఆ కాలంనాటి భార్యకు ఏ పని చేయాలన్నా భర్త అనుమతి ప్రధానం అనే విషయం స్పష్టమవుతుంది.

రాజశేఖరుడు రుక్మిణి మరణవార్త ఎలా చెప్పాలో తెలియక మాటలురాక పెదవులు ఆరిపోతున్న సందర్భంలో మాణిక్యాంబ తొందరపడి లోపలికి పరిగెత్తి తీర్థం తెచ్చి తాగించి పవిటచెంగుతో మొగం మీద చెమటతుడిచి విసురుతూ మగని ఆయాసం పోగొడుతుంది. ఇక్కడ మాణిక్యాంబ భర్త బాగోగులను చూడటంలో తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించిందని చెప్పుకోవచ్చు.

రాజశేఖరుని కుటుంబం భీమవరం చేరాక మాణిక్యాంబ రాజుని కలిసి ఉద్యోగ ప్రయత్నం చేయమని పరిపరివిధాల ఆలోచించి బలవంతపెడుతుంది. మాణిక్యాంబ ఇక్కడ తనకుటుంబాన్ని పోషించడానికి కావలిసిన ఒకజీవనాధారంకోసం ఒక స్త్రీగా తను పడే తపన, వేదనను వర్ణించి మంచి ఇల్లాలిగా తీర్చిదిద్దాడు రచయిత.

సీతవివాహం రామరాజు చెడగొట్టిన తరువాత తొందరపడి రామరాజును మాణిక్యాంబ ఒక్కమాట కూడా అనదు. ఆ రోజు రాత్రి అడవిలో మన ప్రాణాలు కాపాడి మనకు ఎంతో ఉపకారం చేశాడు. అతడే ఈ అపకారం చేశాడు అనడానికి నాకేమి కారణం కనపడటం లేదు. ఎందుకైనా అతనిని ఒకమాట అడిగితే సమస్తం తెలుస్తుందని మాట్లాడుతుంది. ఈ మాటల ద్వారా తొందరపడి ఒకరిని దూషించడం, నిందించడం వంటివి చేయని, ఆలోచించి మాట్లాడి నిర్ణయం తీసుకునే స్పురద్రూపిగా మాణిక్యాంబ కనిపిస్తుంది.

సీతను ఎవరో ఎత్తుకుని పోయారనే దు:ఖవార్త విని మాణిక్యాంబ మూర్ఛపోతుంది. అదే సమయంలో రాజశేఖరుడిని జైలులో బందిస్తారు. ఒకపక్క కన్నప్రేమ, మరోపక్క భర్తమీద ప్రేమ మాణిక్యాంబను ఎక్కువ బాధకు గురిచేస్తాయి. ఇక్కడ ఒక స్త్రీలాగే మాణిక్యాంబ కూడా బాధపడటాన్ని చెప్పాడు. ఇలాకాక రుక్మిణిలాగ సమస్యకు పరిష్కారాన్ని వెతికే ఆలోచనాపరురాలిగా, సమస్యను ఎదుర్కొనే ఒక ధైర్యశాలిగా కొంచమైనా తీర్చిదిద్ది ఉంటే ఈ పాత్ర కూడా సనాతన సాంప్రదాయానికి కట్టుబడిన ధైర్యశాలి, ఆదర్శవంతమైన స్త్రీ పాత్రగా మరింత ప్రాముఖ్యాన్ని సంతరించుకుని ఉండేదని నా అభిప్రాయం.

సీత ఇంటికి తిరిగి వచ్చిన సమయంలో తనను కౌగిలించుకుని ఏడుస్తూ, నిన్నటి నుండి ఎక్కడికి వెళ్ళావు? ఇంత చీకట్లో ఒక్కదానివి ఎలా రాగలిగావు? అని మాణిక్యాంబ ప్రశ్నిస్తుంది. అదే సమయంలో సుబ్బారాయుడు వేషంలో ఉన్న రుక్మిణి వచ్చి మాణిక్యాంబను చూసి *'అమ్మా!'*అని కౌగిలించుకుని ఏడుస్తుంది. ఇక్కడ సుబ్బారాయుడే రుక్మిణి అని మాణిక్యాంబ గుర్తుపట్టిందా? ఒకవేళ గుర్తుపడితే సీతను ప్రశ్నించినట్టుగానే రుక్మిణిని ఇన్ని రోజులు ఎక్కడకు వెళ్ళావు? ఎలాఉన్నావు? అనే ప్రశ్నలు ఎందుకు వేయలేదు? అనే ప్రశ్న మనకు కలగవచ్చు, బహుశా ఇక్కడ అంటే మాణిక్యాంబ దగ్గర, రాజశేఖరుడి దగ్గర రెండుచోట్ల రుక్మిణి సుబ్బారాయుడుగా మారిన వృత్తాంతం చెప్పడం ఎందుకులే అని రచయిత అభిప్రాయపడి ఉంటాడు.

సీత, జైలునుంచి రాజశేఖరుడు వచ్చిన తరువాత *''అమ్మా! నాన్నగారు వచ్చారు''* అని కేకవేసి తండ్రిని కౌగిలించుకుంటుంది. ఆ మాటవిని మాణిక్యాంబ సంతోషంతో వెళ్ళికాళ్లు కడుక్కోవడానికి నీళ్ళు తెచ్చియిచ్చి, పాదాల తడిని తన పవిటచెంగుతో తుడుస్తుంది. ఇక్కడ ఆ కాలంలో పతియే ప్రత్యక్ష దైవం అనే భావన ఉండేదని మాణిక్యాంబ పాత్ర ద్వారా మనకు తెలుస్తుంది. అయితే సుబ్బారాయుడు వచ్చి రాజశేఖరుడి కాళ్ళమీదపడి "నేను రుక్మిణి" ని అని చెప్పే వరకు మాణిక్యాంబకు సుబ్బారాయుడే రుక్మిణి అని తెలియదా? తెలియదు అనుకుంటే సీతను తీసుకు వచ్చినపుడు సుబ్బారాయుడు అమ్మా అని పిలవగానే ఎందుకు కౌగిలించుకుని ఇంట్లోకి తీసుకెళ్ళింది? ఒకవేళ తెలుసు అనుకుంటే సీతను దొంగలు ఎత్తుకుని పోయారనే విషయంకంటే ముఖ్యమైనది రుక్మిణి బ్రతికి ఉండటం, మాణిక్యాంబ రుక్మిణి బ్రతికి ఉండటం అనే విషయం చెప్పకుండా సీత విషయం ముందుగా ఎందుకు చెప్పినట్లు? ఇక్కడ రుక్మిణియే సుబ్బారాయుడు అనే విషయం మాణిక్యాంబకు తెలుసా? తెలియదా? అనేది పాఠకులకు పెద్ద ప్రశ్నార్థకంగా మిగిలింది.

నృసింహస్వామి (రుక్మిణిభర్త) తిరిగి వచ్చినపుడు చనిపోయినవాడు ఎలా తిరిగి వచ్చాడో? అని మాణిక్యాంబ భయపడి భర్తకు చెపుతుంది. ఇక్కడ నృసింహస్వామి దెయ్యంలా వచ్చాడేమో అని భయపడుంటుంది కాబోలు. దెయ్యం కాదు మనిషే అని నిర్ధారించుకున్నాక *"నాయనా!"* అని అతన్ని చూసి కన్నీరు పెట్టుకుంది. నృసింహస్వామి తిరిగి వచ్చినందుకు కన్నీరు ఎందుకు పెట్టుకుంది సంతోషించాలి గాని అనే ప్రశ్న పాఠకులకు రావచ్చు. ఇక్కడ కన్నీరు బాధతో వచ్చిన కన్నీళ్ళే అని ఎందుకు అనుకోవాలి, రుక్మిణి జీవితం కూడా బాగుపడింది అనే సంతోషంలో వచ్చిన ఆనందభాష్పాలు అని అనుకోవచ్చు కదా!

పిఠాపురం నుంచి సుబ్రహ్మణ్యం రాగానే అతను మాణిక్యాంబను ఆత్మీయంగా కౌగిలించుకుంటాడు. సహజంగా కొడుకులకు తల్లిమీదే ఎక్కువ ప్రేమ ఉంటుందనటానికి ఇదొక మంచి నిదర్శంగా చెప్పుకోవచ్చు.

ఈవిధంగా మాణిక్యాంబ ఈ నవలలో ఒక సాధారణ స్త్రీగా, ఒక మంచి ఇల్లాలిగా, మాతృమూర్తిగా, చదువుకోకపోయినప్పటికి తెలివి గలదానిగా, మూఢవిశ్వాసాలను నమ్మే స్త్రీగా, సూక్ష్మదృష్టి కలిగిన దానిగా, భర్త అడుగుజాడల్లో నడిచి భర్తకు ఎదురు చెప్పని స్త్రీ గా, భర్తపట్ల, పిల్లలపట్ల ప్రేమను పంచటంలోనూ, వారిని పెంచడంలోనూ తనభాధ్యతను పూర్తిగా నిర్వహించిన దానిగా, తొందరపడి ఎవరినీ ఒకమాట అనకుండా ఆలోచించి మాట్లాడే దూరదృష్టి కలిగిన దానిగా, వంటింటికే పరిమితం అయిన ఆ కాలం నాటి ఒక సాధారణ స్త్రీ గా ఇలా అనేక కోణాలలో చిత్రించి ఆమె పాత్రకు ఒక వన్నెను

చేకూర్చాడు కందుకూరి. అలాగే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా సమాజంలో ఒక ఇల్లాలిగా స్త్రీకి ఉన్న స్థానం ఏమిటో తెలియచేయడానికి ఎన్నుకున్న పాత్రే ఈ మాణిక్యాంబ.

*చర్చ:*

*1.కందుకూరి స్త్రీకి విద్య అవసరం. విద్య వలనే అనేక సమస్యలను పరిష్కరించుకొంటుంది. అనే ఉద్దేశ్యంతో రుక్మిణి పాత్రను ప్రవేశపెట్టారు.* మరి మీరు మాణిక్యాంబ కూడా రుక్మిణి లానే ఉంటే బాగుండు అన్నారు. ఇది ఎంత వరకు సమంజసం అంటారు? –ఊర్మిళ

ఊర్మిళ గారు మాణిక్యాంబను ధైర్యంగల స్త్రీగా చిత్రించి ఉంటే, సీతను అపహరించినపుడు వెతికించడానికి ప్రయత్నం చేసేది. రాజశేఖరుడిని జైలులో బంధించినపుడు ఎవరైనా పెద్ద మనుషులను కలిసి విడిపించే ప్రయత్నాలు చేసేది అంతేకాని సమస్యలు వింటూనే మూర్చిల్లిపోయి ఉండేది కాదు. అందుకే అలా తీర్చి దిద్ది ఉంటే అందరికీ ఆదర్శంగా ఉండేది అని చెప్పాను.

*2. పుష్పిణి గారు ...సుబ్బారాయుడే రుక్మిణి అని మాణిక్యాంబకు తెలుసా? తెలియదా? –రమేశ్*

మాణిక్యాంబకు సుబ్బారాయుడే రుక్మిణి అని తెలిసుంటే రుక్మిణి విషయం రాజశేఖరుడికి చెప్పి ఉండేది. చెప్పలేదు అంటే తెలీదనే అనుకోవాలి. తెలీదు అనుకుంటే అమ్మా అని పిలిస్తే కౌగిలించుకుని ఎందుకు ఇంట్లోకి పిలుచుకెళ్ళింది, ఎవరనుకొని పిలుచుకెళ్ళింది. దీనిని బట్టి రుక్మిణియే సుబ్బారాయుడు అని మాణిక్యాంబకు తెలుసు అనుకోవాలి. తెలుసు అనుకోవటానికి ఎంత అవకాశం ఉందో తెలీదు అనుకోవటానికి అంతే అవకాశం ఉంది.

అదీకాక ఈ సన్నివేశం గురించే కాశీభట్ల వారు పాద సూచికల్లో '*తండ్రి ఇంటికి వచ్చిందాకా తల్లికి కూడా రుక్మిణి గురించి తెలియదు అనుకోవటం ఎట్లా? తొలి నాళ్ళ నవలా రచనలో ఇటువంటి లోపాలను పట్టించుకోకూడదు అని ఇప్పటి వారు అనుకోవాలి మరి. అంతకన్న గత్యంతరం లేదు'* అని తెలియచేసాడు. దీనిని బట్టి కూడా ఈ ప్రశ్నకు సమాధానాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.

*3. విద్యలేని స్త్రీల ధైర్య సాహసాలు నేటి కాలంలో విద్య ఉన్న స్త్రీలపై ఏ విధంగా ప్రభావం చూపుతాయి?*

*–అరుణ్ కుమార్*

విద్యలేని వారి ధైర్య సాహసాలు చూసి విద్య కలవాళ్ళు అరె! విద్యలేని ఆమె అంత ధైర్యంగా సమస్యను ఎదుర్కొని పరిష్కరించుకుంది. విద్య ఉండి నేను ఎందుకు ఇలా గీత గీసుకుని ఉండాలి?, భయపడాలి? అనే ఒక ఆలోచన వాళ్ళలో కలుగుతుంది. అప్పుడు విద్య లేని స్త్రీల ప్రభావం విద్య ఉన్న స్త్రీల మీద పడుతుంది.




*పత్రసమర్పణ చేస్తున్న పుష్పిణి, వేదికపై నరేశ్ కుమార్, ధనుంజయరావు తదితరులు*

# రుక్మిణి అమాయకత్వము

-ఎస్. శ్రీదేవి

14 H T M A 35

వీరేశలింగంగారి ప్రతిభ ఈ పాత్ర వర్ణన ద్వారా తెలుసుకోవచ్చు. వివేకవర్ధిని పత్రికను ప్రారంభించినప్పుడు ఇతను ధవళేశ్వరంలోనే ఉన్నారు. రాజశేఖరచరిత్ర అనే నవల ఈ పత్రికలో ముందుగా ప్రచురితమైంది. అప్పటికి ఇతని వయస్సు 20 –30 సంవత్సరాల మధ్యలో ఉండును.

తెలుగుదేశంపై, తెలుగుతనంపై అభిమానమున్నటువంటి రాజశేఖరం గారి మొదటి సంతానం రుక్మిణి. ఆమె చాలా సుందరరూపం కలది. ఆమె కళ్ళను చూస్తే భాగ్యదేవతే ఆమె కళ్ళల్లో కాపురమున్నట్టు కనిపిస్తుంది. ఆమె ఎంతటి అందగత్తో, అంతటి అమాయకురాలు కూడాను. ఒక రోజు గోదావరి స్నానం చేయడానికి వెళ్ళిన రుక్మిణికి ఒక పెద్ద ముత్తైదువ కలసి అమ్మాయి గారు మీరు ఈ వేళ ఇక్కడికి స్నానానికి వచ్చారేంటని అడగగానే కడపటి కార్తీక సోమవారం కనుక వచ్చానంటూ, మీ అమ్మాయికి శరీరంలో నిమ్మలంగా లేదని విన్నాను. ఇప్పుడు ఎలా వుందని అడుగగానే ఏం నిమ్మళమో ఏమోనమ్మా రెండు రోజుల నుండి కామావధాన్ల దగ్గర విభూది పెట్టిస్తున్నాం. కానీ తెల్లవార్లు నిద్రలేదని చెబుతూ, బాధ పడుతుంటే అప్పుడు రుక్మిణి ఎవరైనా మంచి బైరాగికి చూపించండి అంటూనే అది గ్రహబాధయేమో అని అంటుంది.

ఇదిలా ఉండగా తాటాకుల మీద వ్రాసిన పంచాంగాన్ని పట్టుకుని, ధోవతి కట్టుకుని మెడలో రుద్రాక్షలు గల మాల వేసుకుని గట్టుమీది నుండి పోతూ, గోదావరి స్నానం చేసేదెవరో అని కన్నులకు చేతులు పెట్టుకుని నిదానంగా చూసి వెనక్కి తిరిగి మెట్లు దిగిన బ్రాహ్మణుడు రుక్మిణి దగ్గరకు వచ్చి అమ్మా సంకల్పం చెప్తాను మీరు స్నానం చేయండి అన్నప్పుడు నేను డబ్బుతీసుకురాలేదు అంటుంది. కాని, ఆ బ్రాహ్మణుడు డబ్బును ఆశించే ఇలా చేస్తానంటున్నాడేమోనన్న విషయాన్ని ఏమాత్రం గ్రహించుకోలేని అమాయకురాలు రుక్మిణి.

ఇంతటి అందమున్న ఆమె ముఖంలో కొంత విచారం కూడా కన్పిస్తుంది. ఏమిటంటే పెళ్ళయిన కొన్నాళ్ళకే ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిన తన భర్త ఎప్పుడు వస్తాడోననే ఆలోచనలలో ఉంటుంది. అయితే ఒక రోజు రుక్మిణి పెరటి గుమ్మం దగ్గర నిలబడి గుమ్మడికాయల పెచ్చులను పారేయడానికి వచ్చిన పొరిగింటి ఆడపడుచుతో మాట్లాడుతుంది. చేతిలో తాటాకు గిలకగుత్తులను ఆడించుచు నెత్తిమీద ఒక బుట్టను పెట్టుకుని ఆ వీధినుండి వస్తుండగా రుక్మిణిముఖంలోకి నిదానంగా నిలబడి చూసి *"అమ్మా నీకు భాగ్యమే కల్గును కానీ నీవు మనస్సులో విచారపడుతున్నావు. నన్ను ఎఱుకత అడిగితే మనస్సులో ఉన్నదంతా కూడా చెప్తాను."* అనగానే రుక్మిణి లోపలికి వెళ్ళి చాటలో బియ్యం తీసుకుని వస్తుంది. అప్పుడు ఆ ఎఱుకత తన ఇష్టదైవాన్ని తలుచుకుంటూ నీవు నీ భర్త కోసమే విచారిస్తున్నావు, కానీ అతడు చెడు సావాసముల పాలై తిరుగుతున్నాడు. అంటూనే నెలరోజుల్లో నిన్ను వెతుక్కుంటూ నీభర్త వస్తాడని చెప్పి, సంచిలోంచి ఒక వేరుని తీసి పసుపుదారంతో తన చేతికి కట్టి తనకిచ్చిన వస్తువులను తీసుకుని వెళ్తుంది. ఇక రుక్మిణి అమాయకత్వంతో ఎఱుకత చెప్పిన మాటలను నమ్మి తన భర్త మళ్ళీ తిరిగొస్తాడని పరమానందపడుతూ లోపలికి వెళ్తుంది.

ఎఱుకత చెప్పిన గడువు పూర్తయినది. కానీ, తన భర్త ఇంక రావడంలేదని ఎదురుచూస్తున్న రుక్మిణి దగ్గరకు ఒక వ్యక్తి ఏడుస్తూ వస్తాడు. అతన్ని ఎందుకు ఏడుస్తున్నావు అని అడగకుండా అతనితోపాటూ రుక్మిణి కూడా ఏడుస్తుంది. అంతటి అమాకురాలు రుక్మిణి. కానీ, తర్వాత తెలుస్తుంది తన భర్త మరణ విషయన్ని తెలుపడానికి వచ్చాడని. అప్పుడు ఆమె భర్తలేడన్న బాధతో, అలాగే ఒక విధవకు జరిగే స్థితిని గుర్తుచేసుకుంటూ అనారోగ్యం పాలవుతుంది. ఆమె ఆరోగ్యం బాగుచేయడానికి తల్లిదండ్రులు ఒక జంగమయ్యను పిలిపించి చూపిస్తుంటారు. ఒక రోజు జ్వరం ఎక్కువ అవ్వడంతో అప్పుడు అతను ఇది రేవతి నక్షత్రంలో వచ్చిన జ్వరం కనుక చాలా వుంటుందంటాడు. ఇలా కాదని తల్లి ఒక రోజు తెల్లవారుజామున లేచి గుడిదగ్గరికి వెళ్ళి ఎఱుకసానిని ఎఱుక అడగగా ఆమెకు తన భర్తే దయ్యమై పట్టి పీడిస్తున్నాడని చెబుతుంది. అప్పుడు వారు ఇలా కాదని తలచి ఓ బైరాగిని పిలిపించి రకరకాల భూతవైద్యాన్ని చేస్తున్నప్పటికి ఏమి అనకుండా వారు ఎలా చెబితే అలా చేస్తూ ఉంటుంది. రుక్మిణి

ఇలా అమాయకంగా వుండడానికి కారణం తను పెరిగిన వాతావరణం కావచ్చు, తన భర్తపై వున్న ఇష్టంతో ఎప్పటికైనా అతను తిరిగొస్తాడన్న ఆశతో ఉన్న ఆమె, ఎఱుకసాని చెప్పిన మాటలకు మురిసి పోయి ఆమెకు బియ్యంతోపాటు బట్టలను కూడా ఇచ్చి పంపినంతటి అమాకురాలు రుక్మిణి.

ఇంతటి అమాయకురాలైన రుక్మిణిలో కూడా తనను తాను రక్షించుకునే జ్ఞానం, ధైర్యం ఉన్నాయనడానికి ప్రత్యక్షరూపం మారువేషంలో ఉన్న రుక్మిణి, సుబ్బారాయుడు అను పాత్ర ద్వారా తన ధైర్యసాహసాలను కనబరుస్తుంది మన రుక్మిణి. దీన్నిబట్టి నామాటల్లో చెప్పదలచుకున్నదేమిటంటే స్త్రీ అమాకురాలే కాదు, సమయస్ఫూర్తి కలిగింది కూడా.



*ముందుగా సూచనలిస్తున్న డా॥దార్ల వెంకటేశ్వరరావుగారు*



*పత్రసమర్పణ చేస్తున్నవారితో పాటు కూర్చొని వింటున్న డా॥దార్లవెంకటేశ్వరరావుగారు, విద్యార్థులు*

# రుక్మిణి ధైర్య సాహసాలు

–కావడి సునీత

14 H T M A 30

ఈ నవలలో రుక్మిణి మొదట మనకు చాలా అమాయకంగా, లోకజ్ఞానం లేనిదానిలా కనిపిస్తుంది. తర్వాత కొన్ని కారణాల ద్వారా రుక్మిణి చనిపోయిందని ఆమెను అడవిలో వదలి తన తల్లిదండ్రులు వెళ్ళిపోతారు. రుక్మిణి చనిపోయిందని తన తల్లిదండ్రులు తనని అడవిలో వదలి వెళ్ళినప్పటినుంచి, తిరిగి వాళ్ళను కలుసుకునే వరకు, ఆ మధ్యకాలంలో జరిగిన సంఘటనలను, సమస్యలను ఆమె ఏ విధంగా ఎదుర్కొంది, ఆ ఎదుర్కొన్న క్రమంలో ఆమె చూపిన చొరవ, ధైర్యసాహసాల గురించి నేను చర్చించదలచుకున్నాను.

రుక్మిణిని దారి దొంగలు తల మీద కొట్టడం వల్ల తన తల్లిదండ్రులు రుక్మిణి చనిపోయిందని భావించి అడవిలో వదలి వెళ్ళగా రుక్మిణికి మెలుకువ వచ్చి చూస్తే ఎవరూ ఉండరు. మృగాల కూతలు వినపడుతుంటాయి తప్ప ఎవరు కనిపించరు. ఇంతలో ఒక పులివచ్చి తనప్రక్కనున్న ఒక దేహాన్ని ఈడ్చుకుని వెళ్ళడం చూసి ఎంతో భయపడుతుంది. తనవాళ్ళు లేరని ఆత్మహత్య చేసుకోవాలని భావించి ఆత్మహత్య పాపమని తన నిర్ణయం మానుకుంటుంది. తనతల్లిదండ్రులు బ్రతికివుంటే కలుసుకోవచ్చు,చనిపోతే కలుసుకోలేనని భావించి తనని తాను కాపాడుకోవడానికి ఒక ఆలోచన చేసి అక్కడ పురుషుని బట్టలు కనిపిస్తే వాటిని ధరించి కాలిమార్గం గుండా జగ్గంపేటకి వెళ్లి అక్కడ సూర్యానారాయణ అనే గ్రామకరణం ఇంట్లో వుంటుంది. తనపేరు సుబ్బారాయుడని చెప్తుంది. గ్రామకరణానికి కొడుకులు లేకపోవడం వల్ల పురుషుని వేషంలో వున్న రుక్మిణిని తన కూతురికిచ్చి వివాహం చేయాలనుకుంటాడు. అతనికి సుబ్బారాయుడు లెక్కల్లో సహాయం చేస్తుంటాడు. ఒకరోజు సీతను తీసుకుని ఇద్దరు వ్యక్తులు గ్రామకరణం ఇంటికి రావడం, సుబ్బారాయుడు సీతను గుర్తుపట్టడం రామరాజు వచ్చి సీతను కాపాడుతుంది. సుబ్బారాయుడు, రామరాజు సీతను తీసుకుని భీమవరంకు బయలుదేరడం, రామరాజు ఏదో పనివుండి తను వెళ్లిపోవాలని చెప్పి వారికి వెళ్ళాల్సిన దారి చూపించి వెళ్ళిపోతాడు. వారు వెళ్ళాల్సిన ఊరు వచ్చేసరికి సంతోషంతో సీత సుబ్బారాయున్ని వదిలి తొందరగా వెళ్ళిపోతుంది. సుబ్బారాయుడు సీత వెళ్ళిన దారి తెలియక అటూఇటూ తిరుగుతూ చివరికి రాజశేఖరుడి ఇల్లు చేరి మాణిక్యాంబను అమ్మా అని పిలుస్తుంది.

కృష్ణ గజపతిరాజు రాజశేఖరుణ్ణి నిర్దోషిగా చెరసాలనుండి విడుదలచేయడం, కృష్ణ గజపతిరాజే 'రామరాజ' అని తెలియడం, రాజశేఖరుడు తన ఇంటికి వెళ్ళడం, అక్కడ సుబ్బారాయుణ్ణి చూసి తన కూతురు రుక్మిణిలాగా వున్నాడే అని అనుకోవడం, ఇంతలో సుబ్బారాయుడు నేను రుక్మిణిని అని చెప్పి, తన తండ్రి కాళ్ళకు నమస్కరించడం జరుగుతుంది.

ఈ నవలలో మొదట రుక్మిణి చాలా అమాయకంగా కనిపించినప్పటికీ, తనకు ఒక సమస్య వచ్చేసరికి ఆమెలో దాగివున్న ధైర్యగుణం, సాహసం బయటపడతాయి. అడవిలోక్రూరమృగాల మధ్యగాని, పురుషుని బట్టలు వేసుకోవడం వల్ల గాని ఆమె సాహసాన్ని తెలియజేస్తాయి. పురుషుని వేషంలో ఉన్నది ఒక అమ్మాయి అనే విషయం ఎవరు కనిపెట్టలేనంతగా తన మాట తీరులోగాని ప్రవర్తనలోగాని ఏ మాత్రం ఇతరులకు సందేహం రాకుండా ప్రవర్తిస్తుంది. ఇందులో ఆమె చాకచక్యం కనపడుతుంది.

రామరాజుగారు సుబ్బారాయుడి వేషంలో ఉన్న రుక్మిణితో *"మీరు బ్రాహ్మణులు కదా! మరి జుట్టు ఇలా పెంచుకున్నారేమిటి?"* అని అడగగా, *'వేంకటేశ్వరస్వామికి మొక్కు ఉంది. భోజనం సమయంలో కూడా బట్టలుతీయను. మాసిన బట్టలను ఒక గదిలో రెండవవానికి తెలియకుండా జాగ్రత్తగా మార్చుకుంటాను. దైవకృపవల్ల ఈనాటికి ఈవ్రతం చక్కగా సాగుతున్నది"* అని సుబ్బారాయుడు చెప్తాడు. సుబ్బారాయుడి మాటలకు రామరాజు ఏమాత్రం అనుమానం పడకుండా ఇలాంటి వ్రతము నేను ఎన్నడూ కనివిని ఎరుగనని చెప్తాడు. ఇక్కడ సుబ్బారాయుడు ఎంతో చాకచక్యంగా రామరాజుకు ఏమాత్రం అనుమానం రాకుండా వర్ణించాడు రచయిత.

అసలు రుక్మిణి, సుబ్బారాయుడుగా ఎందుకు మారాల్సివచ్చింది అంటే ఎవరు తోడులేకుండా అందమైన స్త్రీలు ఒంటరిగా తిరుగడం క్షేమం కాదు కాబట్టి పురుషవేషం వేసుకుని ఏదో ఒక గ్రామానికి చేరాలని అనుకుంటుంది. తనకంటూ పురుషుని పేరు కావాలి కాబట్టి తనఅన్న సుబ్రహ్మణ్యం పేరు ద ృష్టిలో పెట్టుకుని సుబ్బారాయుడుగా తనపేరు మార్చుకుంటుందని అనిపిస్తుంది. రుక్మిణిని ఎంత అమాయకురాలనుకుంటామో అంత కంటే తెలివైనదని మనకు తెలుస్తుంది. పైకి అమాయకంగా కనిపించే వాళ్ళంత అమాయకులు కాదు అదే విధంగా తెలివిగా మాట్లాడేవాళ్ళు తెలివైన వాళ్ళుకాదు అని రుక్మిణి ద్వారా తెలుస్తుంది. తన తల్లిదండ్రులు ఒకవేళ తనలాగా బ్రతికిఉంటే ఎప్పుడో ఒకరోజు వాళ్ళను కలుసుకోవచ్చని తాను ఆత్మహత్య చేసుకునే నిర్ణయాన్ని తానే మళ్ళీ తప్పుపట్టి మానుకుంది కాబట్టి ఈమె దూరదృష్టి కలదని చెప్పవచ్చు. సమస్యను ఒకే కోణంలో కాకుండా అనేక కోణాల్లో ఆలోచించి పరిష్కరించుకునే బుద్ధిశీలిగా రుక్మిణి పాత్ర కనిపిస్తుంది. ఉన్న వీధి నుండి కనీసం గడప దాటి పక్క వీధిలోకి అడుగుపెట్టకుండా సుకుమారంగా పెరిగిన పదునాలుగేళ్ళ రుక్మిణి అంత ధైర్యం చేసి ఎంతో సమయోచిత బుద్ధితో మంచి ఉపాయం ఆలోచించి ఇతరులు గుర్తించనంతగా మారువేషాన్ని వేసుకుంటుంది. తన తండ్రిని కలిసి తనకు జరిగిన సంఘటనలను, సమస్యలను రుక్మిణి చెప్తుంది. అది విని రాజశేఖరుడు ఎంతో సంతోషంతో రుక్మిణిని కౌగలించుకుని గౌరవిస్తాడు. రుక్మిణి చేసిన సాహసానికి రాజశేఖరుడు ఎంతో సంతోషపడతాడు. ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలు గొప్పపనులు చేస్తే ఇదే విధంగా సంతోషించి గౌరవిస్తారు అనేది మనం అర్థం చేసుకోవాలి.

రుక్మిణి ధైర్యసాహసాలకు, సమయస్ఫూర్తికి కారణం ఆమెను ఆశ్రయించి వున్నా సరస్వతియే గాని స్వశక్తికాదు. రుక్మిణికి ఆమె తండ్రి రాజశేఖరుడు చదువు చెప్పాడు. దాని ప్రభావం వల్ల వేదాల్లో వున్నా వాటిగురించి ఆలోచించి ఆత్మహత్య మహాపాపమని భావించి ఆత్మహత్యచేసుకోదు. చదువువుండబట్టే గ్రామకరణంఇంట్లో లెక్కలవిషయంలో ఆయనకు సహాయపడుతుంది. ఈవిధంగా చదువుకోవడం వల్ల స్త్రీలు గాని పురుషులు గాని ఇతరుల మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద తాము నిలబడతారని పాఠకులకు వీరేశలింగం తెలియజేశాడు. ఈపాత్ర ద్వారా స్త్రీవిద్య పట్ల ఆసక్తి చూపాడు.

ఇందులో వీరేశలింగం మనకు కొన్నివిషయాలను తెలియజేశాడు. మొదటిది మనకు ఆపద వచ్చిందని ఎవరూ తోడులేరని, ఒంటరిగా బతకలేమని దు:ఖంతో క్రుశించి, నశించి పోకుండా ధైర్యంగా తన సమస్యను తాను పరిష్కరించుకోవాలి. రెండవది ఆత్మహత్య మహాపాపమని గ్రహించడం. ఎన్నో జన్మల తర్వాత మనిషి జన్మ అంటారు పెద్దలు. అలాంటి మానవ జన్మను మనకు ఏదో ఆపద వచ్చిందని మన చేతులతో మనమే మనల్ని చంపుకుంటాం. ఇలా చనిపోకుండా ఈ రుక్మిణి పాత్రద్వారా మనకు ధైర్యాన్ని నూరిపోశారు వీరేశలింగం గారు. లోకానుభవంచేత ఆరితేరిన ప్రౌఢాంగనలకు కూడా కష్టసాధ్యమైన రీతి ప్రచ్ఛన్నంగా ఉండగలిగినది. అన్న వార్త నమ్మశక్యము కాకున్నదనవచ్చును. పురాణగాథల లాగా మనుషులు లేడిరూపాన్ని ధరించారని గాని, పురుషులు స్త్రీలుగా మారారని గాని అసాధ్యమైన విషయాలు ఇక్కడ తెలుపబడలేదు. ఎవరు నమ్మినా, ఎవరు నమ్మకపోయినా వాస్తవాన్ని మరుగుపరచకుండా చెప్పడం చరిత్రకారుని విధి. కనుక జరిగినవిషయాన్ని జరిగినట్టు చెప్తున్నాను అని వీరేశలింగం చెప్పుకున్నారు. దాన్నే రుక్మిణి పాత్ర ద్వారా సృజనీకరించారు.

## చర్చ:

*1. సుబ్బారాయుడు వేషంలో ఉన్నది రుక్మిణి కానీ, తాను పురుషుడని అబద్ధం చెప్పి సూర్యనారాయణ అనే గ్రామకరణం ఇంట్లో ఉంటుంది. ఆశ్రయం ఇచ్చినవారికి అబద్ధం చెప్పి వాళ్ళ ఇంట్లో వుండటం మోసం చేసినట్లు కాదా? -గీత*

మోసం చేసినట్లు కాదు, ఎందుకంటే రుక్మిణికి ఒకరిని మోసం చేయాలి అనే ఆలోచన లేదు, ఆమెది అలాంటి స్వభావం కాదు, తనని తాను రక్షించుకోవడానికి అబద్ధం చెప్పింది తప్ప మోసం చేయాలని కాదు. ఆ కాలంలో ముక్కు, మొహం తెలియని ఆడ పిల్లని ఎవరు ఇంట్లో పెట్టుకుంటారు. అబ్బాయి అయితే పెట్టుకుంటారు అనే ఉద్దేశంతో చిన్న అబద్ధం చెప్పి, సూర్యనారాయణ ఇంట్లో వుండి ఆయనకు లెక్కలవిషయంలో సహాయపడుతుండేది. చివరలో రుక్మిణి తండ్రి రాజశేఖరుడు తన

కొడుకుతో సూర్యనారాయణ కూతురి పెళ్లి జరిపిస్తాడు. ఎందుకంటే...

1. తనకూతురైన రుక్మిణిని ఆదరించారని
2. రుక్మిణి వాళ్ళకు అబద్ధం చెప్పింది అని!

*2. రుక్మిణి చనిపోయిందని తన తల్లిదండ్రులు తనని అడవిలో వదలి వెళ్ళిపోతారు తర్వాత ఆమెకి మెలుకువ వస్తుంది, వచ్చిన తర్వాత ఆమె  అమ్మానాన్న దగ్గరకి వెళ్ళకుండా సూర్యనారాయణ ఇంటికి ఎందుకు వెళ్తుంది?–హుస్సేని*

ఉన్న ఆస్తిని దానధర్మాలు చేసి కాశీకి బయలుదేరిన రాజశేఖరుడి కుటుంబానికి దారిలో ప్రమాదం జరగడం, వాళ్ళు రుక్మిణి చనిపోయిందని భావించి తనని వదలి వెళ్ళడం జరుగుతుంది. తర్వాత స్పృహ వచ్చిన రుక్మిణికి ఎటువెళ్ళాలో  తెలియని పరిస్థితి, తన తల్లిదండ్రులు ఎక్కడికి వెళ్ళారో, ఏమైపోయారో, తెలియదు. చివరికి  మార్గంగుండా వెళ్తూ జగ్గంపేటకు వెళ్లి అక్కడ సూర్యనారాయణ ఇంట్లో వుంటుంది.

*3. అక్కడ ఉండడం దేనికి వాళ్ళు కాశీ యాత్రకు బయలుదేరారు కదా, అక్కడికే వెళ్ళుంటారు  నా తల్లిదండ్రులు కనుక నేను కూడా వెళ్ళాలి అని ఎందుకనుకోదు, ఎందుకు వెళ్లలేదు? –హుస్సేని*

తాను వున్న వీధి తప్ప పక్క వీధికి కూడా వెళ్ళకుండా సుకుమారంగా పెరిగిన రుక్మిణి కాశీకి ఎలా వెళ్తుంది. అసలు తన తల్లిదండ్రులు బ్రతికే వున్నారా? లేక చనిపోయారా ?అన్న సందేహంలో ఉంది.  అలాంటప్పుడు వాళ్ళు కాశీకి వెళ్ళుంటారని ఎలా అనుకుంటుంది. అనుకోదు కాబట్టి తన వాళ్ళను కలిసే వరకు ఎక్కడో ఒక చోట తలదాచుకోవాలని  గ్రామకరణం ఇల్లు చేరుతుంది.




*పత్రసమర్పణ చేస్తున్న సునీత, వేదికపై శ్రీలత, అనంతరాములు, వెంకటేశ్, సాయిరామ్*

# రుక్మిణి పాత్ర - స్త్రీ అభ్యుదయం

**-పి. ఊర్మిళ**
14HTMA31

స్త్రీ అభివృద్ధి వల్లనే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుంది. కందుకూరి వీరేశలింగం స్త్రీ పాత్రకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తూ తన రచనలను సాగించడం జరిగింది. ఈ కోణం నుండి రాజశేఖరచరిత్రములోని రుక్మిణి పాత్ర ద్వారా స్త్రీ అభ్యుదయాన్ని విశ్లేషించాను. స్త్రీతోనే ఎందుకు సమాజం అభివృద్ధి చెందుతుంది అంటే జీవితకాలంలో మొదటిగురువు తల్లి. స్త్రీ ఎప్పుడైతే చైతన్యవంతురాలు అవుతుందో అప్పుడే తన పిల్లలను కుడా చైతన్యవంతులుగా చేస్తుంది. ఇదే సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది బహుశా దీనివల్లనేమో? "ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు" అన్నట్లు అనిపిస్తుంది. *19 వశతాబ్దానికి ముందు స్త్రీలు సమాజంతో ఎటువంటి సంబంధం లేకుండా వంటిల్లుకి మాత్రమే పరిమితం అయ్యారు. 19 వశతాబ్దం ఉత్తరార్ధంలో సమాజం సాహిత్యాలలో స్త్రీ సమస్యలను పట్టించుకున్న ప్రథమ రచయిత కందుకూరి. సంఘసంస్కరణలు సాహిత్యకారుల రచనల ద్వారా స్త్రీలను చైతన్యవంతం చేయటానికి ఎంతోగాను కృషి చేశారు.'* ముందుగా ఈ నవలలోని రెండవ ప్రకరణంలో నదికి నీళ్ళ కోసం వచ్చిన అమ్మలక్కల ప్రసంగాలలో ఆనాడు స్త్రీలు ఎదుర్కొనే కోడండ్రికం, ఆడ బిడ్డల ఆరళ్ళు, మగవాడి దౌర్జన్యం, వితంతువుల హీనస్థితిని, మొదట మనకు తెలియ పరిచారు. కందుకూరి రాజశేఖరచరిత్రము లోని రుక్మిణి పాత్రచే స్త్రీ అభ్యుదయ పథం వైపు పయనిస్తున్న విషయాన్ని విశ్లేషించుకుందాం.

రుక్మిణి ఒక సనాతన సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఒక సాదారణ స్త్రీ గానే మనకు నవలలో మొదట కనిపిస్తుంది. కేవలం రుక్మిణి తండ్రి రాజశేఖరుడు విద్య గొప్పతనం తెలిసిన వారు. ఆ కాలంలో స్త్రీలు చదువుకోనే ఆచారం లేకపోయినా విద్య వలన కలిగే లాభాలు తెలిసినవారు కాబట్టి రుక్మిణిని కుమారునితో సమానంగా చదివించారు. నవల చదువుతూ ఉండగా ఆమెలో ఉద్భవించిన అభ్యుదయం మనకు కనిపిస్తుంది. సమాజంలో స్త్రీగా బ్రతకలేనని రుక్మిణి అన్న మాటలు ఆనాటి సాంఘిక, సామాజిక పరిస్థితులలో స్త్రీ ఏలాఉందో అర్థం చేసుకోవచ్చు. ఆనాడే కాదు ఈనాటికి కూడ సమాజంలో స్త్రీ ఒంటరిగా తిరగలేదు. ఆనాటి రుక్మిణి పరిస్థితినే ఈనాటి స్త్రీల పరిస్థితి అని చెప్పవచ్చు. కాశీయాత్ర ప్రయాణంలో దొంగలలో ఒకడు రుక్మిణి నెత్తిమీద కొట్టడం, ఆమె నిస్తేజంగా పడిపోవడం, ఆమెకు మెలకువ వచ్చిచూస్తే మహారణ్యంలో నలుదిక్కులా ఎవరు కనిపించలేదు. ఒక పులి వచ్చి ఒక మనిషి మొండాన్ని ఈడ్చుకోనిపోయింది. అటువంటి భయంకరమైన సమయంలో కూడా ఎంతో లోతుగా ఆలోచిస్తుంది. తల్లిదండ్రులు మరణించారేమో? అనుకోని ఆత్మహత్య చేసుకోవాలి అనుకుంటుంది. మళ్ళీ వెంటనే వారిలో ఎవరో ఒకరు బ్రతికిఉంటారేమో? అనుకొని ఆలోచిస్తుంది. ఆత్మహత్య చేసుకోవడం తప్పు అని అప్పుడు కుడా ధర్మశాస్త్రాల గురించి ఆలోచిస్తుంది. నెత్తురుతో ఉన్నా శిరస్సుపక్కన బట్టలమూటను చూసి తినటానికి ఏమైనా ఉన్నాయేమోననిచూస్తుంది. శిరస్సుదగ్గరకు భయం లేకుండా ధైర్యంగా వెళ్తుంది. రుక్మిణి ధైర్యసాహసాలు పురుషునితో సమానంగా ఉన్నాయి. ఆ బట్టలమూటలో పురుషుని దుస్తులు చూసి వెంటనే సమాజంలో స్త్రీగా తిరిగితే...

*'రెండుకళ్ళ నుంచి చూపులు*

*సూదుల్లా వచ్చి మాంసపు ముద్దల పై*

*విచ్చల విడిగా తిరుగుతూ ఉంటాయని'*- జయప్రభ చెప్పినట్లు రుక్మిణి ఆలోచించిందేమో? పురుషునిగా వేషాధారణ మారుస్తుంది. సుబ్బారాయుడుగా పేరు మార్చుకుంది. 15 రోజులు పూటకూటి ఇండ్లలో తింటూ గడుపుతుంది. భౌతికంగా పురుష వేషంలో ఉన్నా మానసికంగా రుక్మిణి స్త్రీనే కదా. కాని ఎటువంటి భయం లేకుండా జాగ్రత్తగా తనను తాను కాపాడుకుంది.


రుక్మిణికి ఈ ఆలోచనంతా విద్య ద్వారానే సాధ్యమయిందని చెప్పకోవచ్చు. సుబ్బారాయుడి పాత్రలో ఎటువంటి అనుమానం రాకుండా *"నాకు వేంకటేశ్వరస్వామి మ్రొక్కు చేత మావారు తల పెంచుకొనేలా చేశారని వ్రతం ముగించే వరకు తలయంటుకోకూడదని"* అదే విధంగా రామరాజుతో కలిసి సీతను కాపాడి ఇంటికి తీసుకోని వచ్చే దారిలో రామరాజుతో కుడా నాకు మ్రొక్కు ఉంది నేను తొడుగుకొన్న అంగీ మొదలగు వస్త్రాల్ని, భోజనం చేసేటప్పుడు సహితం తీయననీ, బట్టలు మాసినా తీయననీ చెప్పి, ఎవరికి తెలియకుండా మహా రహస్యంగా ఒక గదిలో ఉతికిన బట్టలను కట్టుకొంటాను అని ముందుగానే రామరాజుతో ఎంతో తెలివిగా తనకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చెప్తుంది.

రుక్మిణి ఉన్నఊరిలో సహితం పొరుగువీధికైనా ఎప్పుడూ పోలేదు. అంత సుకుమారంగా పెరిగిన రుక్మిణి పరిస్థితులను బట్టి ఆపదలు వచ్చినప్పుడు వాటిని ఎదుర్కోడానికి ముఖ్యకారణం రుక్మిణి చదివిన విద్య. ఇది స్వశక్తికాదు కాబట్టి తప్పకుండా స్త్రీ చదుకోవాలి విద్య కేవలం పురుషునికి సంబంధించినది మాత్రమే కాదు అని కందుకూరి వీరేశలింగం గారు చెబుతూ*స్త్రీ తన్ను తాను కాపాడుకోవటానికన్నా చదవాలి. స్త్రీకి విద్య తప్పని సరిగా అవసరం. స్త్రీ విద్య పట్ల ఆయనకున్న గొప్ప అభిమానాన్ని రాజశేఖరచరిత్ర నవల ద్వారా తెలియపరిచాడు.* స్త్రీకి విద్య ద్వారనే స్త్రీ అభ్యుదయం జరుగుతుందని ఖచ్చితంగా చెప్పుకోవచ్చు.

## చర్చ:

*1. ప్రశ్న (మురారి సురేశ్): 1.స్త్రీకి అభ్యుదయం అవసరమా?*

జ. ఖచ్చితంగా అవసరం. కందుకూరి వీరేశలింగంగారు, రాజరామ్మోహన్‌రాయ్ వంటి అనేక మంది సాహిత్య రచనలు, సంఘ సంస్కరణలు ద్వారా స్త్రీ అభ్యుదయానికి ఎంతగానో కృషి చేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు కూడ ఓల్గా, జయప్రభ మొదలైనవారు స్త్రీ అభ్యుదయం కోసం పోరాడుతున్నారు. ఎందుకంటే స్త్రీకి అభ్యుదయం అవసరం కాబట్టి. సమాజంలో స్త్రీలు సగభాగం. పురుషులకంటే స్త్రీలు ఎందులోను తక్కువకాదు. ప్రస్తుతం విద్యా, వైద్య, వైజ్ఞానిక, శాస్త్రీయ మొదలైన రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు.



*పత్రసమర్పణ చేస్తున్న ఊర్మిళ, వేదికపై రమేశ్, శోభ, దినేష్, కపిల్*

# సుబ్రహ్మణ్యం ప్రదర్శించిన నైపుణ్యం

**–భుక్యా హుస్సేనీ**
14HTMA39

తెలుగు సాహిత్యంలో మొదటి నవలగా రాజశేఖర చరిత్రని పరిగణిస్తున్నారు. రాజశేఖర చరిత్ర నవలను వివేకవర్ధిని పత్రికలో 1878 సంవత్సరంలో ప్రచురించారు. ఆలివర్ గోల్డ్ స్మిత్ ఆంగ్లంలో రచించిన నవలకు రాజశేఖర చరిత్ర అనువాదం. తెలుగుదేశపు ఆనాటి సంఘంలో వ్యాపించి ఉన్న సర్వ మూఢచారాలు, మోసాలు వీరేశలింగంగారు ఈ నవలలో వివరించారు.

రాజశేఖరుని కూమరుడు సుబ్రహ్మణ్యం. అతన్ని ఉద్యోగం కోసం పిఠాపురం పంపిస్తారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ఉద్యోగం కోసం వెళ్ళడం, మార్గమధ్యంలో దోపిడికి గురవుతాడు. రాజశేఖరుని విద్యార్థి అయిన ఉమాపతి వచ్చి సుబ్రహ్మణ్యాన్ని దొంగల నుండి రక్షిస్తాడు. వీరి మధ్య సంభాషణ జరిగిన తర్వాత, సుబ్రహ్మణ్యం ఉద్యోగం కోసం రాజు గారి కొలువులో ప్రవేశిస్తాడు. సుబ్రహ్మణ్యం తన నైపుణ్యంతో అక్కడ కొలువులో ఉన్న రాజుల దగ్గర ప్రశంసలు పొందాడు. ఒకరోజు నీలాద్రిరాజు తో సుబ్రహ్మణ్యం సంభాషించేటప్పుడు, విజయనగరపు మాహారాజు గారు కొత్తగా ఒకకోటను నిర్మించాలని అనుకుంటున్నారని, దాని నిర్మాణం గురించి చెప్పాలని అడుగుతాడు. అప్పుడు సుబ్రహ్మణ్యం కోట చిత్రపటాన్ని గీస్తాడు. మూడురోజుల తర్వాత రాజుగారి సొమ్ములు దొంగలిస్తారు. కొందరు పడని వ్యక్తులు సుబ్రహ్మణ్యన్ని దొంగగా గుర్తిస్తారు.

"అంజనం" అనే పద్ధతి ద్వారా సుబ్రహ్మణ్యం సొమ్ములు పోవటానికి కారణాలు ఏమిటి? అని తెలుసుకొని, రాజుగారి దగ్గర కొంత మంది భటులు అనుమతి తీసుకొని నీలాద్రిరాజు ఇంటికి వెళ్తాడు. నీలాద్రిరాజు సుబ్రహ్మణ్యాన్ని చూసి భయపడుతాడు. సుబ్రహ్మణ్యం దొడ్డిలో ఏమిచేస్తున్నారు? అని అడిగినపుడు విత్తనాలు చల్లించడానికి తోటను తవ్విస్తున్నానని చెబుతాడు. అప్పుడు సుబ్రహ్మణ్యం నీలాద్రిరాజు ఇంట్లో కూడ వెతకమని భటులతో చెబుతాడు. రాజుగారి సొమ్ములే కాకుండా పూర్వం సుబ్రహ్మణ్యం ఇంట్లో పోయిన సొమ్ము కూడా అక్కడ దొరుకుతుంది. ఈ విధంగా తనపై ఉన్న నిందను తొలగించుకోవాలని రాజుగారి దగ్గరికి వెళ్ళి సొమ్ములను అప్పజెపుతాడు. సుబ్రహ్మణ్యం ధైర్యసాహసాలను చూసి రాజుగారు సుబ్రహ్మణ్యాన్ని ప్రశంసిస్తారు. రాజుగారి దగ్గర సెలవు తీసుకొని భీమవరం వెళ్లి తల్లిదండ్రులను కలుసుకుంటాడు. భోజనం చేస్తూ జరిగిన వృత్తాంతం వివరించి చెబుతాడు సుబ్రహ్మణ్యం. తర్వాత రాజశేఖరుడు తన అల్లుడు నృసింహస్వామిని వెంట బెట్టుకొని పెద్దాపురానికి చేరుకుంటారు. కృష్ణగజపతిరాజు వచ్చి, పోయిన సొమ్ములను గురించి తెలుసుకొని సుబ్రహ్మణ్యాన్ని మెచ్చుకొని తమ పూర్వపు సొమ్ములతో పాటు, తమ ఖర్చులకు డబ్బులను ఇచ్చి కొన్ని నీతివాక్యాలు, హితబోధలు చేస్తారు. మనిషి పడిన తర్వాత లేచుట గొప్పతనం కాని, ఎప్పుడూ పడకుండుటం గొప్పతనం కాదు అని చెప్పి, సుబ్రహ్మణ్యాన్నీ వాళ్ళ కుటుంబాన్ని ఎంతో గౌరవంతో పూర్వం తాము ఉన్న ధవళేశ్వరం దగ్గరున్న ఇంటికి పంపిస్తాడు. ఇంటికి వెళ్ళి పూర్వవైభవంతో సంతోషాలతో సుబ్రహ్మణ్యానికి మహాలక్ష్మిని ఇచ్చి, శంకరయ్యకు సీతను ఇచ్చి వివాహం జరిపిస్తారు.

దీని వలన తండ్రి పొగొట్టిన ఆస్తి, అంతస్థును తన వారసుడిగా ఉన్న సుబ్రహ్మణ్యం తిరిగి సంపాదిస్తాడు. రచయిత కందుకూరి గారు సుబ్రహ్మణ్యం పాత్రను ఎంతో తెలివితేటలు గలవానిగా తీర్చిదిద్దారు. నీలాద్రిరాజును దొంగగా బైరాగిగా అందరి ముందు సభలో కృష్ణగజపతిరాజుకు అప్పగించాడు. రాజశేఖర చరిత్ర నవలలో నేను తీసుకున్న సుబ్రహ్మణ్యం పాత్ర నేటి కుటుంబాలలో అనేక మంది కొడుకులలో కనిపిస్తుంది.ఆ విధంగా రచయిత సమకాలీన సమాజాన్నే కాకుండా, కుటుంబ సంబంధాల్ని చిత్రించడంలో గొప్పనైపుణ్యాన్ని ప్రదర్శించారని చెప్పొచ్చు.

# సుబ్రహ్మణ్యం సమస్య : పరిష్కారం

-తాళ్ళపాక గీత
14 H T M A 29

సుబ్రహ్మణ్యం తన మీద నిందపడినప్పుడు ఏవిధంగా ఆ నిందను పరిష్కరించుకున్నాడో చెప్పడమే నా అంశం. కందుకూరి వీరేశలింగంగారు రచించిన రాజశేఖరచరిత్రలో రాజశేఖరుడు, మాణిక్యాంబల కుమారుడు సుబ్రహ్మణ్యం. రాజశేఖరుడు ఆర్థిక పరిస్థితుల కారణంగా సుబ్రహ్మణ్యాన్ని ఉద్యోగంకోసం పిఠాపురానికి పంపించడం, మార్గం మధ్యలో కొందరు సుబ్రహ్మణ్యం దగ్గర సొమ్మును దోచుకోవాలనుకోవడం, ఇంతలో అక్కడకు రాజశేఖరుడిగారి శిష్యుడైన ఉమాపతిగారు వచ్చి సుబ్రహ్మణ్యాన్ని ఆ బెడద నుండి కాపాడి పిఠాపురం రాజుకు పరిచయం చేయించి, ఉద్యోగం ఇప్పిస్తానని తీసుకెళ్లడం జరుగుతుంది. సుబ్రహ్మణ్యం ఉమాపతి గారితో కలిసి రోజు సభకు వెళ్తుంటాడు. వీళ్ళు వెళ్ళే మార్గంలో నీలాద్రిరాజు గృహం ఉంటుంది. ఒకరోజు సభలో సుబ్రహ్మణ్యాన్ని రాజుగారు చూస్తారు. ఉమాపతి గారితో ఇతను ఎవరని అడుతాడు. ఉమాపతి గారు సుబ్రహ్మణ్యం స్థితిగతులను తెలియజేసి అతనికి ఉద్యోగం ఇవ్వమని మనవి చేస్తాడు.

ఒకరోజు నీలాద్రిరాజు సుబ్రహ్మణ్యాన్ని పిలిచి మాట్లాడ్డం జరుగుతుంది. ఇప్పుడు సభకు వెళ్తున్నాను తర్వాత కలుస్తానని వెళ్ళిపోతాడు. సుబ్రహ్మణ్యం సభలో ఉండే ఉద్యోగులతో కలిసిపోయి పనులు నేర్చుకొని, వారితో స్నేహంగా ఉండి, వారికి తెలియని పనులను చెప్తూ, చేస్తూ ఉంటాడు. ఒక రోజు ఉద్యోగులంతా సుబ్రహ్మణ్యం ప్రవర్తన బాగా నచ్చి రాజుగారితో ఇతను చాలా రోజుల నుండి మన ఆస్థానాన్నే కనిపెట్టుకొని పనులు చేస్తున్నాడు. ఉద్యోగం ఇవ్వమని మనవి చేస్తారు. రాజుగారు సమయం వచ్చినప్పుడు చెప్తానని ఇక్కడే ఉండమని చెప్తాడు.

ఈ నవలలో మనకు సుబ్రహ్మణ్యం చాలా తెలివైనవాడుగాను, ఇతరులతో కలిసిపోయే స్వభావం కలవాడుగాను, అడిగినవారికి లేదనకుండా సహాయం చేసే గుణం కలవాడుగాను, దూరదృష్టి కలవాడుగాను, తన సమస్యను తానే పరిష్కరించుకునే సామర్థ్యం కలవాడుగా కనిపిస్తాడు. సుబ్రహ్మణ్యం దూరదృష్టి కలవాడైనా నీలాద్రిరాజు వల్ల తనకు రాబోయే సమస్యను తెలుసుకోలేకపోతాడు. సుబ్రహ్మణ్యం ఒకరోజు నీలాద్రిరాజును కలవడం వారిద్దరు మాట్లాడుకుంటుండగా మధ్యలో నీలాద్రిరాజు చాలా తెలివిగా సుబ్రహ్మణ్యాన్ని అడిగి కోట రహస్యాల్ని చెప్పించుకుంటాడు. ఈ కోట రహస్యాలన్నీ మీకెందుకని సుబ్రహ్మణ్యం అడుగుతాడేమోనని ముందుగానే ఊహించి నీలాద్రిరాజు సుబ్రహ్మణ్యంతో ఇలా అంటాడు. *"ఏమిలేదు విజయనగరపు మహారాజు గారు కొత్తగా ఒక కోటను కట్టాలనుకుంటున్నారు. మేము చూసిన పట్టణములలో ఉన్న కోట పటములను గీసుకుని రమ్మన్నారు. మొన్ననే పెద్దాపురం కోట పటములను గీసుకుని వచ్చి ఇచ్చాను. ఈ పిఠాపురం కోట పటమును గీసి ఇవ్వగలరా?"* అనగా సరే అని గీసిస్తాడు. *''ఈ కోట పటాలను గీసుకున్నట్లు మనకు తప్ప ఎవరికీ తెలియకూడదు, ఎందుకంటే రాజులకు తమ కోటవంటి కోట మరొకటి ఉండటం ఇష్టం ఉండదు కదా"* అంటాడు. సుబ్రహ్మణ్యం నీలాద్రిరాజు వద్ద సెలవు తీసుకుని ఇంటికి వెళ్ళిపోతాడు.

వీరి మధ్య సంభాషణ జరిగిన నాలుగు రోజుల తరువాత రాజుగారి కోటలో దొంగలు పడి ధనం మొత్తాన్ని దోచుకెళ్ళిపోతారు. నాయకుడు అంజనము వేయడానికి భీమన్నను తీసుకురావడం, సుబ్రహ్మణ్యాన్ని దొంగగా ముద్రవేస్తారు. సభలో ఉండే ఉద్యోగులందరూ నాయకుడు, భీమన్న కలిసి చాకలిసామితో సుబ్రహ్మణ్యం దొంగని చెప్పించారని ఇది నిజమని ఎవ్వరు నమ్మరు. విజయరామరాజు కూడా నమ్మడు. దీన్ని బట్టి వీళ్ళందరికి సుబ్రహ్మణ్యం వ్యక్తిత్వం మీద ఎంత నమ్మకముందో మనకు తెలుస్తుంది. ఎంతటి తెలివిగలవారైనా కూడా ఎక్కడో ఒకచోట ఇలాంటి సమస్యను ఎదుర్కుంటారని ఈ నవలలో సుబ్రహ్మణ్యం పాత్ర ద్వారా వీరేశలింగంగారు పాఠకులకు తెలియజేసారు. సుబ్రహ్మణ్యం మీద దొంగని ముద్రపడినపుడు పాఠకులకు ఈ అనుమానం రావచ్చు.

సభలో ఉద్యోగులంత మంది ఉండగా సుబ్రహ్మణ్యం మీదే ఎందుకు ముద్రవేశారు? ఎందుకంటే సుబ్రహ్మణ్యం మీద కాకుండా ఇంకెవరి మీదన్న నింద వేస్తే వారు రాజుగారి వద్ద ఎప్పటినుండో నమ్మకంగా పని చేస్తున్నారు. కాబట్టి నమ్మరని, సుబ్రహ్మణ్యం అయితే కొత్తగా సభకు వెళ్ళుతున్నాడు. నింద వేస్తే ఎవ్వరు అడగరనే ఉద్దేశంతోనే నింద వేసుండొచ్చని నా

అభిప్రాయం. సుబ్రహ్మణ్యం సభామందిరం నుండి ఇంటికి పోతుంటాడు తోవ మధ్యలో నిలుచొని వున్న ప్రజలందరూ ఇతనే కోటలో దొంగతనం చేసిందని వేలుపెట్టి చూపిస్తారు. సుబ్రహ్మణ్యం మా సభలోని ఉద్యోగులు, రాజుగారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఇంటికి వెళ్లి భోజనం చేసిన తర్వాత పడుకొని ముందు జరిగిన విషయాలన్నీ గుర్తు తెచ్చుకొని నీలాద్రిరాజు తనను అడిగి కోట విషయాలు ఏవిధంగా కనుక్కున్నాడో అని గుర్తు తెచ్చుకొని ఇతనే దొంగతనం చేసాడని నీలాద్రిరాజును అనుమానించాడనిపిస్తుంది. దీన్నిబట్టి సుబ్రహ్మణ్యం చాలా తెలివిగలవాడని చెప్పవచ్చు. దీన్నిబట్టి ఎవ్వరైనాగాని మన మీద నమ్మకం పెట్టుకున్నప్పుడు ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలని తెలుస్తుంది. ఇంకొక విషయం ఎవ్వరైనాగాని ముందు వెనుక ఆలోచించకుండా ఇతరుల యొక్క రహస్య విషయాలను ఇంకొకరికి చెప్పడం తప్పని భావించాలి. ఆ విషయాలను చెప్పడం వలన తనకు కూడా నష్టం జరుగుతుందని గ్రహించాలి.

నీలాద్రిరాజు సుబ్రహ్మణ్యం దగ్గర కోట పటాలను గీయించుకున్నాడని, కోట రహస్యాలను తెలుసుకున్నాడని, నిందించడం జరిగింది. ఇక ఇక్కడ పాఠకులకు ఖచ్చితంగా ఈ అనుమానం వస్తుంది. నీలాద్రిరాజు కోటపటాలను గీయించుకున్నాడు నిజమే కానీ, అందుకే అతన్ని దొంగని చెప్పలేం కదా! ఈ కోట పటాలను అతన్ని ఇంకెవరైనా గీసుకొనిరమ్మని ఉండవచ్చు కదా? అనే ప్రశ్న కూడ మనకు కలగుతుంది. సుబ్రహ్మణ్యం, నీలాద్రిరాజు దొంగతనం చేయించి ఉంటాడని ఎందుకు నిందించాల్సివచ్చిందంటే దొంగతనం జరిగినట్లు గ్రామంలో ఎవ్వరికీ తెలియకముందే ఉదయాన్నే సుబ్రహ్మణ్యం బహిర్భూమికి వెళ్ళివస్తుండగా నీలాద్రిరాజు కలిసి మీ రాజు గారి కోటలో దొంగతనం జరిగిందంట కదా అంటాడు. దీన్ని బట్టి రాజు కోటలో దొంగతనం జరిగినట్లు ఎవ్వరికీ తెలియకముందే పొద్దున్నే నీలాద్రిరాజు గారికి ఎలా తెలిసింది? ఇతనికి దొంగలతో సంబంధం లేకపోతే ఈ విషయం ఎలా తెలిసిందనే ఆలోచనతోనే సుబ్రహ్మణ్యం నీలాద్రిరాజుని అనుమానించాడు .

సుబ్రహ్మణ్యం నేను సాయంకాలం నీలాద్రిరాజును చూసినప్పుడు తన చర్య వింతగా ఉందంటాడు. నీలాద్రిరాజు నన్ను ఇంతకు ముందు చూసినప్పుడు బాగా పలకరించాడు కాని ఇప్పుడు ఎందుకు అలా ప్రవర్తిస్తున్నాడనే ఉద్దేశంతోనే అనుమానిస్తాడు. తరువాత సుబ్రహ్మణ్యం రాజుగారిని అడిగి పదిమంది భటులను తీసుకొని నీలాద్రిరాజు ఇంటికి వెళ్ళడం, నీలాద్రిరాజు సుబ్రహ్మణ్యంను చూసి ఎవరో కొత్తమనుషులు వస్తున్నారని నీలాద్రిరాజు భయపడుతాడు. సుబ్రహ్మణ్యం నీలాద్రిరాజును దొడ్డిలో ఏం చేస్తున్నారని అడగగా, *'విత్తనములు చల్లించుటకు దొడ్డి తవ్వించినాను ఏమి గింజలు చల్లించాలి అని ఆలోచిస్తున్నాను'* అని నీలాద్రిరాజు అంటాడు. దీన్ని బట్టి ఈ సమాజంలో వుండే ఏ రాజైనా కూడా పనులను కూలీలతో చేయించుకుంటారు. కానీ, ఇక్కడ నీలాద్రిరాజు పై విధంగా అంటాడు. ఒక రాజు అయి ఉండి ఇలాంటి పనులు ఎందుకు చేస్తారనే ఆలోచన ఖచ్చితంగా పాఠకులకు వస్తుంది. దీని ద్వారా నీలాద్రిరాజును అనుమానించడానికి అవకాశం ఉంది. సుబ్రహ్మణ్యం ఏమి మాట్లాడకుండా భటులతో లోపలికి వెళ్ళి పెట్టెలన్ని భటులచేత వెతికిస్తాడు. ఆ పెట్టెలలో అంతకు ముందు భైరాగి ఎత్తుకొనివెళ్ళిన వస్తువులు మరికొన్ని వస్తువులు కనిపిస్తాయి. దీన్ని బట్టి పాఠకులకు ఈ కింది ప్రశ్న రావచ్చు.నీలాద్రిరాజు కూడా ఒక రాజే కదా కానీ సుబ్రహ్మణ్యం అతని అనుమతి లేకుండా లోపలికి వెళ్ళి పెట్టెలను వెతికించడం ఎంతవరకు సమంజసం?

సమంజసమే... ఎందుకంటే ఇంతకముందు మనకు వచ్చిన అనుమానమే. ఒక రాజు అయిఉండి తానే విత్తనాలు ఎందుకు చల్లుతాడు ఇందులో ఏదో మోసం ఉందని మనం గ్రహించాము. సుబ్రహ్మణ్యానికి కూడా అలాగే అనుమానం వచ్చి ఉండవచ్చు. సొమ్ముకోసం పెట్టెలను వెతికించాలి లోపలికి పంపించండని అడిగితే ఎవ్వరు పంపరు. అందుకనే రాజుగారి అనుమతి లేకుండా లోపలికి వెళ్లి ఉండవచ్చని నా అభిప్రాయం. దీన్నిబట్టి ఎవరికైనాగాని, సామాన్యమానవుని మీదైనా గాని,రాజుగారి మీదైనా గాని, నమ్మకమున్నంతవరకే వారిమీద గౌరవం ఉంటుందని గౌరవం పోయిన తర్వాత లెక్కచేయరని ఈ విషయం ద్వారా గ్రహించవచ్చు.

పెట్టెలో తన సొమ్ము దొరకడంతో నీలాద్రిరాజే దొంగని నిర్ణయం తీసుకొని, నీలాద్రిరాజు వస్తువులను భూమిలో పాతిపెట్టి తవ్విన ఆనవాలు తెలియకుండా దొడ్డి అంత తవ్వించి విత్తనాలు చల్లడానికని అబద్ధం చెపుతున్నాడని గ్రహించి, సుబ్రహ్మణ్యం భటుల చేత దొడ్డి తవ్విస్తాడు. అందులో ఒక చోట భూమిలోపల రాజుగారి కోటలో పోయిన వస్తువులన్నీ దొరుకుతాయి. అవి వెంటనే కూలీలతో కావడిలో పెట్టించి సొమ్మును రాజుగారికి చేరుస్తాడు. నీలాద్రిరాజును రాజుగారికి అప్పగిస్తాడు. రాజుగారు సంతోషించి సుబ్రహ్మణ్యం తెలివితేటలకు మెచ్చుకొని గొప్ప బహుమతి ఇచ్చి తాను పెద్దాపురం రాజుకు

కప్పము కట్టుతున్నానని సామంతరాజు కాబట్టి దొంగను శిక్షించే అర్హత నాకు లేదని రాజభటులకు దొంగను అప్పగించి సుబ్రహ్మణ్యంను అక్కడున్న ఉద్యోగులందరికీ నాయకునిగా చేసి విచారణకు పెద్దాపురానికి కృష్ణ గజపతి మహారాజుగారి దగ్గరకు పంపుతాడు.

'సుబ్రహ్మణ్యంసమస్య–పరిస్కారం' అంశం మొత్తం మీద చివరకి నేను తెలియజేసేదేమిటంటే…సమాజంలో ఉండే ప్రతి ఒక్కరు సుబ్రహ్మణ్యంలాగే ఏ సమస్య వచ్చినా కూడా, ఇతరుల మీద ఆధారపడకుండా ఎవరో వచ్చి తమ సమస్యను పరిష్కరిస్తారని కాకుండా తెలివిగా తన సమస్యను తానే పరిష్కరించుకోవాలని తెలియజేస్తున్నాను.

## చర్చ:

*1.సుబ్రహ్మణ్యం ఈ నవలలో చివరికి ఏమవుతాడు? – పి. ధనుంజయ్*

నా అంశం సుబ్రహ్మణ్యం సమస్య పరిష్కారం మాత్రమే అందువలన నేను సుబ్రహ్మణ్యం చివరకి ఏమవుతాడో ఈ పత్ర సమర్పణలో చెప్పలేదు మీరడిగిన ప్రశ్న మంచిగానే వుంది. సుబ్రహ్మణ్యం నీలాద్రిరాజే దొంగని నిరూపించిన తర్వాత రాజుగారు సుబ్రహ్మణ్యాన్ని మెచ్చుకొని అక్కడున్న ఉద్యోగులందరికి నాయకుణ్ణి చేస్తాడు. తర్వాత సుబ్రహ్మణ్యం పిఠాపురం సంస్థానంలో కొన్ని రోజులు ఉద్యోగిగా పని చేసి తర్వాత మంత్రియై రాచకార్యాల్ని సత్ప్రవర్తనతో చేస్తూ రాజుగారి వద్ద తన తెలివితేటలను ప్రదర్శించి మంచి పేరు ప్రఖ్యాతలను పొందుతాడు.

*2. నీలాద్రిరాజు కోట విషయాలు సభలో అంతమంది వుండగా సుబ్రహ్మమణ్యాన్నే ఎందుకు అనుమానించి, అడిగాడు? – సునీత*

ఎందుకంటే ఉమాపతిగారు, సుబ్రహ్మణ్యం సభకు నీలాద్రిరాజు నివసించే గృహమార్గం నుండే రోజు వెళ్ళి వస్తుంటారు. ఉమాపతిగారిని,సభలో వుండే ఉద్యోగులను కోట విషయాలు అడిగితే వాళ్ళందరు రాజుగారి వద్ద ఎప్పటినుండో నమ్మకంగా పనిచేస్తున్నారు కాబట్టి వారు చెప్పరని. ఇతనికి ఈ కోటవిషయాలు ఎందుకని ఆలోచిస్తారనే ఊహతో అడిగుండరని. అదే సుబ్రహ్మణ్యం అయితే కొత్తగా సభకు వెళ్తున్నాడు కాబట్టి అతను అంతగా ఆలోచించడు అనే ఉద్దేశంతోనే అడిగుంటాడని నా అభిప్రాయం. కానీ అదే తన మెడకు చుట్టుకుంటుందని ఆలోచించలేకపోతాడు నీలాద్రిరాజు. దీని ద్వారా ఏ వ్యక్తిని కూడా తక్కువ అంచనా వేయలేమని చెప్పవచ్చు.




*పత్రసమర్పణ చేస్తున్న గీత, వేదికపై అరుణ, వాసుదేవ్, నాగార్జున, మస్తాన్*

# శంకరయ్య పాత్ర

**-కిన్నెర మమతశ్రీ**
14 HTMA45

'రాజశేఖర చరిత్ర' నవలను కందుకూరి వీరేశలింగం 1878 లో రచించారు. ఈ నవల మొదట వివేకవర్ధిని పత్రికలో ప్రచురించబడింది. దీన్ని తెలుగు సాహిత్య చరిత్రలో మొట్టమొదటి నవలగా చెప్పుకుంటాం.రాజశేఖరుని వల్ల బాగుపడిన వారిలో చాలా మంది ఉన్నారు. వారిలో చెప్పుకోదగ్గవారు దామోదరయ్య, నారాయణ మూర్తి. దామోదరయ్యకు రాజశేఖరుడి చెల్లెలుని ఇచ్చి వివాహం చేయడం జరిగింది. వీళ్ళ సంతానమే శంకరయ్య. అతనికి ఎనిమిది సంవత్సరాల వయసు దాటక ముందే తల్లి చనిపోతే అతని మేనమామ అయిన రాజశేఖరుడు పెంచాడు. "రాజశేఖరుని చెల్లెలు చనిపోయే ముందు తన కొడుక్కి (శంకరయ్య) సీతను (రాజశేఖరుని రెండవ కుమార్తె) ఇచ్చి వివాహం చేయమని చేతిలో చేయి వేసి మాట తీసుకుంది. దామోదరయ్య కూడా సీతను శంకరయ్యకు ఇచ్చి పెళ్ళి చేసి అతన్ని నీ దగ్గరే ఉంచుకోమన్నాడని రాజశేఖరుడు సిద్ధాంతితో చెప్పాడు. (4 వ ప్రకరణం. పుట. 52)

**శంకరయ్య గుణగణాలు:**

ఈ నవలలో శంకరయ్య బుద్ధిమంతుడు. స్పురద్రూపి. విద్యావినయ సంపన్నుడు. నిజాయితీ కలవాడు. పెద్దల పట్ల గౌరవం కలవాడుగా చెప్పవచ్చు. కాని తండ్రి భూతవైద్యం పేరుతో మోసాలు చేస్తున్నా వద్దని చెప్పలేని వాడు. ఈడిగలవాడు, కొబ్బరి బోండాలు ఇవ్వనన్నానని అతని కొబ్బరిచెట్టు పువ్వును కర్రతో చితకపొడిచి చెట్టు మొదట్లో బియ్యం పోస్తుంటే చూస్తుంటాడు. కాని వద్దని చెప్పలేని బలహీనుడిగా, తండ్రి మాటకు ఎదురుచెప్పలేని వాడిగా కన్పిస్తాడు. (5 ప్రకరణం పుట.57, 13వ ప్రకరణాలు, పుట.184)

రాజశేఖరుడు సిద్ధాంతి గారితో సీతకు ఏ సంబంధం బాగుందని అడిగినప్పుడు అతడు ఆలోచించి మంత్రి ప్రగఢ బాపిరాజుగారి కుమారుని జాతకం అన్ని విధాల అనుకూలంగా ఉందని చెప్పాడు. ఎందుకంటే బాపిరాజు రాజశేఖరుడితో బాంధవ్యం కావాలని కోరుకున్నాడు. తన ఇంట సీత కల్యాణ సమయంలో సిద్ధాంతికి దోవతుల చాపు ఇచ్చి, సీతను తన కొడుక్కు ఇచ్చి వివాహం జరిపిస్తే ఇంకా మంచి బహుమానం ఇస్తానని చెప్పాడు. అందుకు సిద్ధాంతి బాపిరాజు కొడుకు జాతకం బాగుందని, శంకరయ్యది సీతది ఒకే జన్మ నక్షత్రం (కృత్తిక) అని చెప్పాడు. ఈ విధంగా ఇద్దరి జాతకాలు ఒక్కటే అయితే కన్యావరులకు నాశనం సంభవిస్తుందని చెప్పాడు. అయినా సరే "బాపిరాజు కొడుకు నల్లగా ఉంటాడు. అతనికి చదువు లేదు. దుస్సహవాసం చేత చెడు తిరుగుళ్ళు తిరుగుతాడు". అతనికి సీతను ఇయ్యను అని చెప్పగానే మరోమార్గం లేదనుకొని సిద్ధాంతి సీతది కృత్తిక నక్షత్రంలో ఏ పాదం అని అడిగాడు. రాజశేఖరుడు ద్వితీయ పాదం అని చెప్పగా శంకరయ్యది ప్రథమ పాదం కాబట్టి అనుకూలంగానే ఉందన్నాడు. ఇక్కడ సిద్ధాంతికి బాపిరాజు బహుమానం ఇస్తా అనగానే శాస్త్రాలను తారుమారు చేయాలనుకున్నాడు. నాటి నుండి నేటికి ఇలాంటి వారు ఉన్నారని చెప్పవచ్చు.( 5 వ ప్ర. పుట. 57- 59)

**శంకరయ్య కాసుల పేరుతో వచ్చుట :**

రుక్మిణి తన తల్లిదండ్రులతో మాట్లాడుతుండగా 16 సంవత్సరాల వయసు గల ఒక అబ్బాయి "అయ్యో మామయ్య" అనుకుంటూ వచ్చి రాజశేఖరుడి కాళ్ళమీద పడ్డాడు అతనే శంకరయ్య. ఏమయిందని అడిగిన వెంటనే తన తండ్రి గురించి, అతను భూత వైద్యం పేరుతో ప్రజలకు చేసిన మోసాలు తిరిగి అతనికి ఏవిధంగా శాపాలుగా మారాయి. చివరికి అతనితో ఎవరు మాట్లాడకుండా అతని భార్యకు రుగ్మత వచ్చినప్పుడు కూడా ఎవరు మట్లాడలేదు. ఆమెకి ఆరోగ్యం బాగుపడిన తర్వాత

బలహీనంగా ఉండటంతో అక్కడి పరిస్థితులు కూడా బాగా లేకపోవడంతో ఆమెను, శంకరయ్యను ఆమె పుట్టింటికి పంపిస్తాడు. కొద్ది రోజుల తర్వాత ఇల్లు కాలి దామోదరయ్య మరణిస్తాడు. ఈ విధంగా శంకరయ్య దామోదరయ్య, నారాయణ మూర్తి చేసిన మోసం, ధవళేశ్వర విషయాలు చెపుతాడు. దామోదరయ్య మరణవార్త విన్న రాజశేఖరుడి కుటుంబ సభ్యులు బాధపడతారు.

*"శంకరయ్య తన తండ్రిని గురించి గొప్పగా చెప్పుకోవడానికి బదులు అతను చేసిన చెడు పనులను చెప్పడంలో అతని దాపరికం లేని స్వభావం తెలుస్తుంది".* రాజశేఖరుడి ఇంట్లో ఎప్పుడో చూసిన కాసుల పేరును " *ఒక శూద్రుడు మీరేమైన కాసుల పేరు కొంటారా"* అని అడిగినప్పుడు తన సవతి మేనమామ చూపించమన్నప్పుడు దాన్ని చూసి అది రుక్మిణిదని గుర్తుపట్టి ఇది నీదగ్గరికి ఎలా వచ్చిందని అడగడంతో ఆ శూద్రుడు కాసుల పేరు వదలి పారిపోతాడు. అప్పుడు శంకరయ్య కాసుల పేరును తీసుకుని వచ్చి రాజశేఖరుడి చేతికి ఇచ్చాడు. రాజశేఖరుడు దాన్ని తీసుకుని శంకరయ్యను ఓదార్చాడు. ( 13 వ ప్ర. పుట. 183 – 191)

**శంకరయ్య –సీతల వివాహం :**

రాజశేఖరుడు తిరిగి ధవళేశ్వరం వచ్చిన తర్వాత ఒక శుభ ముహూర్తం చూసుకొని తన కొడుకు (సుబ్రహ్మణ్యం) వివాహం చేసిన మూడు రోజుల తర్వాత " సీతను తన మేనల్లుడు అయిన శంకరయ్యకు ఇచ్చి వివాహం జరిపించాడు.( 15. వ. ప్ర. పుట. 218)

**ముగింపు:**

ఈ నవలలో శంకరయ్య పాత్ర అతి ముఖ్యమైనది కాకపోయినా ఒక విశిష్టమైన మనస్తత్వం కలిగినది. రాజశేఖరుడి మిత్రుడు, బావమరిది దామోదరయ్య వృత్తాంతాన్ని చెప్పడానికి అతని కొడుకుగా ఈ పాత్రను సృష్టించిన విధానం బాగుంది అని చెప్పవచ్చు.సమాజంలో జాతకాలపిచ్చిని, దాని ద్వారా జరిగే మోసాలను ఈపాత్ర ద్వారా గుర్తించేలా చేశాడు రచయిత.



*పత్రసమర్పణ చేస్తున్న మమతశ్రీ, వేదికపై నాగలక్ష్మమ్మ, రాధిక, పుల్లయ్య, కాశీరామ్*

# నీలాద్రిరాజు పాత్ర

-సద్మెక లలిత
11IHMT07

రాజశేఖరచరిత్ర అనే నవలను కందుకూరి వీరేశలింగం గారు 1878 వసంవత్సరంలో రచించాడు. ఇది ఆలివర్ గోల్డుస్మిత్ రచన, "ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అనే నవలకి స్వేచ్ఛానుసరణ. రాజశేఖర చరిత్రను కందూకూరి వీరేశలింగంగారు అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సి కళాశాల విద్యాధికారి అయిన కల్నల్ రాబర్ట్ మెకంజీ మాక్డోనాల్డ్ గారికి అంకితం ఇచ్చారు. దీన్ని రెవరెండ్ హచిన్సన్ ఫార్ఛ్యూన్ వీల్స్ (అదృష్ట చక్రం) అన్న పేరుతో ఆంగ్లంలోకి అనువదించాడు.

ఈ రాజశేఖర చరిత్ర అను నవలలో నేను "నీలాద్రిరాజు" పాత్రను విశ్లేషిస్తూ, అతను అలా దుర్మార్గుడు ఏ విధంగా అయ్యాడో? అలా కావడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటో? అలా కావడం వలన చివరికి అతనికి ఎలాంటి ఫలితం దక్కింది? అనే అంశాలను విశ్లేషించాలనుకుంటున్నాను. నీలాద్రిరాజు పిఠాపురం రాజావారి ధనాగారంలో దొంగతనం చేసి పట్టుబడిపోయి తన నేరం ఒప్పుకొని పశ్చాత్తాపం చెందుతాడు. అతనికి అలాంటి పరిస్థితి రావటానికి గల కారణాలను చూసినట్లయితే అతని జీవితంలోని సంఘటనలను విశ్లేషించాల్సి ఉంటుంది.

వీరేశలింగం గారు ఈ నీలాద్రిరాజు పాత్రను ఈ నవలలో పదకొండు, పద్నాలుగవ ప్రకరణాలలో ప్రవేశపెట్టారు. నీలాద్రిరాజు అసలు పేరు పద్మనాభుడు. అతను పుట్టిన ఊరు కాళహస్తి. వాళ్లు శూద్రులు. తల్లిదండ్రులకు అతడు ఒక్కడే కొడుకు కావడం వల్ల బాగా గారాబం చేసేవారు. ఏది అడిగినా కాదనేవారు కాదు. అతని చిన్నతనంలోనే ఇతరులను మోసం చేయడంలో గల నేర్పును చూసి తల్లిదండ్రులు అది తప్పని చెప్పక అది ఏదో గొప్పపని అని, తమ కుమారుడు తెలివైనవాడు అని సంతోషించడం వల్ల ఒక విధంగా అతనిని ఆ పనులపట్ల ప్రోత్సహించేటట్లు, పరోక్షంగా అతని చిన్నతనంలో అతని పతనానికి కారణం అవుతారు. అతనికి విద్యాబుద్ధులు నేర్పించడానికి ఒక గురువు దగ్గరకు పంపుతారు. ఆ చదువురాని పంతులు (గురువు) పిల్లలకు విద్య నేర్పక వాళ్లను బాగా కొడుతుంటాడు. ఆ దెబ్బలకు భయపడి నీలాద్రిరాజు ఆ పంతులు గారికి డబ్బు ఆశ చూపించేవాడు. పంతులు ఆ డబ్బుకు ఆశపడి అతని ప్రవర్తనను దాచిపెట్టి, అతను చాలా బుద్ధిమంతుడని తల్లిదండ్రులకు అబద్ధాలు చెప్పడం వలన గురువు గారు కూడా పరోక్షంగా అతని జీవితం నాశనం కావడానికి కారణమయ్యాడు. చిన్ననాటి తన పెంకితనానికి, అల్లరిచిల్లరిగా తిరిగాలనుకునే విచ్చలవిడి మనస్తత్వానికి గురువుగారి ప్రవర్తన కూడా తోడవ్వడం వలన నీలాద్రి రాజుకు చదువు అంటేనే ఒక భయం, అసహ్యం ఏర్పడింది. అతనికి చదువు సంధ్యలు అబ్బలేదు. ఒకవేళ అతను విద్యను అభ్యసించి ఉంటే అతనికి మంచి, చెడులను గుర్తించగలిగే జ్ఞానం అలవడేది. విచక్షణతో ప్రవర్తించగలిగేవాడు.

సమాజాన్ని మోసం చేయాలనే ఆలోచనవచ్చేది కాదు. విద్య నిజమైన నైతికవిలువలకు దారిచూపేలా ఉండాలి. అలా ఉంటే అతని జీవితం సన్మార్గంలో ఉండేది కావచ్చని నాకు అనిపించింది. తర్వాత తండ్రిగారి మరణం, ధనవంతుడైన స్నేహితుడిని మోసం చేయడం, ద్యూతవ్యసనం(జూదం)కు అలవాటు పడి సమస్తం కోల్పోవడం, తర్వాత ధనార్జనకై సన్యాసి అవతారం ఎత్తడం, అందరిని తన మాటలతో వశపరుచుకోవడం, నమ్మించడం, భూతవైద్యం, ప్రయోగవిద్యలను నేర్చుకొని ప్రదర్శించి అందరిని మోసం చేయడం. ధవళేశ్వరంలోని రాజశేఖరుడి గారి ఇంటికి ఈ పద్మనాభుడు చిదానందయోగి అని పేరు మార్చుకొని వచ్చి, స్వర్ణవిద్య నేర్పిస్తానని మాయమాటలు చెప్పి సొమ్ము అంతా దొంగిలించుకొని పారిపోతాడు. ఈ పద్మనాభుడు పిఠాపురం వెళ్ళి నీలాద్రిరాజు అనే పేరుతో, రాజావారి కొలువులో పనిచేస్తున్న రాజశేఖరుడి కుమారుడైన సుబ్రహ్మణ్యంతో స్నేహం చేసి, తన తెలివితేటలను, మోసం చేయటంలో తనకున్న నేర్పరితనాన్ని ఉపయోగించి, సుబ్రహ్మణ్యంచేతనే కోట నిర్మాణ పటాన్ని గీయించుకొని ధనాగారాన్ని కొల్లగొడతాడు. సుబ్రహ్మణ్యం తన తెలివితేటలతో నీలాద్రిరాజును దొంగగా నిర్ధారణచేసి పెద్దాపురం రాజైన

కృష్ణగజపతిరాజు ముందు నిలబెడతాడు. అప్పుడు నీలాద్రిరాజు తను చేసిన తప్పులకు పశ్చాత్తాపడతాడు. కాని అతను అలా మారడానికి కారణం అతని చిన్నతనంలో జరిగిన సంఘటనలే అని నాకు అనిపించింది.

అడుగడుగునా అతని జీవితంలో అతను చేసిన తప్పుల్ని గాని, అతని ప్రవర్తనని గాని సరిదిద్దిన వారు లేరు. ఏది మంచి? ఏది చెడు? అని చెప్పేవారు లేకపోవడం వలన అతను అలా మోసాలలో నేర్పరి అయి దుష్టప్రవర్తన కలిగినవాడుగా తయారయ్యాడు అని నాకు అనిపించింది. ఈ పాత్రలో చివరకు నీలాద్రిరాజు తనకు చాలా తెలివితేటలు ఉన్నా, తాను వాటిని సన్మార్గంలో ఉపయోగించుకోలేక ఈ దురవస్థను తెచ్చుకున్నానని బాధపడతాడు.

**ముగింపు:**

ఈ నీలాద్రిరాజు పాత్ర ద్వారా నీతి, నిజాయితి అనేవి లేకుండా డబ్బు అనే దానికి ఆశపడి మోసాలు చేస్తే జీవితం చివరకు ఏవిధంగా దుర్బలమవుతుందో ఈ పాత్ర చక్కని నిదర్శనం. ఈ పాత్ర ద్వారా మోసాలు చేసేవారికి ఎప్పటికో ఒకప్పుడు శిక్ష తప్పక పడుతుందని తెలుస్తుంది.

## చర్చ:

*1. నీలాద్రిరాజుకు నీతి, నిజాయితి లేవని మీరు ఎలా చెప్పగలరు?*

అవును, నీలాద్రిరాజుకు నీతి నిజాయితి అనేవి లేకపోవడం వల్లనే కదా అతను డబ్బుకు ఆశపడి అందరిని మోసాలు చేసి శిక్షింపబడతాడు. నీతి నిజాయితే అతను కలిగి ఉంటే అతను చెరసాలలో శిక్ష అనుభవించేవాడు కాదు కదా! ఇంకా తనే చివరలో తను చాలా తప్పులు చేసానని ఒప్పుకొని పశ్చాత్తాపడతాడు.

*2. స్వర్ణ విద్య అనగా నేమి?*

దీన్నే 'పరుసవేది' విద్య అంటారు. అంటే పసరులతో బంగారం చేయడం. పూర్వకాలంలో కొందరు బైరాగులు వెండిని బంగారముగా మారుస్తామని చెప్పి ప్రజలను మోసం చేసేవారు. అంటే వెండిని నిప్పులలో వేసి కొంతసేపు అయిన తర్వాత పసరును దానిపై పిండి కొద్దిసేపటి తర్వాత నిప్పులలో నుండి తీస్తే బంగారం అవుతుందని చెప్పేవారు.



*పత్రసమర్పణ చేస్తున్న సద్మెక లలిత, వేదికపై శ్రీదేవి, మమత, హర్షిత, సురేశ్*

# దామోదరయ్య పాత్ర

-యం. శోభారాణి

14 HTMA37

రాజశేఖరచరిత్ర అనే నవలను కందుకూరి వీరేశలింగంగారు రచించారు. ఈ నవల మొదట వివేకవర్ధిని పత్రికలో సీరియల్‌గా వచ్చింది. తర్వాత 1878లో నవలగా ముద్రించబడింది.'రాజశేఖర చరిత్ర' నవల ఆలివర్ గోల్డ్‌స్మిత్ రచించిన 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు' నవలకు అనుసరణ.రాజశేఖర చరిత్రము సంఘసంస్కరణోద్యమాన్ని ప్రధానంగా చిత్రించిన నవల. ఈ నవల ద్వారా ఆనాటి మూఢ విశ్వాసాలను, భైరాగుల మోసాన్ని, భూతవైద్యాన్ని, జ్యోతిష్య, వాస్తు శాస్త్రాలపై ప్రజలకు గల మూఢ విశ్వాసాల్ని, ఆచార వ్యవహారాలను మొదలైన అంశాలను వివరించారు.

దామోదరయ్య రాజశేఖరుని బావమరిది. రాజశేఖరుని చెల్లెల్ని దామోదరయ్య వివాహం చేసుకుంటాడు. ఆమె శంకరయ్యకు జన్మనిస్తుంది. శంకరయ్యకు 8 సంవత్సరాల వయస్సులో ఆమె మరణిస్తుంది. తర్వాత దామోదరయ్య, శంకరయ్యలు రాజశేఖరుని ఇంట్లోనే ఉంటారు. రాజశేఖరుడే దామోదరయ్యకి రెండో వివాహం చేస్తాడు. దామోదరయ్య రాజశేఖరుని పేరు చెప్పి, ఇతరుల వద్ద అప్పు తెచ్చి, తను దాచుకుంటాడు. అప్పు ఇచ్చిన వారు వచ్చి డబ్బు అడగడంతో రాజశేఖరుడు ఆ అప్పులు చెల్లించేవాడు. ఈ విధంగా దామోదరయ్య చర్యలు రోజు రోజుకు మితిమీరడంతో రాజశేఖరుడు మందలిస్తాడు. దాంతో దామోదరయ్య గ్రామంలోని ప్రజలందరికి తనను కట్టు బట్టలతో రాజశేఖరుడు ఇంటి నుంచి బయటకి నెట్టాడని చెప్పి దేశసంచారానికి వెళ్తాడు. దేశ సంచారం వెళ్ళిన దామోదరయ్య భూతవైద్యుని వేషంతో ధవళగిరి వచ్చి, చుట్టు ప్రక్కల గ్రామాలలో  భూతవైద్యునిగా పేరు సంపాదించుకొని, స్థిరనివాసం ఏర్పరుచుకొన్నాడు.

దామోదరయ్య ఒకనాడు వీధి వెంబడి వెళ్తూ ఈడిగవాని ఇంట కొబ్బరి చెట్టు చూచి, నాలుగు కొబ్బరి బోండాలు పంపమని ఈడిగవానికి చెప్తాడు. ఈడిగవాడు సొమ్ము తెచ్చి కాయలు తీసుకెళ్ళమని సమాధానం ఇస్తాడు. దాంతో కోపగించుకున్న దామోదరయ్య 'రేపటికి నీ చెట్టు చూడు ఏమవుతుందో'నని చెప్పి, ఆనాటి అర్ధరాత్రి కొడుకుతో ఈడిగవాని కొబ్బరి చెట్టు వద్దకు వచ్చి, ఆ చెట్టు ఎక్కి మొవ్వును పొడిచి అందులో బియ్యం, కడుగుపోసి వెళ్తాడు. దాంతో ఆ చెట్టు ఆకులు ఎండి, కొద్ది రోజులకు చనిపోతుంది. ఆ విధంగా కొబ్బరి చెట్టు మొవ్వులో బియ్యం కడుగు పోసి అంతటితో నిమ్మళించక, దామోదరయ్య జనులతో ఈడిగవాడు కొబ్బరిబోండాలు ఇవ్వనందున ప్రయోగం చేసానని తానే చెప్పుకోవడం, ఆ చెట్టు చనిపోయిన తర్వాత, ఈడిగవాడు ఆ బ్రాహ్మణుని భూత వైద్యం వలనే చెట్టు చనిపోయిందని జనాల్లో ప్రచారం చేశాడు. ఈ విషయం ఇతర గ్రామాలకు పాకి, దామోదరయ్య మీద ప్రజలకు భయం మొదలవుతుంది. అప్పటి నుండి ఆ ఊరిలో ఏ రోగం వచ్చిన, అతని (దామోదరయ్య) ప్రయోగం వలనే వచ్చిందనే అనుమానం ప్రజలల్లో బలపడుతుంది. అంతేకాక కొంతమంది ముసలివాళ్ళు, ఇంతవరకు మరణించినవారు, దామోదరయ్య భూతవైద్యంతోనే మరణించారనే పుకారు రేకెత్తించేవారు. దీంతో గ్రామంలో  ఏ రోగం వచ్చిన దామోదరయ్య ప్రయోగం వల్లనే అని ప్రజలు విశ్వసించేవారు. తాను ఆ పని చెయ్యలేదని దామోదరయ్య ఎన్ని ప్రమాణాలను చేసిన ప్రజలు నమ్మకపోగా, అతనికి అవసరం వచ్చి వస్తువులను బదులడిగినా లేవని చెప్తారు. అంతేకాక వీధి వెంబడి నడిచే సమయంలో స్త్రీ, పురుషులు తిట్లు, శాపనార్ధాలు పెడతారు.

అదే సమయంలో దామోదరయ్య భార్యకు జబ్బు చేస్తుంది. తన దగ్గర ఇంతకు ముందు  వైద్యం నేర్చుకున్న రామయ్యను ఆమెకు వైద్యం చేయమని బ్రతిమిలాడినా అతడు రాడు. ఆమెకు పథ్యాలు పెట్టి, చూచేవారు లేక, దామోదరయ్య స్వయంగా వంట చేయడం, ఆమెకు పరిచర్యలు చేయడం ప్రారంభిస్తాడు. దీంతో కొంతవరకు జబ్బు తగ్గిన, ఈ పరిస్థితులు ఆమెను పూర్తిగా ఆరోగ్యవంతురాలిని చేయవని ఆమెను, శంకరయ్యను ఆమె పుట్టిల్లు ఏలూరుకి  పంపుతాడు. భార్యను, కొడుకును ఊరు పంపిన తరువాత గ్రామంలో అందరు శత్రువులుగా మారుతున్నారని తన దగ్గరవున్న సొత్తులు గల పెట్టెను తన వద్ద పని చేసే నారాయణ మూర్తి ఇంటిలో పెట్టి తనే తాళంచెవి తీసుకోని ఇంటికి వచ్చి, బయటకు వెళ్ళిన ప్రజలు తిడుతున్నారని తలుపులు వేసుకొని ఇంట్లో రెండు, మూడు రోజులు అలాగే ఉంటాడు. దీంతో వీడు ఇంట్లోనే ఉండి, ఊరికి ఏదో హాని తలపెట్టెలా

ఉన్నాడని ఒకరోజు దామోదరయ్య ఇంటికి గ్రామస్తులు నిప్పు అంటిస్తే ఆ మంటలలో దామోదరయ్య మరణిస్తాడు.

**మోసకారిగా దామోదరయ్య:**

రాజశేఖరుడు తన చెల్లి భర్త అని దామోదరయ్యను ఇంట్లోనే ఉంచుకుంటే, దామోదరయ్య రాజశేఖరుని పేరు చెప్పి ఇతురుల వద్ద అప్పుతెచ్చి ఆ డబ్బును తాను దాచుకునేవాడు. అప్పు ఇచ్చిన వారు వచ్చి అడిగినప్పుడు రాజశేఖరుడు చెల్లించేవాడు. ఈ విధంగా దామోదరయ్య చర్యలు రోజు రోజుకు పెరగడంతో రాజశేఖరుడు మందలించగా, నన్ను కట్టు బట్టలతో ఇంటినుండి బయటకి నెట్టాడని గ్రామంలో ప్రచారం చేస్తాడు. (4వ ప్రకరణం -54వ పేజి). అంతేకాక రాజశేఖరుని దగ్గర ఆస్తి ఉన్న సమయంలో శంకరయ్యకు, సీతకు వివాహం చెయ్యమని రాజశేఖరునితో పదే పదే చెప్తాడు. (5వ ప్రకరణం) రాజశేఖరుని ఆస్తిపోయి, అతడు గ్రామం విడచి వెళ్ళిపోయే సమయానికి తన కొడుకుకు సంవత్సరం వరకు వివాహం చెయ్యనని, పరోక్షంగా సీతను కోడలిగా చేసుకోనని చెప్పి, ఈ విధంగా కుటుంబ సభ్యులను మోసం చేస్తాడు. (7వ ప్రకరణం 88వ పేజి)

రాజశేఖరుని ఇంటి నుంచి వెళ్ళిన దామోదరయ్య దేశ సంచారం చేసి, భూతవైద్యునిగా ధవళగిరి వచ్చి, ప్రజలలో మంచి భూతవైద్యునిగా పేరుపొంది, విభూతి పెట్టి, రెండు మంత్రాలు చదివి వారిని మోసపరిచి, వారి వద్ద నుండి డబ్బు సంపాదిస్తాడు.(4,13వ ప్రకరణాలు-52,183,191)

దామోదరయ్య ఈడిగవాని కొబ్బరిచెట్టు చనిపోతుందని అతన్ని బెదిరించడం, తర్వాత అది మరణించడం, దాంతో ప్రజలు గ్రామంలో ఏ రోగం వచ్చిన దామోదరయ్య భూతవైద్యం కారణమని అనుమానించడం, తాను ఆ పని చేయలేదని ఎన్ని ప్రమాణాలు చేసినా ప్రజలు దామోదరయ్యను నమ్మక, అతనిపై నిందవేసి గ్రామంలోని వారంతా అతన్ని శత్రువుగా చూస్తూ, అతనికి ఏ విధమైన సహాయం చెయ్యకపోవడంతో దామోదరయ్య తన తప్పు తెలుసుకొని ఈ విధంగా పశ్చాత్తాపం చెందుతాడు. 'భూతవైద్యుడనని వేషము వేసికొనుట వలన కలిగిన పాప ఫలముగదా' అని తెలుసుకొని పశ్చాత్తాపడతాడు.(13వ ప్రకరణం 186 పేజి) *'మీరయిన గ్రామములోనున్న తనకింత ఇబ్బంది రాదుగదాయని మీరు చేసిన ఉపకారములను తలచుకొనుచు బహువిధముల విచారించెను.'*(13వ ప్రకరణం 187 పేజి)

రాజశేఖరునికి తను ఎంత కీడు చేసినా అతడు నాకు ఉపకారం చేశాడు. వారు ధవళగిరిలో ఉండి ఉంటే తనకు ఈ ఇబ్బంది వచ్చేదికాదని, రాజశేఖరుడు చేసిన ఉపకారాలు తలచుకొని, అతడు గ్రామం వదిలి పోవడానికి, అతని ఆస్తి తరిగిపోవటంలో తనపాత్ర ఉందని పశ్చాత్తాపం చెందుతాడు.

**బాధితుడుగా దామోదరయ్య:**

దామోదరయ్య నేతి రామయ్య అనే వ్యక్తికి ఔషధాల పేర్లు, వాటి తయారి విధానం నేర్పుతాడు. అతడు వాటితో మంచి వైద్యునిగా గౌరవం సంపాదించడంతో పాటు, డబ్బు సంపాదిస్తాడు. అతడు దామోదరయ్య భార్యకు జబ్బుచేసినప్పుడు ఆమెకు వైద్యం చేయమని బతిమాలిన అతడు వైద్యం చేయడు. ఈ విధంగా తన వద్ద విద్య నేర్చుకున్న వ్యక్తి చేతిలో మోసపోయి బాధితుడిగా మిగిలిపోతాడు.(13వ ప్రకరణం 187 పేజి)

భూతవైద్యంలో తనకు సహాయంగా బీదవాడైన నారాయణ మూర్తిని నియమించుకొని, అతనికి భోజన పదార్థాలకు డబ్బులిచ్చేవాడు. తనను గ్రామంలోని వారంతా విరోధిగా చూడడంతో తన సొత్తులు ఉన్న పెట్టె నారాయణ మూర్తి ఇంటిలో పెట్టి, తర్వాత గ్రామస్తుల చర్యతో మరణిస్తాడు. ఈ విధంగా తన సంపాదన స్వేఛగా కొడుకుకు (కుటుంబానికి) ఇవ్వలేని నిస్సహాయుడిగా మిగిలిపోతాడు.(13వ ప్రకరణం 190,191 పేజిలు) ఈడిగవాడు కొబ్బరిబోండాలు ఇవ్వనన్నాడనే కోపంతో చెట్టు చనిపోయేలా చేయడంతో నిమ్మలించక, దురాశతో తన భూత వైద్య ప్రయోగం వల్లనే కొబ్బరి చెట్టు చనిపోయిందని ప్రచారం చేసుకొని గ్రామస్తులను మరింత దోచుకోవాలని ప్రయత్నించాడు. అయితే అతని ప్రయోగం బెడిసి కొట్టి అతనే గ్రామస్తుల చేతిలో మరణిస్తాడు. (13వ ప్రకరణం 183-191)

ఆలివర్ గోల్డు స్మిత్ రచించిన 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు' నవలలో దామోదరయ్య పాత్ర లేకున్న, 'రాజశేఖర చరిత్ర' నవలలో రచయిత ఈ పాత్ర సృష్టించడానికి కారణాలుగా ఆనాటి సమాజంలో ఉన్న భూత వైద్యం వంటి మోసాలు కారణం కావచ్చు. మోసం ఎంతో కాలం నిలవదు అనడానికి ఉదాహరణగా ఈ పాత్ర నిలిచింది.

**చర్చ:**

*1. దామోదరయ్య పాత్ర 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు' నవలలో లేకపోయినా ప్రవేశ పెట్టడానికి కారణం ఏమిటి ? ప్రశ్నించిన వారు – ధనుంజయ రావు.*

ఈ నవల 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు' నవలకు అనుసరణనే కాని అనువాదం కాదు. ఈ రచయిత ముఖ్యంగా ధవళగిరి ప్రాంత సమాజాన్ని చిత్రించటానికి ప్రయత్నించారు. ఆ నాటికి ఆ ప్రాంతంలో ఉన్న భూత వైద్యం వంటి మోసాలను బయట పెట్టాడానికి దామోదరయ్య పాత్ర ప్రవేశపెట్టారు.

*2. దామోదరయ్య తప్పు చేస్తూ కొడుకును కూడా పాలుపంచుకునేలా చేయడం, దామోదరయ్య చనిపోయినట్లు రచయిత వర్ణించడానికి కారణమేమిటి ? – ధనుంజయ రావు.*

దామోదరయ్య వయస్సురీత్యా ఒకడే ఆ పని చేయలేడు కాబట్టి కొడుకుని ఇందులో భాగం చేశారనుకోవచ్చు. మోసం ఎంతో కాలం నిలవదు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అనే విషయం తెలపడానికి దామోదరయ్య చనిపోయేలా రచయిత చిత్రించారు. కొడుకు ఉద్దేశపూర్వకంగా ఆ మోసంలో పాలుపంచుకోలేదు కాబట్టి అతనికి ఇందులో శిక్ష లేదు.

*3. దురాశ దుఃఖానికి చేటు అని దామోదరయ్య పాత్రను మీరు ఎలా విశ్లేషిస్తారు?*
*– లలిత, పుష్పిణి.*

దామోదరయ్య ఈడిగవాని కొబ్బరి చెట్టు తన ప్రయోగంతోనే చనిపోయిందని గ్రామస్తులకు ప్రచారం చేస్తూ, తనకు కావలసింది ఇవ్వనివారికి ఇదే గతి అని భయపెట్టి గ్రామస్తులను మరింత దోచుకుందామనుకున్నాడు. అది బెడిసి కొట్టి అతని ప్రాణాలే పోయాయని నా అభిప్రాయం. పత్రసమర్పణ చేస్తున్న శోభ, వేదికపై రమేశ్, ఊర్మిళ, దినేశ్ తదితరులు



*పత్రసమర్పణ చేస్తున్న శోభ, వేదికపై రమేశ్, ఊర్మిళ, దినేశ్ తదితరులు*

# సుబ్బారాయుడు-సిద్ధాంతి

**-మురారి సురేశ్**

14 HTMA05

కందుకూరి వీరేశలింగంగారు సంఘసంస్కరణ, భాషాసంస్కరణ వంటి ఆదర్శాలతో గొప్ప కృషి చేశారు. ఆనాటి సమాజంలోని ఛాందస భావాలను, మూఢవిశ్వాసాలను రూపుమాపాలనే ఉద్దేశంతో నవలా రచనకు పూనుకున్నాడు. రాజశేఖర చరిత్ర నవలలో 'సుబ్బారాయుడు సిద్ధాంతి' పాత్ర మానవత్వాన్ని తెలిపేదిగా, జీవిత సత్యాన్ని తెలిపేదిగా, ధర్మం, నీతి, సత్య ప్రవర్తనాన్ని తెలిపేదిగా మనకు కనిపిస్తుంది. మూఢవిశ్వాసంతో హిందూ ఆచారాలు, సంఘసంస్కరణలను గురించి, సాంఘిక మూఢవిశ్వాసాలను గురించి ఆ నాడు ఉపదేశించినట్టు రాజశేఖర చరిత్ర నవలలో మనకు కనిపిస్తుంది.

సుబ్బారాయుడు పాత్ర పదవ ప్రకరణంలో ప్రారంభమవుతుంది. సుబ్బారాయుడు తనంతటి పాండిత్యం ఆంధ్రదేశంలో గాని, విజయనగర దూరదేశంలో గాని గొప్పవారు లేరని పేర్కొంటాడు. తాను జాతక ఫలం గాని, జాతక చక్రాల్ని గాని, ప్రశ్న గాని, ముహూర్తం గాని, జాతకం గాని చెప్పినప్పటికీ ఇంత వరకు తప్పి పోలేదని పాండిత్యంతో చెప్తాడు. పండితులైనా కూడ జ్యోతిష్యం పట్ల నమ్మకం లేకపోతే ఎలా? అని నమ్మపలకే ప్రయత్నం చేస్తాడు.

అబద్ధపు పెళ్ళిచేయడం సిద్ధాంతి ఆలోచన. వంద అబద్ధాలు ఆడైన ఒక పెళ్ళి చేయమన్నారు పెద్దలు. కాని ఈ సిద్ధాంతి ఒక నిండు జీవితాన్ని ప్రసాదించడానికి వంద అబద్ధాలు ఆడడం తప్పు లేదు కాని ఇక్కడ జీవితమే అబద్ధం అయినపుడు ఇది సమాజ హితం కాదు. మోసం చేసి పెళ్ళి ముహుర్తం పెడితే, ఆ రాత్రి జ్వరం వచ్చి జీవితం పై ఆశ వదిలి భూమిపై పడుకోబెట్టారు. బ్రాహ్మణుడుకి ఇటువంటి చావు యోగ్యం కాదని అందరు అనుకోవడం జరుగుతుంది. ప్రాణాల మీద ఆశ లేనపుడు కూడా సంసార సుఖాన్ని గురించి ఆలోచిస్తాడు. ఉపకారం మరచి పాపం చేసానని రాజశేఖరుడికి అసలు విషయం చెప్తాడు. పద్మరాజు మంచివాడు కాదు అని ముండలను తార్చువాడు అని చెబుతాడు. "వారి జాక్షలందు వైవాహికములందు ! బ్రాణవిత్త, మాన భంగమందు !!

జకిత గోకు లాగ్రజన్మ రక్షణమందు !/ బోంకవచ్చు నఘము పోంద దధప "!! (పు148)

శుక్ర నీతిని ఈ పాత్ర ద్వార తెలియజేసాడు. ధర్మం, నీతి, సత్య ప్రవర్తన వంటి అంశాలను ఒక చిన్న పాత్ర ద్వారా తెలియచేశారు. మేలును కాంక్షిస్తే అందరికి మేలు జరుగుతుందన్న జీవిత సత్యాన్ని, మానవత్వాన్ని సుబ్బారాయుడు సిద్ధాంతి పాత్ర ద్వారా రచయిత జీవిత సత్యాన్ని పలికించాడు.

**చర్చ :** *సంద రాము: సుబ్బారాయుడు సిద్ధాంతి ఆలోచన అన్నారు అది ఏమిటి ?*

మురారి సురేష్: ఆలోచన ప్రకారంగా సుబ్బారాయుడు సిద్ధాంతి అబద్ధపు పెళ్ళి చేయడం సిద్ధాంతి ఆలోచన.



**సదస్సులో పాల్గొన్న సురేశ్ తదితరులు**

# హరిశాస్త్రి మాయాజాలం


–జి. చిట్టిబాబు

14HTMA03


రాజశేఖర చరిత్ర నవలను కందుకూరి వీరేశలింగంగారు రచించారు. తెలుగులో ఇది మొదటి సాంఘిక నవల. ఈ నవల ఆలివర్ గోల్డు స్మిత్ రచన అయిన 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు' నవలకు స్వేచ్ఛానుసరణమని వీరేశలింగంగారు చెప్పారు. హరిశాస్త్రి రాకకు గల ముఖ్య కారణం ఏమంటే సీత కాసుల పేరు దొంగలించబడటం. హరిశాస్త్రి వృత్తాంతం అంతా ఆరవ ప్రకరణంలో కనబడుతుంది. దీనిలోనే హరిశాస్త్రి రూపం అతడి చాతుర్యం మొత్తం కనబడుతుంది.


రాజశేఖరుడుకి హరిశాస్త్రిని సిద్ధాంతి పరిచయం చేస్తాడు. హరిశాస్త్రి పేరుకు తగ్గట్టుగానే ఎదుటి వారిని హరించే స్వభావం కలవాడు. ఇతని ద్వారా సమాజాన్ని దోచుకోవడం ఎలా? అనేది ఈ పాత్ర ద్వారా తెలిపాడు. అలాగే, మూఢవిశ్వాసాలను ఎలా వాడు కోవాలి? దాని ద్వారా ఎలా సంపాదించాలి? అనేది తెలిపాడు. ఎదుటి వాడి మానసిక స్థితిని ఎలా అర్థం చేసుకొని వాళ్ళను ఏ విధంగా ఏమార్చి ధనం పోగుచేసుకోవాలి? మూఢవిశ్వాసాలపై ఎటువంటి విశ్వాసం ఉంది, వాటికి తగ్గట్టుగానే ఆనాటి పరిస్థితులు కూడా అనుకూలించాయి. మొత్తంగా హరిశాస్త్రి మాయాజాలం ఏవిధంగా ఉంది? అనేది రచయిత వివరించాడు.

సమాజంలో దోచుకోవడం ఎలా ఉందంటే హరిశాస్త్రి, సిద్ధాంతి ముందుగానే మాట్లాడుకొని రాజశేఖరుడిని దోచుకోవాలనుకుంటారు. అది ఎలా? కాసుల పేరు ఎవడో ఒకడు దొంగలించినట్లుగా చిత్రీకరించి వాడి మీద నేరం వేయడం వల్ల అక్కడ బలైంది పేదవాడు అయిన చాకలి సర్విగాడు. అంటే సమాజంలో ఒకడు దోచుకోవాలంటే ధనికున్ని దోచుకోవాలి దాని కోసం లేని వాడిని బలిచేశారు. అనేది ఇక్కడ చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ కూడా కుల ప్రభావం కనబడుతుంది. ఇద్దరు బ్రాహ్మణులు కలసి ఒక బ్రహ్మణుడి ఇంట్లో పోయిన వస్తువుకు, ఒక చాకలి వాడికి దొంగతనం అంటగడతారు. నిజంగా దానిని దొంగిలించింది వేరొకరు. దీనిని బట్టి సమాజంలో తక్కువ కులాల వారే దొంగతనం చేస్తారనే దానితో పాటు, వారి మీద అభియోగం మోపితేనే వారి పథకం పారుతుందని వారి అభిప్రాయమై ఉండవచ్చు.

మోసపోయేవాడుంటే ఎన్ని విధాలుగానైనా, మోసం చేయవచ్చు. దీనికి చక్కని ఉదహరణ హరిశాస్త్రి, సిద్ధాంతి వాళ్ళిద్దరు కలిసి ఉంగరం తీసుకున్న వ్యక్తిని పట్టిస్తారు. కానీ చాకలి సర్వడిని పట్టించిన తీరు ఆ కాలపు సమాజంలో మోసాలు చేయడంలో వ్యక్తులు ఎంతటి నిష్ణాతులో అర్థమవుతుంది. కాగితం మీద నీరు, రసంతో చాకలి సర్వడి పేరు రాసి, హరిశాస్త్రులు ఎవ్వరికి అనుమానం రాకుండా పేరు మాత్రం కనపడే విధంగా కుంకుమజల్లి, ఉల్లివాసన రాకుండా కర్పూరం, సాంబ్రాణి పొగ వేస్తారు. ఇంత చేసిన ఎవ్వరికి అనుమానం రాదు. ఇక్కడ హరిశాస్త్రి మాయజాలం తెలుస్తుంది.

ఎదుటివాళ్ళ మానసికస్థితిని ఆధారంగా తెలుసుకొని ఏవిధంగా బోల్తా కొట్టించవచ్చు అనేది తెలుస్తుంది. ఎలా అంటే రుక్మిణి భర్త చనిపోయాడన్న వార్త వింటుంది. ఆ బాధతో ఆమె దీనావస్థలోకి వెళ్లిపోతుంది. దానివల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. రాజశేఖరుడు జంగం బసవయ్యతో వైద్యం చేయించిన తగ్గకపోవడంతో మరొకరితో చేయిస్తాడు అయినా తగ్గదు. భర్త పోయాడన్న వార్త విన్న, ఏ స్త్రీ అయిన ఆ పరిస్థితి నుండి కోలుకోవడానికి సమయం పడుతుంది. కొంత సమయం వేచి చూడాలి అలా కాకుండా రుక్మిణి తల్లి మాణిక్యాంబ ఏదోగాలి సోకిందని ముసలిదాని దగ్గర సోది చెప్పించుకుంటుంది. ముసలిది రుక్మిణి భర్త నరసింహం పూనాడని చెప్తుంది. అసలు ఆమెకు ఎలా తెలుస్తుంది? అనారోగ్యం పాలైనప్పుడు, ఆహారం సరిగా తీసుకోరు దాని వల్ల నీరసం వస్తుంది. దాని కారణంగా ఏమి జరగకపోయినా జరిగినట్లు, లేనిది ఉన్నట్లు భ్రమిస్తుంటారు. అంతకుముందే మాలది చెప్పింది. రుక్మిణి అమ్మ చెబుతుంది. అదే విషయం ఆమెలో బలపడిపోతుంది. ఆమె మానసిక పరిస్థితి పూర్తిగా



సందేహాలను నివృత్తి చేసుకుంటున్న విద్యార్థులు



# సిద్ధాంతి పాత్ర

– కావలి రాఘవేందర్

14HTMA17

కందుకూరి వీరేశలింగం పంతులు సంఘసంస్కరణ, భాషా సంస్కరణ అనే రెండు ఆదర్శాలతో గొప్ప కృషి చేసారు. ఆనాటి సమాజంలోని ఛాందస భావాలను, అర్థం పర్థం లేని, ప్రజలలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను రూపుమాపాలనే ఉద్దేశంతో నవలా రచనకు పూనుకున్నారు. విగ్రహారాధన, బాల్య వివాహాలు, వితంతువుల దుస్థితి, భోగంమేళాలు, వర్ణాంతర భోజనాలు మొదలైన అన్ని విషయాల్లోనూ ఆయన ముందంజ వేసి తెలుగు దేశానికి వినూత్న మార్గం చూపాడు. కందుకూరి వీరేశలింగం ఆంగ్లంలో ఒక ప్రసిద్ధ నవలను అనువాదం చేయాలనుకుంటున్న సందర్భంలో వారి మిత్రులయిన 'సమర్థి రంగయ్యశెట్టి' ఒక ఉత్తరం రాస్తూ "can you not write an Original novel in Telugu?" అని అడిగారట ఈ మాట కందుకూరిలో ఒక ఆలోచనను కలిగించి కందుకూరిని నవలా రచనకు పురికొల్పింది. 1878లో "వివేక వర్ధిని" లో భాగాలుగా ముద్రింపబడి 1880లో పుస్తక రూపంలో వచ్చింది. ఈ నవల "ఆలివర్ గోల్డ్ స్మిత్" రాసిన 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అనే ఆంగ్ల నవలకు అనువాదం అని పలువురు సాహితీవేత్తల అభిప్రాయం.

**సిద్ధాంతి పాత్ర:**

"కోటివిద్యలు – కూటికొరకే" అనేది మన తెలుగువారి సామెత. ఈ సామెత 'సిద్ధాంతి' పాత్రకి చక్కగా సరిపోతుంది. రాజశేఖర చరిత్రలోని ఈ పాత్ర వీరేశలింగం గారి సంఘసంస్కరణాభిలాష, మూఢ విశ్వాసం పట్ల ఆయనకు ఉన్న విముఖతను తెలియపరచటానికి ఒక సాధనం అయ్యింది. సిద్ధాంతి ప్రమేయం లేకుండా ధవళగిరిలోనూ, ఆ చుట్టు ప్రక్కల గ్రామాలలో ఏ శుభకార్యం కానీ, అశుభ కార్యం కానీ జరగదు. ఇల్లు కట్టుకోవడానికి మొదలు క్షౌరం ఏ రోజున, ఏ ముహూర్తానికి చేయించుకోవాలో కూడా ప్రజలకు ఇతనే నిర్ణయించాలి. దీన్ని బట్టి సిద్ధాంతి గ్రామ ప్రజల అమాయకత్వాన్ని చాలావరకు సొమ్ము చేసుకుంటున్నాడని, వారిని ప్రతి విషయానికి తన పైనే ఆధార పడేలా చేసాడని చెప్పవచ్చు. ఈ విధంగా సిద్ధాంతి తన వాక్చాతుర్యం చేత ప్రజలను మభ్యపెడతు తన పబ్బం గడుపుకుంటున్నాడు.

సిద్ధాంతి గారి దగ్గర ఉన్న మరొక ఎత్తుగడ–ప్రజలకు ఏ ఇబ్బందులు లేక తన దగ్గరకు రావడం మానివేసినప్పుడు జీవనం గడపడం కోసం రాజశేఖరున్ని ముఖస్తుతి చేసి ధనం రాల్చుకోవడం. సిద్ధాంతి రాజశేఖరున్ని ఉద్దేశించి మా గ్రామం చేసుకున్న భాగ్యం వల్ల, మా పూర్వకృత పుణ్యంవల్ల తమవంటి ధాన కర్ణులు మా గ్రామానికి విజయం చేసినారు గాని మరొకటిగాదని పొగడుతూ తన కుమార్తె యొక్క గ్రహబాధకు ధనం లేదని బాధ పడినట్లు నటించి, రాజశేఖరుని వద్ద ధనం లాగటానికి ప్రయత్నిస్తాడు. దీన్ని బట్టి సిద్ధాంతి తెలివైనవాడని, మిక్కిలి స్వార్థం కలవాడని, ఇతరులను తన పనుల నిమిత్తం వాడుకోగల నేర్పరి అని తెలుస్తుంది. సిద్ధాంతి తన తెలివితో గ్రామ ప్రజలను మోసం చేసినట్లే రాజశేఖరున్ని కూడా మోసం చేస్తూ, తన కుమార్తె బైరాగి చేత వైద్యం చేయించుటానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని రాజశేఖరుని చేతే పెట్టించాడు. రాజశేఖరుని పొగడ్తలకు పొంగిపోయే బలహీనతను ఆసరాగా చేసుకొని సిద్ధాంతి తన పబ్బం గడుపుకొన నేర్చుకున్న బహు బ్రతక నేర్చిన నేర్పరి సిద్ధాంతి.

**సిద్ధాంతి – బైరాగి – సువర్ణవిద్య:**

అంతేకాకుండా తన కుమార్తెకు వైద్యం చేయడానికి కుదుర్చుకున్న భైరాగి తో ముందస్తుగా కుదుర్చుకున్నట్లు రాజశేఖరునికి "సువర్ణ విద్య" నేర్పడానికి ఆశ చూపి, ఆయన ప్రాపకం పొంది, రాజశేఖరుని ఇంటిలో తిష్ట వేసి, ఆయనచే సకల మర్యాదలు సత్కారాలు, సేవలు పొందుతూ రాజశేఖరున్ని మాటలతో మభ్య పెడుతూ ఉంటాడు భైరాగి. సమయం అదను చూసి పూజ

చేయాలని చెప్పి మాయ చేసి  నగలతో  ఉడాయిస్తాడు భైరాగి.

ఈవిధంగా రాజశేఖరునితో మంచిగా ఉంటూనే, భైరాగితో అతని నగలను తస్కరింపచేసిన చతురుడు సిద్ధాంతి. కపటం ఇతని స్వభావం. అతితెలివి, సమయస్ఫూర్తి, మాటకారితనం, ప్రయోగనేర్పు, నటన, ఇతరుల బలహీనతలను వాడుకోవడం, ముఖస్తుతి ఇతని లక్షణాలు. ఇలా సిద్ధాంతి ప్రత్యక్షంగా రాజశేఖరుని పతనానికి కారణమైన వారిలో ఒకడుగా మనకు కనిపిస్తాడు. ఇలాంటి వారు మన సమాజంలో మన చుట్టూ కూడా ఉంటారు. మాటలతో మభ్యపెడుతూ వారి పబ్బం గడుపుకుంటారు. వారిని గమనించి జాగ్రత్త పడకపోతే రాజశేఖరునికి పట్టిన గతే మనకి పడుతుంది. తస్మాత్ జాగ్రత్త.



*పత్రసమర్పణ* **చేసేవారికి సూచనలిస్తున్న డా॥దార్ల వెంకటేశ్వరరావు**



***చర్చలో పాల్గొంటున్న విద్యార్థులు***

# కృష్ణగజపతిమహారాజు పాత్ర

-బేగరి అరుణ

14 HTMA09

"రాజశేఖర చరిత్ర" నవలను కందుకూరి వీరేశలింగం గారు 1878 లో రచించారు. ఇది అలివర్ గోల్డ్ స్మిత్ రచన అయిన 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్' నవలకు స్వేచ్ఛానుసరణ అని వీరేశలింగంగారు చెప్పారు. ఈ నవలలో నేను ఎంచుకున్న అంశం "కృష్ణగజపతి మహారాజు" గారి పాత్ర. దీని పైన నేను పత్ర సమర్పణ చేస్తున్నాను.

కృష్ణగజపతి మహారాజు పెద్దాపురాన్ని పాలించే రాజు. ఇతడు మారువేషం వేసుకొని రామరాజు అనే పాత్రను కూడా ఇతడే నిర్వహిస్తాడు. అందుకే ముందుగా "రామరాజు- కృష్ణ గజపతి మహారాజు" గారు ఒక్కరే అనే విషయం తెలియజేస్తున్నాను. కృష్ణ గజపతి మహారాజు గారి గురించి మీకు నాలుగు అంశాల ఆధారంగా తెలియజేస్తాను.

**ముఖ్యాంశాలు :**

1. ధైర్య సాహసాలు,
2. న్యాయ విచారణ విధానం
3. రాజు గారి రాజ్య ఆర్థిక విధానం
4. కృష్ణ గజపతి రాజు గారి వ్యక్తిత్వం - గుణ గణాలు మొదలైన అంశాలను గురించి వివరంగా తెలుసుకుందాం.

**ధైర్య సాహసాలు:**

కృష్ణ గజపతి రాజు రాజ్యాన్ని రక్షించడంలో భాగంలోనే అతడు వివిధ గ్రామాలను మోసగాళ్ళ నుండి, అలాగే దారి దోపిడి దొంగల నుండి బాటసారులను కాపాడుతూఉంటాడు. ఆ విధంగా వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ దారి వెంట వచ్చే సమయంలో ఒకసారి "ఒక పెద్దపులి" అతని మీద దాడి చేస్తుంది. అప్పుడు దానితో వీరోచితంగా పోరాడి తన ఖడ్గంచేత పెద్దపులిని రొమ్ము భాగంలో పొడిచి చంపుతాడు. అప్పుడు తనకు కొన్ని గాయాలైన లెక్కచేయడు. ఇది అతని ధైర్యానికి నిదర్శనం. ( 8 వ ప్ర. 108 వ పుట). కృష్ణ గజపతిరాజుగారు రాత్రి సమయాలలో మారువేషంలో రామరాజు అను పేరుతో బాటసారులను దారి పొడువునా క్రూరమృగాల నుండి రక్షించడం కోసం గస్తి (రాత్రి పూట తిరిగేవాడు) చేసేవాడు. కాశీయాత్రకు బయలుదేరిన రాజశేఖరుని మీద రాత్రి సమయంలో దొంగలు దాడి చేసినప్పుడు వారిని కొట్టి తన కత్తితో ఒకరి తలనరకటం, మరికొందరిని వెంటపడి కొట్టడం లాంటి చర్యలు అతని బలాన్ని తెలియజేస్తున్నాయి. తర్వాత రాజశేఖరుని కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి చేరుస్తాడు. ( 8 వ ప్ర. 114 నుండి పుట. 116)

శోభనాద్రిరాజు పంపిన దొంగలు సీతను ఎత్తుకు పోయినప్పుడు రామరాజు పాత్రలో ఉన్న కృష్ణ గజపతిరాజు తన మణుగు పిడిగుద్దులతో దబదబా వర్షంలాగ కురిపించి వారిని చితకబాది సీతను రక్షించి వారి ఇల్లు చేరుస్తాడు.( 12. వ ప్ర. పుట. 166)

రాజు తన బాధ్యతల నిర్వాహణలో సమర్థవంతమైన శక్తి సామర్థ్యాలు కలిగిఉంటాడు. అంటే శత్రువులతో పోరాడే విధానం, రాజ్యంలో దొంగలను అరికట్టే విధానం, జంతువుల నుండి బాటసారులను కాపాడడం అలాగే నేరస్తులకు శిక్షలు విధించే సయమంలో కృష్ణ గజపతి రాజుగారి ధైర్య సాహసాలు మనకు అర్థం అవుతాయి. ఈ అంశాలన్ని కృష్ణ గజపతి రాజు పాత్ర ద్వారా మనకు ఈ నవలలో కన్పిస్తాయి.

**న్యాయ విచారణ విధానం :**

శోభనాద్రిరాజు రాజశేఖరుని కుమార్తెకు పెళ్ళి సంబంధం తీసుకురావడంలో అతని దుర్మార్గమైన, మోసపూరితమైన ఆలోచనలను రాజశేఖరునికి తెలిపి కృష్ణగజపతి రాజు విచారించి శిక్షిస్తాడు. శోభనాద్రి రాజు పంపిన దొంగలను కూడా శిక్షిస్తాడు. (12 వ ప్ర. పుట. 173 – 175) పిఠాపురం విజయరామరాజు కోటలో ధనరాశులను దొంగలు దోచుకుపోవడం, ఆ నేరం సుబ్రహ్మణ్యం మీద పడడం జరుగుతుంది. దానికి విజయరామరాజు వెంటనే శిక్షించకుండా అతనికి కొంత మంది సైనికులను కొంత సమయం ఇచ్చి తన నిజాయితీని నిరూపించుకోమని చెప్తాడు. ఈ విషయం ఆధారంగా మనకు కృష్ణగజపతి రాజు గారి పాలన కింద ఉన్న సంస్థానాలలో నిరపరాధులకు తమ సత్యనిరూపణ చేసుకునే స్వేచ్ఛ ఉంది అనే విషయం మనకు అర్థమవుతుంది. (పుట. 154)

"నీలాద్రిరాజు చేసే మోసాలు, దారి దోపిడి విధానం, కోటను దోచుకోవడం సుబ్రహ్మణ్యంను మోసం చేయడం కృష్ణగజపతి రాజు తెలుసుకొని నీలాద్రిరాజు పూర్వపు వృత్తాంతంను, తన పుట్టుక, తన తల్లిదండ్రుల వివరాలు, తన చిన్న తనం నుండి ప్రస్తుతం వరకు తన జీవితం ఎలా కొనసాగిందనే అంశాలను సంపూర్ణంగా తెలుసుకుని తన దగ్గర ఉన్న ప్రత్యక్ష సాక్షులను విచారించి శిక్షిస్తాడు. ఇది అతని న్యాయవిధానానికి నిదర్శనం. (పుట. 202 – 210) అలాగే ( 11వ ప్ర. పుట.155 – 157) కృష్ణ గజపతి రాజుకి తన రాజ్య సంపద దొరికిన దగ్గర రాజశేఖరుని సంపద కూడా దొరుకుతుంది. నీలాద్రిరాజును విచారించి ఆ సంపదను సుబ్రహ్మణ్యానికి ఇస్తాడు. (14 వ ప్ర. పుట.199)

**రాజు గారి రాజ్య ఆర్థిక విధానం:**

కృష్ణ గజపతి రాజు రాజ్య ఆర్థిక విధానం అర్థం చేసుకోవడానికి అతడు సభను నిర్వహించే సమయంలో *"తాను కూర్చున్న సింహాసనం రత్నాలతో వజ్రాలతో తయారు చేయబడి వివిధ బంగారు ఆభరణాలతో అలంకరిచబడి ఉంది".* అది అతని ఆర్థిక వ్యవస్థకు ఒక నిదర్శనం. (పుట.173)

రాజు గారి పాలన కింద ఉన్న సంస్థానాలలో, రాజ్య కోటలలో, పిఠాపురం రాజు కోటలో ధనరాశులు నిల్వ ఉన్నాయి. అందుకే కోట సమాచారం రహస్యంగా సుబ్రహ్మణ్యం నుండి నీలాద్రిరాజు తెలుసుకొని దోపిడి చేస్తాడు. ఈ దోపిడి ద్వారా రాజ్య ఆదాయం బాగానే ఉందనే విషయం తెలుస్తుంది. (11 వ ప్ర. 155 నుండి 157) గ్రామాలలో కొన్ని ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయి అనే విషయం కూడా అర్థం అవుతుంది. స్వామీజీల పేరుతో మూఢవిశ్వాసాలతో దోచుకునే విధానం మనకు కనిపిస్తుంది. దొంగల భయం కూడా ప్రజలకు ఉండేది. ఈ అంశాలను మనం విమర్శనాత్మకంగా అర్థం చేసుకోవాలి.

**కృష్ణ గజపతి రాజు గారి వ్యక్తిత్వం – గుణ గణాలు:**

పెద్దాపురాన్ని పాలించే రాజు కృష్ణగజపతి రాజు. అతడు మారువేషంలో ప్రజలను రాత్రి పగలు కంటికి రెప్పలాగా కాపాడుకునే విధానం చూస్తే మనకు అతని వ్యక్తిత్వం అర్థమవుతుంది. దారిలో కృష్ణ గజపతి రాజు మారువేషంలో ఉన్న రామరాజుగా పులివేటలో కొంత గాయ పడినప్పుడు తనను రాజశేఖరుడు ప్రేమతో ఆదరించి నీళ్ళు ఇచ్చి సహాయం చేస్తాడు. దానికి అతని పై ఇష్టంతో "*మీరు ఈ వేసవి కాలంలో ప్రయాణం చేయవద్దు. ఇక్కడకి కొంచెం దగ్గరలో భీమవరం ఉంది అక్కడ నాకు తెలిసిన వారు ఉన్నారు వారు తమకు సహాయం చేస్తారు.*' అని చెప్పడంలో అతని పరోపకార పద్ధతి అర్థం అవుతుంది. (8 వ ప్ర. పుట. 107 –112) కృష్ణ గజపతి రాజు (రామరాజు) ఎవరు పరిచయం అయినా వారి వివరాలను అడిగి తెలుసుకుంటాడు. ఉదా. రాజశేఖరుని పరిచయంలో అతని కుటుంబ సమాచారం తెలుసుకోవడం. ఇది అతని విషయ సేకరణకు నిదర్శనం. (8 వ. ప్ర.108 – 110)

తాను పరిపాలించు రాజ్యాన్ని, గ్రామ ప్రజలను, బాటసారులను, దారిదోపిడి దొంగల నుండి మృగాల నుండి, మోసగాళ్ళ నుండి కాపాడటానికి రాత్రిళ్ళు మారువేషంలో(రామరాజు) రహస్యంగా సమాచారం తెలుసు కుంటాడు. అంటే తాను రాజుగా

కాకుండా ఒక సైనికుడిగా తన విధిని నిర్వహిస్తాడు. ఇది అతని వ్యక్తిత్వానికి ఒక నిదర్శనం. సీత వివాహ సంబంధాన్ని పాడుచేశాడని రాజశేఖరుడు కృష్ణగజపతిరాజును అవమానించినా, మేలు చేసినా తనను వ్యతిరేకించిన రాజశేఖరుని పై కోపగించుకోకుండా పలు విషయాలలో సహాయం చేస్తాడు. అంటే *"ప్రజలు అవివేకంతో తప్పులు చేసినా వాటిని రాజు అర్థం చేసుకుని అందులోని లోపాలను ప్రజలకు తెలియజేయాలి అది రాజు గారి కర్తవ్యం"* అనేది ఈ పాత్ర ద్వారా తెలుస్తుంది. (10. ప్ర. పుట. 144 – 145)

సీతను దొంగల నుండి రక్షించి రుక్మిణి (సుబ్బారాయుడు) రాజశేఖరుని ఇంటికి చేర్చు సమయంలో వారి ఆకలిని తెలుసుకొని "మజ్జిగ, నీళ్ళు, అటుకులు ఏర్పాటు చేస్తాడు" అప్పుడు అతనిలో వారి ఆకలి తెలుసుకునే ఒక తండ్రి కన్పిస్తాడు. ( 12 వ ప్ర. పుట. 168)

"మనల్ని అవమానించిన వారికి కూడా సహాయం చేయాలి అనే నీతి" ఇందులో అర్థం అవుతుంది. ఉదా. శోభనాద్రిరాజు కారణంగా చెరసాలపాలు అయిన రాజశేఖరున్ని కృష్ణ గజపతిరాజు జైలు నుండి విడిపించడం, రాజశేఖరుని గ ృహంను, మాన్యాలను(భూములను) విడిపించడం, కుమార్తె వివాహానికి డబ్బులు ఇవ్వడం, సుబ్రహ్మణ్యానికి తన కొలువులో ఉద్యోగం ఇవ్వడం, సీతను కాపాడడం, రుక్మిణిని కాపాడడం ఇవన్ని అతని దయా హృదయానికి, దాన హృదయానికి నిదర్శనాలు అనుకోవచ్చు. (15 వ ప్ర. పుట. 214 – 215)నీలాద్రిరాజు శోభనాద్రి రాజు తమ తప్పులను తెలుసుకుని పశ్చాత్తాపం తెలియచేయడం, క్షమించమని రాజు గారిని కోరడం. అప్పుడు '*'తప్పు చేసిన వారు కూడా తమ తప్పును తెలుసుకుని మారడమే నిజమైన మార్పు".* అని భావించి వారికి మరణ శిక్ష విధించకుండా కేవలం కారాగార శిక్ష విధిస్తాడు. ఇందులో రాజుగారి 'క్షమాగుణం' తెలుస్తుంది.

కృష్ణ గజపతిరాజు 14 వ ప్రకరణంలో 211 – 213 పుటలలో రాజశేఖరునికి కొన్ని జీవితానికి సంబంధించిన హిత వాక్యాల్ని తెలియజేస్తాడు.

**కృష్ణ గజపతి రాజు –రాజశేఖరునికి హిత వాక్యాలు చెప్పుట :**

రాజశేఖరునివృత్తాంతం అంతా తెలుసుకున్న తర్వాత ఇక ముందు ఏ విధంగా జీవించాలి అని తెలియజేస్తూ కృష్ణ గజపతిరాజు గారు "పడిన తర్వాత లేచుట గొప్పతనం గాని ఎప్పుడూను పడకుండుట గొప్పతనం కాదు" అందుకే వెనుక పడిన కష్టాలను గురించి విచారించకు. ఇతరుల ముఖస్తుతులకు లొంగి, ఆదాయంకంటే అధికమైన దానధర్మాలు చెయ్యవద్దు. మీది మంచి కుటుంబం మీరు అందరితో అత్యంత స్నేహంతో కలిసి ఉండండి, శాంతంగా ఉండి సమస్యలను పరిష్కరించుకొండి. " శత్రువులను సైతం క్షమించు గుణం మీది అందుకే కోపం తగ్గించుకోవాలి. అప్పుడు మనం కార్యం సాధించగలుగుతాం". ఉదా॥ మీరు శోభనాద్రి రాజు దగ్గర కోపాన్ని ప్రదర్శించి జైలు పాలు అయ్యారు. నేను సీత వివాహ విషయంలో సహాయం చేసినా నన్ను నిందించారు అందుకే తొందర పడవద్దు. కోపంలో నిర్ణయాలు తీసుకోవద్దు. సంతోషంలో వాగ్దానాలు చేయవద్దు" అనే మన పెద్దల మాటలు గుర్తించుకోవాలి. "మీకు ఉన్నదానిలో మీరు సంతోషపడండి. లేనిదాని కోసం చింతపడవద్దు" ఈ విషయంను తెలిపే పూర్వకథను వివరిస్తాడు.

పూర్వకాలంలో ఒక ధనవంతుడు శరీరంనిండా రత్నాలతో పొదగబడిన బంగారు సొమ్ములను ధరించుకొని వీధిగుండా నడిచిపోతాడు. అతన్ని ఒక బీదవాడు చూసి వెంట వెంటనే నడిచి మాటిమాటికి నమస్కారం చేస్తాడు. అప్పుడు "ధనికుడు నాకున్న సొమ్ములలో ఒక్కదాన్ని కూడా నీకు ఇవ్వను ఎందుకు అలా చేస్తున్నావు?" అని అడుగుతాడు అప్పుడు బీదవాడు ఆ నగలు నాకు అక్కరలేదు. మీరు నన్ను నగలను చూడనిచ్చారు అందుకే నమస్కారం చేసాను " మీరును చూసుకొని సంతోషించుటయే గాని ఆ నగల ద్వారా మరొక ప్రయోజనం మీరు పొందజాలరు." మీరు నగలను కాపాడుకోవడానికి ఎంతో శ్రమ పడుతున్నారు, నాకు ఆ శ్రమ అక్కర లేకుండానే సంతోషం లభిస్తున్నది. మీకు నాకు గల వ్యత్యాసం అది అని బదులు పలికి వెళ్ళాడు. ఈ

కారణాన్ని బట్టే నేను నీకు విశేష ధనాన్ని ఇయ్యగలను కాని ఇవ్వలేక మీ మాన్యాలను మాత్రం విడిపించి ఇస్తున్నాను. వాటితో మీరు తృప్తిపొంది సుఖజీవనం సాగించండి అని కృష్ణగజపతిరాజు అంటాడు.

**ఈ కథ ద్వారా గమనించే అంశాలు :**

మానవునికి జీవించడానికి అవసరమైన ధనం మాత్రమే ఉండాలి. దానిలోనే సంతోషం లభిస్తుంది. లేనిదాని గురించి చింతించకూడదు. మనకు ఎక్కువ ఆస్తి పాస్తులు ఉన్నా వాటిని దొంగల నుండి కాపాడుకోవడం కోసమే మధనపడతాం. మనలో తెలియకుండా 'అహంకారం, ఓర్వలేనితనం, నాది అనే భావాలు'వాటంతట అవే మనల్ని చేరతాయి. మన మనసు ప్రశాంతంగా ఉండాలి. మనం ప్రశాంతమైన జీవితానికి అలవాటు పడినప్పుడు మనకు లేనివాటి కోసం ఆరాటపడం, ఆశలు పెట్టుకోలేమనే విషయం తెలుస్తుంది.

**ముగింపు :**

ఈ నవలకు మొదటి నాయకుడు 'రాజశేఖరుడు'. అయితే, రెండవ నాయకుడు కృష్ణ గజపతి మహారాజు' అని మనకు ఈ పాత్ర ద్వారా అర్థం అవుతుంది. ఎందుకంటే రాజశేఖరుని తర్వాత విస్తృత విషయ సమాచారం, వివిధ సన్నివేశ కల్పనలు, ఈ పాత్ర ద్వారా మనకు తెలిపే సందేశం చాలా ప్రత్యేకంగా ఉందనుకుంటున్నాను. అందుకే మనం నవలకు రెండవ నాయకుడిగా కృష్ణ గజపతి మహారాజును అనుకోవచ్చు.




*పత్రసమర్పణ చేస్తున్న అరుణ, మస్తాన్, వేదికపై గీత, వాసుదేవ్, నాగార్జున*

# ఎరుకతసోదె

**–ఈద పుల్లయ్య**

14HTMA08

రాజశేఖరంగారి కచేరిచావడి యథాప్రకారం సందడిగా ఉంది. అలా ఆయన వచ్చినవారందరితో ముచ్చటిస్తూ కూర్చున్నారు. ఆ సమయంలో "రుక్మిణి" పెరటిగుమ్మంలోపలే నిలబడి తరిగిన గుమ్మడికాయ పెచ్చులు బైటపారవేసి, పొరగింటివారి ఆడపడుచుతో మాట్లాడుతూ నిలబడింది. అంతలో ఒకఆమె చేతిలో తాటాకు గిలిక గుత్తుల్ని ఆడిస్తూ నెత్తిమీద బుట్టపెట్టుకోని ఓ ఎరుకలసాని ఆ దోవన (తోవన)వెళ్తూ రుక్మిణి ముఖం వంక నిదానించి చూసి *"అమ్మ నీకు తర్వలో మేలు జరుగుతుంది. భాగ్యం అబ్బబోతున్నది కాని నీ మనసులో ఒకవిచారం పెట్టుకొని కృశించిపోతున్నావని, ఎరుక అడిగితే నీ మనసులో ఉన్నది సూటిగా చెప్తా "*అంటుంది. అప్పుడు రుక్మిణి ఆమెను "దోడ్లోకి" పిలుచుకపోయి కూర్చోబెట్టింది. లోపలికి పోయి చేటలో బియ్యంపోసి తెచ్చింది. రుక్మిణి తన చేతిలోని బియ్యాన్ని చేటలోపోసింది. అప్పుడు సొదెచెప్పేఆమె తనదైనబాణిలో ఇష్టదేవతల్ని తలుచుకొని *"అంబపలుకు!జగదాంబపలుకు! బెజవాడకనదుర్గమ్మపలుకు !కాశీవిశాలాక్షీపలుకు పలుకు!!"* అంటూవేడుకొంది. "పేరుగలచెయ్యి"! పెద్దచెయ్యి అంటూ సొదె మొదలుపెట్టంది. నీవు ఒకతలంపు తలచినావు. ఒకకోరిక కోరినావు. ఒకమేలు అడిగావు. అదికాయో పండో కలో,నిజమో చేకూరుతుందా,చేకూరదా అని ఆరాటపడుతున్నావు. అది కాయకాదు పండు, కలకాదు నిజం తొందరలో నెరవేరబోతున్నది.

ఎఱుకలసాని రుక్మిణిముఖం చూసి మనస్సు చదివేసింది. *"నీమగని వంక తలంపు త్వరలో కార్యం గట్టెక్కబోతుంది. నీరొట్టె విరిగి నేతిలో పడుతుంది"* అని చెప్పింది. (రుక్మిణి మగడు దేశంపట్టుకు తిరుగుతున్నాడని ఇదివరకే ఆమెకు తెలుసు కాబట్టి) అమ్మ, నీ మొగుడు చెడుసావాసం చేత ఊళ్లుపట్టుకొని తిరుగుతున్నాడు. నీ మీది మోహంతో/ప్రేమతో నెలరోజుల లోపలే నిన్ను వెతుక్కుంటూ వస్తాడు. అని చెప్పి జోలెసంచిలో నుంచి "ఎఱుక" ఒకదానిని బైటికి తీసి పసుపుదారంతో రుక్మిణి చేతికి కట్టింది. పాతచీర,రవిక/జాకెట్టు పుచ్చుకొని వెళ్లిపోయే సమయంలో నీభర్త వచ్చిన తరువాత నాకు కొత్తబట్టలు పెడుదువుగాని అనుకుంటూ వెళ్లిపోతుంది. రుక్మిణి అప్పుడు తనమనస్సులో ఉన్నది ఉన్నట్టుగా చెప్పింది ఎరుక అని ఆమెను మెచ్చుకుంటూ లోపలికి వెళ్తుంది.



# దొంగ సన్యాసులు

–జి. నరేశ్ కుమార్

14HTMA 13

తెలుగుదేశాన్ని సంస్థానాలు పరిపాలిస్తున్న కాలంలో విద్య అనేది అందరికి అందని కాలంలో సమాజంలో ఉన్నటువంటి అనేకరకమైన దురాచారలైన మూఢవిశ్వాసాలు, బాల్య వివాహాలు సమాజానికి చీడపురుగ్గా ఉన్నకాలంలో సాహసోపేతమైన పనిగా భావించి తనరచనల ద్వారా సమాజ పురోభివృద్ధికై బీజాలు వేసిన వ్యక్తిగా మనం కందుకూరి వీరేశలింగం గారిని చెప్పుకోవచ్చు. తదనంతర కాలంలో వీరశలింగం గారు తెలుగు కవులకు మార్గదర్శకుడయ్యాడు.

ఆ కాలంలో కొంతమంది దొంగ సన్యాసుల వల్ల ప్రజలు ఏవిధంగా మోసపోయారో, అమాయకపు ప్రజలను ఏవిధంగా వారి మాటలతో మభ్య పెట్టి మోసంచేసేవారనే విషయాలను కందుకూరి వీరేశలింగంగారు రాసిన రాజశేఖర చరిత్ర అనే నవలలోని కొన్ని పాత్రల సంఘటనల ద్వారా తెలియజేస్తూ అసలు విషయం తెలిసిన తర్వాత ప్రజలు తిరగబడే తీరును గురించి, దాని ఫలితాన్ని గురించి తెలియజేయడానికి చేస్తున్న ప్రయత్నం, ఈ పత్రం ముఖ్య ఉద్దేశం.

'సన్యాసము" పదం బ్రౌన్ నిఘంటువులో – ఆశ్రమ స్వీకారము చేయు, కాషాయము ధరించు, సన్యాసము అనే అర్థాల్ని వివరిస్తుంది. *(బ్రౌణ్య తెలుగు–ఇంగ్లీష్ నిఘంటువు ) ఆరవ ముద్రణ 2012, విక్టరి పబ్లికేషన్స్.*

"సన్యాసము" అంటే శబ్దరత్నాకరంలో – కామ్యకర్మములు విడుపు, ఒక ఆశ్రమము. అనే అర్థంలో ఉపయోగించారు. ఎనిమిదవ ముద్రణ 2012, విక్టరి పబ్లికేషన్స్. సన్యాసి అంటే రంగు, రుచి, వాసన లేకుండా ఇహలోక సంబంధ బాంధవ్యాల్ని విడిచిపెట్టిన మోక్షగామి.

ప్రస్తుత కాలంలో "సన్యాసి" అంటే ఎందుకు పనికి రానివాడు సన్నాసి అనే అర్థంలో వాడుతున్నారు. ఒక భాషలో పదాలకు కల అర్థాలలో వచ్చిన మార్పును 'అర్థవిపరిణామం ' అంటారు. ఎందుకు పనికి రాని వాడు అనే అర్థంలో అర్థాపకర్ష ఉంది. *ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు –పి.ఎస్. సుబ్రహ్మణ్య, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము,అయిదవ ముద్రణ 2007.*

అసలు మన దేశ చరిత్రలో సన్యాసి గురించి చూసుకొన్నట్లైతే హిందూ రాజ్యానికి బీజాలు వేసిన మహానుభావులు కూడా ఉన్నారు. అలాంటి వారిలో చెప్పుకోదగ్గ వ్యక్తి శ్రీవిద్యారణ్యస్వామిగారు. ముస్లింల పరిపాలనలో హిందువులు మత మార్పిడి చేసుకోలేక, దిక్కులేని పక్షుల్లాగ ఎగిరిపోతున్న కాలంలో 1331 ఏ. డి . ప్రజోత్పత్తి నామసంవత్సరము కార్తీక శుద్ధసప్తమినాడు శతభిషా నక్షత్రమున సన్యాసాశ్రమము స్వీకరించి 'శృంగేరి శంకర 'పీఠమును అధిష్టించి, విజయనగర పట్టణమును శ్రీ విజయనగర సామ్రాజ్య స్థాపనాచార్యుడై హిందూ దర్మ చరిత్రలో భారత దేశానికి ఎనలేని సేవ చేసాడు. *(శ్రీ విద్యారణ్య స్వామి చరిత్ర. డా.వేదవ్యాస ఐ ఏ ఎస్.)* అలాగే ఆదిశంకరాచార్యులు చిన్న వయస్సులోనే సన్యాసం పుచ్చుకుని అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, ఒక్కడే దేవుడు అని చాటి చెప్పి, కాశీ నుంచి కన్యాకుమారి వరకు నాలుగు సార్లు పాదయాత్ర చేసిన దివ్యపురుషుడు. హిందూ ధర్మాన్ని కాపాడుతూ సన్యాసి అంటే ఏమిటో?, ఏలా ఉండాలో? అని తన జీవితం ద్వారా తెలియజేసిన మహానుభావుడు, అద్వైతి శ్రీ ఆదిశంకరాచార్యుల వారు.

సామన్య మానవుడి జీవితం నాలుగు బాగాలుగా బ్రహ్మచర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం ఈ విధంగా పరిభ్రమిస్తూనే ఉంటుంది. చివరి నాలుగో భాగానికి వచ్చేసరికి మానవుడు జీవితం పట్ల వైరాగ్యం కల్గి, మోక్షమార్గాన్ని వెతుక్కునే ప్రయత్నం అని అనుకోవచ్చు. అదివరకు అనుభవించిన సుఖాలు మొదలైనవి క్షణకాలికమే అని తెలుసుకుని శాశ్వతమైనది మోక్షం అని

పరితపించి సన్యాసం స్వీకరించటం జరుగుతుంది. కాని దామోదరయ్య లాంటి వాళ్ళు బతకడం కోసం, సుఖాలను అనుభవించడానికి, ధనాన్ని సంపాదించుకోవటానికి భైరాగిలా వేషం వేసుకుని – గడ్డం పెంచుకుని, పెద్దకుంకుం బొట్టు పెట్టుకుని చూడటానికి కొంత గాంభీర్యంగా కనిపిస్తూ, మాయ మాటలు చెప్తూ, నీతి వాక్యాలను ఉపదేశిస్తూ సంచార జీవనం చేసేవాడిని భైరాగి అనవచ్చు. దయ్యాలు ఉన్నాయని భయపడుతున్నటువంటి ప్రజలకు భూతవైద్యం పేరుతో వైద్యం చేయటం, అదివరకే ఆరోగి నాటు వైద్య మందులు వాడటంతో తీరా అదిఆ సమయానికి నయమయిపోతుంది. అనారోగ్యంతో బాధపడే కొందరు డాక్టర్ వద్ద చెప్పని విషయాలను ఈ సన్యాసుల వద్ద పూస గుచ్చినట్టు చెప్పటంతో, చెప్పినవాటిలో కొన్నింటిని పాజిటీవుగా చెప్పి, డబ్బులు, వారికి కావలసినవి సంపాదించుకోవటానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాని అది ఎక్కువ కాలం నిలబడదు అనే విషయాన్ని కందుకూరి వీరశలింగం గారు ఈ పాత్రద్వారానే నిరూపించారు. దామోదరయ్య భూతవైద్యుని పేరా మంచి పేరుసంపాదించుకుంటాడు, కాని ఒక కొబ్బరిబోండ కోసం అత్యాశపడి అతన్ని బెదిరించటం, తర్వాత ఆ చెట్టు ఎండిపోవటంతో ఊరి ప్రజల దృష్టిలో దామోదరయ్యనే చెట్టును తన మంత్రంతో చంపాడనీ, మనుషులను చంపే మంత్రాలు ఉన్నాయని ఈ సంభాషణలు ప్రజల నాలుకల్లో నాని పోయి ఎవరూ ఆయన వద్దకు వైద్యానికి వెళ్ళకపోవటమే కాక చివరకు ఇల్లు తగలబడిపోతున్నప్పుడు కూడా ఎవరు సహాయం చేయటానికి ముందుకు రారు. ఈ విధంగా దిక్కులేని చావునికొని తెచ్చుకున్నాడు దామోదరయ్య.

అలాగే, దారి దొంగసన్యాసులు ప్రయాణంచేసేటప్పుడు తీపి మాటలు మాట్లాడినట్లే మాట్లాడి, మన విషయాల లోతుల్లోకి వెళ్ళి పసిగట్టి మన గురించి పూర్తిగా తెలుసుకుని దాడులకు గురిచేస్తుంటారు. ఈ విషయాన్నే వీరేశలింగం గారు కుటుంబసమేతంగా బయలు దేరిన రాజశేఖరుడు గారి కాశీయాత్ర ప్రయాణంలో ప్రవేశపెట్టినట్లు గమనించ వచ్చు. సాయంకాలం నాలుగు గంటల సమయంలో కాలినడకన వెళుతున్న రాజశేఖరుడు గారిని, ఒక జువ్వి చెట్టు కింద కూర్చొని ఉన్న ఒక యోగి చేసైగతో పిలుస్తాడు. రాజశేఖరుడు గారు వెళ్ళటం తనకు అదివరకు జరిగిన కొన్ని సంఘటనలు చెప్పటం, యోగి సుతి మెత్తగా అడిగిన ప్రశ్నకు రాజశేఖరుడుగారు నూరు రూపాయలతో కాశీయాత్రకు వెళుతున్నానని చెప్పటంతో మారు వేషంలో ఉన్న ఈ దొంగ యోగి వారి కాలాన్ని వ ృధా చేస్తూ మార్గమధ్యంలో దొంగలుంటారని వీరిని భయపెడ్తూ భయపడకండి మాశిష్యులను మీకు తోడుగా పంపిస్తానని చెప్పి తీరా చీకటి పడే సమయానికి ఒక భయంకర రూపంలో ఉన్న మనిషిని తోడుగా పంపిస్తాడు. ఇక మిగితా శిష్యులతో మార్గమధ్యంలో రాజశేఖరుడిపై దాడి చేస్తాడు. నమ్మిన బంటులాగే ఉంటూ, నలిపేసేవారిని గురించి, ముఖస్తుతులు చేస్తూ, వినయంగా ప్రవర్తిస్తూ, యోగుల రూపంలో దారిదోపిడీలు చేసే దొంగ సన్యాసులను వారి వల్ల కలిగే ప్రమాదాలను గురించి కందుకూరి వీరేశలింగం గారు ఈ సంఘటన ద్వారా తెలియజేస్తూ వాస్తవిక జీవితాన్ని తెలియజేసాడు అని చెప్పుకోవచ్చు.

ప్రతి వ్యక్తికి తన బాల్యంలో జరిగిన సంఘటనలే తమ భావి భవిష్యత్తును నిర్మిస్తుందని, బాల్యంలో జరిగిన విషయాల ప్రభావమే జీవితంలో చివరివరకు తెలియకుండానే వెంటాడుతాయి అనే సత్యాన్నిగురించి, బడికి వెళ్ళినపుడు పంతులు చేసిన పని, డబ్బుతో వచ్చిన దారిద్ర్యం, చెడు స్నేహితులతో తిరగటం వలన కలిగిన ఫలితం ఈ సంఘటనలతోనే సోమరిగా మారి కష్టపడకుండానే ధనాన్ని సంపాదించి, జల్సాగా తిరగాలి అనే ఆలోచనే చివరికి రోడ్డుపై పడి ఉన్న ఒక రాతి బొమ్మను రహస్యంగా ఉంచి అది సీతారామ మంత్రం అని ప్రచారం చేయటంతో, రాముని పాదాలు చూసి మొక్కినట్లైతే పాపాలు పోతాయని దానిని చూడడానికి వెళ్ళిన ప్రజల వద్ద నుంచి ధనాన్ని సంపాదిస్తాడు.

సన్యాసుల రూపంలో ఉన్న ఈ దొంగలు ప్రజలకు దేవుడంటే భక్తి, దేవుడి విషయానికే వీళ్ళు లొంగుతారు అనే కిటుకుని వీళ్ళు పసిగట్టి మోసం చేయటానికి ప్రయత్నిస్తుంటారు.దేనికైనా రహస్యంగా ఉన్నదాని యందు గౌరవముండును కదా. ఎక్కువకాలం ఒకే ప్రాంతంలో ఉంటే ప్రమాదమని, చిదానందయోగి లాగా మారి ఇద్దరి శిష్యులతో ధవళేశ్వరంలో ఉ

న్నటువంటి రాజశేఖరుడు గారు ఆ ప్రాంతంలో పలుకుబడి ఉన్నవ్యక్తి, అలాగే ముఖస్తుతులకు లొంగిపోయే వ్యక్తి అని తెలుసుకుని ఆయనతో సిద్ధాంతి ద్వారా పరిచయం పెంచుకుని, రాజశేఖరుడు గారికి సువర్ణ విద్యను నేర్పిస్తానని చెప్పి వెండిని, బంగారాన్ని దొంగిలించుకుని పోతాడు. అంతటితో ఆగకుండా అత్యాశతో ధనాన్ని సంపాదించాలనే దురుద్దేశంతో నీలాద్రిరాజుగా మారి చివరకు రాజుగారి ధనాగారంలో ఉన్న ధనాన్ని దొంగిలించి పట్టుబడతాడు. మనది కాని వస్తువు ఎప్పుడూ మనది కాదు అని, నీతి నిజాయితితో సంపాదించుకున్న సంపాదన ముందు చెడుమార్గంలో సంపాదించుకున్న సంపాదన ఎక్కువకాలం నిలవదని ఈ పాత్ర ద్వారా వీరేశలింగం గారు పాఠకులకు సందేశాన్ని ఇచ్చారని చెప్పుకోవచ్చు.

**ముగింపు :**

దొంగల రూపంలో ఉన్న సన్యాసులు సామాన్య ప్రజలకు తెలియకుండా మంచి సైన్స్ ట్రిక్స్‌ని ఉపయోగించుకుంటారు. ఇది మనదేశంలోనే కాక అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఉంది. కానీ, వాళ్ళు చిన్న చిన్న ఆనందాలకోసం ఇలాంటివి ఉపయోగించుకుంటే, మన దేశంలో వాటిని కొందరు దొంగసన్యాసులు కొందరిని దోచుకోవడానికి ఈ ట్రిక్స్ ఉపయోగించుకుంటున్నారు. అది అంతవరకే ఆగకుండా వ్యక్తులను హింసించే విధంగా ఇది తయారయ్యింది. ఇలాంటి విషయాలను పసిగట్టిన కందుకూరి వీరేశలింగం గారు ఈ రాజశేఖర చరిత్ర నవలలో వాటిని ప్రస్తావిస్తూనే, వీటి ప్రాబల్యం ఎక్కువగా ఉన్నకాలంలోనే వీటిని ఖండించి, మోసాల్ని బహిర్గతం చెయ్యాలని చెప్పటానికి ఆధారమే ఈ రాజశేఖర చరిత్ర అని చెప్పవచ్చు. ప్రతి విషయంలో సైన్స్ ప్రమేయం అనేది ఉంటుంది. ఈ సైన్స్ ఆధారిత విషయాలను దొంగ సన్యాసులు వ్యక్తులను మోసం చేయటానికి, హింసించటానికి ఉపయోగించటం అనేది అందరూ ఆలోచించవలసిన విషయం . ఇంటికొక బాబా, చెట్టుకొక బాబా, పుట్టకొక బాబాలు పుట్టుకొచ్చి అనేక మోసపూరితమైన పనుల ద్వారా అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నారు. వీటి పట్ల ప్రజలెంత జాగురూకులై ఉండాలో ప్రబోధిస్తున్నాడు రచయిత.



*పత్రసమర్పణ చేస్తున్న నరేశ్‌కుమార్*

# నారాయణమూర్తి పాత్ర

**–అరెం.అరుణ్ కుమార్**
14HTMA10

రాజశేఖర చరిత్ర నవలలో నారాణమూర్తి, రాజశేఖరుడి మిత్రుడిగా కనిపిస్తాడు. నారాయణమూర్తి రాజశేఖరుడి నుండి ధనాన్ని తీసుకొని, ఆ ధనంతో బాగుపడి, రాజశేఖరున్ని ఏవిధంగా మోసం చేశాడో ఈ నవలలో కందుకూరి వీరేశలింగంగారు వివరించారు. రాజశేఖరుడు పేద వాడు కావడానికి నారాయణమూర్తి ఒక కారణమవుతాడు. నారాయణమూర్తి దామోదరయ్యతో స్నేహంగా వుండి, అతన్ని కూడా మోసం చేస్తాడు. ఒక్క మాటలో చెప్పాలంటే నారాయణమూర్తి మిత్రద్రోహి. నమ్మిన వారితో స్నేహంగా ఉండి, వారిని మోసం చేసే స్వభావం నారాయణమూర్తిలో కనిపిస్తుంది. నారాయణమూర్తి రాజశేఖరున్ని, దామోదరయ్యను మోసం చేస్తాడు. ఈ విధమైన వ్యక్తులు నేటిసమాజంలో కూడా అనేకమంది ఉన్నారు. వారితో జాగ్రత్తగా ఉండాలి. కందుకూరి వీరేశలింగం గారు నారాయణమూర్తి పాత్ర ద్వారా మిత్రదోహం ఏ విధంగా చేస్తారో మనకు ఈ నవలలో కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

రాజశేఖరుడి వల్ల బాగుపడిన వారిలో ఇద్దరుముఖ్యలు. మొదటివాడు దామోదరయ్య, రెండవవాడు నారాయణమూర్తి. నారాయణమూర్తి రాజశేఖరుడి చిన్ననాటి స్నేహితుడు. నారాయణమూర్తి ధనవంతుని కుటుంబంలో పుట్టడం వల్ల అతడు చిన్నతనం నుండి శ్రమ తెలియకుండా ఆనందంగా జీవించాడు. నారాయణమూర్తి సుఖానికి అలవాటుపడి దుబారాఖర్చులు ఎక్కువగాచేస్తూ దుర్మార్గులతో సహవాసం చేస్తుండేవాడు. వారితో స్నేహం చేయడం వల్ల ధనం పోవడమే కాకుండా, అతనికి చెడులక్షణాలు వస్తాయి. నారాయణమూర్తి ధనాన్ని పోగొట్టుకొని బీద వాడయినప్పటికీ, ధనికుని వంటి స్వభావం కలిగి ఉంటాడు.

నారాయణమూర్తి డబ్బు పోగొట్టుకొని తన మిత్రుడైన రాజశేఖరుడి వద్దకు వచ్చి తనకు రహస్యం చెబుతానని చెప్పి, డబ్బు తీసుకునేవాడు. ధనవంతుల కుటుంబాలలో పుట్టినవారు తనగురించి గొప్పలు చెప్పాలని అనుకుంటారు. అదేవిధంగా నారాయణమూర్తి అనుకుంటాడు. నారాయణమూర్తి ఇతరుల దగ్గర అప్పు చేస్తుంటాడు. ఈ విధంగా నారాయణమూర్తి అందరిని మోసం చేస్తుంటాడు.

నారాయణమూర్తి పెద్ద తండ్రి భార్య మరణాంతరం అతనికి పదివేలు వస్తాయి. ఈ విషయం రాజశేఖరుడికి తెలిసి సంతోషిస్తాడు. రాజశేఖరుడు నారాయణమూర్తి దగ్గరకు వచ్చి తనకు డబ్బు ఇవ్వవలసిన అవసరం లేదని చెప్పి, ఆ డబ్బుతో సుఖంగా జీవించమని చెప్తాడు. నారాయణమూర్తిని డబ్బు అడగలేదంటే, రాజశేఖరుడు తన మిత్రుని మీద ఎంత ప్రేమ, అభిమానం కలిగి ఉన్నాడో తెలుస్తుంది.

బైరాగి ధనాన్ని, బంగారన్ని రెట్టింపు చేస్తానని రాజశేఖరుడితో చెప్పి, అతని ఇంట్లో ఉన్న బంగారన్ని మొత్తం పట్టుకొని పారిపోతాడు. దాని వల్ల రాజశేఖరుడు ధనం పోయి బీదవాడవుతాడు. రచయిత ఈ నవల ద్వారా బంగారం మీద ఆశ వుండాలి గాని, తన ఇంట్లో ఉన్న ధనాన్ని కూడా పోగొట్టుకునేంత ఆశ, అమాయకత్వం ఉండకూడదని నేటి సమాజానికి రాజశేఖరుడి పాత్ర ద్వారా తెలియజేశాడు. రాజశేఖరుడు బీద వాడై నారాయణమూర్తిని డబ్బు అడుగుతాడు. అప్పుడు నారాయణమూర్తి డబ్బు ఉన్నా కూడా ఆపదలో వున్న మిత్రుని ఆదుకోడు. ఒకప్పుడు రాజశేఖరుడు నారాయణమూర్తిని అప్పుల బారి నుండి రక్షిస్తాడు. దీన్నిబట్టి ఎవరికైనా డబ్బు ఇస్తే వెంటనే తిరిగి తీసుకోవాలి. లేదంటే ఆ డబ్బు గురించి ఆలోచించకూడదు. మన దగ్గర ఉన్నదని, ప్రతి ఒక్కరికి ఇస్తే, మనమే పేదవాళ్ళమైపోతాం.

ఈవిధంగా నారాయణమూర్తి చేసిన మోసానికి రాజశేఖరుని ఇంటిల్లిపాది అందరు కాశీయాత్రకు బయలుదేరుతారు.

రాజశేఖరుడు దారిమధ్యలో జరిగిన సంఘటనల వల్ల కాశీకి వెళ్ళకుండానే మోక్షమార్గం తెలుసుకుంటాడు. మోక్షం ఎక్కడో లేదు మనము చిత్తశుద్ధితో, మంచితనముతో జీవించటమే. రాజశేఖరుడు తిరిగి ధనవంతుడై ఊరికి వస్తాడు. ఈ విషయం తెలిసి నారాయణమూర్తి రాజశేఖరుడి దగ్గరకు వచ్చి, రాజశేఖరుడితో నేను దామోదరయ్య ప్రాణ స్నేహితులుగా ఉన్నామని చెప్తాడు. దామోదరయ్య మరణాంతరం నారాయణమూర్తి అతనితో స్నేహంగా ఉన్నాడని, ప్రజలు ద్వేషంతో అతని ఇంట్లో ఉన్న డబ్బునంతా తీసుకుంటారు. అప్పటి నుండి అన్నం, వస్త్రములకే ఇబ్బంది కలుగుతుందని డబ్బు సాయం చేయమని కోరుతాడు. పైగా, దామోదరయ్య దగ్గర నుండి బంగారం పెట్టెను నారాయణమూర్తి దొంగలిస్తాడు. ఈవిధంగా నారాయణమూర్తి, దామోదరయ్యని, రాజశేఖరున్ని ఇద్దర్ని మోసం చేస్తాడు.

అప్పుడు రాజశేఖరుడు నీ వంటి మిత్రద్రోహికి ఎప్పుడు సాయం చేయరాదు. నేను నీకు ఎంతో సాయం చేసినా నాకు ఆపద వచ్చినప్పుడు శక్తిగల వాడవై ఉండికూడా, నాకు సాయం చేయమని కోరినప్పుడు నా మేలు మరచిపోయి సాయం చేయలేదు. కాబట్టి నీవుచేసిన మిత్రద్రోహమునకు ప్రతిఫలం అనుభవించమని అతనికి ఏమి సాయం చేయకుండా పంపిస్తాడు. ఈ విధంగా రాజశేఖరుడు తన స్నేహితులవల్ల ఏ విధంగా మోసపోతాడో, తన జీవితంలో జరిగిన పరిణామాలను తెలుసుకొని మళ్ళీ ఇటువంటి స్నేహితులను నమ్మకుండా ఉండాలని అనుకుంటాడు.

**ముగింపు :**

నేటి సమాజంలో నారాయణమూర్తి వంటి పాత్రలు మనకెందరో కనిపిస్తారు. కందుకూరి వీరేశలింగం గారు ఆ నాటి సమాజంలో ఉన్న మానవ సంబంధాలను, స్నేహా, అనుబంధాలను అంతేకాకుండా మిత్రద్రోహంను మనకు వివరించాడు. నారాయణమూర్తి రాజశేఖరుడిని మోసం చేయాడానికి ముఖ్య కారణం డబ్బు. ఈ డబ్బు సమస్య నేటి కాలంలో విపరీతంగా పెరిగిపోయింది. స్నేహం అనేది దేవుడు ఇచ్చిన వరం. ప్రతి ఒక్కరు స్నేహ సంబంధాలను పెంచుకోవాలి. ప్రేమకు కులం, మతం లేనట్లే స్నేహనికి కూడా కులం,మతం,చిన్నా,పెద్దా తేడా లేకుండా, ప్రతి ఒక్కరితో స్నేహం చేయవచ్చు.

*"స్నేహం లేని ప్రేమ / ప్రేమ లేని స్నేహం / చీకటిలో లైటు లేని ప్రయాణం లాంటిదే.'* మన దగ్గరకు వచ్చి, మంచి మాటలను చేప్పేవారిని, పొగిడే వారిని స్నేహితులుగా నమ్మకుండా, మన కష్ట, సుఖాల్లో పాలు పంచుకున్నవారినే నిజమైన స్నేహితులుగా గుర్తించవలసిన అవసరం ఉంది.



*చర్చలో పాల్గొన్న అరుణ్ కుమార్*

# ధవళగిరి వర్ణనలు

**-ఎ. కపిల్**

11 IHMT 01

కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘసంస్కర్త, తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి. సంఘసంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు నిరుపమానమైన కృషి చేసిన మహానుభావుడు ఆయన. సాహితీ వ్యాసంగంలోనూ అంతటి కృషి చేసిన కందుకూరి బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు జాతికి నవయుగవైతాళికుడు. ధవళగిరి వర్ణన ఈ నవలలోని మొదటి ప్రకరణంలో ప్రారంభమైంది. వీరేశలింగం గారు గోదావరి జననం, అది ప్రవహించిన తీరు వర్ణిస్తూ అంతిమంగా ధవళగిరి వర్ణనలు చేసారు.

శిఖరంబున నది వసించు జనార్ధనస్వామి దర్శనం చేసుకొని తోడనే అచటినుండి తనశాఖరూపములైన రెండుచేతులను జాచి సరసతమే నాదునిగ్గలియు భాగ్యము గాంచునో ఈ ధవళగిరి (పుట2 రాజశేఖర చరిత్రము) అంటూ దవళగిరి వర్ణనలు ప్రారంభించారు. ఈ పర్వతం అంత ఎత్తైంది కాకపోయిన తెల్లని పిండిరాళ్ళతో నిండివుండటంచేత చూడడానికి వింతగా కనిపిస్తుంది. ఈరాళ్ళను బట్టే దీనికి ధవళగిరి అని పేరు వచ్చిందేమోనని రచయిత వివరణ ఇచ్చారు. వీరేశలింగం గారి వర్ణనల ప్రకారం ధవళగిరికొండ, కొండకు దక్షణం వైపు కిందినుండి పై వరకు కట్టిన మెట్లున్నాయి. ఆ మెట్లకు రెండు వైపులా అర్చకుల, వైష్ణవుల నివాస గృహాలు, అలాగే మెట్లమీదుగ పైకెక్కి తే నల్లరాళ్ళ తో కట్టిన చక్కటి గుడి, దాని ఆవరణంలోనే ఉత్తరము వైపున ఓ చిన్నగుహ ఉంది. ఈ గుహలో చిన్న రాతి విగ్రహం ఒకటి ఆలనా పాలనా కరువై పడివుంది. కొండకు దిగువన కొద్దిదూరంలో గోదావరి నది ఒడ్డున, నది సమీపంలో నల్లరాతిబండ పైన చక్కగా మలిచిన రామపాదాలున్నాయి. దవళగిరికి దక్షణం నుండి తూర్పుగా వ్యాపించి ఉన్న గ్రామం ఇప్పుడు ధవళేశ్వరంగా పిలుస్తున్నారు. గ్రామంలో అగస్తేశ్వరస్వామి ఆలయం ఉంది. ఆ ఆలయానికి కొండకి మధ్యన తూర్పు నుండి పడమర గోదావరి దాక ప్రధాన వీధి పోతుంది. ఆ వీధి చివరన నీటి దాక నల్లరాతి మెట్లున్నా యి. ఆ మెట్లకి సమీపంలో తూర్పు ప్రక్కన ధర్మచావడి ఉంది. గ్రామంలో పెద్ద మనుషులు పొద్దున, సాయంత్రం కబర్లు చెప్పుకోవడానికి ఉపయోగపడుతున్నది. ఇది ఒక రచ్చబండ కింద లెక్క.

రాజశేఖర చరిత్ర రచించేనాటికి రచయిత వయస్సు ముప్పై. ఇంచుమించుగా ఈయన 20 ఏండ్ల వయస్సులోనే గ్రంథ రచనని ప్రారంభించారు. ఈ నవలను చదివినట్లయితే ఈయనకి పూర్వసంప్రదాయం మీద ఉన్న అభిమానం ఈయన్ని పూర్తిగా వదలలేదని స్పష్టమవుతుంది. అందువల్లనే శ్రీకారంతో ప్రారంభించారు. ఈ నవల ప్రారంభ కథన శైలి కూడా ప్రౌఢ గంభీరంగా ఉంది. ఆంధ్ర దేశానికి అలంకార భూతమయి రాజమహేంద్రవర సమీపంలో మిక్కిలి వన్నెకెక్కిందని వర్ణించారు. విరేశలింగం గారి మౌలిక ప్రతిభ ఈ వర్ణన ద్వారా తెలుసుకోవచ్చు. గోదావరినది ఒడ్డున నల్లరాతిబండమీద చక్కగామలిచిన రామపాదలున్నాయి. '*శ్రీరాములవారు పూర్వకాలమున సీతాలక్ష్మణుల తోడ గూడ పర్ణశాలకు బోవుచు త్రోవలో ఈ పర్వత సమీపమున నడచిన పాదముల చిహ్నములే యవియని యెల్లవారును నమ్ముదురు"* (రాజశేఖర చరిత్ర పుట 52 పేరా) ఈ వర్ణన ద్వారా ఈ దేశములో పాండవులువుండని గుహలు, సీతమ్మ స్నానమాడని గుంటలు లేవని జనవ్యవహారంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇలా ఈ వర్ణనల ప్రకారం నల్లరాతి గుడిమెట్లు, మెట్లప్రక్కనే ఉన్న గుహ, గుడిముందున్న ధ్వజస్తంభం, ఆంజనేయస్వామి విగ్రహం, మెట్లకి ఇరువైపులున్నా నివాస గృహాలు, ధవళేశ్వర గ్రామం, గ్రామంలో ఉన్న ఆగస్తేశ్వరస్వామి ఆలయం, గ్రామంలో ఉన్నా ధర్మ చావడి, గోదావరి ఒడ్డునున్న రామపాదాలు పాఠకుని కళ్ళకి కట్టేలా ధవళగిరిని, ధవళేశ్వర సౌందర్యాన్ని గోదావరి వంపుసొంపులు, పల్లె అందాలు పాఠకుని మనసులో మిగిలిపోయేలా చాలా అందంగా కళ్ళ ముందు కదిలేలా ఈ నవలలో తన వర్ణనల ద్వారా పాఠకునికి ధవళేశ్వర సౌందర్యాన్ని అందించాడు.

ఈ నవలను "శ్రీ"తో ప్రారంభించిన తీరును బట్టి రచయిత నవలను ప్రాచీనపద్ధతిలోనే ప్రారభించినట్లు తెలుస్తుంది. మొదటి ప్రకరణంలోని వర్ణనల ఆధారంగా రచయిత హైందవసాంప్రదాయాలు, వారి జీవన స్థలాలు (గ్రామాలు) చక్క గా వర్ణించినట్లు తెలుస్తుంది.వర్ణన సామర్థ్యం కవి ప్రతిభకు తార్కాణం. కాబట్టి రచయిత ఈ నవలలో తన వర్ణనా సామర్థ్యంతో పల్లె అందాలు, ధవళగిరి అందాలు అందించి తన వర్ణనా సామర్థ్యం చాటుకొని సమకాలిన పండితుల చేత గొప్పకవిగా కీర్తి గడించాడు.

## చర్చ:

*ప్రశ్న: ధవళము అంటే ఏమిటి? ఈ నవల లో ధవళగిరి ని వర్ణించటానికి గల కారణమేంటి?*

జవాబు: ధవళము అంటే తెలుపు. ధవళగిరి అంటే తెల్లని కొండ అని అర్థం. వర్ణనా సామర్థ్యం కవి ప్రతిభకు తార్కాణం. కాబట్టి రచయిత ఈ నవలలో తన వర్ణన సామర్థ్యంతో పల్లె అందాలు, ధవళగిరి అందాలు తన వర్ణనల ద్వారా అందించి, తన వర్ణనా సామర్థ్యం చాటుకున్నాడని, రచయిత ధవళేశ్వరంలో నివసించడం వలన ధవళేశ్వరాన్ని ధవళగిరిని వర్ణించాడేమోనని నా అభిప్రాయం.



**పత్రసమర్పణ చేస్తున్న కపిల్, వేదికపై రమేష్, ఊర్మిళ, శోభారాణి, దినేష్**



*కపిల్ చిత్రించిన రాజశేఖరచరిత్రలోని వివిధ వర్ణనల చిత్రపటం*

# పెద్దాపురవర్ణన

**–పోలిరెడ్డి నీలకంఠంనాయుడు**

14HTMA 16

రాజశేఖరచరిత్రలో పెద్దాపురవర్ణన తొమ్మిదవ ప్రకరణంలో కన్పిస్తుంది. రుక్మిణి అస్వస్థకు గురికావడం, వేదన అనుభవించడం తదితరాలు పెద్దాపురంలోనే జరుగుతాయి. నాటి పెద్దాపురంలో ప్రచారంలో ఉండే గాలివార్తలు, బూటకపు వ్యవహారాలు కందుకూరి ఈ ప్రకరణంలో ప్రస్తుతించారు. కాశీకి రాజశేఖరుడు ప్రయాణంచేయడం, వారు వెళ్తున్నమార్గంలో రాజనగరానికి సమీపమున ఒకరాజు వడదెబ్బకి పడిపోవడం ఆయన్ని రాజశేఖరుడు కాపాడడం జరుగుతుంది. రాజశేఖరుడుకి – రాజు (రామరాజు)కి మధ్య జరిగిన సంభాషణలో రాజశేఖరుడు రామరాజు విశేషాలు తెలుసుకుంటాడు. రామరాజు తనది పెద్దాపురానికి సమీపమున కట్టమూరు మా నివాసస్థలం అని చెప్పడం. తను రాజశేఖరుని విషయాలు తెలుసుకొని ఇంతకు ముందు మీరు దూరప్రాంతాలకు ప్రయాణం చేసినట్లులేరు. ఈ వేసవికాలంలో కాశీప్రయాణం మంచిదికాదు అని చెప్పి, రాజశేఖరుని కుటుంబాన్ని వేసవి వెళ్ళువరకైనా భీమవరంలో ఉండమని భీమవర ప్రాశస్త్యాన్ని రామరాజు చెబుతాడు. అది గొప్పపుణ్యక్షేత్రం. ఆ క్షేత్రానికి వందల సంవత్సరాలనాటి చరిత్ర ఉంది. క్రీస్తుశకం 892 నుండి 922 సంవత్సరాల వరకు పాలించిన తూర్పుచాళుక్య రాజవంశానికి చెందిన చాళుక్యభీముడు –భీమేశ్వరాలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తుంది .అయితే దక్షుడు ఈక్షేత్రంలో యజ్ఞం చేయడం వలన ఈ క్షేత్రానికి దక్షవాటిక,దక్షారామం అని, కాలాంతరంలో ఇది ద్రాక్షారామంగా మార్పుచెందింది. ద్రాక్షారామం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. ఇది కాశీక్షేత్రంతో సమానమైనదిగా పురాణాలు చెబుతున్నాయి.

ఒకప్పుడు వింధ్యాపర్వతం బాగాపెరిగి సూర్యగమనానికి ఆటంకం కలిగించిందని ఆ వింధ్యాపర్వత గర్వాన్ని అగస్త్యముని అణచి కాశీని విడిచి దక్షారామం వచ్చి సప్తగోదావరినదిలో లోపాముద్రా సమీతుడై స్నానంచేసి, శ్రీమాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి వారిని సేవించి కాశీవియోగదుఃఖాన్ని మరచి ఆ క్షేత్రంలోనే ఉండిపోయినట్లు పురాణాల వల్ల తెలుస్తుంది. ఈ ద్రాక్షారామం తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి నుండి మండపేట మరియు రామచంద్రాపురం మీదుగా ద్రాక్షారామ క్షేత్రాన్ని చేరుకొని శ్రీ భీమేశ్వరస్వామిని దర్శించవచ్చు.

**పెద్దాపురంలో దేవదాసీలు వేశ్యలుగా మారటం:**

'పెద్దాపురం' అనే మాట ఒక బూతులా మారిపోవడానికి వెనుక ఎంతోచరిత్ర ఉంది. ఆనాడు రాజులు చేసిన పాపమే పెద్దాపురం చెడిపోవడానికి ఒకకారణం అని ప్రజలు చెప్పుకుంటారు. శతాబ్దాల క్రితం శైవులు–వైష్ణవుల మధ్య ఆధిపత్య పోరు సాగుతున్న కాలం. ఇరువురు పోటాపోటీగా కట్టించిన ఆలయాలు, నిత్యపూజా భజనల కోసం ఏర్పాటు చేసినవారే "దేవదాసీలు". దేవదాసీలపని పూలుకట్టడం, గంధం తీయడం, దైవకీర్తన చేస్తూ నాట్యంచేయడం. అయితే దేవుడికే అంకితమైన వీరిపోషణకు మాణ్యం భూముల్లో కొంత కేటాయించడం జరిగేది. భక్తిరస నాట్యప్రదర్శనకు, ప్రత్యేక నాట్య ప్రదర్శనలకు నాట్యమండపాలను, కళావేదికలను శిక్షకులు ఏర్పాటు చేశారు. పూర్తి దైవచింతనతో కూడిన ఈ వృత్తిలోకి కన్యలను పంపేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపేవారు. ఆనాడు దేవదాసీలకు సమాజంలో వేదపండితులకు ఉన్నంత గౌరవం ఉండేది. కానీ, క్రమేపీ పరిస్థితుల తీరు పూర్తిభిన్నంగా మారిపోయాయి. నీడపట్టున పెరిగిన ఆ యువతుల అందాలు పాలకుల్ని స్థిమితంగా ఉండనివ్వలేదు. అందాల భరిణెల్లాంటి అమ్మాయిలతో విందుకోసం పన్నాగం పన్నారు. దైవం కోసం నేర్చుకున్న నృత్యం రాజులను సంతోషపెట్టేందుకు పరిమితమయింది. చివరికి దేవదాసీలు పాలకుల కామవాంఛ తీర్చే నర్తకి అవతారమెత్తారు. వీరిని రాజాస్థానంలో అన్ని వర్గాలు గౌరవించేవి.

ఒకదశలో ఈ ప్రాంతంలో వేలకొలది కళావంతులు ఉండేవారంటే నాటి రాజులు ఎంత భోగలాలసులో తెలుస్తుంది. కొన్నియేండ్ల తరువాత రాజ్యాలు పోయి జమిందారి వ్యవస్థ వచ్చింది. రాజ్యాలు చిన్నచిన్న ప్రాంతాలుగా మారి జమిందారుల ఆధీనంలోనికి వచ్చాయి. కళావంతులు కూడా ధనంకోసం జమిందారులకు అనుకూలంగా ఉండేవారు. నాటి రాణులతో పోలిస్తే దేవదాసీలు సకల కళల్లో నేర్పుకలవారు. వీరు తమ జానతనం, గానం, నృత్యంతో కట్టిపడేసేవారు. దూరప్రాంతాల నుండి వచ్చి, పెద్దాపురంలో నివసించే రాజులుండేవారు. అయితే, సామాన్య జనులకి కళావంతులని చూడడం అందనిద్రాక్షే. జమిందారీ కుటుంబంలో జరిగే కార్యక్రమాల్లో వీరితో ప్రదర్శనలు చేయించి తమగొప్ప చాటుకునేవారు. మేజువాణి భోగంమేళం పెట్టి వివాహంచేస్తే గొప్పగా చెప్పుకునేవారు. ఆ మేజువాణి దశలో కళావంతుల వృత్తి మరింత దిగజారిపోయింది.బ్రిటీష్ పాలనతో రోడ్డున పడ్డ కళావంతులున్నారు. బ్రిటీష్ ప్రభుత్వం మేజువాణి నృత్యాలను నిషేదించింది. దీనితో వారంతా పడుపు వృత్తిలోకి దిగిపోయారు. దీన్ని పెద్దాపురవర్ణన ద్వారా రచయిత మనకి తెలుపుతున్నారు.




*పత్రసమర్పణ చేస్తున్న నీలకంఠం నాయుడు, వేదికపై హుస్సేని, రాధాకృష్ణ, రవి తదితరులు*



*సూచనలు చేస్తున్న డా॥దార్ల వెంకటేశ్వరరావుగారు*

# రాజశేఖరుని గృహవర్ణన

–జన్ను శ్రీలత,

14HTMA46

తెలుగు తొలి నవలగా పిలవబడుతున్న "రాజశేఖర చరిత్ర" 1878లో కందుకూరి వీరేశలింగంగారు రచించారు. "ఆలివర్ గోల్డ్ స్మిత్" గారి "వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అనే నవలకు అనుసరణ అని వీరేశలింగం గారే చెప్పారు. రాజశేఖరుని ఇల్లు ఆ కాలంలోని ఇళ్ళలో అందమైనది. వీధి గుమ్మానికి రెండు పక్కల రెండు పెద్ద గదులు కలవు. ఆ రెండు గదుల మధ్య పల్లముగా ఉంది. పల్లము తర్వాత మొదట సింహద్వారము ఉంది. ద్వారం పట్టేలకు ఏనుగు తలమీద సింహం కూర్చుండి తలను పగుల కొట్టినట్లు చిత్రంగా చెక్కబడి ఉంది. రెండు వైపుల రెండు సింహాల తలభాగం నుండి కింది వరకు పువ్వులు, కాయలు గల తీగలు చెక్కబడ్డాయి. గుమ్మాలపై రెండు వైపుల వీధి వైపునకు గుర్రాలు చెక్కబడి ఉన్నాయి. వాటి ముందు కాళ్ళు ముందుకు చాచి ఉన్నాయి. దీనిని చూసిన వారికి వారిపై గుర్రాలు దూకినట్లు కనిపిస్తున్నాయి. ఈ గుర్రాలకాళ్ళకు పండగలకి, పెళ్లిళ్ళకు తోరణాలు కట్టేవారు. (3వ.ప్రకరణ, పుట31, 32)

ఈ రెండింటి మధ్య ఉండే గొడుగు బల్లమీద మధ్యలో తామర పువ్వులకి రెండు వైపుల గుర్రాల వరకు చిత్రమైన ఆకుల, పువ్వుల మీద కాళ్ళు పెట్టి పండ్లను ముక్కులతో పొడిచినట్లు మధ్య మధ్యలో చిలుకలు చిత్రించబడినాయి. వీధి తలుపులకు పెద్ద రంధ్రం చేయబడి వాటి స్థానంలో ఒక విధమైన పుష్పలతగా మలచబడి ఉంది. గుమ్మం దాటి లోపలికి వెళ్ళిన తర్వాత ఒక అరుగు ఉంది. ఆ అరుగుకి ఎదురుగా పెద్ద కుండ ఒకటి ఉంది. వర్షం కురినప్పుడు నాలుగు వైపులా నుండి నీరు కుండలో పడి అరుగు కింది నుండి వీధిలోకి పోతాయి. ఆ అరుగునకు ఉత్తరం వైపునకు,దక్షిణం వైపునకు రెండు అరుగులు ఎదురెదురుగా ఉన్నాయి. దక్షిణం అరుగులో వివాహ సమయంలో ఇంటికి ఎక్కువమంది బంధువులు వచినప్పుడు, పెద్దమనుషుల సభలు జరిగినప్పుడు విందు, వినోదాలు జరుగుతాయి. మిగతా సమయంలో పురాణాలతో కాలక్షేపం శిష్యులు అప్పుడప్పుడు చదువుకోవడానికి వచ్చినపుడు ఈ దక్షిణ అరుగులో కూర్చుండేవారు. ఈ అరుగుల వెనుక వివిధ రకాల పూల మొక్కలతో కళ్ళకు విందు కలిగించే చిన్నదొడ్డి ఉంది. (3వ. ప్రకరణ పుట 33, 34 ).

ఈ అరుగులో మూడు గోడలకు మేకులతో ఏర్పరచిన దేవతల ఫోటోలు పెట్టారు. ఆ ఫోటోలలో దశావతారాలు మాత్రమే కాక, కృష్ణుడు గోపికల బట్టలు దొంగిలించి పొన్న చెట్టు మీద కూర్చొని వారితో దండం పెట్టించుకుంటున్నట్లు ఇంకా అనేక రకాల కృష్ణ లీలలు గల ఫోటోలు, కుమారస్వామి రాక్షసుని చంపినట్లును, పార్వతి మహిషాసురుని వధించినట్లు, శివుడు త్రిపుర సంహారం చేసినట్లు ఇలా శివుడికి సంబంధించిన ఫోటోలు, విఘ్నేశ్వరుడు, సరస్వతి, గజలక్ష్మీ, చతుర్ముఖుడు మొదలైన ఫోటోలు గోడలకు అలంకరించబడి ఉన్నాయి. ఇంటి లోపల నాలుగు వైపులా పనసకాయ వలే చెక్కిన నాలుగు స్తంభాలు ఉన్నాయి. వీధి అరుగు ఎదురుగా ఉండు పడమటి అరుగు ఒకటి ఉంది. ఈ అరుగు నుండి దక్షిణ వైపు ఉండే అరుగులో రాజశేఖరుడు పడుకొను గది లోపల ఉత్తరపు గోడ పోదువున ఉన్నా తూర్పు నుంచి పడమటికి పందిరి పట్టెమంచం రాతి దిమ్మల మీద నాలుగు కాళ్ళను మోపి వేయబడ్డాయి. మంచం చుట్టూ దోమతెరలు ఉన్నాయి. (3వ. ప్రకరణ 33 ,34 )

పందిరి స్తంభాలకు మధ్య లక్కతో పూసినకొయ్య పల్లెములు ఉన్నాయి. పందిరి మధ్యలో లక్క పూసిన కొయ్యల, పువ్వుల చిలుకల పందిరి ఒకటి వేలాడుతున్నది. గోడలకు సున్నము వేసారు. గోడల పొడవున రుక్మిణి తల్లి 'మాణిక్యాంబ' కుట్టిన సంచులు తగిలించబడి ఉన్నాయి. గోడకు పెద్ద మేకు కొట్టి వాటికి కొండపల్లి బొమ్మలను లక్కపిడతలతో గది అలంకార భూతంగా ఉంది. దక్షిణ గోడకు శ్రీరాముల వారి పట్టాభిషేకం ఫోటోఉంది. దానిని రాజశేఖరుడు నిద్ర లేచిన వెంటనే చూస్తాడు. ఆ తర్వాత బయటకు వెళ్తాడు. దక్షిణం వైపు గది దొడ్డిలోకి వెళ్ళగానే విశాలమైన చేమంతి తోట, పచ్చని పూవులతోను మొగ్గలతోను కళ్ళకు ఆనందం కల్గించే విధంగా ఉన్నాయి. వాటి ఎడమవైపు కొంచం దూరంగా మల్లెతీగలు పందిరి మీద అల్లుకొని పుష్పించకపోయినా పచ్చని కాంతులు మనోహరంగా ఉన్నాయి.


రాజశేఖరుని పడకగది ముందు అరుగు(చావడి) దూలానికి చిలుక పంజరం ఒకటి వేలాడగట్టి ఉంది. అందులో ఉన్న చిలుక "ఎవరు వారు", "ఎవరు వారు", "పిల్లి వచ్చే కొట్టు కొట్టు", "కూరోయితోట కూర" అనే మొదలైన మాటలను సహజ మధుర స్వరముతో పలుకుతుండేది. చిలుక పంజరం ఉన్న దూలానికే మరికొంత దూరంలో రామాయణం మొదలగు తాటాకుల పుస్తకాలు తాళ్ళతో వేలాడకట్టబడి ఉన్నాయి. ఉదయాన్నే రుక్మిణి లేచి చిలుకను పంజరం నుండి తీసి తన చేతి మీదికి ఎక్కించుకొని చేతితో వెన్నె ముద్దలు తినిపిస్తూ సులువుగా ఉండే పద్యాలను సహితం నిత్యం నేర్పుతూ ఉండేది. చిలుక పంజరం దగ్గర నుండి కొంచెం దూరం నడిచిన తరువాత పడమటి ఇంటి గుమ్మం ఉంది. ఆ ఇంటిలో యాభై మంది బ్రాహ్మణులు భోజనాలు చేసే అంత విశాలంగా ఉంది.

దేవుని గదికి ఎదురుగా తలుపు తీసుకొని బయటికి వెళ్ళిన వెంటనే పెరటిలో సున్నంతోను,ఇటుకలతోను కట్టిన తులసికోట ఉంది. ఆ కోట లోపల లక్ష్మితులసి, కృష్ణ తులసి ఉండేవి వాటిని భక్తి శ్రద్దలతో పెంచేవారు. తులసికోటకు ఎదురుగా మల్లెచెట్టు, నందివర్దన చెట్టు, కాశీ రత్నాలను రాజశేఖరుడు నిత్యం దేవతా అర్చనకు పువ్వులు ఆకులు సమకూరుస్తూ ఉండేవారు. రుక్మిణి చెల్లె అయిన సీత ప్రేమతో పెంచుతున్న బంతిచెట్లు, బోడబంతిచెట్లు గోడ పోడవునా అందంగా వరుసగా ఉన్నాయి. రాజశేఖరుని గృహవర్ణన ద్వారా నాడు వాస్తుప్రకారం ఇళ్ళను కట్టుకోవడానికే అత్యధిక ప్రాధాన్యాన్నిచ్చేవారనీ, ఇంటిలో పురాణాలు, కావ్యాలు చదువుకోవడానికి దాచుకునేవారనీ, దేవుళ్ళపటాలు చూడ్డం ద్వారా మంచి జరుగుతుందని భావించేవారని ఇలా రకరకాల భావాలతో నాడు సంప్రదాయ బ్రాహ్మణకుటుంబాల ఇళ్ళు ఉండేవనీ చెప్పడానికి గృహవర్ణన ఉపయోగపడుతుంది. అంతేకాకుండా రాబోయే కథలో ఇలాంటి సౌకర్యాలు లేని ఇంటిలో రాజశేఖరుడు నివసిస్తాడు. ఈ వాస్తుప్రకారం కట్టిన ఇంటిలో శుభాలే కలుగుతాయనీ, వాస్తులేకపోతే అశుభాలు కలుగుతాయనేది అంతా భ్రమ అని చెప్పడానికి కూడా ఈ గృహవర్ణన చేసి ఉండొచ్చనుకుంటున్నాను.

## చర్చ :

*1.వర్ణన చేస్తూ ఉంటేవాస్తు విషయం ఎందుకు వచ్చింది?*

సమాధానం : వాస్తు గురించి చెప్పలేదు నేను. కానీ, ఆ గృహాన్ని అలా రచయిత వర్ణించడం వెనుక వాస్తుశాస్త్ర దృష్టి ఉందని గుర్తించాలి. అయితే నేనీ వాస్తుకంటే, వారి గదులు... వారు పెంచిన మొక్కలు... ఏ వైపున ఉన్నాయో చెప్పాను. ఏ దిక్కున ఉన్నాయో చెప్పడం వల్ల సులువుగా మీకు అర్థమవుతుందని చెప్పాను.



*పత్రసమర్పణ చేస్తున్న శ్రీలత*

# ఆలయ ప్రస్తావన

**-కె.ఆదిలక్ష్మి**

14HTMA15

రాజశేఖర చరిత్రలో ప్రధాననాయకుడు రాజశేఖరుడు. ఇతరుల ప్రశంసలకుఉబ్బిపోయి దేవాలయాలకు విరాళాలు ఎక్కువగా ఇచ్చేవాడు. రాజశేఖరుడు దేవాలయాలకు ఎంత విరాళం ఇచ్చేవారు అనే విషయం మనకు రాఘవాచార్యునికి, రాజశేఖరునికి మధ్య జరిగిన సంభాషణ (రాజశేఖరచరిత్ర-పుట:39) వల్ల తెలుస్తుంది. రాజశేఖరుడు ప్రతి నెల దేవాలయానికి రెండు రూపాయలు ఇచ్చేవాడు. ఈయన ఆ రెండు రూపాయలలో ఒక రూపాయి నందదీపానికీ, మరొక రూపాయి బాలభోగాలకు ఉపయోగించేవారు. రాజశేఖరుడు నిత్యఉత్సవాలు కూడా జరిపించేవాడు. కాబట్టి ఈ నవలలో ఏ ప్రకరణంలో, ఏ సందర్భంలో, ఏ ఆలయం ప్రస్తావించబడిందో ఈ కింద వివరించాను.

మొదటి ప్రకరణం : జనార్ధన స్వామి ఆలయం. (రాజశేఖరచరిత్ర- పుట : 2, 3 , 4), అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయం. ( రాజశేఖరచరిత్ర- పుట : 6 ),ఐదవ ప్రకరణం : ఆంజనేయ స్వామి గుడి. ( రాజశేఖరచరిత్ర- పుట : 52 ),ఆరవ ప్రకరణం : కోరలమ్మ గుడి. (రాజశేఖరచరిత్ర- పుట : 75), ఏడవ ప్రకరణం : కోటిలింగ క్షేత్రం. (రాజశేఖరచరిత్ర-పుట:95 )చ,ఎనిమిదవ ప్రకరణం : వేణుగోపాల స్వామి ఆలయం. (రాజశేఖరచరిత్ర-పుట:101), భీమేశ్వర స్వామి ఆలయం. (రాజశేఖరచరిత్ర- పుట : 111 ),తొమ్మిదవ ప్రకరణం : గ్రామదేవత గుడి.(రాజశేఖరచరిత్ర-పుట :123), శ్యామలాంభగుడి. (రాజశేఖరచరిత్ర- పుట : 131)

జనార్ధనస్వామి ఆలయం : ఆ పర్వతం అంత ఉన్నతమైనది కాకపోయినా, తెల్లని పిండిరాళ్ళతో ఉండటంచేత చూడటానికి కొంచెం వింతగా ఉంది. ఆ రాళ్ళను బట్టి దానికి ధవళగిరి అనే పేరు కలదు. దక్షిణమువైపున కిందినుండి పర్వతాగ్రం వరకూ నల్ల రాళ్ళతో చక్కని మెట్లు ( సోపానాలు ) ఉన్నాయి. ఆ మెట్లకు ఇరువైపులా కొంత పొడుగునా అర్చకులు, ఇతర వైష్ణవ స్వాముల గృహాలు ఉండి, చూడటానికి కన్నులపండుగగా ఉండేది. ఆ మెట్ల నుండి పైకి వెళ్తే కొండమీద నల్లరాళ్ళతో కట్టిన అందమైన చిన్న దేవాలయం ఒకటి కనిపిస్తుంది. దాని చుట్టూ ఇంచుమించుగా నిలువుటెత్తు గోడ మూడువైపులా ఉంది. ఉత్తరంవైపున మాత్రం గోడకుబదులుగా పర్వతమే పైకివ్యాపించి ఉండటంవలన ఆలయం కంటే ఎత్తుగా ఉండి నిక్కిచూస్తున్నట్టుగా ఉన్నాయి. ఆ గోడలోపలివైపున ఉత్తరమున ఒక చిన్నగుహ కలదు. అందులో కూర్చుని పాండవులు పూర్వము అరణ్యవాసం చేసేటప్పుడు తపస్సు చేశారని పెద్దలు చెప్తుంటారు. తూర్పు వైపున ( ప్రాకము లోపలనే ) గోడ లోపలి వైపు జనార్ధనస్వామికి ఎదురుగా గొప్ప ధ్వజస్తంభం ఒకటి ఉంది. దాని శిఖరాన ఉన్న చిరుగంటలు గాలికి కదులుతూ చెవులకు వినసొంపుగా ఉంటాయి.. ఆ స్తంభానికి ఎదురుగా ఆంజనేయస్వామి విగ్రహం చేతులు జోడించుకొని ఉంది.

అగస్త్యేశ్వరస్వామి ఆలయం : కొండ మీది నుండి మెట్లు దిగి వచ్చిన వెంటనే రాజవీధి యొక్క అవతలి ప్రక్కన శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయం కనపడుతుంది. *“తొలి వింధ్యా పర్వతము యొక్క గర్వము నణచి దక్షిణాభిముఖుడై చనుచు అగస్త్యుండా స్వామిని అచట ప్రతిష్ట చేసేనని స్థలపురాణం చెప్పుచున్నది’*(రాజశేఖర చరిత్రము -పుట :6) ఈ ఆలయం ధవళగిరి వర్ణనలో భాగంగా ప్రస్తావించబడింది.

కోరలమ్మ గుడి: రుక్మిణి యొక్క మానసిక స్థితి సరిగ్గా లేనందున ఏమైందో తెలుసుకోవాలన్న ఆత్రుతతో తల్లి మాణిక్యాంబ సోదే అడగటానికి కోరలమ్మ గుడికి వెళ్లినట్టు నవలలో కనిపిస్తుంది. ఈ ఆలయం కథకు అనుగుణంగా చెప్పిన గుడి ప్రస్తావన ఈ కోరలమ్మ గుడి ప్రస్తుతం రాజమండ్రి లో ఉంది.

గ్రామ దేవత గుడి : రాజశేఖరుడు కాశీ ప్రయాణ నిమిత్తం వెళ్తుండగా వారు మార్గమధ్యంలో భీమవరంలో నివసిస్తారు. అప్పుడు భీమవరంలో కుమ్మరపేట కాలిపోయినప్పుడు ఆ గ్రామంలోని వారు ఆ కాలిపోయిన వారి కుటుంబాలకు నైవేద్యం గ్రామదేవత గుడిలో సమర్పించారు. ఆ సందర్భంలో ప్రస్తావించబడింది గ్రామదేవత గుడి.

శ్యామలాంబ గుడి : భీమవరం దగ్గర శ్యామలకోట అనేమార్గం ఉంది. దానిలో శ్యామలాంబ గుడి ఉంది. శ్యామలాంబ

గుడి ప్రస్తుతం రాజమండ్రిలో ఉంది. భీమేశ్వర స్వామి ఆలయం: భీమవరం అనే ప్రాంతంలో భీమనది సమీపంలో ఉన్న ఆలయం భీమేశ్వరస్వామి ఆలయం. ఈ ఆలయం ప్రస్తుతం ద్రాక్షారామంలో ఉంది. గోష్పాద క్షేత్రం : రాజశేఖరుడు కాశి వెళ్తునప్పుడు మార్గమధ్యంలో తన చిన్నాన కొడుకైన రామ్మూర్తి గారి ఇంట్లో కొన్ని రోజులు ఉన్నారు. ఒకరోజు పడవమీద గోవు సరసుకి పోయి అక్కడ పూర్వము గౌతముడు తపస్సు చేసిన స్థలాన్ని మాయ గోవు పడిన చోటును చూసి గోష్పాద క్షేత్రంలో స్నానం చేసారు. క్షేత్రాలు ఆనాటి పరిస్థితులను, చరిత్రను తెలియజేస్తాయి.

కోటిలింగక్షేత్రం : రామ్మూర్తి గారి ఇంట్లో రాజశేఖరుడు ఉన్నప్పుడే కోటిలింగక్షేత్రం సందర్శిస్తాడు. ఈ క్షేత్రం ప్రస్తుతం రాజమండ్రిలో ఉంది. వేణుగోపాల స్వామి ఆలయం : రాజశేఖరుడు, రామ్మూర్తి గార్లు ఉగాది పండుగ నాడు పంచాంగాన్ని వినటానికై వేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్ళారు.

ఆంజనేయస్వామి ఆలయం :గ్రామంలోని బ్రాహ్మణుల ప్రేరణ వల్ల సప్తసంతానాల్లో ఒకటైన దేవాలయనిర్మాణం చెయ్యాలని రాజశేఖరుల వారు నిశ్చయించుకున్నారు. అందుకు రాజవరపు కొండలనుండి నల్లరాళ్ళు తెప్పించి రామపాద క్షేత్రానికి సమీపాన ఆంజనేయ స్వామి గుడిని కట్టడం ఆరంభించారు. నాలుగు సంవత్సరాలుగా గుడి కడుతున్నారు. కానీ, సగం కంటే పని పూర్తికాలేదు. పనివాళ్ళునూ , కట్టించే వారు ధనవంతులు అయ్యారు. కానీ దేవాలయ నిర్మాణం పూర్తి కాలేదు. నేటి ఆలయాలలో కూడా ఈ విధమైన పరిస్థితి మనం గమనించవచ్చు. దాతలు ఇచ్చిన డబ్బును సరిగా దేవాలయాలకు వాడకుండా వారి యొక్క సొంత అవసరాలకు వాడుకోవడం అనేది జరుగుతుంది. అది నాటి నుండి నేటి వరకు జరుగుతూనే ఉంది.

**చర్చింపదగిన విషయాలు :**

జనార్ధనస్వామి ఆలయాన్ని వర్ణించినంతగా మిగతా ఆలయాలను వర్ణించకపోవడం. గుడి, కొండ మీద ఉండటం, ఆ గుడికి అనుబంధంగా గుహ ఉండటం. ప్రధాన ఆలయానికి ఎదురుగా ధ్వజస్తంభం ఉండటం. ధ్వజస్తంబం ఎదురుగా విగ్రహం ఉండటం ఇదంతా ఆలయ నిర్మాణం. నేడు ఈ విధమైన నిర్మాణం మనకు కనిపిస్తుంది.

**ముగింపు :**

కథకు అనుగుణంగా నవలలో రాజశేఖరుడు ఆలయాలను ప్రస్తావించారు. ఈ ఆలయాల గురించి వివరించడం నాటి సామాజిక స్థితిగతులకు, వాస్తవికతకు దగ్గరగా ఉందనుకోవచ్చు. ఊరికి దూరంగా ఉన్న దేవాలయాలకు పండుగ ఉన్న సమయంలో ఉన్న వైభవం తరువాత ఉండేది కాదు. ఇటువంటి ఆలయాలు మనకు ఇప్పటికి ఎన్నో కనిపిస్తున్నాయి. మనిషి తనయొక్క బాధలు మర్చిపోవడానికి దేవాలయాలకు వెళ్ళడం వలన ఇప్పటికి దేవాలయాలు విరాజిల్లుతున్నాయి.



*చర్చలో పాల్గొన్న ఆదిలక్ష్మి తదితరులు*

# ప్రారంభం-ముగింపులు

**-బడికాల రమేష్**

14HTMA19

కందుకూరి వీరేశలింగంగారి రాజశేఖరచరిత్ర నవల 1878 లో వచ్చినప్పటకి, ఇది మొదట రేడియో నాటకంగా ప్రసారమైంది. ఈ నవల తొలి తెలుగు సాంఘిక నవలగా గుర్తింపు పొందింది. అంతేకాకుండా తమిళం, కన్నడం, ఇంగ్లీష్ లాంటి ఇతర భాషలలోకి అనువదింపబడటం దీని గొప్పతనాన్ని నిరూపిస్తుంది. వీరేశలింగంగారు రాజశేఖర చరిత్ర నవలలోని ప్రారంభం-ముగింపులను ఏ విధంగా చిత్రించాడో ఇందులో చూడవచ్చు.

రాజశేఖర చరిత్ర ప్రారంభం-ముగింపులను పరిశీలించినట్లయితే పాఠకులకు ముందుగా ఎదురయ్యే ప్రశ్నలు, నవల ఎలా? ప్రారంభం అయ్యింది ఎలా ముగింపు జరిగింది? ఎలాంటి భాష వాడారు? ముగింపుకి సంబంధించి నవల సుఖాంతం అయ్యిందా! లేదా? ప్రశ్నార్థకంగా మిగిలిందా? సందేహాస్పదంగా ఉందా? నిర్ణయం పాఠకులకు వదిలాడా? అనే ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. ఈ విధంగా చూసినట్లయితే నవలా ప్రారంభానికి ముగింపుకు రచయిత ఎలాంటి ధృక్పథాన్ని ఎన్నుకున్నాడో ఇందులో చూడవచ్చు.

ప్రారంభం-ముగింపు అనే విషయాలను తీసుకున్నట్లయితే కావ్యాలలోనూ (భారతం, రామాయణం), ప్రబంధాలలోను (ఆముక్తమాల్యద, వసుచరిత్ర మొదలైనవి) శుభసూచకంగా దేవతారాధనగా శ్లోకాలు, పద్యాలతో ప్రారంభించి, ముగింపు విషయంలో ప్రధానంగా నీతిని బోధిస్తూ కథను సుఖాంతం చేయడం జరుగుతుంది. అయితే నవలకు కొన్ని లక్షణాలను చెప్తూ నవల వచనంలోనే ఉండాలని "వల్లంపాటి వెంకటసుబ్బయ్య" మొదలగు నవలాకారులు చెప్పడం జరిగింది. ఈ నవల వచనంలో ప్రారంభించినప్పటికి రచయిత "సంస్కృత సంప్రదాయం" అనుసరించి "శ్రీ"తో ప్రారంభించాడు. "శ్రీ" తో ప్రారంభించడం మంచికోసం అనవచ్చు. అయితే నవలల్లో "శ్రీ"తో ప్రారంభం అయిన నవలలు "శ్రీరంగరాజచరిత్ర" మరికొన్ని నవలలు ఉన్నాయి. పూర్వపు సంప్రదాయాన్ని అనుసరించటం ద్వారా అతను పరోక్షంగా సంప్రదాయాన్ని గౌరవించినట్లు తెలుస్తున్నది. భాషా పరంగా చూసినట్లయితే సంస్కృత భాష ఒకటి, రెండు ప్రకరణాల" వరకు ఎక్కువగా ఉన్నట్లు మనము చూడవచ్చు. *అయితే "శ్రీ నాసికాత్ర్యంబకముకడ కడదూరమున నెక్కడనో పశ్చిమమున నొక్క యున్నత గోత్రమున జననమొంది యూర్మికాకంకణాదుల మెంగులు తుంగలింప..."* లాంటిసంస్కృత భాషతో పెద్ద పెద్ద సమాసాలు, సామెతలు వాడి నవలను సుఖాంతము చేయడం మనకు కనిపిస్తుంది.

రచయిత ఈ నవలను 1878లో ప్రారంభించాడు. అయితే 15వ శతాబ్దము నుండి ప్రబంధాలు రావటం వల్ల వీరేశలింగం (19వ శతాబ్దము) గారి నవలలో ప్రబంధ ప్రభావమున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే రాజశేఖర చరిత్రము నవల పురవర్ణనతో ప్రారంభం కావడం జరిగింది. ప్రబంధాలలో ఎక్కువగా వర్ణనలు మనకు కనిపిస్తుంటాయి. అందువల్ల ప్రబంధ ప్రభావమున్నట్లు కొంతవరకు రుజువవుతున్నది. రాజశేఖర చరిత్ర నవలలో ధవళేశ్వరమను పురవర్ణనను '*'యాంధ్రదేశమున కలంకారభూతమయి రాజమహేంద్రవర సమీపమున మిక్కిలి వన్నెకెక్కియుండెను(పుట-2)"*లో మనం చూడవచ్చు. ఈ పర్వతం అంత ఉన్నతమైనది కాకపోయిననూ తెల్లని పిండి రాళ్ళతో నిండియుండుటచేత, ఆ రాళ్ళను బట్టి ధవళేశ్వరము అను పేరు వచ్చిందని తెలుస్తున్నది. నవలలో పుర వర్ణన గురించి వర్ణించిన తర్వాత ఆ పురములోని "రాజశేఖరుడనే సంపన్న గృహస్తునికి సంబంధించిన కథ" గా అతని జీవితము ఇందులో కనిపిస్తుంది.

ఈ విధంగా చూసినట్లయితే త్రిపురనేని గోపీచంద్ గారి "అసమర్థుని జీవయాత్ర" నవలలో ప్రారంభంలో గమనించినట్లయితే సీతారామారావు గారి కుటుంబ సంభాషణతో ప్రారంభం అయ్యి, ముగింపుకు వచ్చేసరికి విషాదాంతంగా ముగిస్తుంది. అలాగే

డా॥కేశవరెడ్డి గారి "ఇన్ క్రెడిబుల్ గాడెస్ 1979" అను నవల పేదవాని జీవితానికి సంబంధించి కుటుంబ సంభాషణతో ప్రారంభమై, ముగింపు విషయంలో నిర్ణయం పాఠకునికి వదిలివేయడం జరిగింది. అదేవిధంగా "అతడు అడవిని జయించాడు 1980" నవల కూడా చివరకి నిశ్చలమైన హృదయంతో ముగుస్తుంది. బుచ్చిబాబు (శివరాజు వెంకట సుబ్బారావు) "చివరకు మిగిలేది 1952" అనే నవలలో మనస్తత్వచిత్రణ ద్వారా '*'ఆకాశం కేసి చూస్తూ ఒడ్డున గడ్డిపోచల మధ్య దయానిధి నవ్వుకున్నాడు"* అనటంతో ఈ నవల ప్రారంభమై, చివరకు దయానిధి యొక్క మనస్తత్వమును చిత్రిస్తూ అనేక ఆలోచనలతో ప్రశ్నార్థకంగా నవల ముగిస్తాడు. ఈ విధంగా అనేక నవలలను అనేక విధాలుగా మనము చూడవచ్చు. అయితే నవల ప్రారంభం-ముగింపులనేవి రచయిత దృక్పథం మీద ఆధారపడి ఉంటుంది.

పాఠకుడు నవల చదివి అందులోని విషయాన్ని అర్థం చేసుకుని నవల ఉద్దేశాన్ని నిర్ణయిస్తాడు. కందుకూరి వీరేశలింగం గారి రాజశేఖర చరిత్ర నవల చూసినట్లయితే ఇందులో ప్రధానంగా రాజశేఖరునికి సంబందించిన జీవితాన్ని చెప్తూ, ఆ కాలంలోని ఆచారవ్యవహారాలను, కట్టుబాట్లను, వితంతువివాహాలను తెలియపరుస్తూ వాటిని రూపుమాపే ఉద్ధేశ్యంను చెప్పాడు. ఈ నవలలో రాజశేఖరుడు ధవళేశ్వరంలోని ప్రజల మాటలకు పొంగిపోవడం, దానధర్మాలు చేయడం వల్ల సంపద మొత్తం కరిగిపోయి అప్పులపాలవడం. చివరికి అక్కడ బ్రతకలేక, గౌరవాన్ని చంపుకుని ఉండలేక కాశీయాత్రకు అని బయలుదేరి వెళ్లడం జరుగుతుంది. ఆలా బయలుదేరి రాజమహేంద్రవరంలోని తమ్ముడు రామ్మూర్తిని కలిసి, తెచ్చిన వస్తువుల మొత్తంలో అనవసరం అయిన వస్తువులు అక్కడుంచి అవసరానికి తగిన వస్తువులు తీసుకుని బయలుదేరుతాడు. దారి మధ్యలో దొంగలు రావడం, దొంగలు రుక్మిణిని కొట్టడం వల్ల చనిపోయిందని అనుకోవడం, పెద్దాపురం చేరడం, అక్కడ జరిగిన విషయాలు, సుబ్రహ్మణ్యం ఉద్యోగ నిమిత్తము పిఠాపురమునకు వెళ్ళడం జరుగుతుంది. అయితే వారికి మార్గం మధ్యలో రామరాజుగారు పరిచయమవ్వడం, శోభనాద్రిరాజుతో మైత్రి, సీతవివాహ ప్రయత్నము, పిఠాపురములో నీలాద్రిరాజు చర్య, రుక్మిణి వేషంలోని సుబ్బారాయుడితో కలిసి సీతను వెంటబెట్టుకొని వచ్చుట, కృష్ణ గజపతిరాజు నిర్ణయం చేసి పంపుట, అందరు కలిసి ధవళేశ్వరానికి వెళ్ళటంతో నవల సుఖాంతంగా ముగుస్తుంది.

కందుకూరి వీరేశలింగం గారు ఆ కాలంలోని కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలను త్యజించాలనే ఉద్ధేశ్యంతో నవలను రచించినట్లు ఇందులో తెలుస్తున్నది. ఎందుకంటే రాజశేఖరుడు మొదట అనేక విధాలుగా మోసగింపబడి తుదకు నీతిని తెలుసుకున్నవాడై తిరిగి ధవళేశ్వరానికి వెళ్ళి సుఖంగా జీవనం సాగిస్తాడు. కాశీయాత్రకు బయలుదేరటం అంటే దేవుని దర్శనం కాంచి, ముక్తి పొందటం కాదు. జీవితాన్ని మనకు అనుకూలంగా ఏ విధంగా మలుచుకోవాలో అన్న ఉద్ధేశ్యంతో ప్రయాణం సాగిస్తూ, సరైన జీవితాన్ని గడపగలగడం. తరువాత అదే మనకు కాశీయాత్రగా మిగిలిపోతుంది.


"రాజశేఖర చరిత్ర ప్రారంభం-ముగింపులు" అన్న విషయానికి వస్తే రచయితగారు ఎంతో సాంప్రదాయబద్ధంగా నవలను ప్రారంభించినట్లు తెలుసుకున్నాం.. అయితే రాజశేఖరుడు పెద్దాపురంలోని భీమవరంలో ప్రజల మధ్యలో తనూ ఒకడిగా ఉన్నప్పుడు, ప్రజలు ఏ విధంగా మాటలతో పొగిడి ముంచేస్తారో అన్న విషయం తెలుసుకుంటాడు. తను కూడా ఇలాంటి పొగడ్తలకు పొంగిపోయి మోసపోయాను కదా అనుకుంటాడు. ఈ విధంగా నీతిని తెలుసుకున్న రాజశేఖరుడి గారికి కృష్ణ గజపతిరాజు గారు కొంత సొమ్మును ఇచ్చి "*మీరీ సొమ్ముతోనే సీతయొక్కయు, సుబ్రహ్మణ్యం యొక్కయు వివాహములను జేసి, వచ్చురాబడికి మించిన వ్యయమెన్నడును జేయక సుఖజీవనము చేయుచుమడుడని, హితబోధ చేసి వారికి సెలవిచ్చి పంపిరి"* (పుట-214). ఈవిధంగా రాజశేఖరుడు తిరిగి కుటుంబముతో కలిసి ధవళేశ్వరము చేరుకొనుట. సుబ్రహ్మణ్యం, సీత వివాహాలు జరిపించి, అప్పులుతీర్చి అనవసర వ్యయాలు చెయ్యకుండా జీవితము సుఖవంతముగా సాగుతూ నవల ముగించడం జరుగుతుంది.

ఈ విధంగా రచయిత ఆలోచనా విధానాన్ని, పరిస్థితులు, సమాజం, అతనికి కలిగిన రకరకాల కొత్త ఆలోచనల ద్వారా, సంఘంలోని అనేక రకాల జీవితాలను నవలలుగా చిత్రించబడటం వల్ల సంఘంలోని అనేక విషయాలు తెలుసుకోగలుగుతున్నాము.

అయితే నవలకు సంబంధించిన పూర్తి అధికారాలతో ప్రారంభించడం, ముగించడం అనునవి రచయిత మీద ఆధారపడి ఉంటుంది. పాఠకునికి కొత్త ఆలోచనలు భావాలు రావడం, వాటి నివృత్తిలో సంతృప్తి పరుచుకోవడం జరుగుతుంది. ఈ విధంగా నవల ప్రారంభం-ముగింపులను రాజశేఖర చరిత్ర నవలలో ఔచిత్యంగా వర్ణించారనుకుంటాన్నాను.



*పత్రసమర్పణ చేస్తున్న రమేశ్*



*పత్రాలను వింటున్న విద్యార్థులు*

# రాజశేఖరుని ప్రశంస

–భుక్యా కాశీరామ్

14HTMA01

తెలుగునవలా సాహిత్యచరిత్రకు రాజశేఖర చరిత్ర పునాదిరాయై వర్ధిల్లింది. ఈ నవీన సాహిత్యశాఖలో రాజశేఖర చరిత్ర నవలకు గొప్ప ఆదరణ లభించింది. ఈ నవలలో ఆనాటి ఆంధ్ర సమాజంలో సర్వ సాధారణంగా ప్రబలి ఉన్న దుర్మార్గాలను, దురాచారాలను, మూఢవిశ్వాసాలను, అక్రమచర్యలను మంచివారిపైన ఛాందస బుద్ధులు చేసే దుష్ప్ర చారాలను విపులంగా వర్ణించారు వీరేశలింగం గారు.

భూతచికిత్స, అంజనం, బంగారం చేయటం మొదలైన క్షుద్ర విద్యలతో, కృత్రిమ పద్ధతులతో అమాయకపు ప్రజలను వారు ఎట్లా మోసగించింది కన్నులకు కట్టినట్లు వివరించారు. ఆనాటి ఆంధ్రదేశ గ్రామీణ జీవిత విధానాలకు,సాంఘీక పరిస్థితులకు "రాజశేఖర చరిత్ర" ప్రతిబింబం. ఇందులోని నీలాద్రిరాజు, బైరాగి, సుబ్రహ్మణ్యం, కృష్ణగజపతిరాజు మొదలైనవారు ఆనాటి తెలుగు కుటుంబాలలో సర్వసాధారణంగా కన్పించే వ్యక్తులు.

**రాజశేఖరుని పాత్ర:**

రాజశేఖర చరిత్రలో కథానాయకుడు రాజశేఖరుడు. ఈయన ధవళేశ్వరం అనే ఊళ్ళో ఒక మధ్య తరగతి సంపన్న గృహస్తుడు. కొంచెం భూవసతి కలిగినవాడు. ఆ ఊళ్ళో గౌరవంగా కాలక్షేపం చేస్తుండేవాడు. ఆయనకు ఇద్దరూ కూతుళ్ళు, ఒక కొడుకు. వీరి సంసార జీవితంలో సంభవించిన ఒడిదుడుకులు, వారు ఎదుర్కొన్న కష్టాలు, అనుభవించిన బాధలు, గురి అయిన మోసాలు ఆనాటి ఆంధ్రదేశంలోని సాంఘిక స్థితిగతులకు అద్దం పడుతాయి. రాజశేఖరుడు అమాయకుడు ముఖస్తుతులకు ఉబ్బిపోయే స్వభావం కలవాడు. ఆయన దర్జాకోసం, డాబుకోసం తలకు మించిన ఖర్చుచేస్తూ ఉంటాడు. తనకున్న మాన్యాలను తాకట్టు పెట్టి కూతురి పెళ్ళి మహా వైభవంగా చేస్తాడు. క్రమక్రమంగా తన ఆస్తులన్ని తరిగిపోతాయి. ఊళ్ళో జనార్ధన స్వామి రథోత్సవం చూడటానికి వెళ్ళితే ఆ జన సంద్రంలో పెద్ద కూతురు రుక్మిణి మెళ్ళో కాసుల పేరును ఎవరో దొంగలించడం, అలాగే గిట్టని వాళ్ళెవరో కాశీకి వెళ్ళిన రుక్మిణి భర్త కాలం చేసినట్లు చెబుతారు. ఇలా ఒకదాని వెంట ఒకటి వచ్చి పడుతున్న సమస్యల వల్ల రాజశేఖరుడి గారి కుటుంబ పరిస్థితులన్నీ అస్తవ్యస్తమై పోతాయి. చితికిపోయిన సంసార పరిస్థితుల ప్రభావం వల్ల రాజశేఖరుడు ఒక బైరాగి చెప్పిన మాటవిని అతన్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించి అతని దగ్గర వెండి వస్తువులను బంగారం చేసే విద్యను నేర్చుకోవాలన్న ప్రలోభానికి గురి అవుతాడు. అలా వాని చేతుల్లో మోసపోతాడు. ఇది వరకు ముఖస్తుతులు చేస్తూ తనను యాచిస్తూ చూట్టూ తిరిగే వారు రాజశేఖరున్ని గెలిచేస్తూ పగవాణ్ణి చూసినట్లు చూస్తారు. ఆ ఊళ్ళో ఉండలేక కాశీయాత్రకు వెళు తున్న నెపంతో ఇంటిల్లిపాది ఆ ఊరు విడిచి వెళతారు. మార్గ మధ్యంలో దొంగలు ఉన్నది కాస్తా దోచుకుంటారు. చివరకు కాశీయాత్ర విరమించి కట్టుబట్టలతో పెద్దాపురం దాకా చేరతారు.రాజశేఖరుడు తాను కలుసుకున్న వ్యక్యుల వల్ల, తాను ఎదుర్కొన్న సంఘటనల వల్ల లోకం పోకడలు బాగా అర్ధం చేసుకోగలుగుతాడు. మఠాధిపతుల డాంభిక ప్రవర్తనలు, ప్రశ్నలు చేప్పేవారి మోసాలు, గ్రామ దేవతల జాతర్లలోని మౌఢ్యాలు, శకునాలు నమ్మేవారి మూర్ఖ ప్రవర్తనలు, పాచకులు, యాచకులు, బడిపంతుళ్ళు, నాటు వైద్యులు మొదలైన వారిని ఈ నవలలో చాలా చక్కగా వివరించారు విరేశలింగంగారు.

**ముగింపు:**

నేటి ఆధునిక సమాజంలో కూడ అనేక విధమైన క్షుద్ర విద్యలు, మూఢవిశ్వాసాలు నేటికీ కూడ ఉన్నాయి. ఇలాంటి నమ్మకాల వల్ల జరిగే పరిణామాలు ఏవిధంగా కుటుంబ పరిస్థితులను చిత్రవధలను చేస్తూన్నాయో నేటి సమాజంలో మనం చూస్తున్నాం. సైన్స్ పరిజ్ఞానం ఉన్నప్పటికి కూడా భూతాలు, దొంగ సన్యాసులను నమ్మడం జరుగుతుంది. రాజశేఖర చరిత్ర

నవలలో కూడ కందుకూరి వీరేశలింగం గారు ఆనాటి కాలంలో ఏ విధంగా మూఢవిశ్వాసాలను నమ్మేవారో ఈ నవలలో కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. ఈ నవలలోని రాజశేఖరుడు కూడా విద్యాజ్ఞానాన్ని కలిగి ఉండి కూడా బైరాగి చెప్పే మాటలు విని, వెండి వస్తువులను బంగారం చేస్తాననగానే బైరాగి మాటలు నమ్మి, తన కుటుంబ పరిస్థితులు అస్తవ్యస్తం చేసుకుంటాడు. నేటి సమాజంలో కూడా అనేక మంది విద్యావంతులు,శాస్త్రవేతలు, రాజకీయనాయకులు అందరు కూడా దొంగ సన్యాసులను నమ్మడం, వారు చేసే అకృత్యాలలో భాగస్వాములు అవ్వడం జరుగుతుంది.

ఈ విధంగా కందుకూరి వీరేశలింగం గారు రాజశేఖర చరిత్ర నవల ద్వారా మూఢవిశ్వాసాలను నమ్మి ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారో వివరించారు. రాజశేఖరుడి పాత్ర సజీవమైన పాత్ర . తెలుగు నవలా సాహిత్య చరిత్రలో విలక్షణ ప్రాతినిధ్యపాత్రల విశ్లేషణలో రాజశేఖరుడికి సముచితమైన స్థానం ఉంది.

## *చర్చ:*

*1. మూఢ విశ్వాసాలకు, 'మూఢనమ్మకాలు', మూఢాచారాలకు మధ్య తేడాలు ఏమిటి?-సునిత*

జ. మూఢనమ్మకాలు అంటే తెలిసినా, తెలియకపోయినా అందరూ నమ్ముతున్నారు. కాబట్టి మనమూ నమ్మడాన్ని మూఢనమ్మకం అంటారు. మూఢా ఆచారాలు అంటే పాటించడం, విశ్వసించడం అని అర్థం.

*2. 'మూఢనమ్మకాలు' ప్రయోగం చెయ్యదగ్గదా? -ధనుంజయ రావు.*

జ. సాధారణంగా చేయకూడదు. మూఢ అనేది సంస్కృత పదం. నమ్మకాలు అనేది తెలుగు పదం కానీ, వ్యవహారంలో ఇలాంటి సమాసాల్ని ప్రయోగిస్తున్నారు.




*పత్రసమర్పణ చేస్తున్న కాశీరామ్*

# ఆచార వ్యవహారాలు-సంప్రదాయాలు

-ఎన్. శిరీష
10 IHMT 06

సంప్రదాయం అంటే పరంపరాగతమైన పరిజ్ఞానం లేదా ఒకానొక సుప్రతిష్టమైన ఆచారం అని సి.నారాయణ రెడ్డి గారి అభిప్రాయం. ఒక సాంఘీకవ్యవస్థకు సంబంధించిన ప్రజలందరు ఆమోదించిన ఆచారవ్యవహారాలే సంప్రదాయంగా రూపుదిద్దుకుంటాయి. శారీరకతత్వంపైన వంశ పారంపర్యం ప్రభావం ఏవిధంగా ఉంటుందో సాంఘీక జీవితం మీద సంప్రదాయం ప్రభావం ఆవిధంగా ఉంటుంది. గతకాలం వర్తమానానికి సంప్రదాయం అనే విధిని అందిస్తుంది. అయితే, గతంలో ఘనమైందిగా అనిపించిన సంప్రదాయం లేదా ఆచారం వర్తమానంతో మూఢ విశ్వాసంగా మారవచ్చు. ఉదాహరణకి రాజశేఖరచరిత్ర నవలలో రాజశేఖరుడు రుక్మిణి వివాహం బాల్యంలో జరిపించాడు. అది అప్పటి సమకాలీన సమజానికి ఒక సంప్రదాయమే కావచ్చు. కాని నేడు ఇదొక దురాచారం.కాబట్టి గతాన్ని గతం దృష్టితో కాకుండా వర్తమాన ద ృష్టితో చూడాలి. ఇలియట్ మాటలను అనుసరించి సంప్రదాయం పేరుతో పక్కవాని సంప్రదాయాన్ని సమకాలీన సమాజానికి దిగుమతి చేసుకొని గుడ్డిగా వాటిని అనుసరించడం కంటే నవ్య సంప్రదాయాన్ని స్వాగతించడం ఉత్తమం.

ఉదాహరణకి శిశిరంలో రాలిన ఆకుల్ని చూసి బాధపడివాటిని జిగురుతో (గమ్) అతికించడం ఎంతటి మూర్ఖత్వం అనిపించుకుంటుందో ఆవిధంగానే కాలక్రమంలో కనుమరుగవుతున్నకొన్ని సంప్రదాయాల్ని వర్తమాన సమాజంపై రుద్దడం కూడా అంతేమూర్ఖపు పనిలాంటిది. ఒకవేళ ఆ చెట్టులో చేవ ఉన్నట్టయితే అది మళ్ళీ చిగురిస్తుంది. ఆవిధంగానే పాత ఆచారాలు సంప్రదాయాలు పోయినప్పటికి వాటిస్థానంలో కొత్తవి వచ్చి చేరతాయని మనం గమనించాలి. రాజశేఖచరిత్రలోని ఆచారవ్యవహారాలు సంప్రదాయవర్ణనను పరిశీలించినట్లయితే, మనకు తారసపడే సంప్రదాయాల్ని గురించి విశ్లేషించుకుందాం.

**వితంతువు కేశఖండనం:**

రుక్మిణి భర్త మరణవార్త తెలియగానే ఆమెకు కేశఖండన చేయాలని బంధువులు సూచిస్తారు. కాని రాజశేఖరుడు అంగీకరించడు. (6:72పేజి)మనం గమనిస్తాం. ఇది ఒకప్పటి ఆచారం ఒక సాంఘీకవ్యవస్థ ఆమోదించిన ఆచారాలే సంప్రదాయంగా మారతాయనే నిర్వచనం ప్రకారం ఇది ఒకప్పుడు సంప్రదాయంగా ఉన్నప్పటికి నేడు ఇదొక దురాచారం ఎందుకంటే పుట్టుకతోభగవంతుడిచ్చిన అలంకారాల్నితీసివేసి వెంట్రుకల్ని త్యాగం చేయడమనే ఈ దురాచారం ఏంటి ఆమెను దశ్యకునంగా భావించి విధవ అని పిలవటం వలన అది ఆమెని మానసికంగా ఎంతగానో కుంగదీస్తుంది. కాబట్టి ఇటువంటి దురాచారాలు కాలక్రమంలో కనుమరుగవుతాయా అంటే కొన్ని చోట్ల ఇప్పటికి ఇవి కొనసాగుతున్నాయి. ఉదాహరణ. ధర్మపురి బ్రాహ్మణ అగ్రహారం బాల్యవివాహాలు లేవు. కాని ఈ వితంతువు కేశఖండన నేటికి మనం గమనించవచ్చు.

ఆవిధంగానే బంధువులు మరణించినపుడు పాటించే సూతీకము (సుత్రం, ముట్టుడు-కరీంనగర్)మంచి నక్షత్రాలలో మరణించక పోతే ఇల్లు కొన్నాళ్ళు వదిలి పెట్టడం, ఈ రాజశేఖరచరిత్రం నవలలో మనం గమనిస్తాం.

సంధ్యావందనాది కార్యక్రమాలు, సంకల్పం చెప్పించుకోవడం. గ్రహణం పట్టు, విడుపు స్నానాలు, ప్రయాణానికి ముహూర్తం, వర్జ్యాలు చూసుకొని బయలుదేరడం, క్షౌరం చేయించుకోవడానికి ఇల్లు కట్టుకోవడానికి ఏవారం మంచిదనే అంశాలను సిద్ధాంతుల దగ్గర తెలుసుకోవడం. రోహిణి మొదలైన నక్షత్రాలలో బిడ్డలు పుడితే శాంతిపూజలు నిర్వహించడం (మొదటి ప్రకరణం-10పేజి) చూడవచ్చు బ్రాహ్మణ కుటుంబాలలోని మడులు, నిష్ఠలు, స్వహస్తపాకాలు కూడా మనకు కనబడతాయి.

మచ్చుక ఒక సంభాషణ గమనిద్దాం. "*కార్తీకసోమవారం కదా? కడపటి సోమవారం కనుక ప్రదోష వేళ మా అమ్మతో కూడ శివాలయమునకు వెళ్ళవలెనని కదా*" అని రుక్మణిమాటాలాడంగా కార్తీక సోమవారం నదిస్నానాలు చేసి, ఆలయాల దర్శనం అనేది నేటికి మనం ఒక సంప్రాదాయంగా చూస్తున్నాం.

**ఉగాది పండుగ వర్ణన:**

ఉగాది పండుగలోని షడ్రుచోపేతమైన పచ్చడిని నేటికిని కష్టసుఖాలకు సంకేతంగా మనం భావించుకొని దీనిని మనం

ఒక తరం నుండి మరో తరానికి దిగుమతి చేసుకొన్న సంప్రదాయంగా భావించుకుంటున్నాం. ఆవిధంగానే తులసి చెట్టును మహాలక్ష్మిగా భావించి ఆతులసి కోట చుట్టూ తిరగడం అనే వర్ణన మనకు (మొదటి ప్రకరణ)లో కనిపిస్తుంది. ఇది తరతరాలుగా నిలుదొక్కుకు వస్తున్న సంప్రదాయం. వీటి వెనుక శాస్త్రీయమైన అంశాలున్నాయి. ఉగాది వచ్చేసమయానికి కొత్తచిగుళ్ళురావడం, అప్పటికే ఋతువు మారడం వల్ల చేదు, వగరు, తీపి వంటివన్నీ కనీసం ఒకసారైనా తింటే శరీరానికి మంచిది. అలాగే, తులసి ఆకులో రకరకాలైన ఔషధగుణాలున్నాయి. వాటి ఆకుల నుండి వచ్చే గాలి ప్రాణశక్తినిస్తుంది. అందువల్ల తులసి తీర్థాన్ని తాగడం, తులసి ఆకుని తినడం, తులసి చెట్ల దగ్గర ప్రదక్షణ చేయడం ఒక ఆచారంగా, ఒక సంప్రదాయంగా చేశారు. ఇలాంటి అంశాల్ని శాస్త్రీయంగా చెప్పలేకపోయినా, ఆచారాలు, సంప్రదాయాలపేరుతో కొన్నింటిని ఆచరించేలా చేస్తుంటారు. మరికొన్ని గుడ్డిగా అనుకరిస్తుంటారు. అందుకనే అనుసరించాల్సివేంటో, అనుసరించకూడనివేంటో తెలుసుకోవాలనే సందేశాన్ని రాజశేఖరచరిత్ర అందిస్తోంది.

**ముగింపు:**

ఈ విధంగా కందుకూరి వీరేశలింగం గారు ఈ రాజశేఖరచరిత్రలోని ఇతి వృత్తం 200 సంవత్సరాల క్రితం నాటిదని (రాజశేఖరచరిత్రలోని పాదసూచికల్లో) చెప్పాడు. ఈ సమకాలీన సాంఘీక జీవనంలోని సంప్రదాయాలు నేటి వర్తమాన కాలంలోని తేడా, వాటిఉనికి కనుమరుగయ్యిందా అనేది మనం గమనించాల్సిన అంశం, అయితే ఈ అభిరుచిని నిర్ణయించడం అనేది సమకాలీన సాంఘిక పరిస్థితులను ఆధారం చేసుకుని ఉంటుంది

## *చర్చ:*

*ప్రశ్న:- ఏదైనా ఒక తెలుగు సంప్రదాయాన్ని చెప్పండి?*

జవాబు:- తులసిచెట్టును మహాలక్ష్మిగా భావించి దానిని పూజించడం తెలుగు సంప్రదాయంగా చెప్పవచ్చు. లక్ష్మీదేవి సంపదలిస్తుందనగానే దాన్ని పాటిస్తుంటారు. నిజానికి ఆరోగ్యం బాగుండడమంటే డబ్బుఖర్చుకాకుండా ఉండడమే. అది పరోక్షంగా సంపదలిచ్చినట్టే.



*చర్చలో పాల్గొన్న శిరీష*

# ఉత్తర ప్రత్యుత్తర విధానం

–బంటు మమత

11 IHMT 03

రాజశేఖర చరిత్ర అనే నవలను కందుకూరి వీరేశలింగం గారు 1878 లో రాసాడు. ఇది అలివర్ గోల్డుస్మిత్ గారు రాసిన "ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు" అనే నవలకు స్వేచ్ఛానుసరణ. కాని తరువాత ఆ కథను అనువాదంగా కాక తనవాళ్ళకు సంబంధించిందే అని రాశాడు. రాజశేఖర చరిత్రాన్ని రెవరెండ్ హచిన్ సన్ ఫార్ శ్ఛ్యూన్ వీల్స్ (అదృష్ట చక్రం) అన్న పేరుతో ఆంగ్లంలోకి అనువదించాడు. ఇది మొదటగా వివేకవర్ధిని మాసపత్రికలో ధారావాహికంగా ధవళేశ్వరం కేంద్రంగా వెలువడేది. దీన్ని రాబర్ట్ మెకంజీ మాక్డోనాల్డ్ గారికి అంకితమిచ్చారు.

ఉత్తర ప్రత్యుత్తరాలు రాజశేఖర చరిత్ర నవలా కాలం నాటికి ఎలా ఉన్నాయి? వీటివల్ల ఎలాంటి విషయాలు మనకు తెలుస్తున్నాయి అన్నది నేను చెప్పదలుచుకున్నాను. నాటికాలంలో ఉత్తరాలు అనేవి చాలా కీలకపాత్ర పోషించాయి. ఈ నవలలో ఉత్తరాలు ఏ విధంగా కొనసాగి, కథను ఎలా మలుపులు తిప్పాయో? ఇందులో మనం చూస్తాము.

ఇప్పుడంటే ఏదైనా విషయాన్ని చెప్పడానికి అందరి దగ్గర ఫోన్లు ఉన్నాయి కాబట్టి వెంటనే కావల్సిన వ్యక్తికి సమాచారం అందుతుంది. కాని ఇంతకు ముందు 2000, 1990 దశకాలకి ముందు ఇప్పుడు మనకున్న సాంకేతిక నైపుణ్యం అప్పుడు అందుబాటులో లేదు. కాబట్టి ఆ రోజుల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు వాడుకలో ఉండేవి. దానికంటె ముందు కాలాల్లో చాటింపు, శాసనాలు, కుడ్యచిత్రాలు, పక్షులు మొదలైన వాటివల్ల సమాచారం తెలిసేది. ఈ రోజుల్లో కూడా చాటింపు ద్వారా సమాచారం చేరవేయడం అనే పద్ధతి అమలులో ఉంది. మనకు రాజశేఖర చరిత్ర అనే నవలలో ఉత్తర ప్రత్యుత్తరాలు కన్పిస్తున్నాయి. దాంట్లో నాకు కన్పించినవి.

ఆరవ ప్రకరణం: ఆరవ ప్రకరణంలో రుక్మిణి భర్తయైన నృసింహస్వామి కాశి నుండి వస్తూ, తోవలో జగన్నాథం వద్ద పుష్యశుద్ధ నవమి నాడు చనిపోయాడని ఒక ఇరవై సంవత్సరముల వయస్సు గల ఒకతను వచ్చి రాజశేఖరుని ఇంట్లో చెప్తాడు. ఇందులో ఈ సన్నివేశం ద్వారా పూర్వకాలంలో సమాచారంను వ్యక్తుల ద్వారా చేరవేసే వారని తెలుస్తుంది. ( పుట సంఖ్య –71 ).

పదవ ప్రకరణం: పదవ ప్రకరణంలో రాజశేఖరుడు గార్కి భీమవరంలోని కారాగారాధిపతి అయిన శోభనాద్రిరాజుతో స్నేహం కుదిరి, శోభనాద్రిరాజు గారికి తెలిసినా మంచిరాజు పద్మరాజుగారు లాంటి వ్యక్తితో సీతకు వివాహం చెయ్యాలని రాజశేఖరుడు, శోభనాద్రిరాజులు అనుకుంటారు. దానికోసం మంచిరాజు పద్మరాజు గారు మరునాడు ఆ విషయం ఎమన్నది తండ్రిని అడిగి కబురు చేస్తానని అంటాడు. అందువల్ల రాజశేఖరుడు ప్రత్యుత్తరం వచ్చిందా? అన్న సందర్భంలో శోభనాద్రిరాజు రాత్రే ప్రత్యుత్తరం వచ్చిందని చెప్తాడు. ఇది పదవ ప్రకరణం. ( పుట సంఖ్య–141). పదవ ప్రకరణం: పదవ ప్రకరణంలో రేపురాత్రి సీతపెండ్లి అన్నరోజు షష్టినాడు రాత్రి చేతిలో కర్ర పట్టుకుని, గొంగళి ముసుగు పెట్టుకుని రాజమహేంద్రవరం నుండి వచ్చానని ఒక ఉత్తరం సీతకు ఇచ్చి వెళ్తాడు. రాజశేఖరుడికి పంపిన ఆ ఉత్తరం వల్ల సీతపెండ్లి ఆగిపోయి, సీత జీవితం ఒక దుర్మార్గుడైన శోభనాద్రిరాజు చేతిలో పడకుండా కాపాడబడింది.

ఈ ఉత్తరం ఈ నవలకు చాలా కీలకమైంది. ఈ ఉత్తరం ఒక అమ్మాయి జీవితాన్ని నిలబెట్టింది. నవల ఇంకెన్నో మలుపులు తిరగడానికి ఒక విధంగా కారణమయింది. (పుట సంఖ్య–142).

పన్నెండవ ప్రకరణం: పన్నెండవ ప్రకరణంలో రాజశేఖరుడు సీత వివాహానికి శోభనాద్రిరాజు తన దగ్గర అప్పు తీసుకున్న 100 రూ.లు తిరిగి ఇవ్వలేనందుకు కారాగారంలో బంధిస్తాడు . ఆ సమయంలో పెద్దాపురం రాజైన కృష్ణ

గజపతిరాజుకి ఒక లేఖ రాయమని, అతను నిన్ను రక్షిస్తాడని రాజశేఖరునికి చెప్తాడు. అప్పుడు రాజశేఖరుడు కృష్ణ గజపతిరాజుకి ఒక లేఖ రాస్తాడు. ఈ లేఖ నవలలో ప్రధానమైన ఘట్టాలు రావడానికి కారణమవుతుంది. ఫలితంగా రామరాజే కృష్ణ గజపతిరాజు అని కూడా తెలుస్తుంది. ఈ లేఖ రాయడం వల్లనే పాఠకులకు కూడా రామరాజే కృష్ణగజపతి మహారాజని తెలుస్తుంది. ( పుట సంఖ్య-172). పదమూడవ ప్రకరణం: పదమూడవ ప్రకరణంలో నారాయణమూర్తి శంకరయ్యకు అతని తండ్రి గురించి, ఈ విధమైన లేఖ రాస్తాడు. మీ నాయన నేడే గృహము తగులబడి కాలము చేసినాడు. కాబట్టి తక్షణమే బయలుదేరి రావలసినని యందు వ్రాసియుండెను. ( పుట సంఖ్య-189). ఈ విధంగా ఆ ఉత్తరంలో ఉంది. ఇలా నాకు తెల్సినవి రాసాను.

**ముగింపు:**

రాజశేఖర చరిత్రము నవలలో ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా ప్రాధాన్యతను సంతరించుకున్నవని తెలుస్తుంది. ఇందులో మొదటగా ఆరవ ప్రకరణంలో రుక్మిణి భర్త చనిపోయాడన్నది నిజం కాదని, తరువాత అతను మళ్ళీ వచ్చి కనిపించడం ద్వారా మనకు తెలుస్తుంది. అంటే కొన్ని విషయాలు ఊరికే పుట్టిస్తారని ఈ నవల ద్వారా మనకు తెలుస్తుంది. అలాగే సీతపెళ్ళి విషయంలో కూడా ఇలాంటి విధానమే జరుగుతుంది. ఇలా లేని విషయాన్ని పుట్టించడం ద్వారా రుక్మిణి విషయంలో అనర్థం జరిగింది. ఇక్కడ లేని ఉత్తరాన్ని ఉన్నట్టు చూపించడం వల్ల సీత పెళ్ళి విషయంలో మంచి జరిగింది.



*పత్రసమర్పణ చేస్తున్న మమత*

# గూఢచారి వ్యవస్థ

**–గట్ల వెంకటస్వామి**

14HTMA33

గూఢచారి వ్యవస్థ అంటే వేగులవాడు అని అర్థం వారు దేశాలలో మారు వేషాలలో సంచరిస్తూ, శత్రుదేశాల రహస్యాలను చేప్పేవారు. వారిని రాజ్యంలో రాజు స్వయంగా నియమిస్తాడు. రాజశేఖర చరిత్రము నవలలో మనకు రామరాజు పాత్ర ద్వారా గూఢచారి వ్యవస్థ కనబడుతుంది. రామరాజు తన రాజ్యంలో పరిపాలన ఎలా జరుగుతుందో తెలుసుకోవడానికి, దొంగలను గురించి తెలుసుకోవడానికి, మారువేషాలలో సంచరిస్తూ తిరిగేవాడు. ఆ సమయంలో రామరాజు ఎండలో తిరిగి వడగొట్టి స్పృహా తప్పి పడిపోయాడు. ఆ సమయంలో రాజశేఖరుని కుటుంబం కాశీయాత్రకు బయలుదేరుతారు. అదే సమయంలో ఆ స్థలానికి చేరుకొని రామరాజు గారి ప్రాణాలను కాపాడి, ఇద్దరు కలిసి మాట్లాడుకుంటూ బయలుదేరతారు. రామరాజు ఈ త్రోవ మార్గంలో దొంగలు ఉంటారు. పొద్దు పోకముందే గ్రామానికి చేరుకోవాలి అని చెప్పి వెళ్ళిపోయాడు. రాజశేఖరుడు త్రోవలో వెళుతుండగా మార్గం మధ్యలో దొంగలు ముట్టడించి రుక్మిణి తలపై కొడతారు. ఆ సమయంలో ఆ మార్గం గుండా వెళ్ళవలసిన రామరాజు ఆ దొంగలను దెబ్బలు కొట్టి, తరిమి వేసి రుక్మిణి ని అక్కడే ఉంచి వారిని గ్రామానికి తరలిస్తాడు.

రాజశేఖరుని చిన్న కూమార్తె పెళ్లివిషయంలో ఒక ఉత్తరం రాజశేఖరుని ఇంట్లో ఇస్తారు. అందులో రాజశేఖరుని తమ్ముడు రామ్మూర్తి చనిపోయిన విషయం మనకు తెలుస్తుంది. తద్వారా కూమార్తె పెళ్లి ఆగిపోతుంది. రామ్మూర్తి, రాజశేఖరుడికి ఒక సమయంలో కనిపిస్తాడు. అప్పుడే బ్రతికే ఉన్నాడాని తెలుసుకొని ఇంట్లో భార్య, పిల్లలకు చెప్తాడు. వారి ఇంటికి ఉత్తరం తెచ్చిన వ్యక్తి చేతికర్రను అక్కడే వదిలేసి వెళ్ళిపోతాడు. ఆ కర్ర రామరాజు చేతికర్ర అని తెలుస్తుంది. రామరాజు వారి ఇంటికి వస్తాడు. అప్పుడు జరిగిన వృత్తాంతం చెబుతాడు. వారిద్దరి మధ్య చిన్నవివాదం జరుగుతుంది. తరువాత రామరాజు వెళ్ళిపోతాడు. రాజశేఖరుడు శోభనాద్రిరాజును కలుసుకొని జరిగిన విషయం చెబుతాడు. తరువాత రాజు, రాజశేఖరుని సిద్ధాంతి దగ్గరకు వెళ్ళి వేరే ముహుర్తం పెట్టించమని చెబుతాడు.

రాజశేఖరుడు సిద్ధాంతి దగ్గరకు వస్తాడు. అప్పుడు సిద్ధాంతి నాకు ఆరోగ్యం బాగా లేదు శోభనాద్రిరాజు పరమదుర్మార్గుడు. మీ కూతురుకు యిచ్చే పెళ్లి కుమారుడు పద్మరాజు గారు ఒక ధనవంతుడు కాదు. శోభనాద్రిరాజుకు ముండలను తార్చువాడు. అతడు ధరించిన వస్త్రాలు, మురుగులు రాజుగారివే రాజుగారు తంత్రం పన్ని నన్ను మీ దగ్గరకు పంపించాడు. నేను కార్య సంఘటితం చేసాను. కాబట్టి కార్యం జరిగిపోయింది. జరిగిపోయిన దానికి విచారించిన ఫలితం లేదు. రాజశేఖరుడు శోభనాద్రిరాజు అంతటి దుర్మార్గుడా ? అతని సంగతి నేను మొదట దర్శనానికి వెళ్ళినప్పుడే తెలిసింది. ఈ కపటం తెలియక రూపాయలు చేతిలో పెట్టినప్పుడు నా మీద అనుగ్రహం వల్లనే ఇస్తున్నాడనుకున్నాను. రామరాజు ధర్మమా అని విహహం కాక పోబట్టి ఆగిపోయింది. ఇంతలో సిద్ధాంతి వివాహం కాలేదని మేలువార్త విన్నాను. నిశ్చయమైన కార్యమెట్లు తప్పిపోయింది.మా జ్ఞాతిమొకడు కాలం చేసినట్టు మైల వర్తమానము వచ్చినందుకు వేరే ముహుర్తం పెట్టమని శోభనాద్రిరాజు మీ దగ్గరకు పంపించాడు. రాజశేఖరుడు పోయి, శోభనాద్రిరాజు వీధి గుమ్మంలో నిలుచుండి ఉండగా చూచి మీరేమో గొప్పవారునుకొని మీమాటను నమ్మి మోసపోయాను. నా కూతురును ఒక నిర్భాగ్యునికి యిచ్చి వివాహం చేయ నిశ్చయించాను అని చెప్పి వెనుదిరిగారు.

శోభనాద్రిరాజు అరచి మా వద్ద పుచ్చుకున్న రూపాయలు ఇవ్వమని అడిగితే, రాజశేఖరుడు నా దగ్గర ఉన్న రూపాయలు కూడా కలిపి వివాహానికి కావలసిన వస్తువులన్నీ కొన్నాను. ఇప్పుడు నా దగ్గర డబ్బు లేదు. చేతిలో ఉన్నప్పుడు ఇస్తాను అని వెళ్ళిపోతుండగా భటులను పంపించి రాజశేఖరుడు గారిని చెఱసాలలో పెట్టించాడు. ఈ విషయం భార్య మాణిక్యాంబకు తెలిసి దు:ఖిస్తూ, విచారిస్తూ ఈశ్వరభ్యాసము చేస్తుంది. తరువాత పెద్దాపురానికి అయిదు క్రోసుల దూరంలో జగ్గయ్యపేట అనే గ్రామం ఒకటి ఉంది. సీతను ఎత్తుకొనిపోయిన నాడు మధ్యాహ్నము రెండు జాముల వేళ గ్రామకరణము యింటికి ఎవరో వచ్చి తలుపు తీయమని కేకలు వేసిరి. అప్పుడు పదునాలుగు సంవత్సరముల ప్రాయము గలిగిన అందగాడు బయటకువచ్చి ఎందుకు వచ్చారని అడిగాడు. అతనిపేరు సుబ్బారాయుడు. ఈ అమ్మాయి గ్రామకరణం కూతురు సీతమ్మ. అప్పగారింట్లో

పెద్దపురంలో ఉండగా తండ్రి యింటికి తీసుకొని పోతున్నా. అక్కడికి రావటం యిష్టం లేక రాగాలు తీస్తున్నదని అంటారు. సీత "కాదు కాదు నన్ను వీళ్లు ఎత్తుకుని పోతున్నారు" అని అంటుంది. సుబ్బారాయుడు పెద్దాపురం నుండి కాకినాడకు ఈ ఊరు తోవ కాదే, ఆ చిన్నది చెప్పిన మాటే నిజమని అనిపిస్తుంది. ఈ విధంగా ఆలోచిస్తుండగా, వెనుకనుండి ఎవరో వచ్చి సీత దగ్గర నిల్చున్న వాన్ని జుట్టు పట్టుకొని వంగదీసి వీపు మీద దెబ్బలు వేశారు. అది చూచి రెండవవాడు సీతను తన మిత్రుణ్ణి, విడిచిపెట్టి పరుగెత్తాడు.

సీత, రామరాజుగారు నన్ను ఆ దొంగల నుండి విడిపించారు గదా నన్ను మా అమ్మ దగ్గరకి పంపించండి అని అన్నది. రామరాజు ఏడ్వకు నేను సాయంకాలంలోగా పంపిస్తాను అంటాడు. మారువేషంలో ఉన్న సుబ్బారాయుడు, రాజుగారు ఈ చిన్నదాని తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నారు? వారు చిరకాలం నన్ను కన్న బిడ్డలా చూచారు. రామరాజు గారు వీరి తల్లిదండ్రులు భీమవరంలో ఉన్నారు. అప్పగించుదాం మీరు తోడు వస్తారా అని సుబ్బరాయుడు అడిగాడు. ఇంట్లో చెప్పి రామరాజు తో కలసి భీమవరం వచ్చి, చిన్నదాన్ని తల్లికి అప్పగిస్తుంది. ఈ నవలలో ఆ రాజ్యంలో చక్రవర్తి కృష్ణగజపతి మహరాజు తానే స్వయంగా రామరాజు పాత్ర ద్వారా మనకు గూఢచారిగా కనబడతాడు. చివరకు రాజశేఖరుడు అతని గురించి తెలుసుకొని ఇద్దరు కలుసుకుంటారు. రాజు, రాజశేఖరుని గారి ఇంటిని విడిపించి అతని ఊరికి పంపిస్తాడు.

**మన పురాణ గూఢచారి వ్యవస్థ:**

మన చారిత్రక కావ్యాలైన రామాయణం, మహభారతంలో కూడా గూఢచారి వ్యవస్థ కనబడుతుంది. రామాయణంలో శ్రీ రాముడు తన రాజ్యంలో పరిపాలన ఎలా జరుగుతుందో తెలుసుకోవాలని తానే స్వయంగా గూఢచారులను నియమించాడు. అప్పుడు వారు చాకలివాడు అన్నమాటను శ్రీరామచంద్రునికి చెప్తారు. అప్పుడు శ్రీరాముడు సీతను అడవిలో విడిచిపెట్టాడు. మరో సందర్భంలో మహభారతంలో పాండవులు మాయాజూదంలో ఓడిపోయి అరణ్యంలోకి వెళ్లిపోతారు అద్వైతవనంలో ధర్మరాజు వనచరుడు అనే గూఢచారితో దుర్యోధనుని గురించి, రాజ్యంలో ఏవిధంగా పరిపాలన జరుగుతుందో తెలుసుకొమ్మని పంపిస్తాడు.

చరిత్రలో చూసినట్లయితే ప్రతి ఒక చక్రవర్తి తన రాజ్యంలో గూఢచారి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శివాజి తనే స్వయంగా గూఢచారిగా రాజ్యంలో సంచరిస్తూ, ప్రజల కష్ట సుఖాలను తెలుసుకునేవాడు. విజయ నగర సామ్రాజ్యచక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు కూడా రాత్రివేళలో సంచరిస్తూ, ప్రజలస్థితి గతులను తెలుసుకునేవారు. ఆ పద్ధతినే రాజశేఖరచరిత్రలో కూడా వీరేశలింగంగారు అనుసరించినట్లున్నారు.



*పత్రసమర్పణలను శ్రద్ధగా ఆలకిస్తున్న డా॥దార్ల వెంకటేశ్వరరావు, పరిశోధక విద్యార్థి ఆదినారాయణ తదితరులు*

# ఆభరణాల వర్ణన

–చీర్ల రాధాకృష్ణ
14HTMA21

అలంకార పిపాస మానవునికి ఈనాటిది కాదు కొండగుహల్లో నివసించినప్పటి నుండి అతడు సౌందర్యారాధకుడైనాడు. మానవుడు మొదట చెట్ల ఆకులను, పట్టాలను (తోళ్ళను) ధరించేవాడు వానితోపాటు పూలను, చెట్లు వేసే చిగుళ్ళను తెంచి అలంకరించుకున్నారు. మాంసంకోసం వేటాడే జంతువులలోనిఅందమైన ఎముకలను ముక్కలు చేసి హారాలుగా చేసుకున్నారు. ఈ విధమైన ఆదిమానవుని ఆలంకారాసక్తియే ఈనాడు చతుర్విధ అలంకారాలకు నాంది అయ్యింది.

అలంకార పిపాస అతనికి ఏ దశలో ప్రారంభమయ్యిందో ఖచ్చితంగా చెప్పలేంగాని పాత రాతి యుగం నాటికే అతడు అలంకార ప్రియుడై ఎముకలతో ఆభరణాలు ధరించేవాడు. కొత్త రాతియుగం నాటికి అతని ఊహలకు కూడా కొత్తదనం వచ్చింది. అందుచేత అతడు రంగు రంగుల రాళ్ళతో పూసలు, పతకాలు, తాయత్తులు చేయడం నేర్చుకున్నాడు. పూసలకు దక్షిణ భారతదేశమే జన్మస్థానమని పరిశోధకుల అభిప్రాయం. శిలాయుగం తరువాత మానవుడు కనిపెట్టిన లోహం రాగి. అందుచేత చరిత్రకారులు ఆ కాలాన్ని తామ్రయుగం అన్నారు. రాగి కనిపెట్టిన తరువాత ఎముకలు, రాళ్ళు విడిచి రాగితో ఆభరణాలు చేయడం ప్రారంభించారు. ఆనాటి మానవులు తమ ప్రియురాలికోసం రాగితో వివిధ రకాలైన నగలు చేయడంలో నిమగ్నమయ్యారు. ఆ కాలంలో కర్ణకుండలాలు తాయత్తులు, మెడలో హారాలు మొదలగునవి సర్వసాధారణంగా ఉండేవి. అవి బంగారు మణులతో పొదిగి ఉండేవి. అప్పటికి వెండి తక్కువగా దొరికేది కాబట్టి అది ఉన్నా దాని ఉపయోగం తక్కువగా ఉండేది. వెండి ప్రాముఖ్యత మనదేశంలో మహమ్మదీయయుగం నుండి పెరిగిందని చెప్పవచ్చు. (పుట. 25: మాంగల్యశాస్త్రం)

**మన తెలుగు వారి ఆభరణాలు**

ఆంధ్రుల సాంఘికచరిత్రలో సురవరం ప్రతాప రెడ్డి గారు తెలుగు వారి అలంకారాలను గురించి చెబుతూ వారి సొమ్ములు నేడు మనకు తెలియకుండా పోతున్నవని వివరించారు. తెలుగు వారికీ అనంతమైన భూషణ సంపద ఉందని పేర్కొన్నారు. వివాహ సమయంలో స్త్రీకి భూషణ ధారణ దీక్ష ఇయ్యబడుతుంది. అప్పటినుండి ఆమె మెట్టెలు, మాంగల్యం, తటంకాలు, నాసా భరణం, సిగబిల్ల ఎల్లప్పుడూ ధరించ వలసి ఉంటుంది. ఈ ఐదింటిని పంచ మాంగల్యాలు అని అంటారు. మన ఆభరణాలను ప్రథమంగా ఒక పట్టికగా తెలిపినవాడు దశకుమార చరిత్ర కర్త కేతనగారు. అదే విధంగా పింగళి సూరన, అయ్యల రాజు నారాయణామాత్యుడు. వీరి తరువాత ఎక్కువ ఆభరణాల పేర్లు చెప్పిన వారిలో అంగద బసవయ్య, నూతన కవి ఒకరు. నూతన కవి తన ధనాభిరామంలో తెలుగు వారి ఆభరణాలను ఈ విధంగా పేర్కొన్నాడు. (పుట. 44: మాంగల్యశాస్త్రం)

*కమ్మలు పచ్చల కడియాల జోల్లును*
*పతకంబు మొలనూలు బాహుపురులు*
*పుంజాల దండలు పూదెల కడియాలు*
*ముంగరల్ రాకట్టు లుంగరములు*
*ముత్యాల పేరులు మొలనూళ్ళు డోరీలు*
*కుంటెనల్ నీలాలు కంట సరులు*
*ముంగామురంబులు మొగపుల తీగలు*
*సందిలి దండలు సరిపెణలును*

*పసిడియెత్తులు నేవలాల్బన్న సరులు*

*చేరుబోట్లును తాళీలు చెవుల పువ్వులు*

*కదలు మెట్టలు పిల్లాండ్లు మొదలుగాను*

*పుడమి వెలసిన నవరత్న భూషణములు ( ధనాభిరామం 3-36 )*

ఈ విధంగా తెలుగు వారికీ నాలుగున్నర శతాబ్దాలలో అనగా క్రీస్తుశకం 1200 నుండి 1650 నడుమ ఎంత ఆభరణ సంపద ఉండేదో, ఏవేవో ఉండేవి తెలుస్తుంది.

తెలుగువారి ఆభరణాల స్వరూప స్వభావాలను తెలియజేస్తాను.

**మాంగల్యం**

ఒక స్త్రీకి ఉండవలసిన భూషణాలలో ప్రధానమైంది. వివాహ సమయంలో కన్యకు తల్లివారు, అత్తవారు ఇద్దరు చెరో మాంగల్యం చేయిస్తారు. నేడు సినిమాలలో రెండు మంగల్యాలు ఒకే విధంగా చూపిస్తారు. కానీ నిజానికి ఆకారాలు వేరు. తల్లి వారు చేయిన్చునది గిన్నె పుస్తే అత్త వారు ఆకు పుస్తె చేయించేవారు. పుణ్య స్త్రీ ప్రతి దినం నిద్రలేవగానే పుస్తెను కళ్ళకు అద్దుకునే నియమం ఉండేది. ఆ విధంగా చేస్తే ఆది దంపతులైన పార్వతీపరమేశ్వరులను దర్శించిన ఫలితం దక్కుతుందని విశ్వాసం. కానీ నేడు కొందరు మాత్రమే ఈ నియమాన్ని పాటిస్తున్నారు. అదే విధంగా సినిమాలు చూసి అందరు రెండు పుస్తెల్ని ఒకే విధంగా చేయించుకుంటున్నారు (పుట. 165: మాంగల్యశాస్త్రం).

**మెట్టెలు**

ఇవి స్త్రీలు కాలి రెండవ వేలికి ధరించే భూషణం ఇవి వారికి వివాహ కాలంలో ధరింపబడతాయి. కానీ నేడు వీటిని కొందరు మాత్రమే ధరిస్తున్నారు. (పుట. 116: మాంగల్యశాస్త్రం)

**గాజులు**

గాజులు సువాసిని చిహ్నం. భారత కోకిల సరోజినీనాయుడు 'బ్యాంగిల్స్ సెల్లర్' అనే ఆంగ్ల కవితలో గాజుల గొప్పధనానిన అద్భుతంగా చెప్పింది. వీటిలో చాలా రకాలున్నాయి. పెండ్లి నాటి వాటికి పెళ్లి గాజులని, తక్కి వాటికి రేవుగాజులని పేర్లు. పెండ్లి గాజులకు మూతుల దగ్గర పూలు చెక్కుతారు. రేవు గాజులు బోడగా ఉంటాయి (పుట. 124: మాంగల్యశాస్త్రం)

**అందియలు**

వీటికి అందియలు, హంసకాలు అనే పేర్లు ఉన్నాయి. సామాన్యులు వీటిని గజ్జెల కడియాలు అంటారు. కాలికి కీలు కడియాలు చేసి వాటికి కింది బాగాన వరుసగా గజ్జెలు అతికిస్తారు. నేడు వీటిని గొలుసులు, పట్టీలు అంటున్నారు. (పుట. 134: మాంగల్యశాస్త్రం)

**కడియాలు**

వీటిని వెండితో తయారు చేస్తారు. పూర్వం రాజులు ఒక కాలికి మాత్రమే ధరించేవారు. అది గౌరవ సూచకంగా భావించేవారు. స్త్రీలు ధరించే కడియాలలో సాదా కడియాలు, నల్లెడ కడియాలు అని రెండు భేదాలున్నాయి. తూకం ఎక్కువగా ఉన్నప్పుడు కాలికి పెట్టడం తీయడం కష్టమవుతుంది. వీటిని వారి వారి స్తోమతకు తగ్గట్లుగా చేయించుకుంటారు. (పుట. 112: మాంగల్యశాస్త్రం)

**కుండలాలు**

ఇవి మఖర ముఖాలుగా తీర్చబడి ఉంటాయి. అందుచేత వీటికి మకర కుండలాలు, మొసలి తమ్మట్లు, మొకరి పోగులు అని పేర్లు. శ్రీమహా విష్ణువు మకర కుండలమండితుడు చంపూ రామాయణం, అచ్చ తెనుగు రామాయణం, ఉత్తర రామాయణంలో శ్రీరాముడు మకరకుండలాలు ధరించినట్లు వర్ణించబడింది. వీటిని స్త్రీ పురుషులిద్దరూ ధరిస్తారు (పుట. 92: మాంగల్యశాస్త్రం).

**పట్టెడ**

అంటే వెడల్పైన పటక అని అర్థం. ఇది పాలేలతో చేయబడుతుంది. దీని పాలెలు చౌకగా ఉంటాయి. వీటిని స్త్రీలు మేడలో ధరిస్తారు(పుట. 100: మాంగల్యశాస్త్రం).

**పసిడికంకణాలు**

వీటిని స్త్రీలు మాత్రమే ధరిస్తారు. ధనవంతులు బంగారంతో పేదవారు ఇత్తడితో చేయించుకుంటారు. పూర్వం ఇవి ముత్యాలు పొదిగి చేయించుకునేవారు. అలాగే సన్నని రేఖలు చీరుతారు. గాజుల ముందు ఉంటాయి. నేడు ఇవి కనుమరుగైపోయాయి(పుట. 122: మాంగల్యశాస్త్రం).

**వడ్డానం**

దీనిని స్త్రీలు ధరిస్తారు. ఈ నగను నడుముకు ధరిస్తారు. వీటిలో కొండల వడ్యానం, బిల్లల వడ్యానం, గజ్జెల వడ్డానం అని రకరకాలుగా ఉంటాయి. నేడు కొద్దిమంది మాత్రమే వీటిని ధరిస్తున్నారు. ఇవే కాకుండా కుప్పె, కొప్పుల, మల్లెమొగ్గలు, జడబిల్లలు, జడ గంటలు, సిగబిల్ల, ముక్కుపుడక, నసామని, బేసరి, నత్తు, ముక్కెర, బులాకి, కొప్పు గొలుసు, బివిరెలు, తళుకులు, కర్ణపూరాలు, సరివెనలు, బుట్టాలు, తమ్మంట్లు, సన్నగుండ్లు, కంటె, అలిసి, నాను, తీగ, నానుపతాకాలు, అడకలు, ఒంటిగజ్జె, ఏ కావలి, తుస్సె, జో మాల, పూసలు, తాయెతులు, బిరికీలు, బేడలు, పతకాలు, మొదలైన ఆబరణాలు ఎన్నో ఉన్నాయి. కాని నేడు వీటిలో కొన్నిమాత్రమే కనిపిస్తున్నాయి చాలావరకు కనుమరుగైపోయాయి(పుట. 109: మాంగల్యశాస్త్రం)

**ఆభరణాలు ధరించడం వల్ల ప్రయోజనం**

ఆభరణాలు ధరించడంవల్ల ఉన్న అందం కంటె మరింత అందంగా కనిపిస్తాము ఆభరణాలు సంఘంలో హోదాను అంతేకాకుండ ఆభరణాలు ధరించడంవల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు వేడి టీ పోసిన గాజు గ్లాసు అందులో స్పూన్ వేయకుంటే పగిలిపోవడం ఖాయం. స్పూన్ గాజు గ్లాసులోని ఎక్కువ వేడిమిని గ్రహించి గాలిలోనికి వదులుతుంది. అదేవిదంగా స్త్రీలుధరించిన వివిధమైన లోహాభరణాలు గాజుగ్లాసులోని స్పూనువలె శరీరంలోని వేడిని గ్రహించి బయటకు పంపుతుంటాయి. పూర్వం స్త్రీలు వాకిళ్ళు ఊడ్చటం, దంచడం, చెరగడం, విసరటం, నీరు చేదటం వంటి పనుల్ని చేసేవారు. ఇలా చేదటం మంచి వ్యాయామం. వీటివల్ల ఆనాటి స్త్రీలు బక్కపలుచగా, ఆరోగ్యంగా ఉంటూ మంచి సంతానం కనేవారు. కాని ఈనాడు నాగరికతకుపోయి ఇంటిపనులకు దూరమై మండోదరులవుతున్నారు. అనేక రోగాలపాలవుతున్నారు (పుట. 185: మాంగల్యశాస్త్రం).

**రాజశేఖరచరిత్ర నవల – ఆభరణాలు**

రాజశేఖరచరిత్ర నవలలో ఒక స్త్రీ పాదముల అందియల మ్రోత మెట్టల చప్పుడుతో మొలనున్న వడ్డాణము ధరించి ముంజేతి కంకణములు గాజుల శబ్దములతో కుడి చేతులతో రాగి చెంబును ధరించి ముఖమున లజ్జ, భయం కనిపిస్తుండగా పైయ్యెద చక్కజేసుకుంటూ చెరువు గట్టుకు వెళ్తున్న రాజశేఖరుడు గారి పెద్ద కుమార్తె రుక్మిణి ధరించిన ఆభరణాలు చూస్తే నవల రచనాకాలం నాటికి కూడా మన ఆభరణ సంపద ఉన్నట్లు తెలుస్తుంది. రుక్మిణి కాళ్ళకు మెట్టెలు ఉండడం వలన ఆమెకు వివాహం అయ్యిందన్న విషయం కూడా తెలుస్తుంది.

చెవుల కుండలములు పూర్వము రాజులూ, మంత్రులూ, పండితులు ధరించేవారు. రాజశేఖరచరిత్రము నవలలో శాస్త్రుల్లు గారు భుజం మీద చినిగిపోయిన పాత శాలువను మడతపెట్టి వేసుకొని బంగారము రేకెత్తుటచే నడుమ నడుమ లోపలి లక్క కనబడుచున్న కుండలముల జోడు చెవులకు ఊగుచుండగా సభలో వచ్చి కూర్చుండును. దీనిని బట్టి కుండలాలు ఆనాడు ధరించేవారని తెలుస్తుంది. రాజులు కంకణములు కిరీటం, వజ్రవైడూర్యములతో కూడిన మెడలో హారము కర్ణ కుండరములు ధరించుట సంప్రదాయంగా భావించేవారు. నవలలో కృష్ణగజపతి రాజు పై ఆభరణాలను ధరించినట్లు తెలుస్తుంది.

నవలలో పేరమ్మా..! నీవు వృధాగా లేనిపోని వ్యసనము తెచ్చిపెట్టుకొనుచున్నావు. నీకేమైనా అన్నమునకు తక్కువైనదా?

బట్టకు తక్కువైనదా? మహారాజు వలే మగడు చూసుకుంటున్నప్పుడు నగలు లేకపోయిననేమి? అన్న మాటల్ని చూసినట్లయితే స్త్రీలకు అన్నమునకు  మగనిప్రేమకంటేకూడా నగలపై వ్యామోహం ఎక్కువ ఉండునని తెలుస్తుంది. నవలలో బంగారమ్మ పాత్రద్వారా రచయిత స్త్రీలు ఆభరణాలకు లొంగి తన భర్త చెడు తిరుగుళ్ళు తిరిగినా పట్టించుకోదు. తనకు కావలసింది ఆభరణాలే. ఆమె వంటి మీద ఉన్న నగలల్లో కొన్నింటి పేర్లే తెలియవు. ఇన్ని నగలు ఉన్నప్పటికీ కూడా సుఖము లేదు. కారణం దాని మగడు దీపము పెట్టగానే బోగము దాని ఇంట్లో ఉండును. దీనిని బట్టి స్త్రీలకు నగలపై ఎక్కువ వ్యామోహం ఉండకూడదన్న విషయం తెలుస్తుంది.

**ముగింపు**

ఆభరణాలు స్త్రీలకు అందాన్ని చేకూరుస్తాయి. ఆభరణాలను ధరించడం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ నష్టాలూ లేకపోలేదు. పూర్వం ధనవంతులు ఎక్కువగా ఆభరణాలను ధరించేవారు.దానివల్ల తెలుగు వారి  సంప్రదాయం తెలుస్తుంది. హిందువులలో ఈ ఆభరణ సంపద అంత:పురం బయటకు వెళ్ళలేని వారికేగాని బయట  తిరిగే వారి కొరకు శ్రామికులకు అక్కరలేదు. కథాసూత్రాలు ముడి వేయడానికి ఉపయోగించిన వస్తువులలో నగ ఒకటి. నగ అంటే జడ పదార్థం. ధరించి ఆనందించడానికి తప్ప మరో విధంగా దానికి చైత్యనం లేదు.

## ఆధార గ్రంథాలు

లింగమూర్తి, కపిలవాయి. *మాంగల్యశాస్త్రం.*



*పత్రసమర్పణ చేస్తున్న రాధాకృష్ణ, వేదికపైహుస్సేని, రవి, రాము, నాయుడు*

# ఉగాదిపండుగవిశిష్టత

–గరికపాటి రాధిక

11 IH MT 12

వీరేశలింగంగారు రచించిన రాజశేఖర చరిత్ర అనే నవలలో 'ఉగాది పండుగ విశిష్టత' అనే అంశాన్ని నేను ఎన్నుకున్నాను. వీరేశలింగంగారు 1874 లో ఈ నవల రచించారు. ఇందులో ఆనాటి కాలం ప్రజలు పండుగను ఎలా జరుపుకొనేవారు అనే అంశాన్ని వివరించడం జరిగింది. రాజశేఖర చరిత్రమును వివేకవర్ధినిలో 1878 లో ప్రచురించడం జరిగింది. రాజశేఖరుడు తన కుటుంబంతో కలిసి రాజమహేంద్రవరం ప్రయాణమయ్యి రామ్మూర్తి గారి ఇంటికి వస్తాడు. రాత్రి అవుతుంది, ఆ పూట అందరిని పలకరించి భోజనం చేసి నిద్రపోతారు. తెల్లవారితే ఉగాది పండుగ, తెలుగు సంవత్సరాది. రామ్మూర్తి మంగలి వాడిని పిలిపించి రాజశేఖరునికి, సుబ్రహ్మణ్యానికి అతని చేత తలంటుస్నానం చేయిస్తారు. పూర్వకాలంలో మంగలి వారితో తలస్నానం చేయించేవారని ఈ సందర్భంలో తెలుస్తుంది. ఆ కాలంలో ఇంటి మగవారు తలస్నానం చేసిన తర్వాత ఆడవారు తలంటుకొని స్నానమాచరించేవారు. ఆనాటి కాలంలో పురుషాధిక్యం కనబడుతుంది. ముందు మగవారు స్నానం చేసిన తర్వాత ఆడవారు స్నానం చేయడం అనే నియమం అప్పటి కాలంలో ఉందని తెలుస్తుంది.

ఉగాది పండుగ విశిష్టత: ఉగాది పరమానందాన్ని కలిగిస్తుంది. పరమేశ్వరుడైన శ్రీమహావిష్ణువుని ఆజ్ఞకి అనుగుణంగా ఏ రోజున సంవత్సరాదిని ప్రారంభిస్తే ప్రజలందరు సుఖంగా ఉంటారో అని గమనించిన విష్ణువు, బ్రహ్మకి ఆజ్ఞ చేసాడు. మంచి రోజున సృష్టి చెయ్యవయ్య ఉగాదిని అని చెప్పాడు. అలా మంచిరోజున ఉగాది పండుగ వసంతంలో చైత్రమాసం, శుద్ధ పక్షం, పాఢ్యమినాడు పగలు బ్రహ్మీ ముహూర్తము నాడు ఉగాది మొదలవుతుంది.

ఉగాది పండుగ: ఉగాది పండుగను ముందు షడ్రుచులు కలిపి చేసిన ఉగాది పచ్చడితో మొదలుపెడతారు. ఇందులో భాగంగా వేపపువ్వు, ఆ మాసంలో కాచిన మొదటి మామిడి కాయ కొత్త బెల్లము, అరటి పండు, తేనె, కొత్త చింతపండు , మిరియాలు, లవణం వేసి చేసిన ఉగాది పచ్చడిని అందరు తింటారు. రామ్మూర్తి గారి ఇంట్లో కూడా ఉగాది పచ్చడిని చేసుకొని దానితో పాటు భోజనానికి కావల్సిన పిండివంటలు తయారుచేసుకుని కుటుంబసమేతంగా కలిసి భోజనం చేసారు. ఆ కాలంలో మగవారు భోజనం చేసిన తరువాత ఆడవారు భోజనం చేసేవారు. ఈ సందర్భంలో ఆడవారికి మగవారితో సమానత్వం లేదని అర్ధమవుతుంది. మగవారు తిన్న తర్వాత ఆడవారు తింటారనే పద్ధతి ద్వారా పితృస్వామ్యవ్యవస్థ ఉండేదని తెలుస్తుంది. స్త్రీలకి విద్యను అందించకపోవడమే కాకుండా కుటుంబంలో సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు కల్పించకుండ చేసారు.రామ్మూర్తి గారు, రాజశేఖరుడు గారు పంచాంగం వినడానికి వేణుగోపాలస్వామి వారి ఆలయానికి బయలుదేరి వెళతారు. ఆలయంలో సిద్ధాంతి గారు పసుపు తో కలిపిన అక్షింతలు పళ్ళెములో పెట్టుకొని...

శ్లో: *శ్రీ కళ్యాణ గుణావహం రిపుహరం దుస్వప్న దోషాపహం* అనే ఈ శ్లోకము చదివి సంక్రాంతి పురుషుని లక్షణాలను వివరించారు. ఆ సంవత్సరంలో కలిగే మంచి ఫలములను సిద్ధాంతి గారు చదివి, జన్మనక్షత్రములను తెలియనివారు, నామ నక్షత్రములను తెలుసుకొని ఆదాయ, వ్యయములను గురించి చెప్పించుకొన్నారు. ఇలా జాతకము చెప్పించుకోవడానికి కారణం ఏమిటంటే వారి పేరుమీద మంచి జరుతుందో లేదోనన్న విషయములను తెలుసుకోడానికి జ్యోతిష్యాన్ని ఎక్కువగా నమ్మేవారు. శకునములు, వర్జ్యములు, ముహూర్తములను పాటించడం వలన దోషములు పోయి శుభం జరుగుతుందని నమ్మకం. సిద్దాంతిగారు పంచాంగశ్రవణము చదివినిన తర్వాత రామ్మూర్తి గారు కలియుగం ప్రారంభమయి ఇప్పటికి ఎన్ని సంవత్సరములు అయిందని అడుగుతారు. మన దేశములో మ్లేచ్ఛుల అధికారం ఇంకా ఎంత కాలము కొనసాగుతుందోనన్న ప్రశ్నలు వేశారు. జాతకమును బట్టి రాబోయె కాలం ఎలా వుంటుందన్న అవగాహన అప్పటి కాలంలోను ఇప్పటి కాలంలోను వుంది. కానీ,

కేవలం జ్యోతిష్యశాస్త్రమును చూసి ఒక మనిషి కాలమానం, లేదా ఒక రాజు పాలనా కాలాన్ని చెప్పగల గొప్ప శాస్త్రాలు మన భారత దేశంలో ఉన్నాయని ఈ సందర్భంలో తెలుస్తుంది. నవగ్రహ స్థితిగతులను అనుసరించి మనిషి జాతకాన్ని చెప్పవచ్చని అర్థమౌతుంది. ఇలా ఉగాది పండగ నాడు పంచాంగశ్రవణం ముఖ్య విశిష్టతను సంతరించుకున్నది.

**భాష:**

రాజశేఖర చరిత్ర నవలాకాలంలోని భాషను పరిశీలిస్తే ఇందులో సంస్కృత పదాలు ఎక్కువగా కనబడతాయి. కందుకూరి వీరేశలింగముగారు దీనిని 1878 వ సంవత్సరంలో వివేకవర్ధినిలో ధారావాహికంగా మొదలుపెట్టారు. ఒకప్పటి ద్రాక్షారామానికి ఇప్పుడు భీమవరం అని పేరు. దీన్నిబట్టి ఈ నవల ఏ కాలం నాటిదో అనే చర్చ ఉంది.

నేను నవల చదవడం ప్రారంభించినప్పటినుండి ఇందులోని పదాల ఉచ్చారణతో కొంత ఇబ్బంది పడ్డాను. మామూలు వాడుక భాషలో వున్న నవల చదువుతున్నప్పుడు పదాలు స్పష్టముగా వుండి ఉచ్చరించడానికి ఇబ్బంది వుండేది కాదు. ఈ నవల లోని గ్రాంథిక పదాలను ఇదివరకు ఎప్పుడూ చదవనివిగా, విననివిగా అనిపించాయి. కొన్నింటికి అర్థము తెలియలేదు.

ఉదాహరణ : శ్లాఘించిరి, యుల్లములో, అర్ఘ్యము, బెస్తలు, కంటె, నాను, పిబాస, తాటంకాలు నడదోనె, కోడంత్రికము మొదలైనవి.

ఈ విధంగా ఆనాటి భాషను అందులో పదాలను కొన్నింటిని మీ ముందుంచడం జరిగింది.




*పత్రసమర్పణ చేస్తున్న రాధిక, వేదికపై నాగలక్ష్మమ్మ, మమతశ్రీ, పుల్లయ్య, కాశీరామ్*

# నైతికవిలువల ప్రతిఫలనం

–కవిత, మాచిరెడ్డి

14HTMA 32

సమాజంలో ఉన్న మంచి – చెడులు , నీతి నియమాల సమన్వయమే "నైతికత". నైతికత అంటే నీతితో ప్రవర్తించడం. మానవుడు సంఘజీవి. సమాజంలోని ప్రతిమనిషి కొన్ని నియమాలను పాటిస్తుంటాడు. తాను నమ్మినవే గొప్పవనే భావనతో ఉంటాడు. కాలానుగుణంగా సమాజంలో ఏర్పడ్డ మార్పుల ఆధారంగా నైతిక విలువలు మారుతాయి. ఒక వ్యక్తిని లేదా ఒక కుటుంబాన్ని ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా ప్రభావం చూపుతాయో చూద్దాం.

రాజశేఖర చరిత్రలో మంచి చెడులను, నీతి – నియమాలను విరేశలింగంగారు ఏవిధంగా సందర్భానుగుణంగా ఏయే పాత్రల ద్వారా చెప్పించాడో తెలపడం ప్రస్తుతం నా అంశం. నాఅంశం పేరు "రాజశేఖర చరిత్ర– నైతిక విలువలు". ముందుగా నైతిక విలువలంటే ఏమిటి? కుటుంబ నేపథ్యంలో పాటించాల్సిన నైతిక విలువలు, స్నేహితుల మధ్య పాటించాల్సిన నైతిక విలువలు, సమాజంలో పాటించాల్సిన నైతిక విలువల గూర్చి మాట్లాడదల్చుకున్నాను. 1. నైతిక విలువలలో 'నైతికము ' అంటే నీతి. నీతి అంటే నియమాలకు సంబంధించింది. –శబ్దరత్నాకరం, 2. నీతికి, ధర్మానికి కట్టుబడి ప్రవర్తించటమే నైతిక విలువలు. పత్రికా భాషా నిఘంటువు 1995 – నైతిక విలువలను ఆంగ్లంలో 'Moral Values "అంటారు. మంచిచెడులను గుర్తించి వ్యక్తి పాటించాల్సిన నియమాలే నైతిక విలువలు.

**కాలానుగుణంగా మారిన నైతిక విలువలు :**

నైతిక విలువలను ఎవరు ఏర్పరిచారు ? ఇవి ఎక్కడ నుండి ఏర్పడ్డాయి ? అనే ప్రశ్నలు మనకు కల్గుతాయి. మనిషి అనేక విషయాలలో సంబంధాలు కల్గి ఉంటాడు. అలా కల్గి ఉండే సమయంలో ఎక్కడ ఏ విధంగా ప్రవర్తించాలి అనే విచక్షణ కల్గి ప్రవర్తించడం ఎంతో అవసరం. ఇలా ప్రవర్తించటానికి ఏర్పర్చుకున్న నియమాలే నైతిక విలువలు. మానవులు కాలానుగుణంగా మారిన విలువలను కూడా గుర్తించాలి. ఉదా : 1. పూర్వం సముద్ర ప్రయాణం బ్రాహ్మణులకు నిషేధం. 2. పూర్వం సతీసహగమం, బాల్యవివాహాలు ఆచారనియమాలుగా ఉండేవి. అవి కాలానుగుణంగా మారాయి. రాజశేఖర చరిత్రలో రుక్మిణికి, సిద్ధాంతి కూతురికి, బాల్య వివాహాలు చేయడం కన్పిస్తుంది.

**కుటుంబ నేపథ్యంలో పాటించాల్సిన నైతిక విలువలు :**

కుటుంబంలో భార్యాభర్తల మధ్య, తోబుట్టువుల మధ్య అదేవిధంగా బంధువుల మధ్య పాటించాల్సిన నియమాలు చాలా ఉంటాయి. రాజశేఖరచరిత్రలో కుటుంబనేపథ్యంలో పాటించాల్సిన నియమాలను ఆయాపాత్రలకు తగ్గట్టు చిత్రించారు వీరేశలింగంగారు. రాజశేఖరుని కొడుకు సుబ్రమణ్యం తండ్రి చెప్పగానే ఎంతోగౌరవంతో పెద్దాపురం సంస్థానానికి బయలుదేరి వెళ్తాడు. అలా తండ్రిమాటలను గౌరవించేవ్యక్తిగా సుబ్రహ్మణ్యం కన్పిస్తాడు. రాజశేఖరుడు ఇంటికొచ్చిన వారికల్లా దానం చేయడం, ఇంటికొచ్చిన వారిని ఆదరించి వారికి తగిన వసతులు కల్పించడం నిత్యం చేస్తుండే వాడు. దీనిలో మంచి చెడు సమపాళ్ళలో మిలితమై ఉన్నాయి. ముఖస్తుతికి లొంగి దానం చేయడం,ఇంటి కొచ్చిన వారికి లేదనకుండా ఉన్నదానిలో ఇచ్చి పంపడం – కీర్తిగా భావించేవాడు.

రాజశేఖరుని బావమరిది దామోదరయ్య. దామోదరయ్యకు రాజశేఖరుడు తన చెల్లినిచ్చి వివాహం చేసి తన ఇంట్లోనే ఇల్లరికం ఉంచుకుని అన్నీ సమకూర్చుతుంటాడు. దీన్ని ఆధారంగా చేసుకుని దామోదరయ్య మరింత ఉన్నతస్థితికి ఎదగాలని ప్రయత్నించక తాను పాటించవల్సిన నియమాలు తప్పి ప్రవర్తిస్తాడు. రాజశేఖరుని పేరు చెప్పి ఇతరుల నుండి ధనం తెచ్చి దానిని బయటికి తెలియకుండా దాచుకుంటాడు. తరువాత అప్పుల వాళ్ళు వచ్చి అడిగినప్పుడు రాజశేఖరుడే చెల్లించడం జరుగుతుంది. దామోదరయ్య ఇలా చేస్తుండగా అతన్ని ఇంటి నుండి వెళ్లగొడతాడు రాజశేఖరుడు. ఇక్కడ రాజశేఖరుడు, దామోదరయ్యను ఆప్తుడని చేరదీసి సహాయం చేస్తే అదే చెడుపనులకు దారి తీసింది. దామోదరయ్య, ఆదరించి ఆశ్రయం కల్పించిన రాజశేఖరున్ని మోసం చేయడం కన్పిస్తుంది. దామోదరయ్య మొదట నుండి రాజశేఖరుని కుమార్తె సీతను తన కుమారుడు శంకరయ్యకు ఇచ్చి

పెళ్ళి చేసుకుంటానని తనకు తాను చెప్పిన వ్యక్తి. రాజశేఖరుడు బీదవాడు కావడంతో తన కుమారునికి ఈ సంవత్సరం పెళ్ళి చేయనని చెప్తాడు. ఇక్కడ దామోదరయ్య బంధుత్వం కంటే ఆర్థిక స్థితికే ప్రాముఖ్యం ఇచ్చి నీతి, నిజాయితి లేని వ్యక్తిగా కనిపిస్తాడు. 7వ ప్రకరణంలో సుబ్బమ్మ మరణించినప్పుడు ఆ దినం కుంటుంబ సభ్యులందరూ జాగారం చేసి మరుసటి రోజు శవం తీయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎవరు రారు. రాజశేఖరుడు చివరికి పీనుగుల వీసన్నను పట్టుకొని 16 రూపాయలకు శవాన్ని మోసుకుపోవటానికి నియమిస్తాడు. భారతీయ సంప్రదాయంలో పూర్వం నుండి నేటి వరకు ఎవరింట ఏ ఒకరు మరణించినా తమ బంధువులుగానీ, కులం వారు గానీ, ప్రాంతం వారు గానీ తమంతటతాము వచ్చి సహాయంచేయడం కన్పిస్తుంది. ఇక్కడ రాజశేఖరుడు వచ్చి ప్రార్థించినప్పటికీ రాకుండా రకరకాల సాకులుచెప్పి ముఖం చాటేయడం బ్రాహ్మణ జాతికే అవమానకరం అని చెప్పవచ్చు.

**స్నేహితుల మధ్య నైతిక విలువలు :**

రాజశేఖరుడి స్నేహితుడు నారాయణమూర్తి. ఇతను మొదట ధనికుడే క్రమంగా ధనం పోగొట్టుకొని ఏమిలేనివాడయ్యాడు. నారాయణమూర్తికి రాజశేఖరుడు మానవత్వం గల మనిషిగా తోడ్పడతాడు. నారాయణమూర్తి తన పరిస్థితిని చెప్పి ధనాన్ని అప్పుగా తీసుకుంటాడు. అది తిరిగిరాదని తెలిసి మానవంతుల గౌరవం కాపాడడం కోసం, పైగా అతనికి చిన్ననాటి నుండి స్నేహితుడు కావడంతో అడిగిన మొత్తాన్ని మూడవ కంటికి తెలియకుండా ఇచ్చి పంపుతాడు. రాజశేఖరుడు ధనికుడిగా ఉన్నప్పుడు ఎంతో సహాయం చేస్తాడు. ఇతను బీదవాడై నారాయణ మూర్తి దగ్గరకు అప్పు అడగడానికి పోతే క్షమించమని ధనం లేదని చెప్పాడు. నారాయణ మూర్తికి రాజశేఖరుని పట్ల స్నేహభావం లేకపోయినా, కృతజ్ఞతతోనైనా అతను అడిగిన దానిలో కొంతైనా సహాయం చేయక తప్పించుకుంటాడు.

**సమాజంలో పాటించాల్సిన నైతిక విలువలు :**

ప్రతి వ్యక్తి తన నియమాలను తాను సక్రమంగా నిర్వర్తిస్తే అతను సమాజానికి మేలు చేసిన వ్యక్తి అవుతాడు. "ఒకరికి మేలు చేయకపోయినా పర్వాలేదు కాని, కీడు మాత్రం చేయకూడదు" అనే భావన కల్గి ప్రవర్తిస్తే చాలు. రాజశేఖరుడు అతని కుటుంబం కాశీయాత్రకు బయలుదేరి మార్గమధ్యంలో వెళ్తుండగా ఒక వ్యక్తి కళ్ళు తిరిగి పడిపోయుంటాడు. అతన్ని చూడటానికి జనమంతా 'పరిగెత్తుకుంటూ వెళ్తుంటారు. దానిని చూచి రాజశేఖరుడు ఎవరికో ఆపద వచ్చింది త్వరగా వెళ్దాంరండి అని వెళ్ళి అతనికి తనదగ్గరున్న నీళ్ళిచ్చి అతను కళ్ళు తెరిచే వరకు ఉండి, అక్కడవాళ్ళు తెచ్చిన మజ్జిగ, పండ్లు తినిపించిన తర్వాత అతనితో మాట్లాడి బయలుదేరుతారు. ఇక్కడ రాజశేఖరుని మానవీయత వెల్లడవుతుంది.

రాజశేఖరుడు తన కుటుంబసభ్యులతో కలిసి ప్రయాణిస్తూ దొంగలు గుర్తొచ్చినప్పుడల్లా భయపడుతూ ప్రయాణిస్తుంటారు. మార్గమధ్యంలో ఒక యోగి కన్పిస్తాడు. యోగి రాజశేఖరునితో ఎండలో అలిసి ప్రయాణించారు కాబట్టి విశ్రాంతి తీసుకొని వెళ్ళండి అని ఆత్మీయంగా పలకరిస్తూ వారి దగ్గర ఎంత ధనముందో తెలుసుకుంటాడు. మీరు జాగ్రత్తగా వెళ్ళాలి లేకుంటే వేడి మంగలం వద్ద దొంగలు బాటసారుల్ని దోచుకుంటారు. అని మా శిష్యుల్ని తోడిచ్చి పంపిస్తాను అని ఎంతో నమ్మకంగా చెప్తాడు . అతని శిష్యులు దూరంగా ఉండడంతో పిలిపిస్తానని చెప్పాడు. మేము వెళ్తూ ఉంటాం. మీ శిష్యులను పంపండి అని రాజశేఖరుడు బయలుదేరుతాడు. అప్పుడు యోగి శిష్యులలో ఒకడు మరొకనితో *"ఓరీ! ఒక బ్రాహ్మణుడు కొడుకును భార్యయు నిద్దరు కొమార్తెలును నూరూపాయలతో వెళ్ళుచున్నారు. కాబట్టి మీరు చీమలచింత దగ్గరకు వేగిరము వెళ్ళవలెనని మన గురువుగారు చెప్పినారు"* అని చెప్తాడు ( పుట: 114) ఇక్కడ యోగి ఎంతో నమ్మకంగా తాను అడగక ముందే తన శిష్యులను రాజశేఖరునికి రక్షణగా పంపిస్తానని చెప్పి, వారు వెళ్ళిన తరువాత వారి దగ్గర ఉండే ధనాన్ని తీసుకొని రమ్మని ఆ యోగి మనుషులను పంపడం, వారు వెళ్ళి రాజశేఖరుని కుటుంబాన్ని అడ్డగించి, రుక్మిణిని కొట్టి ధనం తీసుకోవటానికి ప్రయత్నిస్తున్న సమయంలో రామరాజు వచ్చి కాపాడటం జరుగుతుంది. ఇక్కడ ఒక మనిషి మరొక మనిషిని ఏవిధంగా మోసం చేశాడనేది తెలుస్తుంది.

**శోభనాద్రి రాజు రాజశేఖరుని కుమార్తె సీత విషయంలో పన్నిన కుట్ర:**

శోభనాద్రి రాజు మొదట రాజశేఖరున్ని అవమానించి, తరువాత అతనికి ఒక కుమార్తె ఉందని ఆమెకు పెళ్ళి చేయటానికి స్థోమత లేదని తెలుసుకొని దాని ఆధారంగా అతనితో అనుబంధం ఏర్పర్చుకుంటాడు. సుబ్బరాయుడు అనే సిద్ధాంతితో కుట్ర పన్ని మంచిరాజు పద్మరాజు మంచివాడని సీతను అతనికిచ్చి పెళ్ళి చేద్దాం అని చెప్తాడు. పెళ్ళి ఖర్చులకు 100

రూపాయలు ఇచ్చిపంపుతాడు. పెండ్లి పనులు ప్రారంభించి సీతను పెండ్లికుమార్తెను చేసిన తరువాత రామ్మూర్తి మరణించాడని వర్తమానం అందుతుంది. దాంతో పెళ్ళి ఆగిపోవటం, తర్వాత రామ్మూర్తి మరణించలేదని తెలుసుకొని తిరిగి పెళ్ళి ముహూర్తం పెట్టమని సిద్ధాంతి దగ్గరకు పోవటం అప్పుడు సిద్ధాంతి నిజం చెప్పడం జరుగుతుంది. అప్పుడు రాజశేఖరుడు వెళ్ళి నిలదీయగా శోభనాద్రిరాజు బందిస్తాడు. ఇక్కడ శోభనాద్రి రాజు ఒక రాజు స్థానంలో ఉండి వీలయితే సహాయం చేయాల్సిందిపోయి అతనే హాని తలపెడతాడు. ఇతడు మోసగాడే కాకుండా ఒక ఆడపిల్ల జీవితంతో ఆడుకుంటాడు. ఇతను నీతి నిజాయితి పాటించని మనిషిగా సమాజంలో చీడపురుగులాంటి వాడిగా కన్పిస్తాడు.

**ధనాగార రహస్యం తెలుసుకొని దొంగిలించడం:**

ఒకనాడు నీలాద్రిరాజు సుబ్రహ్మణ్యం దగ్గరకొచ్చి విజయనగర రాజు కొత్తగా ఒక కోట కట్టించాలని మీరు చూసిన కోట బొమ్మల్ని గీసి తీసుకురమ్మని చెప్పాడు. నువ్వు ఈ పిఠాపురం సంస్థానం వారి కోట బొమ్మను గీసియ్యగలవా? అని ఎంతో సమయస్ఫూర్తితో సందేహం రాకుండా మొత్తం పటం గీయించుకొని, గోడ ఎత్తు కూడా కనుక్కొని ఈ విషయం ఎవరితో చెప్పొద్దని చెప్తాడు. ఈ విషయాన్ని కనుక్కొని పోయిన 4 రోజులకు ధనాగారంలోని ధనం మొత్తం పోతుంది. అప్పుడు సుబ్రహ్మణ్యం తిరిగి తెలివితేటలతో పోయిన మొత్తాన్ని తీసుకొస్తాడు. కృష్ణగజపతి రాజు శోభనాద్రిని నువ్వు రాజశేఖరుని విషయమంలో చేసిన కుట్రలన్ని మాకు తెలిశాయి. నీకు అనుచరునిగా ఉన్న పద్మనాభానికి తన కుమార్తెను ఇవ్వనందుకు శిక్షిస్తావా? పైగా ఆ చిన్నదాన్ని ఎత్తుకుని పొమ్మని ప్రేరేపిస్తావా? అని అడిగాడు నేను చేయలేదని శోభనాద్రిరాజు బుకాయించగా పాపయ్యను పిలిపించి విషయాన్ని ప్రత్యక్షంగా చెప్పించి అతనికి శిక్ష విధిస్తాడు కృష్ణ గజపతిరాజు. ఇక్కడ రాజు 'ధర్మాన్ని' పాటించాడు. కృష్ణ గజపతిరాజు రాజశేఖరుని సమస్యలన్ని తీర్చి '*మీకు మరియేదియైన గోరిక కలదా*' (రా చ. పుట: 212) అని రాజశేఖరున్ని అడగగా చెరసాలలో ఉన్న సమయంలో సహాయం చేసిన మంచి రాజు పాపయ్యను విడిపించమని అడిగాడు. తనకు అపకారం చేసిన శత్రువుపై కూడా దయ కల్గి ఉండడం రాజశేఖరుని ఉదార స్వభావాన్ని తెలియజేస్తుంది.

సమాజంలో నాటికి నేటికి సాటి మనిషి వేరొక మనిషిని దోచుకోవడం, ధన వ్యామోహంలో పడి హత్యలకు పాల్పడడం, స్త్రీలపై అకృత్యాలకు పాల్పడి సంఘ విద్రోహిగా మారడం నాటి సమాజంలో కూడా జరిగాయన్న వాస్తవం ద్వారా నైతిక విలువలు ఏవిధంగా పతనమయ్యాయనే విషయాన్ని రాజశేఖర చరిత్రలో చూడవచ్చు.



*సదస్సులో పాల్గొన్న కవిత తదితరులు*

# రాజశేఖరునిపై ఆర్థిక ప్రభావం

- వి. హర్షిత
14HTMA25

కందుకూరి వీరేశలింగం గారు రచించిన "రాజశేఖర చరిత్ర" అనే ఈ నవల మొదట వివేక వర్ధిని అనే పత్రికలో 1878 లో ప్రచురింపబడింది. ఇది1880 లో పుస్తక రూపంలోకి వచ్చింది. తొలి తెలుగు నవలగా మనం కందుకూరి వీరేశలింగం గారి "రాజశేఖర చరిత్రము" ను చెప్పుకుంటున్నాం. నరహరి గోపాల క్రిష్ణమశెట్టి గారి "శ్రీ రంగ రాజ చరిత్రము" అను నవలను మొదటి నవలగా పేర్కొన్నప్పటికీ అత్యధికులైన పరిశోధకులు "రాజశేఖర చరిత్ర"నే తొలి నవలగా అంగీకరించారు. ఈ నవలను సంఘసంస్కరణోద్యమానికి ప్రతీకగా చెప్పవచ్చు.

ఈ నవలా నాయకుడు "రాజశేఖరుడు". ఈయనది ధవళగిరి నివాసం. ధవళగిరి లో అందరికన్న సంపన్నుడైన శ్రోత్రియ బ్రాహ్మణుడు. దాన గుణము కలవాడు. రాజశేఖరుడనే ఈ వ్యక్తి జీవితాన్ని చిత్రించే నవల కనుక దీనికి 'రాజశేఖర చరిత్ర' అనే పేరు పెట్టడం జరిగింది. ఈ నవలలో రాజశేఖరుడు తన దాన గుణం చేత కొంత,ముఖస్తుతులకు లొంగి పోయి మరికొంత అపాత్రాదానం చేసి తన ధనాన్నంతటిని కోల్పోయి చివరకు బీదవాడవుతాడు. రాజశేఖరుని వల్ల లాభం పొందిన వారందరూ అతడు ధనాన్ని కోల్పోయిన తర్వాత ఏవిధంగా ప్రవర్తిస్తారో తెలియజేస్తూ, లోకంలో ధనానికి గల ప్రాధాన్యతను వివరిస్తూ, ఆర్థికస్థితిగతులు మనుషులపై ఎలాంటి ప్రభావాలను చూపుతాయో చర్చించడమే ఇక్కడి ఉద్దేశ్యం.

**రాజశేఖరుని పై ఆర్థిక ప్రభావం:**

కందుకూరి వీరేశలింగం గారు రచించిన "రాజశేఖర చరిత్ర"అనే ఈ నవల సంఘసంస్కణోద్యమానికి ప్రతీకగా చెప్పవచ్చు. ఇందులో సామాజిక పరమైన వాస్తవిక చిత్రణలు చాలా కనిపిస్తాయి. వీటిలో భాగంగా ఆర్థిక పరిస్థితులను కూడా చెప్పవచ్చు. రాజశేఖరుని పాత్రను ఆధారం చేసుకొని ఈ నవలలోని ఆర్థిక స్థితులను వివరించడం జరిగింది. తరతరాలుగా ఎన్ని సంవత్సరాలు గడిచినా ధనవంతులదే పై చేయి అనే నిత్య సత్యాన్ని ఋజువు చేసే క్రమంలో ఈ నవలలోని రాజశేఖరుని పాత్ర మనకు కనిపిస్తుంది.

ధనవంతుడు చెడ్డవాడైనా, వ్యసనపరుడైనా,దుర్మార్గుడైనా సమాజం అతన్ని గొప్పవాడిగానే గుర్తిస్తుంది. నిరుపేద ఎంత మంచి వ్యక్తిత్వం గలవాడైనా, ఉన్నత భావజాలం కలిగిన వాడైనా, అతన్ని నీచంగానే చూస్తుంది. ఇది ఇప్పటి విషయమో ఇంకెప్పటి విషయమోకాదు, నాడు, నేడు, రేపు ఇలా చెప్పుకుంటూపోతే ఎప్పటికైనా "ధనమూలమిదంజగత్"అనే సూత్రం ప్రవర్తిల్లుతూనేవుంటుది. ఒక మంచి వ్యక్తిత్వం గల మనిషి దగ్గర ధనం ఉన్నప్పుడు అతన్ని గౌరవించిన సమాజం ఆ ధనం పోగానే అతన్ని ఏవిధంగా గుర్తింస్తుందనే విషయాన్ని ఆధారం చేసుకొని ఇక్కడ "రాజశేఖరుని పై ఆర్థిక ప్రభావం" అనే అంశాన్ని చర్చించ దలుచుకున్నాను. రాజశేఖరుడు ఒక శ్రోత్రీయబ్రాహ్మణుడు, ధనవంతుడు, అడిగిన వారికి లేదనకుండా దానం చేసే దాన శీలి. అటువంటి రాజశేఖరున్ని తమ అవసరాలకు బంధువులు, చుట్టుపక్కల వాళ్ళు ఉపయోగించుకొని, ధనం ఉన్నన్ని నాళ్ళు అతనితో ఉండి, పేదరికంతో బాధపడుతున్నాడు అని తెలియగానే సహాయం చేయకపోగా మంచిగా పొగిడిన వాళ్ళే హేళన చేసారు. ఇక్కడ ధనప్రాధాన్యం ఎలా ఉంటుందో అర్థమవుతుంది.

రాజశేఖరుడు స్త్రీ విద్య నిషేధం ఉన్న రోజుల్లోనే మూఢాచార సంప్రదాయాలకు వ్యతిరేకంగా తన కూతురు రుక్మిణికి విద్య నేర్పించాడు. అదే విధంగా రుక్మిణి భర్త చనిపోయాడనే వార్త వినగానే బ్రాహ్మణ ఆచారం ప్రకారం ఆమెకు శిరోముండనం చేయించలేదు. ఎందుకంటే ఆయన తన కూతురిమీద ప్రేమ వల్ల ఆచారాలను తిరస్కరించాడు. అయినా బంధుజనం రాజశేఖరుడు మిక్కిలి సంపన్నుడనే కారణం చేతనే అలా చేయడం అసలు తప్పే కాదని ఆయన చేసేదే మంచిదని ఒప్పుకున్నారు. అదే జనం అతను పేదవాడైనప్పుడు ఆ విషయాలను తప్పులుగా గుర్తించారు. ధనవంతుడు ఏమి చేసినా తప్పుండదు అనేదాన్ని నిరూపించారు.

రాజశేఖరుని వల్ల ఎవరైతే సహాయాన్ని పొందారో వాళ్ళే చేసిన సహాయాన్ని మరిచిపోయింది కాక తిరిగి దూషణలు చేస్తారు. రాజశేఖరుడు చేసిన ఖర్చును పూర్వం దాతృత్వమని వేయినోళ్ళ పొగిడిన వాళ్ళే ఇప్పుడు దానిని దుర్వినియోగం అని నిందించారు.

*"వీధిలో నడుస్తుంటే తన ధనమునంతటిని దానము చేసి జోగియైన మహానుభావుడు ఈయనే అని వేలు పెట్టి చూపిస్తూ నవ్వేవారు"* (88 వ పేజీ7వ ప్రకరణ0). చివరకు తన చెల్లెలు సుబ్బమ్మ చనిపోయినప్పటికి ఎవ్వరూ దరి చేరలేదు. ధనమున్నంతకాలం అతని చుట్టూ ఉన్న బంధుజనం,,స్నేహితులు తుదకు శత్రువుల్లా మారి ఎప్పుడు అతని పరువు పూర్తిగా దిగజారుద్దామా అని ఎదురు చూసారు. అతని ఇంటికి జనం రావడం మానేసారు. చివరకు వీధిలో కనబడిన కనబడనట్లు మొఖం చాటేసేవారు. అలాంటి వాడే సిద్ధాంతి కూడా, రాజశేఖరుని ద్వారా సాయం పొందింది కాక చివరికి చేసిన మేలును మర్చి రాజశేఖరుడి కొడుకు పెళ్లి కుదరకుండా అతని జాతకంలో దోషం ఉందని పెళ్ళి వారింటికి వెళ్ళి చెప్తాడు. రాజశేఖరుని వద్ద ధనమున్నన్నినాళ్ళు ఎంత కావలిసినా తీసుకోవచ్చని గాలి మాటలతో హామీలిచ్చిన నారాయణమూర్తి లాంటి వారు నిజంగానే అతనికి గడ్డు కాలం సంభవించినపుడు వారి వద్ద డబ్బు లేదని చేతులు దులిపేస్తారు. రాజశేఖరుని మంచితనాన్ని, వ్యక్తిత్వాన్ని,అతని నిజాయితీని ఏ ఒక్కరూ గుర్తించలేదు. వారికి వ్యక్తిత్వాలతోను నీతి, నిజాయితీలతోను పనిలేదు. ధనం ఒక్కటే చాలు అది ఉంటేనే మనిషి మనిషిగా గుర్తించబడతాడు. లేకపోతే ప్రాణంపోయే క్షణంలో కూడ గడ్డిపరక కంటే నీచంగా తోస్తాడు. స్వార్థపూరితమైన, కుచ్చితమైన ఇటువంటి సమాజంలో ఉండలేక, ఆ బాధలు పడలేక తన సుగుణాలను కూడా దుర్గుణాలుగా ప్రకటించే వారి మధ్యన జీవనం చేయలేక చివరకు ఊరు వదిలి కాశీకి బయలుదేరుతాడు రాజశేఖరుడు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోతే చుట్టుపక్కల ఉన్న వాతావరణం అనుకూలంగా ఉండదనేది రాజశేఖరుని పరిస్థితిని చూస్తే అవగతమవుతుంది.

*"రాజశేఖరుడు కాశీకి బయలుదేరుతూ సామన్లను బండిలో ఎక్కించి మిగిలిన వాటిని వారిని సాగనంపడానికి వచ్చిన బీద సాదలకు దానము చేస్తాడు. అప్పటి వరకు లోపలినుండి కదలి రాకపోయినా రాజశేఖరుడు గారు వస్తువులను పంచి పెడుతున్నారన్న మాటను వినగానే యిరుగు పొరుగు బ్రాహ్మణోత్తములు వాయువేగముతో పరిగెత్తుకొనివచ్చిరి'*(91 పేజీ 7వ ప్రకరణం). ఉచితంగా వచ్చే ఏవస్తువునైనా మానవులు విడిచిపెట్టరు అనే విషయం దీనివలన అర్థం అవుతుంది.

రాజశేఖరుని పాత్ర సమాజంలో అందరిని నమ్మి, అపాత్రాదానం చేయవద్దని తెలుపుతూ, ధనమే సర్వస్వం అనుకునే మనుషుల మధ్య ఉన్న పేదవాడి జీవితం ఎలా నశిస్తుందో ఈ పాత్ర వల్ల తెలుసుకోవచ్చు.రాజశేఖరుడు ఎదుర్కొన్న కష్టాల ద్వారా ధన ప్రాధాన్యం సమాజంలో ఎంత ఉందో కళ్ళకు కట్టినట్లుగా చూపించింది. అలాగే స్వార్థ పరులకు సహాయాలు చేసి మోసపోయిన వ్యక్తులకు సందేశాన్నిచ్చింది. ప్రస్తుత పరిస్థితులలో మంచి చేయడం కూడా చెడే అనే నీతిని మరోసారి తెలిపింది. ఇలా ప్రస్తుత సమాజ స్వభావాన్ని రాజశేఖర చరిత్ర లో అద్భుతంగా చిత్రించి "ధనమూలమిదం జగత్" అనే సత్యాన్ని కందుకూరి వీరేశలింగం గారు ఋజువు చేసారు.

**చర్చ:**


*1 ప్రశ్న (రాధిక): రాజశేఖరుడు తన కూతురిపై ప్రేమతో రుక్మిణికి శిరోముండనం చేయించాడని మీరన్నారు కదా, అంటే రాజశేఖరుడు సంప్రదాయాన్ని అతిక్రమించాడు కదా, ఆచారాన్ని అతిక్రమించడం తప్పు కదా కాబట్టి మనం ఆచారాన్ని పాటించాలా? పాటించకూడదా? దానికి మీరు ఏమంటారు?*

సమాధానం: రాజశేఖరుడు తన కూతురి పై ప్రేమతోనే ఆచారాన్ని తిరస్కరించాడు. ఎందుకంటే అతను అనవసర ఆచారాల వలన కలిగే బాధలు తెలిసినవాడు. కొన్ని అభ్యుదయభావాలు కలిగిన వాడు కనుకనే తన కూతురికి అలాంటి స్థితి కలగకూడదనే శిరోముండనం చేయించలేదు. ఇది మీరన్నట్లు సంప్రదాయవాదుల దృష్టిలో ఆచారాన్ని అతిక్రమించినట్లే కానీ, అసలు ఆచారాలు అనేవి మనం ఏర్పరచుకున్నవి కనుక అవి కాలానుగుణంగా మార్పుచెందుతాయి. ఆచారాలు అనేవి

మానవమనుగడకు ఇబ్బంది కలగనంత వరకు పాటించదగినవే. కానీ మారుతున్న సమాజాన్ని బట్టి మనిషి కూడా మారాల్సిన అవసరం వుంది. ఒకప్పుడు బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి ఆచారాలు అందరికి ఆమోదయోగ్యమైనవే కానీ, ఇప్పుడు అవి దురాచారాలు. కాబట్టి సమాజాన్ని బట్టి మనిషి మారాలి. బాల్యవివాహం, శిరోముండనం వంటి దురాచారాలను రాజశేఖరుడు అతిక్రమించడం తప్పులేదని నా అభిప్రాయం.

*2. ప్రశ్న (ధనంజయ్): "ధనమూలమిదమ్ జగత్" అన్నారు కదా, మానవసంబంధాలన్ని ఆర్థిక సంబంధాలే అని మార్క్సిజం చెపుతుంది. మార్క్స్ సిద్ధాంతం రాజశేఖర చరిత్ర నవలకు ఎంత వరకు వర్తిస్తుంది?*

సమాధానం: "ధనమూలమిదమ్ జగత్" అనేది నేటి సమాజంలో ధనానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది. ఇక మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలే అనే మార్క్స్ సిద్ధాంతం ఈ నవలకు కొంత వరకు వర్తించిన పూర్తిగా వర్తించదనే చెప్పాలి. ఎందుకంటే రాజశేఖరుడు బీదవాడైనపుడు అతన్ని ఈసడించుకొని గేలి చేసిన జనం ఉన్నారు. చేసిన సహాయాన్ని మరవని వారూ ఉన్నారు. రాజశేఖరుని కొడుకైన సుబ్రహ్మణ్యం పిఠాపురం వెళ్ళినప్పుడు అక్కడ దారి దోపిడి వాళ్ళదగ్గరనుండి అతన్ని రక్షించిన వ్యక్తి రాజశేఖరుని వద్ద విద్యనభ్యసించి ఎప్పుడో సహాయం పొందినవాడు. ఆ సహాయాన్ని గుర్తుపెట్టుకొని సుబ్రహ్మణ్యానికి సహాయం చేస్తాడు. రాజశేఖరుని కొడుకు ద్వారా అతని కుటుంబ పరిస్థితిని తెలుసుకొని కూడా తనకు చేసిన సహాయానికి ప్రతిఫలంగా సుబ్రహ్మణ్యానికి ఆశ్రయాన్ని కల్పిస్తాడు. కనుక ఈ నవలకు మార్క్స్ సిద్ధాంతం పూర్తిగా వర్తించదు. కేవలం ధనానికి ప్రాధాన్యం ఇచ్చేవారే కాకుండా చేసిన మేలును మరవని వారు కూడా ఇందులో కనిపిస్తారు. సమాజంలో రెండురకాల వ్యక్తులు ఉంటారని మనం గమనించాలి. ప్రపంచం ఎప్పుడైనా మంచి, చెడు, లాభం, నష్టం, కష్టం, సుఖం, అని ఇలా ద్విధావిభజితం అయి ఉంటుంది. ఒక కాలంలో మంచి ఎక్కువగా చెడు తక్కువగా ఉండొచ్చు. మరోకాలంలో చెడే ఎక్కువగా ఉండి మంచి తక్కువగా ఉండవచ్చు. అలాగే ఈ నవలలో ఆర్థిక సంబంధాలకు విలువనిచ్చే వారూ, ఇవ్వని వారూ ఉన్నారు. కానీ మంచి అనేదే లేదని నిర్ధారించడం సరైందికాదు. అలాగే ఒకే సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని అన్నింటిని అదే కోణంలోనుండి చూడటం కూడా సబబు కాదని నా అభిప్రాయం.



*సదస్సులో పాల్గొన్న హర్షిత*

# రాజశేఖరుని చెఱసాల జీవితం

**–కె. నాగార్జున**

14HTMA27

తెలుగుసాహిత్య వికాసంలో మొట్టమొదటి నవల రాజశేఖర చరిత్ర అని పరిశోధకులు భావిస్తున్నారు. ఇది “ఆలివర్ గోల్డ్ స్మిత్ రాసిన, వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్ “ అనే ఆంగ్ల నవలకు స్వేచ్ఛానుసరణ. రాజశేఖర చరిత్ర తొలి సాంఘిక నవలగా ప్రసిద్ధికెక్కినది. కందుకూరి వారి జీవితం స్వయంగా ఈ నవల ద్వారా మనకు తెలుస్తుంది. అందులోని ఘట్టమే రాజశేఖరున్ని చెరసాలలో వేయుట.

**కన్నీరు పెట్టుట:**

రాజశేఖరుడు సీత పెండ్లివిషయం గురించి, శోభనాద్రిరాజు గారితో, సుబ్బారాయుడు సిద్ధాంతిగారితోనూ సంప్రదించి పద్మరాజుకు సీతను ఇచ్చి పెండ్లి చేయాలనుకుంటాడు. ఆ పెండ్లి సంబంధం కుదురుతుంది. దాంతో రాజశేఖరునికి చాలా సంతోషంగా ఉంటుంది. శోభనాద్రిరాజు పెండ్లిపనుల ఖర్చుకోసం నూరు రూపాయలు రాజశేఖరుడికి ఇస్తాడు. ఒక సేవకుడిని పిలిచి నువ్వు ఈవారం రాజశేఖరుడితో ఉండి, వారు ఏ పని చెప్పిన చేయాలి అని అంటాడు. ఆ దినం మొదలుకొని, ప్రతి దినము రాజశేఖరుడు పెద్దాపురానికి వెళుతూ కందులు మొదలగునవి అన్ని కొని తెచ్చి పెడ్తాడు. పంచమి నాడు సీతను పెండ్లి కూతురిగా తయారు చేశారు. ఇంకా రేపు రాత్రి పెండ్లి అనగా, షష్టి నాడు ఒక కూలి వాడు చీకట్లో వచ్చి రాజమహేంద్రవరం నుండి ఉత్తరం తెచ్చాను అని ఒక తాటాకు చుట్టను సీత చేతికి ఇస్తాడు. ఇంతలో మాణిక్యాంబ ఇంట్లో నుండి వచ్చి సీత చేతిలో ఉన్న ఉత్తరాన్ని తీసుకొని రాజశేఖరుడు గారు పెద్దాపురం వెళ్లి రాలేదు. ఆయన వచ్చే సమయం అయింది గనుక వచ్చేంత వరకు వీధిలో ఉండమని చెప్పి లోపలికి పోతుంది. కొంతసేపటికి రాజశేఖరుడు వచ్చినప్పుడు మాణిక్యాంబ రాజమహేంద్రవరం నుండి ఉత్తరం వచ్చింది అని చెప్పి చేతికి ఇస్తుంది. దానిని తీసుకొని దీపం వెలుతురు దగ్గరికి పోయి సగం చదివి, చేతులు వణకడంతో దాన్ని కింద పడేసి కన్నీరు పెట్టుకొంటారు. ఆ ఉత్తరంలో తన పిన తండ్రి కుమారుడైన రామ్మూర్తి గారి మరణవార్త విషయం ఉంటుంది.

**సీత పెండ్లి వాయిదా:**

ఆ మరునాడు ప్రాతఃకాలంలోనే రాజశేఖరుడు శోభనాద్రి రాజు ఇంటికి పోయి, తన పిన తండ్రి కుమారుడైన రామ్మూర్తి గారి మరణం గురించి చెప్పి, ముహూర్త శుభదినములలో జరిగిన సంఘటనవల్ల కొంత దుఃఖపడి పెండ్లికుమారుని వారి బంధువులను వెంటనే రాకుండా వర్తమానం చేయండని చెప్తాడు. శోభనాద్రిరాజు రాజశేఖరుడిని కొంచెం ఓదార్చుతాడు. తక్షణమే పెద్దాపురానికి మనుషులను పంపిస్తాడు. రెండు మూడు రోజులు సీత పెండ్లి వాయిదా పడుతుంది. రాజశేఖరుడు సుబ్బారాయుడు సిద్ధాంతి ఇంటికి పోయి ఆయనకు నమస్కరించి ఆరోగ్యం ఎట్లా ఉందని అడుగుతాడు. సుబ్బారాయుడు – కొంత వరకు నెమ్మదిగానే ఉంది. నా రెండవ భార్య కాపురానికి వచ్చి ఆరు నెలలు అయింది. దానితో పట్టుమని ఒక సంవత్సరం అయిన సుఖాన్ని అనుభవించలేదు అంటాడు. రాజశేఖరుడు– జరిగి పోయిన దానికి విచారించిన ఫలితం లేదు. ఇంకా సంసార సుఖాలను మరచి ముక్తి మార్గం చూసుకొండి అంటాడు. సుబ్బారాయుడు– నేను, మీకు ఒక అపకారమును చేసాను. నన్ను క్షమించండి అని అంటాడు. రాజశేఖరుడు– మీరు నాకేమి అపకారం చేసారు అంటాడు. సుబ్బారాయుడు– చేసిన పాపం చెప్పిన పోవు అని పెద్దలు చెప్తారు. సీతను పెండ్లిచేసుకునేవాడు ధనవంతుడు కాడు. అతడు శోభనాద్రిరాజుకి ముండలను మార్చు వాడు. అతడు ధరించిన వస్త్రాలు, ఉంగరాలు, అతనివి కావు అని చెప్తాడు.రాజశేఖరుడు – శోభనాద్రి రాజు ఇంత దుర్మార్గుడా అని అంటాడు.

**చెరసాలలో వేయటం:**

రాజశేఖరుడు శోభనాద్రి రాజు ఇంటికి పోయి, శోభనాద్రి రాజు వీధి గుమ్మంలో కూర్చొని ఉండగా చూసి మీరేమో గొప్ప వారు అనుకొని మీ మాటను నమ్మి, మోసపోయాను. మీతో ఇంత కాలం స్నేహం చేసినందుకు నా కుమార్తెను నిర్భాగ్యునకు ఇవ్వడానికి ప్రయత్నం చేశారని తిట్టి వెళ్తుంటాడు. శోభనాద్రిరాజు నా వద్ద తీసుకొన్న రూపాయలను ఇచ్చి పొమ్మని రాజశేఖరుడిని నిలబెడుతాడు. మీరు ఇచ్చిన రూపాయలు నా వద్ద ఉన్న రూపాయలు కలిపి పెండ్లికి కావాల్సినవన్ని కొని, ఖర్చు చేశాను. నా దగ్గరున్నప్పుడు మొత్తమిస్తానని చెప్పి వెళ్లి పోతుండగా శోభనాద్రిరాజు తన భటుల చేత రాజశేఖరుడిని పట్టుకొని చెరసాలలో వేయిస్తాడు.

ఈ విధంగా రామ్మూర్తి మరణవార్త విషయం గూర్చి, సీతపెండ్లి వాయిదా గూర్చి, పద్మరాజు ఎలాంటి వాడో అని తెలుసుకొన్నందుకు, రాజశేఖరుడు శోభనాద్రిరాజుకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు, రాజశేఖరుడ్ని శోభనాద్రిరాజు చెరసాలలో నిర్బంధిస్తాడు.



*పత్రసమర్పణ చేస్తున్న నాగార్జున*



*పత్రసమర్పణ చేస్తున్న టి.రవి*

# వాస్తు నిజస్వరూపం

-టి.రవి

14HTMA 41

నేటి కాలంలో కన్‌స్ట్రక్షన్, ఇంజనీరింగ్, ఆర్క్ టెక్చర్, టౌన్ ప్లానింగ్, యంత్రవిజ్ఞానం మొదలైన రంగాలలో సాంకేతిక విజ్ఞానం శరవేగంతో అభివృద్ధి సాధించి ముందుకు పోతుంటే జ్యోతిష్యానికి తోడు, వాస్తు అంటూ కొన్ని గొడవలు ప్రజల మీదకు ప్రయోగించబడుతున్నాయి. ఈశాన్యంలో గుంట, ఆగ్నేయంలో వంట లాంటి పిచ్చి సూక్తులు వల్లిస్తూ కాలగమనంతో నిమిత్తం లేని వెఱ్ఱిపోకడలతో మధ్య తరగతి మానవుణ్ణి సంక్షోభంలోకి దించి అనవసరపు ఖర్చుల పాలు చేస్తున్నారు. వాస్తు అనే దానిని సైంటిఫిక్‌గా ఆలోచిస్తే, అది సైన్సుకు సంబంధించినది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. కానీ, దాన్ని శాస్త్రంగా కాకుండా క్రమేణా దాన్ని నమ్మకంగా మార్చేశారు.

వాస్తు ఆవిర్భావం, దాని అసలు స్వరూపం గురించి కాస్త వెనక్కు వెళితే భారతదేశంలో వాస్తు చాలా పురాతనమైన శాస్త్రమే క్రీస్తుకు పూర్వం మూడువందల సంవత్సరాలనాడే దీని వికాసం ప్రారంభమైంది. ఆదికాలంలో మానవుడు ఏ కొండ గుహల్లోనో తలదాచుకోవడానికి పందిళ్ళు వేసుకోవడం మొదలై తరువాత ప్రకృతికి అనుగుణంగా కొద్ది కొద్దిగా మారుతూ ఇది సైన్సు అని తెలుసుకున్నాడు. మన ఇంటి ఆవరణంలో చూస్తే దర్వాజులకి పసుపు పూయాలి. ఇల్లు అలకాలి. కళ్ళాపు చల్లాలి. ముగ్గు వేయాలి. పండగలు పెళ్ళిళ్ళు జరిగే సమయాలలో మామిడి ఆకుల తోరణాలు కట్టాలి. ఇంటి చుట్టూ తులసి, వేప, పూల మొక్కలను పెంచవచ్చు. ఇవి అన్నీ మానవుని ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ఇంటి నిర్మాణం గురించి చూస్తే తూర్పు సింహద్వారం గల గృహం, తూర్పు ప్రధాన వీధి గల స్థలం మంచిదని, ఉత్తర సింహద్వారం గల గృహం, ఉత్తరపుటంచు వీధి గల స్థలం మధ్యమం అంటారు. దీని నిజ రూపం భారతదేశం యొక్క దక్షిణపుటంచు ఉత్తరార్థ గోళంలో ఎనిమిది డిగ్రీలు ఉంటుంది. ఉత్తరపుటంచు దక్షిణపు ముప్పైఎనిమిది డిగ్రీలు ఉండటం వల్ల నడి వేసవిలో దక్షిణ పశ్చిమ ముఖ ద్వారం గల ఇళ్ళు మధ్యాహ్న కాలానికి ఇంటి ముందు భాగమంతా గృహనీడనే ఆవరించబడి చల్లగా ఉంటుంది. ఈ కారణాల వల్ల తూర్పు ముఖద్వారాలు గల గృహాలు శుభం అని అంటారు.

మధ్యతరగతి వారిని గురించి చెప్పుకుంటే, చిన్న కొంప కట్టుకున్న వారినే పట్టుకుంటుంది వాస్తు. ఏ కొంప చూసినా ఏదో ఒక దోషం కనబడుతుంది వీళ్ళ కళ్ళకు. దోషం, ఇళ్ళల్లో ఉందో... వీళ్ల కళ్ళల్లో ఉందో తెలియదు. పోనీ, వాస్తు చెప్పే వాళ్లంతా ఒకే మాట మీద ఉంటారా అంటే.. ఒకడు చెప్పిన వాస్తు ప్రకారం కొంప కట్టుకుంటే తీరా మరో వ్యక్తి ఎవరో, శకున పక్షిలా వచ్చి ఎవడయ్యా... నీకు వాస్తు చెప్పింది. తప్పు తప్పు చాలా తప్పు ఈ కిటికీ తీసి ఆ చివర పెట్టండి. అయ్యయ్యో! ఇంటి గేటు ఇక్కడ ఉందేమిటంటే -ఛీ ఛీ ఈ బావి వెంటనే పూడ్చేయండి అని వెళ్ళిపోతాడు. దాంతో ఇంటాయనకు అనుమానం పెనుభూతమై వెంటాడుతుంది. పాపం ఆ యజమాని అప్పు చేసి ఎంతో కష్టపడి కట్టుకున్నా, అప్పుల వాడు వచ్చి అంతులేని మాటలు అని పోయాడంటే అంతా వాస్తే! కష్టాలు ముంచుకొస్తున్నాయి అనుకుంటూ వాస్తు బాగుంటే అప్పుల వాడు డబ్బు అడగనే అడగడన్నట్లు వాపోతుంటాడు.

మన పూర్వికులు సాధారణంగా చెబితే ఎవరూ వినరని వాటిని దేవుడికీ, శాస్త్రానికీ జోడించి వాస్తు అని చెప్పారు. రాజశేఖర చరిత్రలోని రాజశేఖరుడి గృహ వర్ణనను చూసి కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు వాస్తు ప్రకారం ఇటు వంటి ఇల్లు ఎక్కడా ఉండదని అన్నాడు. ఇది నిజమే. ఎలా అంటే వాస్తులేని ఇంట్లో రాజశేఖరుడిని కాపురం ఉంచి, వాస్తు అంతా ఉత్తిదే అని నిగూఢంగా కందుకూరి వీరేశలింగము గారు రాజశేఖర చరిత్ర ద్వారా మనకి తెలియజేశారు.

# వాస్తుశాస్త్రం - మూఢవిశ్వాసాలు

-వీ. అనంతరాములు,

14HTMA42.

కందుకూరి విరేశలింగం గారు రచించిన "రాజశేఖరచరిత్ర" నవలలో విభిన్నమైన అంశాలను మనకు వీరేశలింగం గారు పరిచయం చేసారు. అందులో మూఢవిశ్వాసాల గురించి, సాంఘిక కట్టుబాట్ల గురించి, ఆచార వ్యవహారాల గురించి, ఆర్థికపరిస్థితుల గురించి, రాజకీయ, మతపరిస్థితులు, మోసపూరిత ఆలోచనల గురించీ ఇలా ఎన్నో అంశాలు వివరించారు. అందులో నేను "మూఢవిశ్వాసాలు-వాస్తుశాస్రం" అన్న అంశాన్ని తీసుకున్నాను. మనం నివసించే ఇల్లు వాస్తు ప్రకారం ఉండాలా? ఉండకూడదా?

1. **మూఢవిశ్వాసాల**ను ఎందుకు నమ్మకూడదు?

2. **మూఢవిశ్వాసాలు** అంటే ఏమిటి?

3. శాస్త్రీయ విషయాలకు మూఢవిశ్వాసాలకుతేడా ఏమిటి? వీటిని గుర్తుపట్టేదెలా?

ఇలా మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవడం ద్వారా దీన్ని చర్చించుకోవచ్చు.ఈ పై అంశాలు అన్నీ నవలలో 128, 129పేజిలలో వీరేశలింగం గారు వివరించారు.

నవలలో కాశీయాత్రకు బయలుదేరిన తర్వాత మార్గమధ్యంలో రాజశేఖరుడి కుమార్తె అయిన రుక్మిణి చనిపోతుంది. తర్వాత ఆ బాధతో వారు పెద్దాపురం చేరుతారు. ఆ వూరిలో ఉండే పరిస్థితులు, ప్రజల మూఢవిశ్వాసాలు రాజశేఖరునికి బాధ కలిగిస్తాయి. ఊరి పరిస్థితులు అతనికి నచ్చవు. ఆ వూరిలో ఉండకూడదు అనుకొని భీమవరం బయలుదేరుతారు. ఆ గ్రామం చేరుకున్న తర్వాత ఆ ఊరి ప్రజలు వివిధ ప్రశ్నలు వేసి వారిని విసిగిస్తారు. కాని ఉండటానికి కొంచెం స్థలం మాత్రము తమ గృహంలో ఇవ్వరు. చివరకి రాజశేఖరుడు ఆ ఊరి కరణం గారికి ఏదో పూర్వపు చుట్టరికం ద్వారా కరణం గారి ఇంటికివెళ్ళి విషయం విన్నవించుకొని జరిగినదంతా చెప్పి తమకు ఉండటానికి కొంత ఆవాసం కల్పించవల్సిందిగా కోరతాడు. కరణం గారు ఒక వైదిక బ్రాహ్మణుని పిలిచి అతని పాతగృహం ఈ రాజశేఖరుడి గారికి ఇవ్వమని చెప్తాడు. ఆ బ్రాహ్మణుడు ఆ గృహం ఎవరికి ఇవ్వనని, తనభార్య అనుమతిలేకుండా ఆ ఇల్లు అసలు ఇవ్వడం కుదరదని చెబుతాడు. అప్పుడు రాజశేఖరుడు తనదగ్గర ఉన్న ధనంలో నుండి రెండురూపాయాలు తీసి బ్రహ్మణుడి చేతిలోపెడతాడు. అప్పుడు బ్రాహ్మణుడు సంతృప్తి పొంది రాజశేఖరుడి గారికి వారి పాతఇల్లు ఇవ్వడానికి ఒప్పుకుంటాడు.

**బ్రాహ్మణుని పాత ఇల్లు ఉండే విధానం:**

ఆ బ్రాహ్మణుడు తనకు ఇల్లు ఇచ్చిన వెంటనే రాజశేఖరుడు గారు ఆ రోజు సాయంత్రం వేళ తనకుటుంబముతో ఆ పాత ఇంట్లోకి వెళ్ళే ఘట్టాన్ని రాజశేఖరచరిత్ర నవలలో తొమ్మిదవ ప్రకరణంలో వివరించారు.

1. ఆ ఇల్లు పల్లపునేలలో కట్టబడి ఉంది.

2. ఇంట్లోకి వెలుతురు రావడానికి గాని,వాననీరు బయటకు పోవడానికి గాని ఎలాంటి గవాక్షాలు లేవు.

3. ఆ ఇల్లుకు వాస్తుశాస్రం ప్రకారం గదులు గాని,ఆ ఇంటి మూలాలు గాని లేవు. ఆ ఇంటికి గోడలు ఎత్తుగా లేవు అందుకే దూలాలు కూడా క్రిందికి ఉన్నాయి. గోడలు పొట్టిగా ఉండడం వల్ల గుమ్మాలు అంతకన్నా చిన్నగా ఉన్నాయి. అందువల్ల రాజశేఖరుడు వంగి నడవాల్సి వచ్చింది.

4. ఇంటిగోడలు ఎత్తుగా లేకపోయినా అప్పుడు ఉన్న దొంగల భయంవల్ల గాని, మృగాల వల్ల రక్షణ కొరకు దొడ్డిచుట్టూ గోడలు ఆ ఇంటి కంటే ఎత్తుగా ఉన్నాయి.

5.కొన్ని కారణాల ద్వారా బ్రాహ్మణుడు ఇంటిని విడిచిపెట్టడం ద్వారా ఇల్లును సరిగా పట్టించుకోకపోవడం ద్వారా అవి వర్షానికి కూలి ఇప్పుడు మొండిగా మిగిలాయి.

**బ్రాహ్మణుడు ఇల్లు విడవడానికి గల కారణాలు:**

ఆ పురోహితుని కుటుంబము అంతా సమిష్టి కుటుంబముగా ఆ గృహంలో నివాసం ఉండేవారు. అందులో ఒకరు రోగంతో చనిపోయారు. అదేవిధంగా ఆ గృహ యజమాని కూతురు అందులోనే మరణించింది. అందుకే వారు ఆ గృహాన్ని విడువదలుచుకుంటారు. ఇది మంచి ఇల్లుకాదు. అందులో ఉంటే మేము అందరం చనిపోతాం అనే భయంతో వారు ఆరునెలలపాటు విడిచి, తర్వాత వద్దాం అనుకుంటారు. కాని వారు ఆస్తిపరులు కావడం ద్వారా కొత్తగృహం మరొక దానిని కట్టుకొని అందులో నివాసం ఉంటారు. అందువల్ల ఆ ఇల్లు పాతబడిన ఒక భూతాలుండే గృహం అని, దెయ్యాలు నివాసం చేసే ఇల్లుగా, ఒక భయంకరమైన కొంపగా భావించిన మాట ఊరి అంతటా వ్యాపించింది. అందువల్ల ఎవరు దాని దగ్గరకు వెళ్ళరు. దానిని చూడటానికి ఇష్టపడరు. ఆ ఇల్లు ఊరికి చివరగా జన సమూహాలకు దూరంగా ఉంటుంది.

**ఇంటికి వాస్తు అవసరమా?**

మానవుడు నివసించడానికి, క్రూర జంతువుల నుండి, ఎండా, వాన, చలి నుండి, దొంగల నుండి రక్షణ పొందడానికి ఒక అనుకూలమైన గృహం అవసరం. అంటే ఇంట్లోకి గాలి వెలుతురు వచ్చేదిగా ఉండాలి. ఇంట్లో అటూ ఇటూ తిరిగేటప్పుడు తలకు గుమ్మాలు తగలకుండా ఉండాలి. ఇంటి చుట్టూ ప్రహారి గోడ ఉండాలి. అలా ఉండడం ద్వారా ఏ పశువులు, జంతువులు మొదలయినవి ఇంట్లోకి రావు. ఇంటికి ఒక పక్కన ఒక చిన్న వంటపాక ఏర్పాటు చేసుకోవాలి. స్నానాల కోసం ఒక చిన్న పాక ఉండాలి. ఇల్లు నీటి సౌకర్యానికి, జన సమూహానికి దగ్గరగా ఉండాలి.

**పత్ర సమర్పణలోని ముఖ్యాంశాలు:**

కనీస మానవునికి నివాస యోగ్యమైన ఇల్లు ఉండాలి. అలాంటి ఇంటికి ఏ వాస్తుశాస్త్రంగా శుభ, అశుభాలు గానీ అవసరం లేదు. ఒక ఇంట్లో ఎవరైనా చనిపోతే ఆ ఇల్లు విడవకూడదు. అందులో దెయ్యాలు, చనిపోయిన వారి ఆత్మ ఉంటుందని నమ్మకూడదు. ఇలాంటి మాటలు కేవలం జన వ్యవహారంలో కట్టుకథలుగా వాడుకలో ఉంటాయి.

మనం ఇంటిలోకి వెళ్ళినప్పుడు పూజారులతో పూజలు జరిపించకూడదు, ఇంటికి ఎలాంటి శాంతి పూజలు నిర్వహించకూడదు. ఇంటికి భూతవైద్యులతో ఎలాంటి యంత్రాలు, నిమ్మకాయలు కట్టించకూడదు. మన ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మన జీవన అలవాట్లు, మన వేషాధారణ, మన గృహ నిర్మాణం ఉంటుంది. ఉదాహరణకు రాజశేఖరుడు మొదట ఆస్తిపరుడుగా ఉన్నప్పుడు విశాల భవనం, పెద్ద పెద్ద గదులు, అందమైన పూల చెట్లతో ఒకఉద్యానవనంలా కనిపిస్తుంది. కాని ఇప్పుడు బీదవాడు కావడం ద్వారా ఉన్నదాంట్లోనే సరిపెట్టుకుంటున్నాడు.

మనం ఒక ఇంట్లో ఉంటున్నప్పుడు అది మంచిగా ఉంటుంది. ఎందుకంటే మనం రోజు ఆ ఇంటిని శుభ్రంగా ఊడ్చడం, కడుక్కోవడం ద్వారా మురికిని, చెత్తని బయటికి తీసివేయడం ద్వారా బాగా ఉంటుంది.మనం ఇంట్లో లేనప్పుడు అది వర్షానికి, ఎండకీ దెబ్బతిని, చెత్తా చెదారం చేరి మురికిగా అయిపోయి, త్వరలోనే కూలిపోతుంది. పుట్టుక, చావు అనేవి సహజంగా సృష్టి ప్రకారం జరిగిపోతాయి. మనం చనిపోయిన తర్వాత మనం మళ్ళీ దెయ్యాల రూపంగా మారి, ఆ రూపం అదే ఇంట్లో ఉండి, మన వారికి ఏదో ఒకటి చేస్తాయి అని అనుకోవడం అంతా మానవుని భ్రమలకు సంబంధించిన అంశాలు గాని, నిజాలు కావు.

తాము డబ్బు సంపాదించడం కోసం బ్రాహ్మణులు, పూజారులు, దొంగ స్వామీజీలు వాస్తుశాస్త్రం పేరుతో మీ ఇంట్లో భూతం ఉంది. మీ ఇంటిని శాంతింప చేయాలని, కట్టుకథలు చెప్పి సొమ్ము సంపాదిస్తారు. దీన్ని చెప్పడమే రాజశేఖరచరిత్ర నవలలోని సందేశం. వాస్తు ఒకప్పుడు శాస్త్రమైనా, తర్వాత కాలంలో దాన్ని బ్రాహ్మణులు రకరకాలుగా భయం పుట్టించే విద్యగా

మార్చేశారు. వీటిని శాస్త్రీయంగా నిరూపించడానికి నేడెన్నో మార్గాలున్నాయి. వాటిని అనుసరించడం ద్వారా మనం వాస్తుని ఎంతవరకు పాంటించాలో అంతవరకే పాటించాలి తప్ప, దాన్నే మూఢంగా విశ్వసించకూడదు.

**చర్చ:**

*1.మూఢ విశ్వాసాలు వాస్తుశాస్త్రం ప్రకారం ఈ నవలలో ఎలా ప్రవేశించాయి?*

మూఢ విశ్వాసాలు – వాస్తుశాస్త్రంలో అన్న అంశంను అర్థం చేసుకోవడానికి మనం పురోహితుడి ఇల్లును ఆధారంగా తీసుకోవచ్చు. పురోహితుడిది సమిష్టి కుటుంబం. అందరు కలసి ఒకే ఇంట్లో ఉండేవారు. అప్పుడు ఏదో అనారోగ్య కారణాల ద్వారా ఒక వ్యక్తి చనిపోతాడు. పురోహితుడి కుమార్తె కూడా చనిపోతుంది. ఈ విధమైన అవిరుద్ధ కార్యాలకు ఈ ఇల్లు వాస్తు ప్రకారం లేదు అనే ఆలోచన వారింట్లో వారి మనసులో బలంగా నిలిచిపోయింది. అందుకే వారు ఆ ఇల్లు వదలి మరొక ఇల్లు కట్టుకొని అందులో ఉంటారు. ఆ ఇల్లు పాతబడి, ఒక పక్క కూలిపోయి ఒక భయంకరమైన గృహంగా మారుతుంది. ఈ విధంగా మూఢ విశ్వాసాల చర్చ ఈ నవలలో ప్రవేశించింది.

*2.మూఢ విశ్వాసాలకు, వాస్తుశాస్త్రానికి ఏమైనా సంబంధం ఉందా?*

ఏదైనా ఇంట్లో కొత్తగా గృహప్రవేశం జరిగినా, ఆ ఇంట్లో ఉండేవారు చనిపోతే ఆ ఇల్లు వాస్తు ప్రకారం లేదు. అందుకే మరణించారు అనే మూఢ విశ్వాసాలతో ఆ ఇంటిలోకి ఎవరూ వెళ్ళరు. నిజానికి అక్కడ తమవాళ్ళ జ్ఞాపకాలు పదేపదే గుర్తొస్తుంటాయి. అందువల్ల అక్కడ కొన్నాళ్ళు ఉండొద్దంటారు. అంతేతప్ప అక్కడ కొన్నాళ్ళు ఉండకుండా, తర్వాత మరలా వచ్చేటప్పటికి ఆ దోషాలు నశించడం అనేది జరగదు.



*పత్రసమర్పణలో చర్చకు సూచనలిస్తున్న డా॥దార్ల వెంకటేశ్వరరావు*

# రాజశేఖరుని జీవనయానం

**-బి. దినేష్**

11 IHTMT 11

రాజశేఖర చరిత్ర నవల చాలా పేరు ప్రఖ్యాతలు గాంచింది. రాజశేఖరుడు కథానాయకుడు. అతని జీవితమే నవల మనకిచ్చే సందేశంగా కనిపిస్తుంది. రాజశేఖరుడు ఏ విధంగా తన బోగభాగ్యాలను కోల్పోయి పతనం చెంది కాశీయాత్రను మొదలు పెట్టాడు? తన ఆస్తిని అంతాకూడా ఏ విధంగా నష్టపోయాడు? అతను వాస్తవాన్ని తెలుసుకోవడానికి తనకు జరిగిన అనుభవాలను నెమరువేసుకున్నాడు. చాలామంది కొత్త వ్యక్తులతో అతను పరిచయం పెంచుకుని ప్రస్తుత సమాజం ఏ విధంగా ఉందనేది ప్రత్యక్షంగా తెలుసుకుంటాడు.తాను మొదట్లో అపాత్రదానం చేయడం, తన దగ్గరున్న ధనమంతా అయిపోయిన తర్వాత తాను జీవించడమే కష్టమవుతుంది. అపాత్రదానం ఎంత అనర్థదాయకమో తెలుసుకుంటాడు. మూఢవిశ్వాసాలు, ప్రసంశలు మనిషి పతనానికి కారణమనేది రాజశేఖరుని జీవతాన్ని బట్టి తెలుస్తుంది. అదే రాజశేఖరుని జీవనయానం.

పలుమార్లు రాజశేఖరచరిత్రను మనం ఇతరులతో చర్చించిన అందులోని భావోద్వేగాలను అర్థం చేసుకొనే క్రమంలో ఈ రాజశేఖరచరిత్ర యొక్క విశిష్టతను మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇందులోని పాత్రలు ముఖ్యంగా చెప్పుకున్నట్లయితే అతనిని మోసం చేసిన వ్యక్తులను గురించి రాజశేఖరుడు గుర్తుచేసుకుని పలుమార్లు బాధపడటం మనం గమనించవచ్చును. నారాయణమూర్తి మరియు సిద్ధాంతిగారు రాజశేఖరుడ్ని మోసం చేసారు. రాజశేఖరుడు దివాలా తీసిన సమయంలో అతని సామగ్రిని ఇతర స్నేహితుల ఇంటి దగ్గర ఉంచి పయనమవుతాడు.

**రాజశేఖరుడు తిరిగి స్వగ్రామం చేరుట:**

రాజశేఖరుడు పెద్దాపురం కృష్ణ గజపతిమహారాజు గారి సభకు వెళ్ళినపుడు తన సభికులను పిలిచి డబ్బు ఇచ్చి, అతని వెంట ఒక సేనాధిపతిని రాజశేఖరుని వెంట పంపిస్తాడు.అతడు రాజశేఖరుని ఆస్తిని అంతా విడిపించి అతనితో ఉంటాడు. అంతకుముందే రాజశేఖరుడు తన ఇంటికి సూర్యనారాయణ వచ్చినపుడు రాజశేఖరుడు తన కూతురిమారువేష వృత్తాంతాన్ని వివరించి చెప్పిన తరువాత, మాట్లాడుకుని, వాళ్ళిద్దరు వియ్యంకులు అవుతారు.

తర్వాత సిద్ధాంతి గారు, నారాయణమూర్తి, దామోదరయ్య మరణానంతరం రాజశేఖరుని వద్దకు వచ్చి పశ్చాత్తాపడతారు. కానీ అతను మళ్ళీ మోసపోతానని భావించి వాళ్ళను తిరిగి పంపిస్తాడు. ఆ తరువాత తన కుమార్తె, కుమారుని వివాహం జరిపించి అందరి మన్ననలు పొందుతాడు. రుక్మిణి మళ్ళీ తిరిగి వస్తుంది. ఆమెకు ముందే వివాహం జరిగింది. ఇందులో కందుకూరి వీరేశలింగం గారు వివాహ విషయంలో బాలవితంతువుల పట్ల ప్రవర్తనను, ఏ విధమైన జాలి ఉండాలో చాలా అభ్యుదయంగా వర్ణించారు. దీని వలన ఈ నవల సంఘుసంస్కరణ ఉద్యమం నుంచి ప్రేరణ పొందిందనవచ్చు. ఈ విధంగా రాజశేఖర చరిత్ర ఒక గొప్ప నవనూతన సమాజ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.



*పత్రసమర్పణ చేస్తున్న దినేశ్*

# బాల్య వివాహాల చిత్రణ

-యం. సాయిరాం
14HTMA04

కందుకూరి వీరేశలింగంగారి రాజశేఖరచరిత్ర ప్రధానోద్దేశం సంఘంలోని దురాచారాలను రూపుమాపడం. నాటి సంఘంలో తారసపడే చేతబడులు, సువర్ణవిద్య, బాల్య వివాహలు లాంటి అనేక దురాచారాలను వీరేశలింగం గారు సందర్భానుసారంగా రాజశేఖర చరిత్రలో విమర్శించారు. వీటిలో ప్రధానమైన దురాచారం బాల్యవివాహాలకు సంబంధించింది.

**బాల్యవివాహాలు:**

భారతదేశంలోని స్మృతుల ప్రభావం వల్ల బాల్యవివాహలు ప్రారంభమయ్యాయి. వీటిని రూపుమాపడానికి రాజరామ్మో హన్‌రాయ్ లాంటి సంస్కర్తలు గొప్పకృషి సాగించారు. కందుకూరి వీరేశలింగం గారు కూడా తన సంఘసంస్కరణలో భాగంగా బాల్యవివాహలను నిరసించారు. బాల్యవివాహల వల్ల స్త్రీలు పడే ఇబ్బందులు తద్వారా వారికి జరిగే అన్యాయాన్ని దుయ్యబట్టారు. ఈ దిశగానే వారి కాలాన్ని గడిపారు. అవసరం అనుకున్న చోట్ల వ్యాసాలు, నాటకాలు, నవలలు రాసి దురాచారాలు రూపుమాపడానికి కృషిచేసారు. వారి రాజశేఖర చరిత్రలో ఈ ప్రయత్నం బాగా కనబడుతుంది.

**రాజశేఖర చరిత్రలో బాల్య వివాహలు:**

రాజశేఖర చరిత్రలోని మూడు పాత్రల్లో బాల్యవివాహలు వాటి ప్రభావానికి గురై బలైన మహిళలు కనిపిస్తారు. మెదటి పాత్ర సిద్ధాంతి గారి కూతురు. ఆమెకు చిన్ననాడే వివాహమైంది, భర్త మరణించాడు. భర్త అర్థరాత్రులు మోహిని రూపంలో వస్తున్నాడని, కామంతో రాత్రింబవళ్ళు వేధిస్తున్నాడని, అందువల్ల ఆమె చిక్కి సగమైందని సిద్ధాంతి భార్య అభిప్రాయం. చిన్న వయస్సులోనే రేపో మాపో పుటుక్కుమనే ముసలివాడినిచ్చి పెళ్లిచేయడం వల్ల కలిగే ఇబ్బందులను, స్త్రీల వివాహనంతరం భర్త దగ్గరగా లేకపోతే పడే వ్యధను ఈ పాత్ర ద్వారా స్పష్టం చేశాడు రచయిత. రెండవ పాత్ర రుక్మిణిది. రుక్మిణి రాజశేఖరుని పెద్ద కూతురు, ఈ పాత్ర కందుకూరి వారి కూతురిని దృష్టిలో ఉంచుకుని సృష్టించాడని విమర్శకుల అభిప్రాయం. రుక్మిణి లోకోత్తర సౌందర్యవతి, ప్రపంచంలోని సౌందర్యాన్నంతటిని ఒక చోట పోత పోస్తే ఆ రూపం ఆమె అవుతుంది. ఆమె తన భర్త గురించి నిరంతరం ఆలోచిస్తుంది. ఇంతలో ఒక చిన్నవాడు రుక్మిణి భర్త చనిపోయాడని వార్త చెప్పగా విని రుక్మిణి మిక్కిలి దిగ్భ్రాంతి చెందింది. భర్త మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆమె మనసు కకావికలమైంది. ఆనాటి నుండి శారీరక మానసిక రుగ్మతలకు గురౌతుంది. పిచ్చి ప్రేలాపన, రాత్రింబవళ్ళు తనలో తాను మాట్లాడుకోవడం జాడ్యంగా ప్రవర్తించడం లాంటి రుగ్మతలకు గురౌతుంది.

రుక్మిణి మరల పూర్వస్థితికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది ఈ సమయంలో సమాజం ఆమె నుండి బొట్టును, గాజులను, మెట్టెలు లాంటి వస్తువులను దూరం చేయడానికి ప్రయత్నంచారు. కాని రాజశేఖరుడు అందుకు నిరాకరించారు. అందువల్ల అది జరగలేదు. వెనకా ముందు ఏవో మాటలు మాట్లాడుకున్నా, ఆ విషయమై రాజశేఖరుడు గారి అభ్యుదయవాదాన్ని, ఆయన్ని కొనియాడారు. డబ్బు పోయిన తరువాత అదే ప్రజలు, బ్రాహ్మణులు అదే విషయమై ఆయన్ని సమాజం నుండి వెలివేశారు. రుక్మిణికి గుండు కొట్టించక పోవడాన్ని, తెల్లబట్ట కట్టించక పోవడాన్ని నిలదీసి, రాజశేఖరుడ్ని ఆచారం భ్రష్టమైనవాడిగా పేర్కొన్నారు. ఈ పాత్రద్వారా సమాజంలో బాల్యవివాహలు చేసుకొని వితంతులుగా మారిన వారి స్థితిని వివరించాడు రచయిత. నాటి సమాజంలో బాల్య వివాహలు ఎంతగా వ్యాప్తి లో ఉన్నాయో చూపించారు. మూడవపాత్ర రాజశేఖరుడి రెండవ కుమార్తె సీతది. సీతకి కూడా రాజశేఖరుడు బాల్యవివాహం చేయడానికి యత్నించాడు. ఈ ప్రయత్నాన్ని రామరాజు లేఖ ద్వారా అడ్డుకున్నాడు. ఇందుకు రుక్మిణి కూడా సహాయ సహకారాలనందించింది. సీతకు మాత్రం బాల్యవివాహం జరగలేదు. ఇది వీరేశలింగం గారు సాధించిన మార్పు ఈ విధంగా బాల్య వివాహల వర్ణన రాజశేఖరచరిత్రలో కొనసాగింది.

# రాజశేఖర చరిత్రలో 'స్త్రీ విద్య'

-బి.సుమ

14HTMA02

నేను ఎన్నుకున్న అంశం కందుకూరి వీరేశలింగం గారు రచించిన రాజశేఖరచరిత్రలో స్త్రీ విద్య. ఈ నవలను వీరేశలింగం గారు 1878 లో వివేకవర్ధిని పత్రికలో ప్రచురించారు. స్త్రీవిద్య పట్ల కందుకూరి వీరేశలింగం గారికి చాలా అభిమానం, అవగాహన ఉంది. అలాగే స్త్రీ విద్య పట్ల వీరేశలింగం గారికి ఉన్న అభిమానం రాజశేఖరుని పాత్ర ద్వారా మనకు వెల్లడిస్తాడు.

ఆదిమ సమాజంలో స్త్రీని వంటింటికే పరిమితం చేసి వంటింటి కుందేలుగా చేశారు. ఆదిమ సమాజం తొలినాళ్ళల్లో చాలా మంది స్త్రీకి, స్త్రీ విద్య అవసరం లేదని, స్త్రీ చదువుకున్నట్లు అయితే పురుషునితో పాటూ సమాన హక్కులు లభిస్తాయని, కొంత ఆధిక్యతను స్త్రీ ప్రదర్శిస్తుందని భావించారు. ఆ సమయంలో వీరేశలింగం, రాజారామ్మోహన్ రాయ్, గురజాడ అప్పారావు, జ్యోతిరావుబాపూలే లాంటి మహనీయులు కృషిచేశారు. వీరందరి కృషి ఫలితంగా ఈనాడు సమాజంలో స్త్రీలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

భారతదేశాన్ని ఆర్యులదగ్గర నుంచి ఆంగ్లేయుల వరకు పరిపాలించారు. ఆంగ్లేయులు భారతదేశాన్నిఎంత లూటీ చేసి దోచుకున్నప్పటకీ భారతదేశంలో ఆంగ్లేయులు కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టారు. లార్డ్ మెకాలె లాంటి వారు భారతదేశంలో ఆంగ్లవిద్యను ప్రవేశపెట్టారు. ఆంగ్లేయుల ప్రభావం, భారతదేశంలోని పరిస్థితుల ప్రభావం వలన ప్రేరిపితులైన వారిలో వీరేశలింగం గారు ముఖ్యులు. స్త్రీ ని, స్త్రీ విద్యను ప్రోత్సాహించి, స్త్రీ విద్యావ్యాప్తికి ఎంతో కృషిచేసి స్త్రీ విద్యను, స్త్రీ అభ్యుదయాన్ని కాంక్షించారు వీరేశలింగం గారు.

ఒక ఇంట్లో ఒక స్త్రీ చదువుకున్నట్లైతే ఆ కుటుంబమే కాకుండా ఆ దేశం కూడా ఎంతో ప్రగతిని సాధిస్తుంది. అదేవిధంగా స్త్రీ కి విద్య/చదువు లేకపోతే ఆ సమాజంఎంత వెనకబడుతుందో మనకు రాజశేఖరచరిత్ర నవల ద్వారా వీరేశలింగంగారు వివరించారు. ఈ నవలలో మనకు ప్రధానంగా రుక్మిణి చదువుకున్న విద్యవంతురాలుగా, తెలివైన స్త్రీగా కనిపిస్తుంది. రుక్మిణితో పాటు మరొక స్త్రీ కూడా విద్యావంతురాలుగా కనిపిస్తుంది. ఆమె పేరు జానకమ్మ. ఈ నవలలో స్త్రీలు ప్రధానంగా చెరువు దగ్గరకు నీళ్ళకు వెళ్తారు. అక్కడ ఒకరిని గురించి మరొకరు అనేక విషయాలను మాట్లాడుకుంటారు. ఒకరోజు కాంతమ్మ, పేరమ్మ అనే ఇద్దరు స్త్రీలు నగలను గురించి, వారి భర్తలను గురించి మాట్లాడుకుంటారు. ఆ సమయంలో వారిద్దరి మధ్య జానకమ్మ కల్పించుకొని,పేరమ్మ తన భర్తను గురించి, నగలపై వ్యామోహం గురించి చెప్పటం సరికాదని జానకమ్మ చెప్తుంది. అప్పుడు పేరమ్మ, జానకమ్మను ఉద్దేశించి నీవు చదువుకున్నదానవు గనుక, కావలసిన శ్రీరంగ నీతులు చెప్పగలవు. నీకు వలె మాకెవ్వరికి ఇటువంటి వేదాంతం తెలియదు (పుట:26) అని ఒక విద్య లేని స్త్రీ, మరొక చదువుకున్న విద్యావతియైన స్త్రీతో అన్నది. దీనిని బట్టి చదువుకున్న స్త్రీ, చదువులేని స్త్రీతో మాట్లాడేటప్పుడు ఆనాటి కాలంలో ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవల్సి వచ్చేది అని తెలుస్తుంది. జానకమ్మ చదువుకున్న స్త్రీ కనుక వివేచనతో ఆలోచించి మాట్లాడి,వారి సంభాషణ సబబు కాదని చెప్తుంది. విద్యావంతురాలు కాని పేరమ్మకి, విద్యావంతురాలైన జానకమ్మ మాటలను విని ఆలోచించి అర్ధము చేసుకొనే నైపుణ్యం లేదని అర్ధం అవుతుంది.

రాజశేఖరుడు, మాణిక్యాంబ దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో పెద్ద కుమార్తె రుక్మిణి, చిన్న కుమార్తె సీత, కుమారుడు సుబ్రహ్మణ్యం. రుక్మిణి ప్రొద్దున్నే నిద్ర లేవగానే చిలుకను పంజరము నుండి తీసి చేతి మీద నెక్కించుకొని చేతి వెన్నముద్ద మొదలుగా గల పద్యాలను సహితం నిత్యం నేర్పుతుంది '(పుట:35). ఆ కాలములో స్త్రీలు చదువుకొనే ఆచారము లేకపోయినా, రాజశేఖరుడు తన పెద్ద కుమార్తె అయిన రుక్మిణి మీద గల ప్రేమ చేత తానే రుక్మిణికి ఇతరుల సహాయం లేకుండా పుస్తకాలను చదివి అర్ధం చేసుకోగల శక్తి వచ్చేవరకు చదువు నేర్పించాడు. రుక్మిణి స్వభావం చేతనే తెలివైనది కనుక విద్య కూడా

దానికి సాయమయి చిన్నతనంలోనే యుక్తాయుక్తా వివేకం కలిగినది. రుక్మిణికి తండ్రి(రాజశేఖరుడు) చదువు చెప్పడం చూసిన ఇరుగు పొరుగు వారు అసూయతో గుసగుసలాడేవారు. రాజశేఖరుడు పలుకుబడి కల్గినవాడు, ధనికుడు కావడం వలన ఎవరూ కూడా అతనితో ఈ విషయాన్ని ప్రస్తావించలేకపోయారు.

ఒకనాడు రాజశేఖరుడు తన ఇంటికి వచ్చే పెద్దలందరితో కలసి సభలో కూర్చున్నప్పుడు రాజశేఖరుని ఆప్తబంధువు అయిన ఓ వ్యక్తి *''నాయనా! మన ఇంట ఆడపిల్లలు చదివించు సంప్రదాయము లేదే, అయిన మన రుక్మిణీ నేల చదివించెదవు''* (పుట:36) అని అడిగాడు. అప్పుడు రాజశేఖరుడు చదువు/విద్య వల్ల లాభాలు తెలిసినవాడు కావడం చేత, స్త్రీ విద్య అనేది ఏ శాస్త్రాలలోను, పురాణాలలోను నిషేధింపబడినట్లు లేదు. పూర్వకాలంలో పతివ్రతలందరు కూడా విద్యావంతులుగా ఉండడం ఎరిగినవాడు రాజశేఖరుడు కావడం వల్ల ఆ వ్యక్తి మాటలను పట్టించుకోక స్త్రీ విద్యాభ్యాసానికి కొన్ని అనుకూలంగా ఉన్న వాక్యాలను వారందరికి చదివి వినిపించి వారి అభిప్రాయం ఏమిటని సభలో వున్న వారిని అడిగాడు. దానికి వారందరి మనస్సులో స్త్రీ విద్య పట్ల వ్యతిరేక భావం ఉన్నప్పటికి కూడా, స్త్రీ విద్య వలన చాలా లాభాలున్నాయని పొగిడి, రాజశేఖరుడిని కూడా కీర్తించారు.

ఈ నవలలో ప్రధాన స్త్రీ పాత్రగా, రుక్మిణి చదువుకున్న విద్యావతిగా, సౌందర్యవతిగా, మరియు తెలివైనదిగా కనిపిస్తుంది. రుక్మిణి కాకుండా మరొక చదువుకున్న విద్యావతి జానకమ్మ. రుక్మిణి విద్యావతి కాబట్టి రాజశేఖరుని కుటుంబం కాశీయాత్రకు వెళ్ళేటప్పుడు దారి మధ్యలో రాజశేఖరుని కుటుంబానికి, దొంగలకు మధ్య జరిగిన దాడిలో రుక్మిణి గాయపడి, స్పృహతప్పి పడిపోతుంది. దాంతో రుక్మిణి చనిపోయిందని రాజశేఖరుడు, అతని భార్య మాణిక్యాంబ భావించి, అనుకోని పరిస్థితుల వలన రుక్మిణిని అడవిలో వదిలివేసి వెళ్ళిపోతారు. ఆ తరువాత రుక్మిణికి స్పృహ వచ్చిన తర్వాత తన తల్లిదండ్రులు చనిపోయి ఉంటారని, వారి శవాలను జంతువులు ఈడ్చుకొని పోయి ఉంటాయని తన ప్రక్కన ఉన్న రక్తాన్ని బట్టి ఊహించుకున్నది. ఆ సమయంలో తనకు చనిపోవాలనే ఆలోచన వచ్చినప్పటికీ, దానిని అధిగమించి అక్కడ నుండి లేచి వెళ్తుంది. స్త్రీలు ఒంటరిగా తిరగడం మంచిది కాదని భావించి పురుషవేషం వేసుకొని రెండు, మూడు గ్రామాలు తిరిగి చివరికి జగ్గంపేట గ్రామంలో గ్రామ కరణం దగ్గర ఉంటుంది. రుక్మిణికి విద్య ఉండటం వల్ల లోకజ్ఞానం తెలియడం వల్ల ఆ విధంగా ఆలోచించి ఎంతో చాకచక్యంగా నిర్ణయాలు తీసుకోగల్గింది.

**లోపాలు:** రుక్మిణి చదువు నేర్చుకున్నప్పటికి ధవళేశ్వరంలో ఉన్నంతకాలం అమాయకురాలిగా కనిపిస్తుంది. ఎవరు ఏ విషయం చెప్పినా నమ్మే విధంగా ఉంటుంది. చదువుకున్నప్పటికి మూఢవిశ్వాసాలను నమ్మేది. ఒక యెరుకతతో ఎరుక అడిగి చెప్పించుకుంది.

రాజశేఖరుడు చదువు వల్ల, అందులో స్త్రీ విద్య వల్ల లాభాలు తెలిసినప్పటికీ పెద్ద కూతురు రుక్మిణికి మాత్రమే చదువు నేర్పించాడు. కాని సీతకు చదువు నేర్పించలేదు. రాజశేఖరుడు మిగతా ఏ స్త్రీలను కూడా స్త్రీ విద్యకు ప్రోత్సాహించలేదు.

**ముగింపు:**

స్త్రీకి విద్య అనేది చాలా అవసరం. స్త్రీ విద్యకి కందుకూరి వీరేశలింగం గారు ఎంతో కృషి చేశారు. అలాగే స్త్రీ చదువుకున్నట్లయితే రుక్మిణి లాగా ఆపద కాల సమయంలో తగిన చాకచక్యమైన నిర్ణయాలు తీసుకోగలుగుతుంది. విద్యాధికురాలు కాకపోతే, సీత లాగా దుండగుల బారిన పడి ఇతరుల సహాయవం కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. పురాణాలను పరిశీలించినట్లయితే హరిశ్చంద్రుని నాటకంలో హరిశ్చంద్రుని భార్య చంద్రమతి విద్యాధికురాలు కాబట్టే భర్తకు అన్ని విధాల సహాయపడగలిగింది.

**చర్చ:**

*1.ప్ర. ఈ హరిశ్చంద్ర నాటకములో హరిశ్చంద్రుని భార్య చదువుకున్నదని అన్నావు కదా? నువ్వు చుశావా, నీకు ఎలా తెలుసు?*

నేను హరిశ్చంద్రుని నాటకం చూడలేదు. రాజశేఖర చరిత్ర నవలలో వీరేశలింగం గారు పాదసూచికలో హరిశ్చంద్రుని భార్య చంద్రమతి చదువుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నవలలో రాజశేఖరుడు ఒక సందర్భంలో పురాణాలలో స్త్రీలు

చదువుకున్నట్లు పేర్కొనడం జరిగింది. కాబట్టి ఈ అంశాలను బట్టి నేను ఈ విషయాన్ని ప్రస్తావించాను. కాని నిజానికి హరిశ్చంద్రుని భార్య చంద్రమతి చదువుకోలేదు అని ఈ చర్చ తర్వాత నాకు తెలిసింది.

*2. ప్ర. ఈ నవలలో సీత చదువుకోలేదని ఎలా చెప్పగలవు?*

ఈ నవలలో రుక్మిణి చదువుకున్నట్లుగా రాజశేఖరుడే స్వయంగా రుక్మిణికి చదువు నేర్పినట్లుగా ప్రస్తావించడము జరిగింది. కాని సీత చదువు నేర్చుకున్నట్లుగా, సీతకు చదువు నేర్పినట్లుగా ఎక్కడ ప్రస్తావించలేదు.



*సదస్సులో కూర్చున్న సుమ తదితరులు*



*సదస్సులో కూర్చున్న సాయిరామ్ తదితరులు*

# సంస్కరణాభిలాషిగా రాజశేఖరుడు

-అల్లూరు మస్తాన్
14HTMA20

కందుకూరి వీరేశలింగంగారు రచించిన రాజశేఖరచరిత్ర నవలలో ప్రధానపాత్ర రాజశేఖరుడు. ఈ నవలలో రాజశేఖరుడు ఒక గొప్ప సంస్కరణాభిలాషిగా దర్శనమిస్తాడు. ఈ నవలలో ఇతివృత్తాలకి నిర్ధిష్టమైన సాంఘిక సిద్ధాంతం ఏది? ఒకవేళ సిద్ధాంతం పునాది కాకపోయినా నాడు సాంఘిక దురాచారాలుగా పరిగణింపబడుతున్న అంశాల్ని కందుకూరి వీరేశలింగంగారు ఈ నవల ద్వారా రూపుమాపే ప్రయత్నం చేశారు. ఆనాడు కందుకూరి వీరేశలింగంగారు తన నవలల్లోని అనేక పాత్రల ద్వారా సాంఘిక దురాచారాల్ని పాటింపజేసి తద్వారా వచ్చే దుష్ఫలితాలను వెల్లడించారు.

**సంస్కరణ అంటే ఏమిటి?**

సంస్కరణ అంటే ఏమిటి? అసలు సంస్కరణాభిలాషి అంటే ఎవరు? ఇంతకి ఎవరిని సంస్కరించాలి? అనే ప్రశ్నలు వేసుకున్నట్లైతే...... ఈ నవలలో రాజశేఖరుడు అనేక సంస్కరణలు సమాజంకోసం చేపట్టి ఒక సంస్కరణాభిలాషిగా కనిపిస్తాడు. అసలు ఈ నవలలో సంస్కరణకు సంబంధించిన కార్యకలాపాలు ఏవేవి చేపట్టాడో అవి ఎటువంటి పరిణామాలకు దారి తీశాయో ఈ పత్ర సమర్పణలో పేర్కొనదలిచాను. సంస్కరణ అనేది సమాజంతో వ్యక్తులతో ముడిపడి ఉంటుంది. అటువంటి సమాజంలో తరతరాలుగా పాతుకుపోయిన మూఢవిశ్వాసాలు,మూఢాచారాలతో సతమతమౌతున్న ప్రజల ఆలోచన విధానాలలో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకురావడాన్నే సంస్కరణగా చెప్పవచ్చు.

**రచయిత పరిచయం:**

కందుకూరి వీరేశలింగం గారు తెలుగులో అనేక వచన సాహిత్య ప్రక్రియలకు ఒరవడి కల్పించారు. ఆంధ్రదేశంలో జన్మించిన గొప్ప సంఘసంస్కరణోద్యమ నాయకుడు కందుకూరి వీరేశలింగం. ఆయన తన సంఘసంస్కరణోద్యమం వల్ల ఎందరో యువకులను ప్రభావితుల్ని చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. బాల్యవివాహాల నిర్మూలన, వితంతు పునర్వివాహాలు, స్త్రీవిద్య, భోగంమేళాలు, వర్ణాంతర భోజనాలు మొదలయిన అన్ని విషయాలలోను ఆయన ముందంజ వేసి తెలుగు దేశానికి ఒక వినూత్నమైన మార్గం చూపించారు. సమకాలీన విమర్శలకి, కోపతాపాలకి గురైనా, సంఘబహిష్కారం వంటి వెలివేతలకు గురైనా తన ఉద్యమాన్ని విడిచి పెట్టలేదు.

**రచయిత ధృక్పథం:**

సంస్కరణా ధృక్పథం కలిగిన గొప్ప రచయిత. తనకు తానుగా ఆలోచించి సామాజిక అవసరాలకనుగుణమైన సాహితీ సృష్టి చేస్తాడు. సామాజిక పరిణామాన్ని అనుసరించి సాహితీ గమనం మారుతుంది. ఒక్కోసారి రాబోయే సామాజిక పరిణామాల్ని సాహిత్యం ముందుగానే పసిగడుతుంది. అయితే ఒక నవలాకారుడు, ఒక మేధావి గ్రహించినంత వేగంగా మిగిలిన సమాజం మారిన సమాజ గమనాన్ని గ్రహించలేదు. సామాజిక గమనాన్ని అర్థం చేసుకోవడానికి నవలలోని నవలాకారుని ధృక్పథం దోహదం చేస్తుంది.

**ఈ పత్రంలోని ముఖ్యాంశాలు:**

నవలా రచయిత తన విశ్వాసాలకు ఆదర్శాలకు ప్రతినిధులుగా నవలల్లోని పాత్రలను సృష్టిస్తాడు. వీరేశలింగం గారు సృష్టించిన రాజశేఖరుడు పాత్ర, ఆయన ఊహల్లో నాయకుడు. ఒక్కొక్కసారి రచయిత బొత్తిగా వాస్తవికత లేని ఊహాజనితమైన పాత్రలు సృష్టిస్తాడు. ప్రారంభ దశలో వచ్చిన నవలలన్నీ దాదాపుగా మధ్యతరగతి వర్గాన్ని దృష్టిలో పెట్టుకుని రాసినవే అందుకని ఆ నవలల్లోని ఇతివృత్తాలు సాధారణంగా కుటుంబ వ్యవస్థకి సంబంధించినవి గానే ఉన్నాయి.

1. ఈ నవలలో రాజశేఖరుడు నాడు కూలిపోతున్న జమీందారి వ్యవస్థలోని ఆచారాలను వదులుకోలేక సొంతకుటుంబాన్ని ఏవిధంగా బజారుపాలు చేసిందీ ఈ రాజశేఖర చరిత్రలో స్పష్టంగా కనిపిస్తుంది.

2. రాజశేఖర చరిత్రలో ప్రధానంగా కనిపించే స్త్రీ పాత్రలు రాజశేఖరుని కూతురు రుక్మిణి, అతని భార్య మాణిక్యాంబ. మాణిక్యాంబ విద్యనేర్చింది కాకపోయినా ఇంటిపనులు చేయడంలో వంట వండడంలో నిరుపమానమైన ప్రజ్ఞ కలది అంటూ వీరేశలింగం గారు మాణిక్యాంబను పరిచయం చేస్తారు. ఈ నవలలో మాణిక్యాంబ, భర్త రాజశేఖరుడి అడుగులకు మడుగులొత్తే ఉత్తమసాధ్వి. మాణిక్యాంబ పాత్రలో నూతనత్వం ఏమీ కనిపించదు. ఆమెకంటూ కొన్ని ఆలోచనలు, భావాలు ఉన్నట్లుగా కనిపించవు. ఇది ఆనాటి సాంఘిక అసమానతకు ఒక నిదర్శనంగా చెప్పవచ్చు.

3. ఈ నవలలోని రుక్మిణి పాత్రలో వీరేశలింగం గారు కొంతమార్పును చూపిస్తారు. ఆమె చదువుకున్నది, తెలివైనది. సంప్రదాయం పట్ల అభిమానం కలది. విద్య వల్ల స్త్రీ వివేకవంతురాలు అవుతుందని రుక్మిణి పాత్ర ద్వారా నిరూపించాలనుకుంటారు కందుకూరి వీరేశలింగం గారు. కానీ అప్రయత్నంగానే ఆ పాత్ర ద్వారా కొన్ని మూఢవిశ్వాసాలను పాటింప చేస్తారు.

4. ఒకానొక సన్నివేశంలో రుక్మిణి భర్త కాశీయాత్రకు వెళ్తాడు. అతని జాడ తెలియక అల్లాడుతున్న రుక్మిణి ఒక ఎరుకత మాటలు నమ్మి, ఆమెను పిలిచి సోది చెప్పించుకుంటుంది. తన మనసులోని మాట తనకనుగుణమైన మాట ఆ ఎరుకత చెప్పినందుకు సంతోషించి ఆమె చెప్పిన రోజున తన భర్త ఇంటికి వస్తాడని ఎదురుచూస్తూ ఉంటుంది. భర్త మరణించాడన్న వార్త వినగానే మామూలు స్త్రీలాగే బెంగ పెట్టుకుని మంచాన పడుతుంది. నాటి స్త్రీలలోని చైతన్యరహితమైన మనస్తత్వాన్ని వీరేశలింగం గారు రుక్మిణి పాత్ర ద్వారా వివరించారు.

5. సోమిదేవమ్మ అనే స్త్రీ తన కూతురి వైధవ్యం తలచుకుని బాధ పడినప్పుడు రుక్మిణి ఆమెతో "ఆమె భర్త అందరికి జాతకాలు చెప్తాడు కదా! మరి కూతురికి అర్థాయుష్య వాడిని ఇచ్చి ఎందుకు పెళ్ళి చేసారని ప్రశ్నిస్తుంది. ఇది ఆమెలోని ఆలోచనా శక్తికి చిహ్నం.

6. అరణ్యంలో క్రూరమృగాల వాతపడి మరణించిందనుకున్న రుక్మిణి ఎలాగో తప్పించుకుని పురుషవేషం వేసుకుని మనుగడ సాగిస్తుంది. తన చెల్లెల్ని దొంగలెత్తుకు పోతుండగా రామరాజు రక్షిస్తే వారితో కలిసి ఇంటికి వస్తుంది. రుక్మిణిలోని విద్యా ప్రభావమే ఆమె పురుష వేషం వేసుకుని గోప్యంగా మనుగడ సాగించడానికి దోహదం చేసిందని వీరేశలింగం గారు వ్యాఖ్యానించారు.

**రచనకున్న పరిమితులు:**

1. విద్యాప్రభావంతో రుక్మిణికి పురుష వేషం ధరించాలన్న ఆలోచన వచ్చిందని రాశారు. కానీ అందులోని సాధ్యాసాధ్యాలను గురించి రచయిత ఆలోచించలేదనిపిస్తుంది.

2. ఈ నవలలో స్త్రీ పాత్రల ద్వారా స్త్రీ విద్యా ప్రాధాన్యతను సూచించారు. అయితే ఇందులోని స్త్రీ పాత్రలేవీ కూడా సంప్రదాయ వాసనల్ని వదిలించుకున్నట్లుగా కనపడవు.

3. ఆంగ్ల విద్యా సంస్కృతుల ప్రభావం ముమ్మరంగా ఉన్న రోజుల్లో రచించిన నవలే అయినా, ఆ భావాలకు అనుగుణమైన స్త్రీ స్వభావ చిత్రణే ఇందులో కనిపించదు.

4. స్త్రీ విద్య, వితంతు పునర్వివాహాల వంటి అంశాల గురించి ప్రస్తావించిన సంస్కర్తలందరు కూడా, పాశ్చాత్య విద్యా సంస్కృతులతో ప్రభావితం అయినవారే అన్నది ఇక్కడ గమనించాల్సిన విషయం.

సంస్కరణోద్యమ సాహిత్యం నాడు స్త్రీ విద్యా విషయంలో కలిగిన పరిణామాల్నివిస్తృతంగా తెలియచేస్తుంది. వివాహ వ్యవస్థలో కలిగిన మార్పుల్ని సంస్కరణోద్యమం స్త్రీలలో జాగృతికి ఎంతవరకు కారణమైందనే విషయాన్ని నిర్దుష్టంగా చెప్పలేకపోయినా ఆ ఉద్యమ కాలంలో వెలువడిన సంస్కరణ మాత్రం వివిధ వ్యవస్థల్లో స్త్రీ పరంగా సంభవించిన పరిణామాల్ని సూచించేదిగా

ఉందని చెప్పక తప్పదు.

1.పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో మనదేశంలో సంస్కరణోద్యమాలు లేవదీసిన సంస్కర్తలు దేశీయ ఆచారాలను, సంప్రదాయాలను తమకు అనుగుణమైన రీతిలో మార్పుచేయ ప్రయత్నించారే గానీ, మొత్తం వ్యవస్థనే పునరుద్ధరించడానికి ప్రయత్నం చేయలేదు.

2.స్త్రీ విద్యను ఇంచుమించుగా నాటి సంస్కర్తలందరూ సమర్థించారు. అయితే ఆ విద్యా స్వరూపం మాత్రం ఏ రచనల్లో కూడా స్పష్టంగా వివరించలేదు.

3.స్త్రీ విద్య ప్రాథమిక స్థాయిని మించి ఎదిగిన పరిస్థితి కనిపించదు. స్త్రీ విద్య, స్త్రీ పురుష సహవిద్య, సమాన విద్య అనే అంశాలను గురించి పెద్దగా ఆలోచించినట్లు కనిపించదు.

**చర్చ:**

*ప్రశ్న1:- రాజశేఖర చరిత్ర నవలలో సంఘసంస్కరణ అనే అంశాన్ని ప్రస్తావనలోకి తెచ్చారు అన్నారు కదా! అది నవలలో ఎక్కడుంది?(సుమ గారి ప్రశ్న)*

జవాబు:- రాజశేఖర చరిత్ర నవలలో రాజశేఖరుడు తన కుమార్తె అయిన రుక్మిణిని చదివిస్తాడు. ఇది ఒక రకంగా స్త్రీవిద్యకు అందించిన ప్రోత్సాహంగా భావించవచ్చు. స్త్రీ విద్య అనేది సంఘసంస్కరణలోని అంశమే కనుక ఈ నవలలో సంఘసంస్కరణ అనే అంశం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది.




*పత్రసమర్పణ చేస్తున్న మస్తాన్, వేదికపై గీత, అరుణ, వాసుదేవ్, నాగార్జున*

# రాజశేఖరచరిత్ర - భాషా వైశిష్ట్యం

-ఆకుల రమేశ్ గౌడ్
11IHML11

తెలుగు నవలా సాహిత్యానికే ఒరవడిదిద్దిన నవల "రాజశేఖర చరిత్ర" దీనికే వివేక చంద్రిక అనే పేరు కూడా ఉంది. ఇది తెలుగు నవలా సాహిత్య దశ దిశను మార్చేసిందని చెప్పవచ్చు. "ఆలివర్ గోల్డ్ స్మిత్" అనే ఇంగ్లీష్ కవి రాసిన "ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు" అనే నవలకు అనుసరణ అని కందూకురి వీరేశలింగం గారు చెప్పారు. ఈ నవలను ఆధారంగా చేసుకొని ఎన్నో నవలలు వచ్చాయి.

**రాజశేఖర చరిత్ర భాషావైశిష్ట్యం/ చైతన్యం:**

రాజశేఖర చరత్ర నవలలో ప్రధానంగా మనకు కనిపించే విషయం భాషా చైతన్యం/వైశిష్ట్యం. భాషలో నారికేళపాకం పోకడలు కన్పిస్తున్నాయి. అంటే ఎంతో కాఠిన్యత అనేది ఆ భాషలో చోటు చేసుకుంది. పాత్రల విషయంలో సంభాషణల విషయంలో సరళత అనేది అక్కడక్కడ మాత్రమే కనిపిస్తుంది. ఎక్కువగా కఠినమైన పదజాలం, వ్యాకరణ విశేషాలకు అనుగుణమైన పదాలు, భావజాలం ఈ నవలలో కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం కందూకూరి వీరేశలింగం గారు న్యాయ, వ్యాకరణం, అలంకార, మీమాంస, తర్క శాస్త్రాల్లో పండితుడు కావడమే కాకుండా, దాదాపు 130 కి పైగా కావ్యాలు రాశారు. అందులో వారికి ఎక్కువ పేరు తెచ్చింది రాజశేఖర చరిత్ర. దీనికి ప్రధానకారణం కూడా ఇందులోని భాషా బలమేనని నొక్కిచెప్పవచ్చు. కందూకురి వీరేశలింగం దాదాపు ఆరు భాషాల్లో పండితుడు కాబట్టి ఆయన తెలుగులో కావ్యం రాస్తున్నప్పటికీ ఆయనకు గల అపార భాషా ప్రభావం వల్ల తెలుగులో ఇంతటి ఔన్నత్యమైన విశేషమైన నవల రాయడానికి ప్రధాన కారణమైందని చెప్పవచ్చు. ఇందులో కొన్ని పదబంధాల్ని గమనిస్తే శౌరసేని, మాగధి, వంటి ప్రాకృత భాషా పదాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అంతకంటె ఎక్కువగా సంస్కృతపదాలు, ద్రావిడ భాషా పదాలు కనిపిస్తుంటాయి .

ముఖ్యంగా ఇందులో సిద్ధాంతి అన్న మాటలు ఎంతో గ్రాంథిక భాషా ప్రభావంతో పలికినట్లుగా మనకు అర్థమవుతుంది.

"నీశ్వరాంశ సంభూతులు సుండి"

"జావడినుండి గాటగాటలాడుచు గూరుచుండిరి......"

"బల్లి" ని "గౌళి" గా సంబోధించి రాయడం, మానవ సమూహాన్ని "పౌరబృందము" అని సంబోధించడం వంటివన్నీ కూడా కందూకురి వారి పాండిత్యాన్ని, సాహితీ వైశిష్ట్యాన్ని తెలియజేస్తాయి. నవలకు ప్రధానంగా ఉండాల్సిన లక్షణాలు పాత్రచిత్రణ, భాషానైపుణ్యం, సరళత, నిరాడంబరత మొదలగునవి. పాత్రల విషయంలో జాగ్రత్త వహించాలి భాషావిషయంలో నైపుణ్యంఉండాలి. పదాల పోహళింపులో ఆడంబరత కన్పించకుండా చూడాలి ఇవన్ని కందూకురి వీరేశలింగం గారి సాహితీ ప్రకర్షని తెలుయజేస్తున్నాయి. పాత్రలకు తగినట్లుగా భాషను ఉపయోగించే నైపుణ్యం కందూకూరి వీరేశలింగానికి వెన్నతో పెట్టిన విద్య. ఆయన చదివిన అపార పుస్తక సంపదనే ఇంతటి నవలను రచింపజేసిందని చెప్పవచ్చు. సంస్కృత సుదీర్ఘసమాసాలు వాడాలన్నా, సంస్కృత శ్లోకాలను ప్రయోగించాలన్నా అది ఆయనకే చెల్లుతుంది.

నవలలో ప్రయోగించిన శ్లోకాలు మయూరుని సూర్యశతకాన్ని తలపిస్తాయి. అందులో సుదీర్ఘమైనమాసాలు, పద, భాషా వైవిధ్యం ఎంతో అందంగా కన్పిస్తాయి. కందూకురి వారి కలంలో చొరబడి వాటికి అంతటి అందం కల్గింది అని అనిపిస్తుంటాయి. కందుకూరి జీవనసరళికూడా ఎంతో మార్గదర్శకమైంది. అటు జీవితంలోను, ఇటు సాహిత్యంలోను మార్గదర్శక సూచనలే అడుగడుగునా అణువణువునా కన్పిస్తాయి. మధ్యమధ్యలో కల్పనాచాతుర్యం అమోఘమన్పిస్తుంది. అది కూడా భాషకు తగినట్లుగా ఉండడం ఎంతో విశిష్టతను కనబరుస్తుంది.

ఈ నవల ఇతివృత్తం సాంఘికం, కథాచిత్రణ విషయంలో లోక ధర్మాన్ని అనుసరిచడంలో కందుకూరి తర్వాతే ఏ కవి అయినా, రచయిత అయినా ఉంటాడనడంలో అతిశయోక్తిలేదు. స్వభావోక్తియే అవుతుంది. తెలుగువారి సంస్క ృతికి, ఆచారవ్యవహారాలకు పెద్దపీట వేశారు. సంప్రదాయానికి ఉన్న బలమంతా కందూకురి నవలలోనే దాగి ఉందని చెప్పవచ్చు. గ్రాంథిక భాషను, ప్రాకృత భాషను సందర్భానుసారంగా వాడడంలో కందూకురి వీరేశలింగం గారిది ఒక చరిత్ర అని చెప్పవచ్చు. ఆధునాతనమైన వ్యంగ్యధోరణిని, సమకాలీన విషయాలను, సాంస్కృతిక భాషా కౌశలాన్ని, చారిత్రక విషయాల్ని ప్రకటించడం విషయంలో ఒక నూతన భాషావిష్కరణ చేపట్టాడు. కందుకూరి వీరేశలింగం స్త్రీవిద్యాధోరణికి ఎంతో కృషి చేశాడు. పదిహేనవ ప్రకరణం వరకు ఒకేరీతిగా, ఒకే తీరుగా రచన సాగిపోనివ్వడం కందూకూరి వీరేశలింగం గారి ముద్ర చెరిగిపోనిదని చెప్పచ్చు. ఈ విధంగా సాంఘీక నేపథ్యంలో కందూకురి వీరేశలింగం రాసిన ఈ నవల బహుళ జనాదరణ పొంది, చిరకాలంలోనే అశేష జనావళిని మురిపించి, ఎంతో కీర్తి ప్రతిష్టలను తెచ్చి పెట్టిందని చెప్పవచ్చు. దానికి కారణం ఈ నవలలోని భాషానుడికారం, శబ్దసౌందర్యం, భాషా వైశిష్ట్యమే ప్రధానమని చెప్పవచ్చు. భాషాచైతన్య ప్రభావంతో ఈ విధంగా కందుకూరి వీరేశలింగం రాసిన, రాజశేఖర చరిత్ర అనుసరణకు చెందిన నవల అయినప్పటికీ, దాని ముద్ర ఏమాత్రం పడకుండా మనం చదువుతున్నప్పుడు స్వతంత్ర నవలే అనిపిస్తుంది. దానికి కారణం కందూకూరి వీరేశలింగం భాషాపటిమయే ప్రధాన కారణం.



*పత్రసమర్పణ సమయంలో వివిధాంశాలను రాసుకుంటున్న డా॥దార్ల వెంకటేశ్వరరావు,*

*పరిశోధక విద్యార్థి బి.ఉమేశ్ తదితరులు*

# రాజశేఖరచరిత్రలో సామాజికవాస్తవికత

-ఎం.నాగలక్ష్మమ్మ

14 H T M A 14

సాంఘిక దురాచారాలైన బాల్యవివాహాలు, మూఢవిశ్వాసాలు, దారిదోపిడీలు సమాజాన్ని పట్టి పీడిస్తున్న కాలంలో కందుకూరి వీరేశలింగం గారు "రాజశేఖరచరిత్ర" అనే నవలను రాసారు. తొలి తెలుగు నవలగా ప్రసిద్ధి చెందిన ఈ సాంఘిక నవలలోని కొన్ని సంఘటనల ద్వారా సామాజిక వాస్తవికతను గురించి చెప్పటమే ఈ పత్రం ముఖ్య ఉద్దేశం.ఆధునిక సాహిత్యంలో భాగంగా కనిపిస్తున్న ధోరణి వాస్తవికతావాదం. వాస్తవికతావాదం శ్రీశ్రీతో ప్రారంభమై గురజాడతో పరాకాష్టకు చెందింది. పాశ్చాత్య దేశాల్లో ఇది కాల్పానిక వాదానికి తరువాత వచ్చిన ధోరణి. తెలుగులో వాస్తవికతావాదం తరువాతనే కాల్పానికవాదం కనిపిస్తుంది.

**సామాజికత :** సమాజ శ్రేయస్సును, సమాజ అవసరాలను, దృష్టిలో పెట్టుకుని రూపొందించే రచనలు సామాజికతలో భాగం. ఇందులో "కళాత్మకవిలువల" కంటే కూడ విషయానికే ప్రాధాన్యం ఎక్కువ. విషయం కూడా అందరికి ఆమోదయోగ్యమైన పద్ధతిలోనే ఉంటుంది.

**వాస్తవికతావాదం:** వాస్తవికతావాదం అనగా ఉన్నది ఉన్నట్టుగానే చెప్పటంకాదు. సమాజం, జీవితం ఆ విధంగా ఉండటానికి గల ఆర్థిక సామాజిక కారణాలు అవగాహన అయ్యేటట్లు చెప్పటమే వాస్తవికత. జీవితవాస్తవాన్ని చిత్రించటం అనే ఆశయానికి రచయితలు కట్టుబడి ఉండాలని భావించే ధోరణి. వాస్తవికతను ప్రతిబింబించటంతో పాటు సామాజిక జీవిత సమస్యలకు పరిష్కారాన్ని సూచించటం కూడా వాస్తవికతలో భాగం. వ్యక్తిగత దృష్టితో చెప్పటం వాస్తవికతలో ప్రధానమైంది. వాస్తవికతవాదంలో రెండు ముఖ్యమైన భాగాలున్నాయి.

**1.సవిమర్శక వాస్తవికత:** సమాజంలో అన్యాయాలని, అసమానతలను, ఆర్థిక,సామాజిక వ్యత్యాసాలను సవిమర్శకంగా ఖండిస్తూ చేసిన రచనే సవిమర్శక వాస్తవికత. కందుకూరి వీరేశలింగం గారికి సవిమర్శక వాస్తవికదృష్టి తాత్వికంగా ఉంటుంది అని చెప్పవచ్చు.

**2. సామ్యవాద వాస్తవికత:** శ్రామిక జనసమూహాలతో సన్నిహిత సంబంధం, చారిత్రక ఆశాభావం, ఈ లక్షణాలతో కూడిన వాస్తవికత. సామ్యవాద వాస్తవికతావాదం.

రామరాజు స్పృహతప్పి పడిపోయినపుడు జరిగిన సంఘటన ద్వారా అంటరానితనం కనిపిస్తుంది. అగ్రకులంవారు, నిమ్నకులం వారిని చిన్నచూపు చూడటం అనే భావన ఇక్కడ స్ఫురిస్తుంది. (ప్రకరణం 8 ) రాజనగరానికి సమీపాన ఒకరాజు వడగొట్టి పడిపోవటంతో అక్కడే పొలాలలో పనిచేసుకుంటున్న శూద్రులు వచ్చి నీళ్ళు పోసిన తాగడు. అంటే ప్రాణాలుపాయే పరిస్థితిలో కూడా శూద్రుల నీళ్ళు తాగకపోవటం అనేది సంస్థానాల పరిపాలన కాలంలో ఏవిధంగా ఉండేదో తెలుస్తుంది. ఇది సామాజికవాస్తవికతగా చెప్పవచ్చు. చివరకు మజ్జిగ తాగడానికి ఒప్పుకుంటాడు. అంతలోనే రాజశేఖరుడు శూద్రులకు మార్గమధ్యంలోనే కనిపిస్తాడు. రాజుగారు ఈ బ్రాహ్మణుడు పోసిన నీళ్ళుతాగి ప్రాణాపాయస్థితి నుంచి కోలుకుంటాడు. ఈ నవలలో సిద్ధాంతి కూతురికి జరిగిన విషయాన్ని గురించి ఆ కాలంలో జరుగుతున్న బాల్యవివాహాల వల్ల ఆడపిల్లలకు జరిగే అన్యాయాలు, చిన్నవయస్సులో విధవలు అవ్వడం, సమాజంలో చిన్నచూపు చూడబడటం, ఎలాంటి శుభకార్యాలకు వెళ్ళకుండా ఇంటిలోనే ఒకమూలన కూర్చోవడం, బయటికివెళ్ళేవాళ్ళకు ఎదురువెళ్ళకపోవడం వంటి సమస్యలను ఎదుర్కోవడం ఆనాటి సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలను గురించి వివరించటం సామాజికవాస్తవికతకు ఉదాహరణగా చెప్పవచ్చు. (ప్రకరణం పుట 18,19)

కాశీయాత్రకు బయలుదేరిన రాజశేఖరుడు గారిని, దొంగలు వెంబడించి డబ్బు దొంగిలిస్తున్న సమయంలో పిఠాపురాన్ని పాలించే కృష్ణ గజపతిరాజు మారువేషంలో (రామరాజుగా, రాజశేఖరుడు గారిని కాపాడుతాడు. ఈవిధంగా ప్రజలను దొంగల బారి నుంచి, మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న దొంగసన్యాసుల భారినుండి రాజులు కాపాడటం అనేది ఆనాటి సామాజికవాస్తవికతకు ఉదాహరణగా చెప్పవచ్చు. (ప్రకరణం 8. పుట115)

ఉగాదిపండుగరోజు ఉదయాన్నే నిద్రలేచి, తలస్నానాలు చేసి, కొత్తబట్టలు కట్టుకుని గుడికి వెళ్ళటం. వేపపువ్వులు, మామిడికాయముక్కలు, కొత్తచింతపండు పులుసుతో పచ్చడి, పిండివంటలు చేసుకుని బంధువులందరితో కలిసి తినడం అనేది సాంప్రదాయకంగా వస్తుంది. ఆర్థికంగా వెనకబడి ఉన్నప్పటికి పండుగ రోజుల్లో ఈ ఆచార సాంప్రదాయలను పాటించటం అనేది సామజికవాస్తవికత.



**పత్రసమర్పణ చేస్తున్న నాగలక్ష్మమ్మ**



# 'రాజశేఖర చరిత్ర' నామౌచిత్యం

–ధీరావత్ నెహ్రూ

11 IHMT09

తెలుగు పాఠకులకు మొదటి నవలగా పరిచయమైంది వీరేశలింగం గారి రాజశేఖర చరిత్ర. ఈ రచనలో రాజశేఖరుడు అనే కథానాయకుడు ఉండటం వల్ల నవలకు ఈ పేరు వచ్చిందని చెప్పవచ్చు. రాజశేఖరుడి చరిత్ర వీరేశలింగంగారి స్వీయ అనుభవం నుండి తీసుకున్న నవల. వీరేశలింగం జీవించిన తరాన్నే కాకుండా, ముందు వారిని కూడా కదిలించి ముందుకు నడిపించిన నిరంతర స్ఫూర్తిదాయని అయిన నవల రాజశేఖరచరిత్ర చెప్పవచ్చు.

రాజశేఖర చరిత్రలోని కథ ఒక మధ్యతరగతి ఉన్నత కుటుంబంలోని అహేతుక ఆచారాలు, నమ్మకాలు ఎగుడు, దిగుడు ఆలోచనలు ఇంకా, సమకాలీన సమాజ జీవన పరిస్థితులు ఈ రచనలో ఉన్నాయని చెప్పవచ్చు. ఈ నవల ద్వారా వీరేశలింగంగారు సాహిత్య చరిత్రను ఒక ప్రధానమైన మలుపు తిప్పారని చెప్పవచ్చు. రాజశేఖరుడి పాత్ర చిత్రణలో ఆయన తాతగారైన వీరేశలింగం గారి వ్యక్తిత్వాన్ని నవలలో చిత్రించినట్లు స్వీయచరిత్రలో చెప్పారు. రాజశేఖరుడి ఇల్లు ఆయన దర్జా జీవిత విశేషాలు అనుభవం నుండి తీసుకున్న చరిత్ర అని చెప్పవచ్చు. నవల అంతా కథానాయకుడైన 'రాజశేఖరుడి' చుట్టూనే తిరుగుతుంది. అందువల్ల ఈ నవలకు 'రాజశేఖర చరిత్ర' నామం ఔచిత్యమంతంగా ఉంది.

వీరేశలింగం సాహిత్య, సమాజ సంస్కరణకు చేసిన కృషి మరొక ఎత్తు. స్త్రీ విద్యా వ్యాప్తి వితంతు వివాహం మూఢవిశ్వాసాలు సాంఘిక దురాచారాల నిర్మూలనకు వీరేశలింగం కృషి చేశారు. అది చాలా వరకు రాజశేఖర చరిత్రలో సూచించారు. ఈ నవల తెలుగు వారి ఆచార, వ్యవహారాలకు, సామాజిక సంఘర్షణలకు అద్దం పట్టేలా ఉంది.

' రాజశేఖర చరిత్ర 'కు మరొక పేరు 'వివేక చంద్రిక'. రాజశేఖర చరిత్ర ను మొదటి నవల అని పేర్కొన్నవారు అక్కిరాజు రమాపతి రావు, ఆర్.ఎస్ సుదర్శనం మొదలైనవారు. రాజశేఖర చరిత్ర రచించిన ఇరవై సంవత్సరాల తరవాత కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి గారు ఈ నవల ఆధారంగా 'వివేక చంద్రిక విమర్శనం' చేశారు. ఇంగ్లీషులోకి Fortune's wheel అనే పేరుతో అనువదించబడిన తొలి తెలుగు నవల కూడ ఇదే. సమకాలిన సమాజాన్ని సమగ్రంగా నిర్దిష్టంగా చిత్రించిన నవల. స్వతంత్రమైన తొలి సాంఘిక నవల. అయితే, రాజశేఖర చరిత్ర ను కందుకూరి వారు మాత్రం 'వచన ప్రబంధం' అని అన్నారు.

మొత్తం మీద రచనకు సాధారణంగా కథానాయకుడు లేదా కథానాయిక పేరు పెడుతుంటారు. మరికొన్ని సార్లు రచనలోని ముఖ్యాంశాన్ని దృష్టిలో పెట్టుకుని పేరు పెడుతుంటారు. కందుకూరి వీరేశలింగం గారు తన నవలకు 'రాజశేఖరచరిత్ర' అని పేరు పెట్టడంలో కావ్యసంప్రదాయాన్నే కొనసాగించారని చెప్పవచ్చు.



# రాజశేఖరుని పాత్ర వైవిధ్యం

–మారుతి శ్రీపతి
12IHMT05

**1. పరిచయం:**

*"అధ్బుతాలు కానీ, ఆశ్చర్యకర సంఘటనలు కానీ, సన్నివేశాలు కానీ అనూహ్యా జీవితం కానీ, సామాన్యం కానీ, ఏ సన్నివేశాలు కానీ, నవలలో కనిపించదు. స్థూలంగా సగటు మనిషి సామాన్య జీవితం, సహజ సమాజం నవలలో ప్రవేశిస్తుంది"* అని చెప్పిన (ఇనాక్ కొలకలూరి 8) మాటల్లో సమాజంలోని సామాన్య జీవితాన్ని ప్రతిబింబిచటమే కాకుండా వారి జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేసిన,

తొలి తెలుగు నవలల్లో ఒక్కటిగా పేరొంది, వివాదాస్పదంగా ఉన్న రాజశేఖర చరిత్ర, దీనిని తొలి తెలుగు నవల అనడంపై సాహిత్యంలో భిన్నాభిప్రాయాలున్నాయి. కొక్కొండ వెంకటరత్నంగారి మహాశ్వేత (1867), గోపాల కృష్ణమశెట్టి గారి శ్రీరంగరాజ చరిత్ర (1872), వివేకవర్ధిని పత్రికలో ధారవాహికగా వచ్చిన రాజశేఖర చరిత్ర (1878), ఈ మూడు రచనల్లో ఏది తొలి తెలుగు నవల అనే దానిపై విభిన్న అభిప్రాయాలున్న, కొంత మంది విమర్శకులు ఆధునిక పక్రియగా నవల ప్రమాణాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు తొలి తెలుగు సాంఘిక నవలగా 'రాజశేఖర చరిత్ర' ను గుర్తిస్తున్నారు.

అటువంటి రాజశేఖర చరిత్రలో ప్రధాన పాత్ర అయిన రాజశేఖరుడు పాత్ర ఎంతో వైవిధ్యమైనది. రాజశేఖరుడు పాత్ర చిత్రణలో వీరేశలింగం పంతులుగారి తాతగారైన 'వీరేశలింగం' గారి వ్యక్తిత్వాన్ని ద ృష్టిలో పెట్టుకున్నట్లు కనబడుతుంది. ఆనాటి సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలను, దురాచారాలను ఎత్తిచూపడానికి దానికి అనుగుణంగా ఈ రాజశేఖర చరిత్ర నవలను కందుకూరి తీర్చిదిద్దిన్నట్లు కనిపిస్తుంది.

**2. రాజశేఖరుని పాత్ర పరిచయం:**

రాజశేఖర చరిత్రలో నవల మొత్తంలో మొదటి నుండి చివరి వరకు విస్తరించిన పాత్ర "రాజశేఖరుని పాత్ర". రాజశేఖర చరిత్రలో కథ మొత్తం రాజశేఖరుడి కుటుంబం, ముఖ్యంగా రాజశేఖరుడి పాత్ర చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నవలలో ఇది ఒక ప్రధానమైన పాత్ర. దీని చుట్టూ ఎన్నో అప్రధాన పాత్రలు, సహాయ పాత్రలు, ఆదృశ్య పాత్రలు కథ మొత్తంలో తిరుగుతూ, కథా గమనం సాగుతూ ఉంటుంది.

నవలలో రాజశేఖరుని పాత్ర వ్యక్తిత్వాన్ని రచయిత తన మొదటి మాటల్లోనే చెప్పే ప్రయత్నం చేశారు. *"సిద్ధాంతి గారు మీరు నాలుగు దినముల నుండి బొత్తిగా దర్శనమిచ్చుట మానివేసినారు. మాయింట చిన్న పెద్దలందరును మరేమియు లేకుండా సుఖముగానున్నారుగదా?"* (08) అని నవలలో రాజశేఖరుడు చెప్పిన మొదటి మాటలు, దీనిలోనే రాజశేఖరుడు లోని మాట తీరు, దర్పం, ఠీవి అన్నింటిని పరిచయం చేశారు కందుకూరి.

**3. రాజశేఖరుని పాత్ర– విశ్లేషణ:**

రాజశేఖర చరిత్రలో రాజశేఖరుని పాత్ర మొదట సమాజంలో, సంపదలు ఆస్తులు కలిగిన వ్యక్తిగా, పొగడ్తలకు పొంగిపోయే వ్యక్తిగా, అలాగే నాటి సమాజంలో పరిసరాలకనుగుణంగా సంప్రదాయ భావాలు కలిగిన ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన 40 సంవత్సారాల వ్యక్తిగా ఉంటాడు *"శాస్త్రిగారూ ! మీరు రూపాయల నిమిత్తము సంశయపడనక్కరలేదు కావలసియున్న ఆ నాలుగు రూపాయలు నేనిచ్చెదను"* అని రాజశేఖరుడు తన అతి దానగుణాన్ని కలిగి ఉంటాడు.

రాజశేఖరుని ఇల్లు ఎప్పుడు బంధువులతో నిండి ఉండగా, రాజశేఖరుడు తన అస్తినంతటిని వారికీ అతిధి సత్కారములు చేయడం కోసం, వారు వెళ్ళే సమయంలో వారికి బహుమానములు, వస్త్రముల కోసం ఎంతో ధనం వృధా చేసేవారు. *"రెండు మూడు మాసముల నుండి యిక్కడనే యున్నాను. బంధువని రాజశేఖరున్ని జూచి పోదామని వచ్చి యితని బలవంతమునకు మా చెప్పలేక యిక్కడ జిక్కపడ్డాను మన బంధువులలో రాజశేఖరుడు బహు యోగ్యుడు సుమీ!"* (42) అని *"నీరు ఉన్నప్పుడే*

*మాత్రమే చెరువులోకి కప్పలోచ్చునట్లుగా'* ఆయన ధనం మీద ఆశతో ఇలా ఎంతో మంది వచ్చి రెండు మూడు నెలలు ఆయనింట్లో బస చేసేవారు.అలాగే పొగడ్తలకు లొంగే వ్యక్తిత్వం కలవాడిగా "*ఎన్ని కుటుంబములైన వస్త్రాదులిచ్చి కాపాడగల ప్రభురత్నములు తమరు గ్రామములోనుండగా మా వంటివారికేమికొదువ'* (10) అని సిద్ధాంతి వంటి వారు చెప్పే మాటలకు ముఖస్తుతులకు పొంగి పోయే స్వభావం కలవాడుగా, చిత్రీకరించాడు రాజశేఖరున్ని. తర్వాతి దశలో సంప్రదాయ భావాలు నమ్మే వ్యక్తిగా, నవలలో ఏడవ ప్రకరణంలో కాశీయాత్రకు బయలుదేరడానికి ముహూర్తం చూసుకోవడం, రాజమహేంద్రవరం వెళ్ళడానికి గ్రహణస్నానం చేసి రావడం (1987.73) వీటన్నిటిని బట్టి రాజశేఖరునిలోని సంప్రదాయ భావాలు మనం గుర్తించవచ్చు.

ముఖస్తుతి చేసేవారికి డబ్బులివ్వడం బంధువులమని చెప్పేవారందరికి ఆశ్రయమివ్వడం, నారాయణమూర్తి, బావమరిది దామోదరయ్యకు ధన రూపంలో సహాయం చేయడం, డబ్బుమీద ఆశతో స్వర్ణ విద్యను నేర్చుకుందామనుకొని బైరాగి చేతిలో మోసపోవడం, చివరికి పేదవాడిగా మిగిలిపోయి, కథ గమనంలో వీటిద్వారా కలిగిన నష్టాల వల్ల తన ప్రవర్తన పట్ల తనలోవచ్చిన మార్పు, పశ్చాత్తాప ధోరణి కనిపిస్తుంది.

*"నేను మొదట ధనికుడనేయాదును, కాని నా వద్దనున్న ధనమంతయు నా కుమార్తె వివాహములోనిచ్చిన సంభావనలకిందను, ముఖస్తుతుల చేయు మోసగాండ్రకు జేసిన దానముల క్రిందను పంచిపెట్టి బీదవాడనయి, కడపట యాత్రకు బయలు దేరినాను. నిత్యమును వారి స్తుతి పాఠములను స్వీకరించి వారు సంతృప్తి నొందుచుండిరి, తుదనొక బైరాగి బంగారం చేసెదనని నాయెద్ద నున్న వెండి బంగారములనపహరించి దానికి బదులుగానింత బూడిద నిచ్చిపోయినన్ను జోగినిగా జేసెను"* అని పలికిన మాటలు అతనిలో కలిగిన పశ్చాత్తాపాన్ని తెలియజేస్తున్నాయి.

**3.1 రాజశేఖరుడు – సంఘ సంస్కరణకు ప్రయత్నించిన విధానం:**

రాజశేఖర చరిత్ర ఒక రకంగా ఆనాటి సాంఘిక సమస్యలను ప్రతిబింబించే ఒక దర్పణం లాంటిది. ఈ నవలలో రాజశేఖరుని పాత్ర ద్వారా కందుకూరి ఎన్నో మూఢవిశ్వాసాలను, దురాచారాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు.

సమాజంలో స్త్రీ విద్యకు ఉండే అడ్డంకులు ముందే ఊహించిన కందుకూరి, రాజశేఖర చరిత్రలో రాజశేఖరుడి ద్వారా తన కుమార్తె రుక్మిణికి చదువు చెప్పడం, స్త్రీ విద్య వల్ల కలిగే లాభాలు, స్త్రీ విద్యను ఏ శాస్త్రము నిషేదింపలేదని పూర్వములో ఉన్న ప్రతివ్రతలందరూ విద్యావంతులే అనే విషయాల్ని మూడవ ప్రకరణంలో జరిగిన చర్చలో తెలియజేశాడు. అలాగే నాటి సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలు, స్వర్ణవిద్య కోసం బైరాగీ చేతిలో మోసపోయిన విధానం, జ్యోతిష్యశాస్త్రం గుడ్డిగా నమ్మడం ద్వారా కలిగే వైఫల్యాలు, నష్టాలను తెలియజేసి, ప్రజలందరిని ఆలోజింపచేశాడు.

*"నాకెప్పుడు, జ్యోతిష్య శాస్త్రమునందలి నమ్మకము పోయినది. నా వద్ద కొల్లగా ధనము పుచ్చుకొని వ్రాసిన మావాంద్ర జన్మపత్రికలలో ఫలములేవియు నిజమైనవి కావు. మేము కాశీయాత్రకు బయలుదేరునప్పుడు మంచి ముహూర్తం పెట్టుకొని ఇల్లు బయలుదేరినను త్రోవలో గొప్ప యాపదలు వచ్చినవి. అందుచేత జ్యోతిష్యము మీద నమ్మకము చెడినది'*(2010,137) ఈ మాటల ద్వారా సంఘంలోని లోపాలను ఎత్తిచుపుతూ, రాజశేఖరునిలో వచ్చిన ఆలోచనపరమైన మార్పులు, అలాగే అతనిలో వచ్చిన మానసిక పరివర్తనను తెలియజేశాడు.

**ముగింపు:**

రాజశేఖరచరిత్రలో ప్రధానంగా *"మొరపోచ్చులకు పోయిన ఒక వ్యక్తి, ముఖస్తుతులకు పొగడ్తలకు పొంగి, చివరికి తన ఆస్తులు హరించుకుపోగా దేశాంతర్గతుడై , తిరిగి తన ఆస్తిని పొంది సంస్థానం చేరుకోవడం"* ఈ నవలలో కనిపిస్తుంది. కథాగమనంలో కందుకూరి వీరేశలింగం ఆనాటి సమాజంలో ఉన్న సామాజిక సమస్యలను, సాంఘిక దురాచారాలను, మూఢవిశ్వాసాలను ఎత్తి చూపాలనే ఉద్దేశ్యంతో రాజశేఖరుని పాత్ర చుట్టూ, అనేక పాత్రలను కల్పించి అందులో ఆ పరిస్థితులను సమన్వయం చేశారు. ముఖ్యంగా రాజశేఖరుని పాత్రలలో కందుకూరి తన నిత్య జీవితంలో జరిగిన సంఘటనల అనుభవాల ఆధారంగా కొంత కల్పన చేసి ఈ నవలను చిత్రీకరించాడు.

# రాజశేఖర చరిత్ర – ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్ తులనాత్మక పరిశీలన

–పి.ధనంజయరావు
14 H T M A 18

వీరేశలింగం గారి రచనల్లో చాలా వాటిపైన ఆంగ్లసాహిత్య ప్రభావం ఉందని విమర్శకులు నిరూపించారు. వారు "నేనే మెదట రాసితిని" అని చెప్పుకునే నవల, స్వీయచరిత్ర, జీవితచరిత్ర, నాటకం, ఆంధ్రకవులచరిత్రము, మెదలైన రచనలపై ఆంగ్ల ప్రభావంఉందన్న విషయం ప్రస్తుతం అంగీకార్యం. కానీ వీరేశలింగం గారు ఈ వాదాన్ని ఒక పట్టాన అంగీకరించరు. *"తెలుగులో నొక వచనప్రబంధమును (నవల) వ్రాయుటకు మీరు పూనుకొన లేరా"* అని రంగయ్యశెట్టి గారు తమలేఖలో రాసినప్పుడు వీరేశలింగం గారు ఈ క్రింది విధంగా బదులిచ్చారు. '*'మెట్టమెదటనొక చిన్న ఇంగ్లీషు ప్రబంధమును దేనినైన తెనిగించి శైలి కుదురుపరుచుకొని, తరువాత స్వకపోల కల్పితమైన రచన వ్రాయబూనుకోవలెనని తలచి, గోల్డ్ స్మిత్ అనెడి ఇంగ్లీషు కవిచేసిన "వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అను కథను ప్రారంభించి రెండు మూడు ప్రకరణములు తృప్తికరముగా నుండనందున దానిని మానివేసి రాజశేఖరచరిత్రమును వ్రాయనారంభించితిని. ఇంగ్లీషు కథకునూ దీనికి విశేష సంబంధము లేదు. అదియెక ఉద్దేశముతో చేయబడినది. ఇదివేరొక ఉద్దేశముతో చేయబడినది. ఇది ఇంచుమించుగా స్వకపోల కల్పితమనియే చెప్పవచ్చును".* ఇది వీరేశలింగంగారి అభిప్రాయం. ఈ అభిప్రాయం ఎలామారిందో తెలుసుకోబోయే ముందు 'ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్' కథను పరిశీలిద్దాం.

**కథాసారం:**

ఈ నవలలో డాక్టర్ ఫ్రిమ్రోజ్ కథానాయకుడు. ఇతడొక చర్చి ఉద్యోగి. ఉద్యోగం అతనికి సంవత్సరానికి ముప్పదిఐదు పౌన్లు ఆదాయం. అతని వయసుకు, భావాలకు తగిన భార్య డెబొరా. వీరికి ఆరుగురు పిల్లలు. పెద్దవాని పేరు జార్జ్. ఆక్సుఫర్డ్ లో చదువు పూర్తి చేసాడు. పెద్దకూతురు ఒలీవియా. రెండవ కూతురు సోఫియా. నాల్గవవాడు మోసెస్.తరువాత ఇద్దరు చిన్నకొడుకులు. ఈ కుటుంబంతో ఫ్రిమ్రోజ్ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతుంటాడు. తనకొచ్చే జీతంలో చాలా వంతు పేదలకి పంచి పెడుతుంటాడు. ఫ్రిమ్రోజ్ పెద్దకొడుకు జార్జ్, మిస్ అరబెల్విల్మాంట్ ను ప్రేమిస్తాడు. ఆమె తండ్రి విల్మాంట్ పెళ్ళికి నిరాకరిస్తాడు. పెళ్ళిఆగిపోతుంది. ధనలేమి చేత కుటుంబం చిక్కుల్లో పడివేరొక ప్రాంతానికి బయలుదేరుతుంది. అలా వెళ్ళిపోయే ముందు ఫ్రిమ్రోజ్ తన పెద్దకొడుకైన జార్జ్ కి బుద్ధులు చెప్పి అతన్ని తన పొట్టపోసుకోవడానికి పంపేస్తాడు. మిగిలిన కుటుంబమంతా బయలుదేరి ఒకానొక రాత్రి నాడు ఒక పాంథశాల చేరుతుంది. అక్కడ తన దగ్గరున్న ధనాన్నంతటినీ ఒక బీద సోల్జరునకు దానమిచ్చి నిర్ధనుడై పాంథశాలకు అద్దె ఇచ్చుకోలేని బర్చెల్ తో పరిచయం ఏర్పడుతుంది. ఫ్రిమ్రోజ్ తన దగ్గరున్న ధనంతో బర్చెల్ ను ఋణవిముక్తుడ్ని చేస్తాడు. అందుకు కృతజ్ఞతగా బర్చెల్ ఫ్రిమ్రోజ్ కుటుంబం వెనుకే సాగి, మార్గమధ్యంలో సోఫియాను నీటిగండం నుండి కాపాడి తన దారిన తాను పోతాడు.

ఫ్రిమ్రోజ్ కుటుంబం కొన్నాళ్ళకు ఇంకో గ్రామం చేరుకుని స్థిరపడుతుంది. ఫ్రిమ్రోజ్ కొత్త ఉద్యోగంలో కుదురుకుంటాడు. అతనికొచ్చే జీతం చాలక కుటుంబం ఇరవై ఎకరాలు పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటుంది. అదే సమయం లో అక్కడికొచ్చిన అధికారి ధారన్ హిల్, ఫ్రిమ్రోజ్ కుటుంబాన్ని కలుసుకుంటాడు. స్త్రీలోలుడైన ధారన్ హిల్,ఒలీవియా,సోఫిలను చూసి,సమీపించి ఫ్రిమ్రోజ్ తో పరిచయమేర్పరుచుకుంటాడు. ఒలీవియా ధారన్ హిల్ చేత ఆకర్షితురాలౌతుంది. డెబోరాధారన్,

హిల్ తన కూతుళ్ళలో ఒకరిని పెళ్ళాడితే మంచిదని భావిస్తుంది. ధారన్ హిల్ కు పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదు. వారి శీలాలను దోచుకోవాలని మాత్రమే ఉంది. ఆ మనస్తత్వంతోనే ఫిమ్రోజ్ ఇంటికి రాకపోకలు సాగిస్తుంటాడతను. బర్చెల్ కూడా అప్పుడప్పుడు ఫిమ్రోజ్ ఇంటికి వస్తూ పోతుంటాడు. ధారన్ హిల్ వచ్చినప్పుడు ఏదో ఒక బహుమానంతో వస్తుంటాడు. బర్చెల్ మాత్రం ఐదుగురి పనిచేసి పోతుంటాడు. ధారన్ హిల్ లండను కి చెందిన ఇద్దరు స్త్రీలను తీసుకొచ్చి వారు ఉన్నత కుటుంబానికి చెందిన వారని, ఫిమ్రోజ్ కుటుంబానికి పరిచయం చేస్తాడు. అందరు కలిసి ఆనందంగా కొంతకాలం గడుపుతారు.

ఒకనాడు లండన్ స్త్రీలు ఫిమ్రోజ్ కుమార్తెలతో మీరిద్దరు లండన్ వచ్చినట్లయితే, మీకు మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పి వెళ్లిపోతారు. ఈ సలహా అందరికి మంచిదిగా తోస్తుంది. ఫిమ్రోజ్ ఇద్దరు కుమార్తెలను లండన్ పంపాలని నిర్ణయించి, అందుకు ధనం కావాలి గనుక ముసలి గుర్రాన్ని అమ్మడానికి నిశ్చయించి, అందుకుగాను మోసెస్ ను సంతకు పంపుతారు. మోసెస్ సంతలో మోసానికి గుర్రై నిరుపయోగమైన కుండలాలను తీసుకొని ఇల్లు చేరుతాడు. దీనివల్ల కుటుంబం ఇంకా నష్టాల పాలౌతుంది. ఇంత జరిగినా ఫిమ్రోజ్ భార్యకు మాత్రం కూతుళ్ళను లండన్ పంపాలనే కోరిక తీరదు. బర్చెల్ మాత్రం వయస్సులో ఉన్న ఆడపిల్లలు లండన్ పోవడం మంచిది కాదని వాదించి అందరి కోపానికి గురౌతాడు. తన మాట లెక్కచేయనందుకు ఫిమ్రోజ్ అక్కడి నుండి వెళ్లిపోతాడు. ఫిమ్రోజ్ కూతుళ్ళు ఇన్ని అవాంతరాల మధ్య లండనుకు బయలుదేరతారు. డబ్బుకోసం మిగిలిన గుర్రాన్ని అమ్మడానికి నిశ్చయిస్తారు. ఈ సారి గుర్రంతో ఫిమ్రోజ్ బయలుదేరుతాడు. అతడు కూడా మోసానికి గుర్రై గుర్రంలేకుండా, ధనం లేకుండా ఇల్లు చేరుతాడు. ఫిమ్రోజ్ ఇల్లు చేరేసరికి అతని భార్య, కుమార్తెలిద్దరూ విచారంగా ఉంటారు. ధారన్ హిల్ కారణం ఏమని అడగగా లండను ప్రయాణం ఆగిపోయిందని, దానికి కారణం లండనులోని వారికి వీరి శీలం పైన అనుమానం కలగడమేనని ధారన్ హిల్ చెప్పినట్లు ఫిమ్రోజ్ కు చెప్తారు. ఈ అపవాదు ఎవరు పుట్టించారని ఫిమ్రోజ్ కుటుంబమంతా కలవరపడుతుండగా బర్చెల్ చేతిపెట్టె లో వారికొక ఉత్తరం కనబడుతుంది. దానిని బట్టి బర్చలే ఈ పని చేసాడని తెలుసుకొని అందరూ అతనిపై కోపిస్తారు. బర్చెల్ అదే సమయంలో అక్కడికొచ్చి, తానే లండను లోని స్త్రీలకు లేఖ రాసినట్లు అంగీకరిస్తాడు. ఈ మాటలకు ఫిమ్రోజ్ మండిపడి అతడిని తిట్టి పొమ్మని శాసిస్తాడు. బర్చెల్ అక్కడి నుండి వెళ్ళిపోతాడు. ధారన్ హిల్ మాత్రం తరచుగా అక్కడికి వస్తూనే ఉంటాడు.

ఒకరోజు ధారన్ హిల్ తనకు ఒలీవియా పైన మక్కువ ఉన్నట్లు చెపుతాడు. అందుకు అందరూ సంతోషిస్తారు. ఇంతలో ఒలీవియా కొందరిచేత ఎత్తుకొని పోబడుతుంది. అందరూ దుఃఖిస్తారు. ఒలీవియా జాడ కనుగొనడానికి ఫిమ్రోజ్ ఆమెను తీసుకెళ్ళిన మార్గంగుండా వెళతాడు. మార్గమధ్యంలో ఒక చోట తన కుమారుడైన జార్జ్ ని కలుసుకుంటాడు. అప్పటికే జార్జ్ నాటకరంగంలో నటుడిగా స్థిరపడ్డారు. కొన్నిరోజులిద్దరూ కలిసుండి, తరువాత ఇద్దరూ చెరో వైపుకి పోతారు. ఫిమ్రోజ్ చాలాకాలం వెతికి, ఇంటికి బయలుదేరుతాడు. మార్గమధ్యంలో ఒక పాంథశాలలో ఆగగా ఫిమ్రోజ్ కు ఒలీవియా ఏకాంతంగా కనబడుతుంది. దుఃఖపడుతూ ఆమె తన కథను చెపుతుంది. తనను ఎత్తుకుని పోయింది బర్చెల్ కాదని, ధారన్ హిల్ అని, బర్చెల్, ధారన్ హిల్ చేత మనమందరం మోసపోగూడదని ఆ లేఖ రాసాడని చెపుతుంది. ధారన్ హిల్ తనను ఒక గొప్పవానికి తార్చడానికి యత్నించగా తాను పారిపోయి, వచ్చినట్లు ఒలీవియాచెపుతుంది. ఫిమ్రోజ్ ఆమెను ఓదార్చి ఇంటికి తీసుకెళతాడు.

ఫిమ్రోజ్ ఇంటికి చేరేసరికి అతని ఇల్లంతా కాలిపోయి ఉంటుంది. ఇంటిలోని వారంతా చేతికందిన సామాగ్రితో బయటకు వస్తారు. ఒలీవియాను చూసి కుటుంబమంతా స్వీకరిస్తుంది. ఇంతలో వారికి ధారన్ హిల్ వివాహమాడనున్నట్లు మొట్టమెదట జార్జ్ ప్రేమించిన విల్మాంటే వధువయినట్లు తెలుస్తుంది. దాంతో ఫిమ్రోజ్ కోపానికి గుర్రై ధారన్ హిల్ తో కలహిస్తాడు. అందుకు ధారన్ హిల్ కోపించి, ఫిమ్రోజ్ ఆస్తిని వేలం వేయించి, అతనిని జైలులో పెట్టిస్తాడు. జైల్లో తనను మోసం చేసి గుర్రాన్ని తీసుకొని దబ్బియ్యని జెంకిన్సన్ ని ఫిమ్రోజ్ కలుస్తాడు. అతడు తాను చేసిన చెడ్డపనికి పశ్చాత్తాపం చెందుతాడు. తన జీవితచరిత్రని చెపుతాడు.

ఒక బంధితుడు పిమ్రోజ్ పరిస్థితిని తెలుసుకొని, సర్ విలియమ్ కు ఒక లేఖ రాయమని ప్రోత్సహిస్తాడు. ఫిమ్రోజ్ అలాగే లేఖ రాసి జవాబు కోసం ఎదురు చూస్తుంటాడు. ఇంతలో డెబోరా వచ్చి సోఫియాను ఎవరో ఎత్తుకు పోయారని చెపుతుంది. ఈ కష్టంతో అందరూ క్రుంగిపోతారు. ఇంతలో జార్జ్ బంధింపబడి జైల్లో కి వస్తాడు. జార్జ్ తండ్రిని కలుసుకొని, తను ధారన్ హిల్ తో యుద్ధానికి దిగినట్లు, అందుకు గాను ధారన్ హిల్ తనను జైల్లో బంధించినట్లు చెపుతాడు. మధ్యలో మోసెస్ వచ్చి సోఫియా, బర్చెల్ వస్తున్నారని చెప్పను. ఫిమ్రోజ్ బర్చెల్ ను కలుసుకొని, తనను క్షమించమని అడిగి, ఇష్టమున్నట్లయితే సోఫియాను వివాహమాడమని చెపుతాడు. బర్చెల్ సోఫియాను వివాహం చేసుకొని, జైల్లోనే విందు ఏర్పాటు చేస్తాడు. ఫిమ్రోజ్, అతని కుమారుడు జార్జ్ విందుకు హాజరౌతారు. జార్జ్, బర్చెల్ ను సర్ విలియం అని గుర్తిస్తాడు. సోఫియాను ఎత్తుకొని పోయిన వాడిని తానెరుగుదునని, జెంకిన్సన్ చెప్పి వాడిని పట్టుకోవడానికి ఇద్దరు భటులతో బయలుదేరుతాడు. సోఫియాను ఎత్తుకొని పోయినవాడిని భటులు తీసుకొని వస్తారు. అతడు జెంకిన్సన్ కలసి సర్ విలియంకు ధారన్ హిల్ మోసాలన్ని చెపుతారు. ఇంతలో ధారన్ హిల్ ను కొన్ని రోజుల్లో వివాహమాడబోతున్న విల్మాంట్ అక్కడికి వస్తుంది. ధారన్ హిల్ మోసాన్ని తెలుసుకొని తన తప్పును మన్నించమని జార్జ్ ని అడుగుతుంది. అతడామెను అంగీకరిస్తాడు. ధారన్ హిల్ చేసేది లేక తప్పును అంగీకరిస్తాడు. అందుకు శిక్ష అనుభవిస్తాడు. కథ సుఖాంతం అవుతుంది.

**పోలికలు:**

రెండు నవలల్లోనూ ముఖ్యఘట్టాలను ఒక చోట చేర్చి పరిశీలిస్తే, రెండు నవలల మధ్య ఉండే పోలికలు తెలుస్తాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాంఘిక జీవితాలను గుర్తు ఉంచుకొని వీరేశలింగంగారు కొన్ని మార్పులు చేసారు. ఈ మార్పులకు ప్రధానంగా రెండు కారణాలున్నాయి. ఒకటవది భిన్నసంస్కృతులకు సంబంధించిన కథలవడం. రెండవది మూఢవిశ్వాసాలను పోగొట్టడం రచనోద్దేశ్యం కావడం. ఈ రెండింటిని పక్కన పెడితే చాలా చోట్ల సామ్యాలు కనిపిస్తాయి.

రెండు నవలల్లోనూ నాయకుడు ధర్మవర్తనుడు. దరిద్రుడైన తరువాత కుటుంబంతో సహా ఊరిలో ఉండలేక గ్రామాంతరం వెళతాడు. అధికారంలో ఉన్నవారితో పొసగలేక చిక్కుల్లో పడతాడు. రాజశేఖరచరిత్రలోని సుబ్రహ్మణ్యం జార్జ్ ను పోలి ఉంటాడు. ఆంగ్ల నవలలోని బర్చెల్ పాత్రను దృష్టిలో ఉంచుకొని రామరాజు పాత్ర రూపొందించబడిందనడానికి ఆధారాలున్నాయి. బర్చెల్ మారువేషంలో ఉన్న సర్ విలియం అనే ప్రభువు. మారువేషంలో ఉన్న పెద్దాపురం మహారాజే రామరాజు. ఇంగ్లీషు నవలలోని బర్చెల్ ఏవిధంగా ప్రిమ్రోజ్ కుటుంబాన్ని రక్షిస్తాడో, అదే విధంగా రామరాజు కూడా రాజశేఖరుని కుటుంబాన్ని రక్షిస్తాడు. ఆంగ్లనవలలోని బర్చెల్ కు చేతికత్తి ఎలాగో, తెలుగు నవలలోని రామరాజుకు చేతికర్ర అలాగ. బర్చెల్ ధారన్ హిల్ బారి నుండి ఫిమ్రోజ్ కూతుళ్ళను కాపాడినట్టు, రామరాజు కూడా రాజశేఖరుని కుమార్తెలను శోభనాద్రిరాజు బారినుండి కాపాడాడు. ఇలాంటి సామ్యాలు కోకొల్లలు.

ఆంగ్లనవలలోని ధారన్ హిల్ తెలుగులో శోభనాద్రిరాజయ్యాడు. తెలుగునవలలోని శోభనాద్రిరాజు, కృష్ణగజపతిరాజుకి బంధువు. నీలాద్రిరాజుకు జెంకిన్సన్ కి పోలికలు చాలా ఉన్నాయి. ఇద్దరివి నీచ చరిత్రలే. ఇద్దరిలోనూ అంతిమంగా మార్పులొస్తాయి. ఒలీవియా పాత్రను దృష్టిలో ఉంచుకొని రుక్మిణిపాత్ర, సోఫియా పాత్రను దృష్టిలో ఉంచుకొని సీతపాత్ర సృష్టించబడ్డాయి. ఆంగ్లసమాజంలో వర్ణభేదాలు లేవు. గనుక ప్రిమ్రోజ్ పెద్దకుమార్తెను ధారన్ హిల్ లేవదీసుకొని పోయి వివాహమాడినట్లు వర్ణితమైంది. హిందూసంఘంలో వర్ణభేదంఉంది. కాబట్టి ధారన్ హిల్ ను పోలిన శోభనాద్రిరాజు, సీతను వివాహమాడడానికి వీలులేదు. అందుకు పంతులుగారు నూతనకల్పన చేసారు. శోభనాద్రిరాజు తన భృత్యుడైన పద్మరాజుకు ఇచ్చి వివాహం చేయ సంకల్పించినట్లు వర్ణితమైంది. పై ఉదాహరణలు పరిశీలించిన తరువాత రాజశేఖరచరిత్ర The vicar of wake field కు అనుసరణ అని తెలుస్తుంది. ఈ విషయాన్ని కందుకూరి వారు నవలా పీఠికలో ఇలా అంగీకరించారు. కథను కల్పించుటంలో గోల్డ్ స్మిత్ అను ఇంగ్లీషు కవీశ్వరుని గ్రంథ సహాయాన్ని కొంత పొందినట్లే తెలుస్తుంది. ఇంకా సూక్ష్మంగా పరిశీలిస్తే, ఆ

సహాయం సామాన్యమైంది కాదని కూడా తెలుస్తుంది. ఈ పీఠికను, The vicar of wake field ను పక్కకు పెట్టి నవలా ముద్రణలు వచ్చాయి. పాదసూచికల్లో కూడా The vicar of wake field ప్రస్తావనే లేదు. ఇది ఆహ్వానించదగ్గ మార్పు కాదు. ఇప్పటికైనా ముద్రణాలయాలు నిజాన్ని గుర్తిస్తే మంచిది.



*పత్రసమర్పణ చేస్తున్న ధనుంజయరావు*



*చర్చలో పాల్గొన్న ఊర్మిళ*



పత్రసమర్పణ చేస్తున్న వాసుదేవ్

# సమకాలీన సమాజ చిత్రణ

– జి. వాసుదేవ్

14HTMA06

కందుకూరివీరేశలింగంగారు సంఘసంస్కరణ, భాష సంస్కరణ అనే రెండు ఆదర్శాలతో గొప్ప కృషి చేశాడు. ఆనాటి సమాజంలోని ఛాందస భావాలను, ప్రజలలో పాతుకుపోయిన మూఢవిశ్వాసాలను రూపుమాపాలనే ఉద్దేశంతో రచనకి పూనుకున్నాడు. వీరేశలింగం సాహిత్య జీవితంలో రాజశేఖరచరిత్ర రచనా కాలం ఒక ప్రధానమైన మలుపుగా చెప్పవచ్చు. పద్యం, పండితుడు పాత తరం ప్రతినిధులుకాగా, వచనం, ప్రజాసాహిత్యం కొత్త తరానికి స్వాగతం పలికాయి. కందు కూరి వారు రాజశేఖరచరిత్ర నవలలో ఒక మధ్య తరగతి ధనిక కుటుంబం లోని అవకతవకలు ఆచారాలు, మూఢవిశ్వాసాలు వంటి మొదలైన వాటిని ఈ నవలలో వివరించాడు. ధవళేశ్వరంలో నివసించే రాజశేఖరుడు అనే మధ్య తరగతి సంపన్న బ్రాహ్మణ గృహస్థుని గురించిన కథ. అతని భార్య మాణిక్యాంబ. వారి పిల్లలు సుబ్రమణ్యం, రుక్మిణి, సీత. నవల మొత్తం రాజశేఖరుని చుట్టూ తిరుగుతుంది.

ఈ నవల ప్రారంభంలో ధవళేశ్వరంలో గల గ్రామంలో సిద్ధాంతి తప్ప మరొక వేరే బ్రాహ్మణుడు వుండడు. కనుక ఆయన ఇంటికి వచ్చి ప్రయాణానికి ముహూర్తం పెట్టమని, కొత్తబట్టలు ధరించుటకు, ఇల్లుకట్టుకోవడానికి, పశువు తప్పిపోయినా, ఎవరి ఇంట వస్తువు ఏ వస్తువు పోయినా ప్రజలు ఆయన దగ్గరకే వస్తుంటారు. ఇలావచ్చి సిద్ధాంతి గారిని అడిగేవారు. ఇందులోని కొన్ని నమ్మకాలను మనం ఈనాటి కాలంలో కూడా చూస్తున్నాం. వాటిని ఆనాడే రచయిత వర్ణించారు.

ఈ నవలా కాలం నాటి ప్రజలకు దయ్యాల పట్ల ఎక్కువగా నమ్మకం వుండేది. ఎవరికి ఏ వ్యాధి వచ్చినా వైద్యుని ఇంటికి బదులుగా భూతవైద్యుని ఇంటికి లేదా సోది చేప్పేవారి ఇంటికి వేళ్ళేవారు విభూతులుపేట్టించుకోవడం ,తాయేత్తులు కట్టించుకోవడం వంటివి చేసేవారు. రుక్మిణి నగలు పోయినప్పుడు సిద్ధాంతి హరిశాస్త్రులు అనే వ్యక్తిని తిసుకు వస్తాడు. రుక్మిణి నగలు పోయిన విధానాన్ని తేలియజేసి రాజశేఖరుడు ఇచ్చేధనంలో చెరిసగం అని మాట్లాడుకోమంటారు. హరిశాస్త్రులు తన మంత్ర సామర్ధ్యమును నిరూపించుట కొరకు ఎద్దైనా వస్తువును తీసి దాచినట్లయితే తన మంత్ర సామర్ధ్యంతో కనిపెడతానని అంటాడు. రాజశేఖరుడు తన ఉంగరాన్ని ఒకరికిచ్చి దాచిపెట్టిస్తాడు హరిశాస్త్రులు. ఒక్కోక్కరు వచ్చి బియ్యమును పళ్ళేములో పోయండి అని అన్నప్పుడు సిద్ధాంతి ఉంగరం తీసినవాడి తరువాత తాను బియ్యమును పళ్ళెములో పోస్తానని వాడే తీశాడని చెప్పమని చెబుతాడు. ఈ విధంగా నమ్మింపచేసి రుక్మిణి నగల విషయంలో ఒక అమాయకుణిణ దోషిని చేస్తారు.

రాజశేఖరుడు బైరాగి ద్వారా సువర్ణ విద్య నేర్చుకోవాలనే ఆశతో తనకు మోసం చేస్తున్న విధాన్నాన్ని గ్రహించక ధనమును కోల్పోతాడు. బైరాగి వంటి దొంగ స్వాములు మనకు నేడు అనేకమంది కన్పిస్తారు. దామోదరయ్య వంటి సామాన్య వ్యక్తి భూతవైద్యునిగా మారి గ్రామంలో జరిగే సంఘటనలతో సంబందం లేకున్నను అవమానాలకు గురి అయి చివరకు తన ఇంటికి నిప్పంట్టిచడంతో మరణిస్తాడు. నేటి కాలంలో కూడ మనకు మంత్రాల నేపంతో హత్య చేయబడేవారు గ్రామాలలో ఎక్కువగా కన్పిస్తారు. ఈ నవలలో హరి శాస్త్రులు, బైరాగి, బుడబుక్కల వాడు, మాల, మాణిక్యాంబ, జంగమ బసవయ్య, దామోదరయ్య వంటి భూత వైద్యులు, సోదే చెప్పేవారి పాత్రలు మనకు కన్పిస్తాయి. కందుకూరి వారి స్వీయచరిత్రలో కూడ మనకు ఈ నవల రచనా కాలంనాటి మూఢవిశ్వాసాల గురించిన విషయాల ప్రస్తావన వుంది.

విశ్వాసానికి మౌఢ్యానికి సన్నిహిత సంబంధం ఉంటుంది. మూఢవిశ్వాసాలు ఆలోచనల చలనాన్ని ఆపివేసి మానవుని వైఫల్యాలకు కారణాలను అతీతం చేస్తాయి. వీటి పూనాదుల నుండి పుట్టిందే మతం లేదా మత విశ్వాసం. మత విశ్వాసాల బలం ప్రాచీన సమాజాలలో ఎక్కువగా కనిపిస్తుంది.

# రాజశేఖరునిపై ప్రశంస ప్రభావం

-ఎం. మల్లికార్జున్,

14HTMA22

ధవళేశ్వరంలో ఉన్న రాజశేఖరుడు గొప్ప పండితుడు. ఊరిలో పెద్దరికం కలవాడు. రాజశేఖరుడు అంటే అక్కడ ప్రజలకి అభిమానం, గౌరవం ఉన్న వ్యక్తి, కొందరు స్వార్ధపరులు అతనిపై గౌరవాభిమానాలు ఉన్నట్లు నటిస్తూ ఉండేవారు. రాజశేఖరుడు గౌరవ, మర్యాదలమే కోసమే కాకుండా, ఊరిలో ఉండే జనాలందరికి ఎంతో కొంత సేవ చేస్తూ ఉండేవాడు. ఆయన చేసే మంచి పనులను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు అతన్ని కీర్తిప్రతిష్ఠలతో ముంచెత్తి అతని దగ్గరినుండి కావలసిన అవసరాలని తీర్చుకుంటారు.

ఒకరోజు తన దగ్గరికి వచ్చిన సిద్ధాంతి గారితో రాజశేఖరుడు ఇలా అన్నాడు *"సిద్ధాంతిగారూ నాలుగు రోజులుగా మీరు కనబడడం లేదు ఇంట్లో అందరు కులాసాయేనా?"* అని అడిగాడు. అందుకు సిద్ధాంతి ఈ విధంగా అన్నారు. "చిత్తం చిత్తం! మీ దయ వల్ల అందరు కులాసాయే" ఎందరికో అన్న వస్త్రాలిచ్చి కాపాడే తమ వంటి ధర్మాత్ములు ఉండగా మాకెందుకు చింతా? అంటూ సిద్ధాంతి రామాశాస్త్రి వైపు తిరిగి మనం వారి సమక్షంలో ముఖస్తుతి చేయడం. రాజశేఖరం గారు దైవాంశ సంభూతులు సుమండీ! అని తన మాట చాతుర్యంతో రాజశేఖరుని ప్రశంసిస్తాడు.

అప్పుడు రామశాస్త్రి ఆ మాటలకు ఆమోదపూర్వకంగా చిరునవ్వు నవ్వి అందుకు సందేహమా?వారి అండన నిలవగలిగాం.లేకపోతె ఏనాడో దేశాలపాలయి పోవలసిన వాళ్ళమే కదా అంటారు.నిజానికి వీరు రాజశేఖరుని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. "రాజశేఖరుడి బలహీనత పొగడిన ఏమి అనలేకపోవడం." అది స్వార్ధపరులకి బలంగా వీరేశలింగం గారు ఇందు చూపించినాడు.(పుట-8 )

రాజశేరునికి బీరకాయ చుట్టరికం ఎక్కువ. అతని వద్దకి వచ్చిన వాళ్ళు ఏవేవో వరుసలు చెప్పి నెలలు నెలలు గడిపేవారు. వాళ్ళు వెళ్ళిపోయేటపుడు వస్త్రాలు, బహుమానాలు తీసుకొని పోయేవారు. అందుకు రాజశేఖరుడు ఎవరినీ ఏమీ అనకుండా ఆదరించి , సంప్రదాయం ప్రకారం వారికి అతిథి సత్కారాలు చేసి పంపేవారు.

ఒక రోజు రాజశేఖరుడు రాఘవాచార్యులతో దేవాలయం ఉత్సవాలు గురించి చర్చిస్తుండగా రామరాజు భైరవ మూర్తి వచ్చి తనని గుర్తుపట్టని రాజశేఖరునికి కొన్ని సంవత్సరాల క్రితం నన్ను రాజమహేంద్రవరంలో రామ్మూర్తి గారి ఇంట్లో చూశారు. మనమందరం దగ్గర బంధువులం ఇలా చెప్పుతాడు. "మీ తల్లి గారి మీనత్త అల్లుడు మా మేనమామ గారికి సాక్షాత్తుగా ఒక వేలు విడిచిన మనత్త కొడుకు" అని రాజశేఖరునికి గుర్తు చేస్తాడు.(పుట 41 ). ఒక రోజు కార్తిక సోమవారం నాడు రాజశేఖరుని ఇంట్లో భోజనం సమయంలో పేరయ్య సోమయాజులు రాజశేఖరుని దగ్గరికి వచ్చి అతనితో "మీ కీర్తీ జగద్విఖ్యాతమైనది. పదిమంది బ్రాహ్మణుల కింత అన్నం పెట్టి సంభావన ఇచ్చే సార్ధక జన్మ మీది అని ప్రశంసిస్తాడు.అలా వచ్చిన ప్రతి వ్యక్తీ కూడా రాజశేఖరుడిని ముఖస్తుతితో ఎలా దోచుకుంటున్నారో కందుకూరి వీరేశలింగం గారు ఆనాటి సమాజాన్ని ఆనాటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని సహజ సిద్ధంగా ఈ పాత్రద్వారా చూపించాడు .(పుట 45 )

రాజశేఖరుడి ఇంటికి మిత్రులు వేడుక కోసం రాత్రుల్లో గానవినోదం, నాట్య విశేషాలు, నాటక గోష్టులు…ఇలా కొందరు తెలివిగా రాజశేఖరుని మోసగించేవారు. ఎలాగంటే తమ వద్ద ఉన్న అమ్ముడుపోని ఉంగారాలని తెచ్చి ఇవి రాజశేఖరుడు గారు తప్ప మరోక్కడికి ఇవి నప్పవని, ఇతనికి అలంకారంగా ఉంటాయని ముఖ ప్రీతిగా మాట్లాడి వాటికి విలువ తక్కువ అయినా, రాజశేఖరునికి ఎక్కువ విలువకు అమ్మేవారు (పుట -51 )

చివరికి రాజశేఖరుడుపై ఆ ప్రశంసల ప్రభావం వల్ల తనకున్న అన్నింటిని కోల్పోతాడు.
అప్పుడు ఇంతకు ముందు వాళ్ళ రాకపోకలు ఆగిపోయాయి. ప్రశంసలు లేవు. ధనం పొయేసరికి రాజశేఖరుడు గౌరవం, మర్యాదలు కోల్పోతాడు. ఒకనాడు రాజశేఖరుడు చెయ్యి దాతృత్వానికి నిదర్శనమని పొగిడిన వారే ఇప్పుడు ఆయన ధనాన్ని దుర్వినియోగం చేస్తాడనీ నిందిస్తారు.

చివరికి రాజశేరుడు  తన అప్పు తీర్చడం కోసం,  తన ఇంటిని రామశాస్త్రికి తాకట్టు పెడతాడు. కాశీయాత్రకు బయలుదేరిన మధ్యలో తన జీవితంలో ఎప్పుడు ఎదుర్కోలేని సమస్యలన్నింటినీ ఎదుర్కొంటాడు.

రాజశేఖరుడు తనపై చూపిన ప్రశంసల ప్రభావం కారణంగా తన ఆస్తంతటినీ, గౌరవాన్నీ పోగొట్టుకుంటాడని బీదరికం, అవమానాలను భవిష్యత్తులో అనుభవించాల్సి వస్తుందని రాజశేఖరుడు ఊహించలేదు. ధనం ఉన్నప్పుడు తనవారు కాకపోయినా తనవారిగా చెప్పుకుని దగ్గరకు వస్తారనీ, ధనం కోల్పోయిన వెంటనే తనవారు కూడా తనకు దూరం అవుతారని తెలుసుకుంటాడు. అప్పుడే నిజమైన మిత్రులను, బంధువులను గుర్తించడం మొదలు పెడతాడు. డబ్బున్నప్పుడు చేయలేని పనిని తర్వాత చేయగలుగుతాడు.

"మానవుడు జీవితంలో  ధనం ఉన్నప్పుడు  ఉండే గౌరవ, మర్యాదలు ఉంటాయనీ,  ఆ ధనం పోయాక సమాజంలో గౌరవ మర్యాదలు ఎలా  ఉంటాయో ఈ  రాజశేఖరుని ద్వారా కందుకూరి వీరేశలింగం గారు వ్యకి ముఖస్తుతికి లోనైతే  దాని వల్ల కలిగే అనర్థాలను, అటువంటప్పుడు వివిధ వ్యక్తుల వ్యక్తిత్వాలని వివరించాడు. సమాజంలో ఉన్న వ్యక్తుల మనస్తత్వాన్ని గమనించి వారితో జాగ్రత్తగా మెలగాలని ఈ పాత్రద్వారా రచయిత సూచించాడు.



పత్రసమర్పణ చేస్తున్న మల్లికార్జున్



పత్రాలను వింటున్న విద్యార్థులు

# వివాహ సంబంధాలు

-పులకరం వెంకటేష్
14HTMA11

పెళ్లి చేసుకోవాలంటే అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు చూసి చేసుకోవాలన్నారు మన పెద్దలు. ఒకప్పుడు పెద్దలు ఇరువురి జాతకాలు చూసి  వివాహం చేసేవారు. ఇప్పుడు వారు లేకున్న వివాహాలు జరుగుతున్నాయి. ఈ రోజులలోఎంత తొందర పడిచేసుకుంటున్నారో అంత తొందరగా విడిపోతున్నారు. ఈ రోజులలో అబ్బాయి సంపాదన, అమ్మాయి ఎంత కట్నం తెస్తుందో అదే చూస్తున్నారు. అందుకే  మూడు ముళ్ళు వేసి మూడు వారాలు కాకముందే, ఏడు అడుగులు వేసి ఏడు నెలలు కాక ముందే విడిపోతున్నారు. అలాంటి వివాహం గురించి కందుకూరి వీరేశలింగం గారి రాజశేఖర చరిత్రలో సీత, సుబ్రహ్మణ్యము వివాహం ఏవిధంగా జరిగిందో చెప్పడం జరిగిందనుకోవచ్చు.

**సీత వివాహం:**

రాజశేఖరుడు సీత వివాహ సంబంధం గురించి సిద్దాంతి గారితో కింది విధంగా చర్చించాడు.  రాజశేఖరుడుసీతకు వివాహసంబంధం చూడమనప్పుడు సిద్దాంతి చక్కగా ఆలోచించి  చూడగా మంత్రి ప్రగడ బాపిరాజు గారి కుమారుని జాతకం సర్వ విధాలుగా అనుకూలంగా కనబడుతున్నది  చెప్పాడు. మంత్రి ప్రగడ బాపి రాజుతనకుమారునికి ఎలాగనైనా సీతను జేసుకొని రాజశేఖరుడిగారితో బాంధవ్యం కలుపుకోవడం వలన బాగుపడుతామని తను చిరకాలం నుండి కోరుకుంటున్నాడు. కాబట్టి, సిద్దాంతి గారు సీతను ఎలాగైనా మంత్రి ప్రగడ బాపిరాజు కుమారుడికి ఇచ్చి పెళ్లి చేయాలనుకున్నాడు. అలా చేస్తే బాపిరాజు సిద్దాంతికి బహుమానం ఇస్తానని ఆశ పెట్టాడు.  కాని రాజశేఖరుడు బాపిరాజు కుమారుడు నల్లనివాడు, చదువులో తెలివి లేదని విన్నాను. అతను దుస్సవాసం చేత చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నాడు. అతనికి సీతను ఇయ్యను అని చెప్పి, తన మేనల్లుడైన శంకరయ్య జాతకం ఎట్లు ఉన్నది అని అడిగాడు. సిద్దాంతి గారు జాతకం చూసి సమస్త విధాల దివ్య జాతకమే కాని జన్మ నక్షత్రం కృత్తిక. సీతది కృత్తికా నక్షత్రమే కాబట్టి, శాస్త్రములో పై నక్షత్రం ఐక్యం అందు వలన కన్యావరులకు నాశనం సంభవించునని శాస్త్రంలో ఉందని చెప్పినాడు. బాపిరాజు కుమారుని జాతకం సర్వోత్తంగా ఉన్నది అందులో కేంద్రాధిపతి త్రికోణాధిపతి సంబంధం కలిగిఉన్నది. ఇతరులైన తృతీయ, షష', ఏకాదశ, అష్టమాధి పతులతోడి సంబంధం లేదు. అని శ్లో: కేంద్ర త్రికోణ పతయల స్పంబందేవ పరస్పరం ఇతరైరు ప్రసక్తాశ్చే ద్విశేష శుభ దాయాకా. అని శాస్త్ర ప్రకారం అతడు మిక్కిలి అదృష్టవంతుడు తక్కిన చిల్లర చేష్టలకు రూపానికి ఏమి. మరి నాలుగో సంవత్సరంలో బుద్ధిమంతుడు అవుతాడని చెప్పి అతనిమాట విని సీతను అతనికిచ్చి వివాహం చేయమన్నాడు సిద్దాంతి.

రాజశేఖరు గారు బాపిరాజు కొడుకు సీతను ఇవ్వను. నా చెల్లెలు చనిపోవునప్పుడు తన కొడుకి సీతను ఇచ్చునట్టు నా చేత చేతిలో చేయి (ఒట్టు)వేయించుకొన్నది. దామోదరయ్య కూడ సీతను శంకరయ్యకు ఇచ్చి  మా దగ్గర ఉంచుకొమ్మని నిత్యమును మొగమాట పెట్టుచున్నాడు. కావున వేరొకరికి ఇచ్చి వివాహం చేయలేనని చెప్పినాడు. మా శంకరయ్య బహు బుద్దిమంతుడు సూరేదూపి విద్యా వినయ సంపన్నుడు. సీత అతనికే యిచ్చెదను. జాగ్రత్తగా జాతకంను చూడు అని చెప్పినాడు. అప్పుడు సిద్దాంతి తాను మరొక విధంగా  ఆలోచించి ఏవిధంగా చెప్పిన బాపిరాజు కొడుకు సీతను ఇవ్వరని తెలుకొని ,సీత జననం కృత్తికా నక్షత్రం యొక్క ఏ పాదం?అని ప్రశ్నిస్తాడు. రాజశేఖరుడు ద్వితీయ పాదం అని చెప్తాడు. సిద్దాంతి శంకరయ్యది ప్రధమ పాదం అవుతుంది. అందువల్ల  అనుకూలముగా ఉన్నది అని క్రింది శ్లోకం చెప్పెను.

శ్లోకం:  ఏకర్ష చైక పాదేతు వివాహ:ప్రాణహానిదదంపత్యోరేక నక్షత్రే పాదే శుభావహ:ఎఎఅని శాస్త్రమును బట్టి దోషము లేకపోగా శుభముగా కూడ ఉన్నది తప్పక సీతను వివాహము చేయండి అని చెప్పాడు. ముహుర్తం ఎప్పుడు ఉన్నది అని రాజశేఖరుడు అడగగా శ్లోకం:మాఘ పాల్గున వైశాఖ జ్యేష' మాస శ్శుభ ప్రదాఎఎఅనుటచే మాఘ మాసమనుఅనుకూలముగా ఉన్నది. బహుళ పంచమి మంగళవారం నాడు రవి కుంభ లగ్న ఉంది అన్నాడు. ఆ ముహుర్తము దివ్యమైనది అని చెప్పాడు.


సీతా వివాహం గురించి సుబ్బరాయుడి గారు  రాజశేఖరుడుని అడినప్పుడు రాజశేఖరుడు మీకు తెలిన సంబంధం ఏదైనా ఉందా అని అడిగాడు. సుబ్బరాయుడు సం-బం-ధమా? ఉన్నది కాని వారు గొప్ప వారు అని చెప్పనాడు.ఆ సంబంధం గూర్చ్ శోభనాద్రి రాజు గారితో మాట్లాడానికి వెళ్లినప్పుడు శోభనాద్రి రాజు రాజశేఖరునికి పెళ్లి వయస్సుకు వచ్చిన అమ్మాయి ఉందా అని అడిగాడు.సుబ్బరాయుడు తన కంటే చిన్న పిల్ల రజస్వల అయినది చెప్పాడు.ఆకాలంలో రజస్వల కాకముందే పెళ్లి చేసే వారని తెలుసుంది. ఆనాటి పరిస్థతులను గూర్చి  వీరేశలింగం గారు కూడ స్వీయ చరిత్రలో ఇలా చెప్పాడు. రజస్వలయిన తరువాతనే బాలికలకు వివాహము చేయుట నిజమైన సంస్కారము పరులకు మార్గ ప్రదర్శకమునగును అప్పడవది చిన్న సంస్కారముగాక పెద్ద సంస్కారమే అగును. ముప్పైసంవత్సరాల వయస్సు గల పెద్దాపురము రాజైన పద్మరాజునకు చిన్నవయస్సు గల సీతను ఇచ్చి వివాహం చేయలనుకున్నారు.కాని ఆ వివాహం రాజశేఖరుని సోదరుడు చనిపోయిన్నాడని ఉత్తరం రావడంతో ఆ పెళ్లి ఆగిపోయింది.ఇక్కడ రాజశేఖరుడు పెళ్లి  ఒప్పుకోవడానికి కారణం నారి ఆర్థిక పరిస్థితులు అని చెప్పవచ్చు.  చివరికి తన చెల్లెలకి ఇచ్చిన మాట ప్రకారం సీతను శంకరయ్యకు ఇచ్చి పెళ్లి చేసిన్నాడు.

**సుబ్రహ్మణ్యం వివాహం:**

సుబ్రహ్మణ్యము జాతకం మంచిగా లేదని తనకు పిల్లను ఇవ్వనను అన్నారు.సుబ్రహ్మము ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్నప్పుడు తనది దివ్య జాతకమని పొగిడి,నాలుగు వందల రూపాయలు వర దక్షిణము యిచ్చెదని తన తండ్రి గారైన రాజశేఖరుడు చుట్టు తిరగడం మొదలు పెట్టినారు. అయిన  వారు భాగ్యవంతులని అల్లునకు కానుకలను కట్నమును పెట్టువారును అయినను వారి పిల్లలను ఎవ్వరిని జేసికోక రాజశేఖరుడు గారు కుమారునకు సూర్యనారాయణ గారి కుమార్తె మహాలక్ష్మిని చేసికొనుటకు నిశ్చయించిరి. తరువాత ఒక శుభ ముహూర్తమున ముందుగా రాజశేఖరుడు కుమారునికి వివాహము చేసిరి.ఆ రోజులలో భోగ మేళములు పెళ్లిలలో పెట్టెవారని తెలుస్తుంది. డబ్బు అనవసరంగా ఖర్చు అవుతుందని పాతివ్రత్యము బోధింపదగిన ఉత్తమ దినములో భోగ మేళములు పెట్టకూదని రాజశేఖరుడు పెట్టలేదు.తక్కువ ఖర్చుతో గాయక శిఖమణుల చేత కర్ణ రసాయనముగా హరి కీర్తనను వినిపించిరి.  “1881వ సంవత్సరంలో తెలుగు దేశంలో జరిగిన మొట్ట మొదటి వితంతు వివాహంలో భోగ మేళం కొన్ని అనివార్య పరిస్థితులలో పెట్టడం జరిగిందని వీరేశలింగం సంజాయిషీగా స్వీయ చరిత్రలో రాశారు”.

సిద్దాంతి తన కానుకల కోసం సీతను బాపిరాజు కొడుకు ఇచ్చి పెళ్లి చేయమన్నాడు.కాని రాజశేఖరుడు తండ్రిగా తన బిడ్డ జీవితం గురించి ఆలోచించి పెళ్లి చేయలేదు.ఆ రోజులలో బాల్య వివాహలు ఉండేవని తెలుస్తుంది. జాతకాలపై నమ్మకం ఉండేదని తెలుస్తుంది. జాతకాల గురించి సీత శంకరయ్య పెళ్లి  సందఠరేలో తెలుస్తుంది. తన చెల్లెలుకు ఇచ్చిన మాటకు కట్టుబడి తన కుతూరిని శంకరయ్యకు ఇచ్చి పెళ్లి చేసాడు. ఆర్థిక కారంగా సీతను పద్మరాజుకు ఇచ్చి  పెళ్లి చేస్తానన్నాడు. ఆర్థిక పరిస్థతి కూడ పిల్లను ఇవ్వడం,ఇవ్వక పోవడం  జరుగుతుందని సుబ్రహ్మణ్యము వివాహం ద్వారా తెలియజేసాడు.

ఈ విధంగా కందకూరి వీరేశలింగం గారు రాజశేఖర చరిత్రం నవలలో వివాహ సంబంధం గూర్చి తెలియజేశాడు.



# ఆధార గ్రంథాలు


గోపీచంద్ త్రిపురనేని,***అసమర్థుని జీవయాత్ర***, ప్రచురణ హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

వీరేశలింగం కందుకూరి, ***రాజశేఖర చరిత్రము.*** హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ , ప్రచురణ 1878.

వీరేశలింగం కందుకూరి. ***రాజశేఖర చరిత్రము.*** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2013.

వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. ***నవలా శిల్పం.*** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1994.


వేదవ్యాస ఐ.ఏ.ఎస్, ***శ్రీ విద్యారణ్య స్వామి చరిత్ర.*** వేదవ్యాస భారతిప్రచురణలు, యోగమిత్ర మండలి 2000.

బుచ్చిబాబు,***చివరకు మిగిలేది.*** హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హస్(02-2013) , ప్రచురణ 1952.

బహుజపల్లి సీతారామాచార్యులు, ***శ్రీ శబ్దరత్నాకరము.*** విక్టరీ పబ్లికేషన్స్, ఎనిమిదవ ముద్రణ- 2012.

కేశవరెడ్డి, ***అతడు అడవిని జయించాడు.*** హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రచురణ 1980.

బ్రౌన్,చార్లెస్ ఫిలిప్స్. ***బ్రౌణ్య తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు.*** విక్టరీ పబ్లికేషన్స్, ఆరవ ముద్రణ-2012.



రాజశేఖరచరిత్ర అప్పటికి మనకు కొత్తరచన. ఆ కొత్త రచనను చూడాల్సిన విధానం కూడా కొత్తగానే ఉండాలి. కావ్య ప్రబంధ సంప్రదాయం నుండి మనం పూర్తిగా 19 వ శతాబ్ది ఉత్తరార్థం వరకు బయటపడలేదు. మనకు వచన సంప్రదాయం చాలా ఆలస్యంగా మొదలైంది. మానవ మేధస్సు బాగా వికసించిన తర్వాతే వచన రచనలు పుట్టుకొచ్చాయి. వచన రచనలకు పాదులు వేసిన వీరేశలింగం పంతుల్ని మరింత లోతుగా అధ్యయనం చేస్తే గాని వాటి గురించి మాట్లాడలేం. కథ చెప్పడం మనకు అతిప్రాచీనం కాలం నుండీ ఉన్నా, కథని విశ్లేషణాత్మకంగా, హేతుబద్ధంగా నిరూపించడం, పాత్రల బహిరంతర్లోకాలను నిశితంగా పరిశీలించి చెప్పడం ఆధునిక విధానానికి చెందింది. అందువల్ల రాజశేఖరచరిత్రను అనేకకోణాల నుంచి అధ్యయనం చేయాలి. ఇదొక  చిన్న ప్రయత్నం. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేస్తున్న పని.

**-ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ, అధ్యక్షుడు, తెలుగుశాఖ**

స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్,యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.



తెలుగు నవలా సాహిత్యంలో కందుకూరి వీరేశలింగం రాసిన 'రాజశేఖరచరిత్ర'కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. తెలుగులో తొలి తెలుగు నవల ఏది? అనే ప్రశ్నతలెత్తినప్పుడల్లా ఈ నవల గురించి ప్రస్తావించక తప్పదు. Oliver Goldsmith The vicar of Wakefield నవలను 1761  నుండి 1762 వరకు రాసి, ఆ తర్వాత 1766 ప్రచురించారు. దీనిలో ఉన్న ఇతివృత్తంతో చాలా పోలికలు రాజశేఖరచరిత్రలో కనిపిస్తాయి. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి గారు ఈ నవల గురించి 'వివేకచంద్రికా విమర్శనం'లో లోతైన చర్చ చేసి, వీరేశలింగం గారు 'వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్"ని అనుసరించారని వెల్లడించారు.

నిజంగా ఈ నవల అనుసృజనా? అనుకరణా? అనుసరణా? అనువాదమా? స్వతంత్రమా? తొలి తెలుగు నవల అవుతుందా? మొదలైన ప్రశ్నలకు సమాధానాలు తెలియాల్సి ఉంది. ఇవన్నీ విద్యాపరమైన చర్చల్లో  భాగంగా చేయడం వల్ల  విద్యార్థులకు శాస్త్రీయమైన, హేతుబద్ధమైన ఆలోచనా ధోరణులు అలవడతాయి. అందువల్ల ఇంటర్నల్ పరీక్షలో భాగంగా ఓ 'విద్యార్థి సదస్సు' ని పెట్టుకుందామని ఉత్సాహపరిచాను.  ముందుగానే ఆ నవలను అందరిచేతా చదివించి, ఒకరోజంతా ఆ పుస్తకంపైనే చర్చ జరిగేలా ఆ సదస్సుని నిర్వహించాను. వాళ్ళ ఆలోచనలు నవ్యంగా, పదును పెట్టుకోవడానికి అనుకూలంగా ఉన్నాయి. వాటిని మనం మరింత ప్రోత్సహిస్తే మెరికల్లాంటి విద్యార్థులు తయారవుతారని ఆశించాను. ఆ లక్ష్యాలను ఎంతవరకూ సాధిస్తారో భవిష్యత్తే నిర్ణయిస్తుంది.

**-డా॥దార్ల వెంకటేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,**

సంపాదకులు



ఆ రోజు సెలవు దినం అయినప్పటికీ సార్ మాతో ఉదయం  8:00 నుండి సాయంత్రం 7:30 వరకు ఎంతో ఓపికగా ఉండి ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించుకునేలా పర్యవేక్షించారు. ఈ సదస్సు వల్ల మాలో ధైర్యం వచ్చింది. ఏ సదస్సులోనైనా పాల్గొనగలమనే ఆత్మవిశ్వాసం మాలో పెంపొందింది. ఇంతటి ధైర్యం, ఆత్మవిశ్వాసం మాలో పెంపొందించిన మా డా॥ దార్ల వెంకటేశ్వరరావు సార్ గారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

**- పద్మిక లలిత, రీసెర్చ్‌స్కాలర్, తెలుగుశాఖ, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్**

సహ సంపాదకురాలు

రాజశేఖరచరిత్ర-వివిధదృక్కోణాలు
( విద్యార్థి సదస్సు సంచిక)

ISBN 978-81-908963-7-5

9 788190 896375 >